ఫ్యాన్ గుర్తుకే మన ఓటు
మేనమామ జగన్ చెంత..
పేద పిల్లల చదువులకు ఉండదు చింత

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఫ్యాన్ గుర్తుకే మన ఓటు
మేనమామ జగన్ చెంత..
పేద పిల్లల చదువులకు ఉండదు చింత

కర్నూలు f : fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102 పేజీలు: 8+8 వెల: 8.00

## వాలంటీర్లు

దేశంలోనే తొలిసారిగా 2.66 లక్షల వాలంటీర్లను నియమించి పాలన సంస్కరణలను కొత్త పుంతలు తొక్కించిన చరిత్ర జగనన్నది.

## గ్రామ, వార్డు సచివాలయాలు

15,004 గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రతి ఊరిలో సగటున రెండు వేల జనాభాకు 10 ప్రభుత్వ ఉద్యోగాలు సృష్టించి, పాలనను వికేంద్రీకరించిన ఘన చరిత్ర జగనన్న సొంతం.

## విద్య

నాడు–నేడుతో ప్రభుత్వ విద్యావ్యవస్థలో నవశకం లిఖించి, 38వేలకుపైగా పాఠశాలలను ఆధునికీకరించి, పేద పిల్లలకు ఇంగ్లీషు చదువులు అందించి, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐబీ సిలబస్‌ను వారికి చేరువ చేసి, డిజిటల్ విద్యకు బాటలు పరచి, కార్పొరెట్లకు దీటుగా పేద విద్యార్థులకు యూనిఫాం మొదలు పుస్తకాల వరకు విద్యాకానుక ద్వారా అందించిన దార్శనికుడు జగనన్న.

## వైద్యం

ప్రభుత్వ ఆసుప్రతులను, మెడికల్ కాలేజీలను తీర్చిదిద్ది 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమంతో ఇంటింటికీ వైద్యాన్ని చేరువ చేసిన సంస్కరణ శీలి జగనన్న.

## నేరుగా నగదు బదిలీ (డీబీటీ)

దేశానికే దిక్సూచిగా అయిదేళ్ల కాలంలో అవినీతికి ఆస్కారం లేకుండా రూ.2.74 లక్షల కోట్ల సంక్షేమ ఫలాలను పేదల ఖాతాల్లో జమ చేసిన చరిత్ర జగనన్నది.

## పించన్లు

దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా 66.34 లక్షలకుపైగా అవ్వాతాతలకు ప్రతి నెలా ఒకటో తేదీనే తలుపుతట్టి, వాలంటీర్ల ద్వారా పింఛను అందించిన ఆదర్శ చరిత్ర జగనన్నది.

## సామాజిక న్యాయం

కేబినెట్‌లోనూ, పార్టీ పదవుల్లోనూ, అసెంబ్లీ పార్లమెంటు సీట్లలోనూ సగానికిపైగా... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేటాయించి, సామాజిక న్యాయ చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించిన సామ్యవాది జగన్.

## మహిళా సాధికారత

కోటి మందికిపైగా మహిళలకు ఆసరాగా, చేయూతగా-t కాపు నేస్తం, ఈబీసీ నేస్తంగా మారి, అమ్మ ఒడి పట్టి వారి వికాస అధ్యాయానికి శ్రీకారం చుట్టిన పురోగమనవాది జగనన్న.

## ఇళ్ల స్థలాలు

ఎప్పుడూ కనీవినీ ఎరుగని విధంగా 31 లక్షల ఇళ్ల పట్టాలు అక్క చెల్లెమ్మల పేరుతో ఇచ్చి, వాటిలో 22 లక్షల ఇళ్లు కట్టుకోవడానికి తోడ్పాటు అందించి వారి సొంతింటి కల నెరవేర్చిన మానవీయ మూర్తి మన జగనన్న.

## పోర్టులు/ఫిషింగ్ హార్బర్లు

స్వాతంత్ర్యానంతరం మరెవరూ చేయలేని స్థాయిలో ఏకంగా 4 ఓడరేవులు, 10 ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తూ ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాతగా నిలిచిన చరిత్ర జగనన్నది.

## 17 మెడికల్ కాలేజీలు

స్వాతంత్ర్యం వచ్చాక ఏడున్నర దశాబ్దాల కాలంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు నిర్మిస్తూ... ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కట్టుబాటు చాటిన ఆధునిక చరకుడు మన జగనన్న.

# జగన్... సంస్కరణల సునామీ!



ADVT ISSUED BY YSR CONGRESS PARTY

## సంస్కరణల సారథి... సామాన్యుల పెన్నిధి

# మన జగనన్నను గెలిపించుకుందాం...



# ఫ్యాన్ గుర్తుకే మన ఓటు

No.1712/Elec. A/A2/2024-76



శనివారం కైకలూరు లో జరిగిన ఎన్నికల ప్రచారభేరీలో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం జగన్

## పథకాలన్నీ కొనసాగాలంటే

# ఫ్యాన్ గుర్తుకే ఓటేయండి

## కొల్లేరు సమస్య పరిష్కరిస్తా

### కైకలూరు ఎన్నికల ప్రచారంలో సిఎం జగన్

**కైకలూరు, మే11, ప్రభాతవార్త:** కొల్లేరు సమస్య తీరాలన్నా, పరిష్కారం కావాలన్నా మీ బిడ్డ ముఖ్యమంత్రి కావాలని, చెప్పిన మాట ప్రకారం జయమంగళ వెంకట రమణను ఎమ్మెల్సిగా చేశానని, కొల్లేరు రీసర్వే జరుగుతుందని రిపోర్టు పూర్తికాగానే అదనపు భూమిని పంచుతామని, అది మీ బిడ్డ జగన్ చేతుల మీదగా పంపిణీ జరుగుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం తాలూకా సెంటర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారభేరిలో సిఎం జగన్ ప్రసంగిస్తూ కైకలూరు సిద్ధమా ఇంతటి ఎండను ఏమాత్రం కాకుండా లెక్క చేయకుండా ఎండ తీక్షణంగా ఉందని, అయినా కూడా చక్కటి చిరునవ్వు కనిపిస్తుందన్నారు. మీ అందరి ప్రేమాభిమానాలు అప్యాయతలు నడుమ ఇక్కడికి వచ్చిన నా ప్రతి అక్క, చెల్లి. అవ్వా, తాత, సోదరుడు, స్నేహితుడులకు జగన్ రెండు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలియజేశారు. చంద్రబాబు ప్రలోభాలకు గురికావద్దని మళ్లీ మోసపోవద్దని కైకలూరు ఓటర్లకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కైకలూరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా ఇంటింటా అభివృద్ధి జరగాలన్నా మీ బిడ్డ జగన్‌ను మళ్లీ ఆశీర్వదించాలని జగన్ కోరారు. మరో 36 గంటలలో జరగనున్న కురుక్షేత్ర మహాసంగ్రామం జరగబోయే ఎన్నికలు కేవలం ఎమ్మెల్యే, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు రాబోయే 5 ఏళ్ల మీ ఇంటింటి భవిష్యత్తును పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలు. ఈ ఎన్నికలలో జగన్‌కు ఓటేస్తె పథకాలు అన్ని కొనసాగింపు అవుతాయన్నారు.

అదే చంద్రబాబుకు పొరపాటున ఓటు వేస్తే పథకాలన్ని ముగింపేనని తెలియపరిచారు. మళ్లీ మోసపోవడం ఇది చంద్రబాబు గత చరిత్ర చెప్పిన సత్యం. సాధ్యం కాని అయన మ్యానిఫోస్టులకు అర్ధం. పొరపాటున చంద్రబాబును నమ్మడం అంటే కొండ చిలువ నోట్లో తలపెట్టడమే అని పేర్కొన్నారు. దేవుడు దయతో మీ అందరి చల్లని దీవెనెలతో మీ బిడ్డ ఈ 59 నెలల పాలనలో గతంలో ఎప్పుడు చూడని మార్పులు తీసుకు వచ్చానని, వైఎస్సార్సీ తరుపున ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్ధిగా పోటీ చేస్తున్న దూలం నాగేశ్వరరావు, ఏలూరు ఎంపీ అభ్యర్ధిగా పోటీ చేస్తున్న కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌లను గెలిపించాలని ముఖ్యమంత్రి జగన్ ప్రజలను కోరుతూ ప్రసంగం ముగించారు. ప్రధమంగా హెలిఫ్యాడ్ ప్రాంఘణం నందు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఏలూరు పార్లమెంట్ అభ్యర్ధి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సి జయమంగళ వెంకటరమణ, కోటగిరి శ్రీధర్, పోసిన చెంచు రామారావులు ఘనస్వాగతం పలికారు.

# మీ తీర్పుకు 'సిద్ధం'

>> జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి జగన్ రాక ముందు గీత ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 2009లో పిఠాపురం ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేని చేశారన్నారు. కొందరు ప్రతిపక్ష నాయకులు కావాలని వంగా గీత పిఠాపురంలో పుట్టలేదని పిఠాపురం వాస్తవ వివరాలు కాదని ప్రచారాలు చేస్తున్నార న్నారు. అదృష్టవశాత్తు 2009లో నియోజకవర్గాల విభజనలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న దొంతమూరు గ్రామం పిఠాపురం నియోజకవర్గానికి వచ్చిందని అప్పటివరకు వర్మ కూడా స్థానికేతరులే అన్నారు. పిఠాపురం నియోజకవర్గం ఐటిఐ, హోటల్ మేనేజ్మెంట్, పాలిటెక్నికల్, ప్రభుత్వ కళాశాలలు తెచ్చింది ఒక వంగా గీత మాత్రమే అన్నారు. పిఠాపురం అంటే వంగా గీతా , వంగా గీత అంటే పిఠాపురమని పిఠాపురం ప్రజలకు తనకి ఉన్న బంధాన్ని ఏ ఒక్కరూ తెంచలేరన్నారు. ఒక్కసారి పిఠాపురం నుండి ఎమ్మెల్యేగా గెలిపించాలని, గెలిచి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెంగిచాచి అడుగు తున్న అని గీత ప్రజలను అభ్యర్థించారు. అనంతరం సభా వేదికపైనున్న ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి, పిఠాపురం నుండి గీతమ్మను గెలిపించడానికి పిఠాపురం ప్రజలు సిద్ధమా అన్నారు. జగన్‌కు ఓటుస్తే పథకాలన్నీ కొనసాగిస్తారని ఇంటింటికి అభివృద్ధి సంక్షేమం అందించడం జరుగుతుందన్నారు. పొరపాటున చంద్రబాబు నాయుడికి, కూటమికి ఓటేస్తే ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అన్నీ ముగించేందుకేనన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ చూడని విధంగా ఏ విధమైన సంక్షేమ పథకాలను అభివృద్ధి పాలనను అందించామని ఒక్కసారి ఆలోచించాలన్నారు. రాష్ట్ర చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా వివిధ పథకాల కోసం సంక్షేమ నిధులు విడుదల చేసేందుకు 130 సార్లు బటన్ నొక్కి లబ్ధిదారులకు చేయూతనిచ్చామన్నారు. అంతేకాకుండా అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీలో భాగంగా నేరుగా వారికి అందాల్సిన సంక్షేమాన్ని వారి ఖాతాలకు జమ చేశామన్నారు. అలాగే వైసిపి పాలన రాకముందు రాష్ట్రంలో కేవలం 4లక్షల ఉద్యోగాలు ఉంటే ప్రభుత్వం వచ్చాక 2లక్షల 31,000 ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందన్నారు. వైఎస్సార్సీ పాలనలో నాడునేడుతో ప్రభుత్వ పాఠశాల రూపకల్పన, ఆంగ్ల మాధ్యమంలో విద్యా విధానం, డిజిటల్ ఎడ్యుకేషన్, 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లను ఇచ్చి కొత్త విద్యా విధానానికి నాంది పలికిందన్నారు. అవ్వ తాతలున్న ప్రతీ ఇంటికి తలుపు తట్టి పెన్షన్ పంపిణీ చేసి వారి సంక్షేమాన్ని కోరుకున్నామన్నారు. అలాగే రైతులకు అండగా రైతు భరోసా, పంట రుణం, ఇన్పుట్ సబ్సిడీ, ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలు ఆర్బికే వ్యవస్థల ఏర్పాటు చేసి విశ్వసనీయత పాలనందించిందన్నారు. ఇక పిఠాపురం నియోజకవర్గం కోసం మాట్లాడాల్సి వస్తే దత్తపుత్రుడు పవన్‌కు పిఠాపరం ప్రజలు ఎందుకు ఓటు వేయకూడదంటే ఒక వ్యక్తి హత్య కేసులో నిందితుడైనప్పుడు ఆ నేరానికి సంబంధించి ఆయుధాన్ని అందించిన వాడు కూడా నేరస్తుడు అవుతాడని, 2014లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా చంద్రబాబు నాయుడుతో చేయి కలపడంతో ప్రజలను మోసం చేసిన చంద్రబాబుతో పాటు ఆ నేరంలో భాగం పవన్ కల్యాణ్‌కు ఉంటుందన్నారు. ఈసారి మళ్లీ మోసగించడానికి కూటమిగా ఏర్పడి చంద్రబాబుతో చేయి కలిపిన పవన్ కల్యాణ్‌కు ఖచ్చితంగా ఓటు వేయకూడదన్నారు. ఒకసారి మోసం చేశారని తెలిసి కూడా దత్తపుత్రుని ఎమ్మెల్యేగా చేస్తే ఎవరికి మేలు జరుగుతుందే అనేది ఆలోచించుకోవాలన్నారు. పిఠాపురంలో ఉండగా జలుబు చేస్తే వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లే దత్తపుత్రుడు పిఠాపురం ప్రజలకు అవసరమా అన్నారు. గాజువాక, భీమవరంలు అయిపోయాయని ఇప్పుడు పిఠాపురంలో పోటీ చేసి ఎమ్మెల్యే అవ్వాలని ప్రయత్నిసు_న్నారని అటువంటి వ్యక్తులకు ఓటు వేస్తే న్యాయం జరుగుతుందా అని జగన్ ప్రజలను అడిగారు. పిఠాపురం నియోజకవర్గానికి అండగా నిలబడతానని, మరింత అభివృద్ధి సంక్షేమాన్ని అందిస్తానని తల్లి గీతమ్మను గెలిపించి ఆశీర్వదించాలన్నారు. గీతమ్మను గెలిపిస్తే అందరి మంచి కోసం, రాష్ట్ర సంక్షేమం కోసం ఉపముఖ్యమంత్రి పదవినిచ్చి పిఠాపురం నియోజకవర్గానికి మరింత మంచి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు. చంద్రబాబు నాయుడు ప్రలోభాలకు లోనై మోసపోకూడదని ఇంటింటికి వాలంటీర్లు రావాలన్న, అవ్వ తాతలకు పెన్షన్లు అందాలన్నా, పేదవాడు సంక్షేమం పొందాలన్నా 175కి 175 ఎమ్మెల్యేలను 25 ఎంపిలకు 25 గెలిపించాలని బహిరంగ సభలో జగన్ ప్రజలను కోరారు. సభలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



శనివారం హమీర్‌పూర్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

# పోలింగ్‌కు గట్టి భద్రత

>> **ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ**

ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో 25 పార్లమెంటరీ నియోజకర్గాలకు 4,44,216 మరియు 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు 4,44,218 పోస్టల్ బ్యాలెట్ పోలైనట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ఈ నెల 5న ప్రారంభమై 9న ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో పెద్ద ఎత్తున ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ముగింపు రోజైన 9వ తేదీన పార్లమెంటు నియోజకవర్గాలకు 11,374 ఓట్లు, అసెంబ్లీ నియోజక వర్గాలకు 11,370 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. పార్లమెంటరీ నియోజక వర్గాల వారీగా అత్యధిక మొత్తంలో 22,650 పోస్టల్ బ్యాలెట్ నెల్లూరు నియోజక వర్గంలో పోల్ అవ్వగా, అత్యల్పంగా 14,526 ఓట్లు అమలాపురం (ఎస్సీ) నియోజక వర్గంలో పోల్ అయ్యాయన్నారు.

# పోలవరానికి నిధులు

>> హోదా ఇస్తామని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు, కడప ఉక్కు పరిశ్రమ కూడా నిర్మిస్తామని హామి ఇచ్చారు. దీంతో పాటు విభజన సమయంలో ఇచ్చిన హామీలన్నీ పూర్తీ చేస్తామని పునరుద్ఘాటించారు. దేశంలో ఉండే పేదవారికి గుర్తించి పేద మహిళ అకౌంట్‌లో లక్ష రూపాయలు జమచేస్తామని హామి ఇచ్చారు. అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తల వేతనాలు రెట్టింపు చేసి ఉపాధి హామి ద్వారా కూలీలకు రూ 4 వందలు ఇస్తామన్నారు. కడప ఎంపిగా షర్మిలను గెలిపించాల్సిన ఆవశ్యకత ఉందని ఈమె ఎంపిగా పార్లమెంట్‌లో అడుగుపెడితే ఇక్కడి సమస్యలను రాజశేఖరరెడ్డి ఎత్తి చూపినట్లుగానే షర్మిల కూడా ఎకరువు పెడతారని తెలిపారు. ఈ సభలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, కర్ణాటక డిప్యూటి సిఎం డికె శివకుమార్, ఎఐసిసి నాయకులు వేణుగోపాల్, కెవిపి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారానికి తెర

>> మారుతున్నారని, ప్రజల ఆదరణ కరువై మానసికంగా పట్టు కోల్పోతున్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఒక పక్క తమకు అపార ప్రజాబలం ఉందని చెప్పుకుంటూనే సిఎం జగన్ సభలకు వస్తున్న జనాదరణ చూసి తట్టుకోలేక పోయారన్నారు. ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసి భంగపడ్డారన్నారు. పేద ప్రజల అహరహం శ్రమించిన సిఎం జగన్‌కు తిరిగి అధికారం రావడం ఖాయమన్నారు.

# కాంగ్రెస్‌కు ఎటిఎంలా తెలంగాణ

>> ఆరోపించారు. మజ్లిస్ ఓటు బ్యాంకుకు రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఆరోపించారు. బిజెపి మాత్రం ఓటు బ్యాంకు కోసం ఎన్నడూ భయపడలేదని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయలేదని విమర్శించారు. మరో వైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే అని దుయ్యబట్టారు. కాంగ్రెస్, మజ్లిస్ ను రాష్ట్రం న ుంచి తరిమే శక్తి బిఆర్ఎస్‌కు లేదని, కేవలం బిజెపికే ఉందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి అడ్డాగా మారిందని మండిపడ్డారు. సర్జికల్ స్ట్రైక్స్ గురించి రేవంత్ రెడ్డి తమాషాగా మాట్లాడుతున్నారని, సర్జికల్ స్ట్రైక్స్ చేసే ధైర్యం కాంగ్రెస్‌కు లేదన్నారు. సర్జికల్ స్ట్రైక్ ద్వారా పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల ను ఏరిపారేశామని స్పష్టంచేశారు. పాక్ ఆక్రమిత ప్రాంతం భారత్ ఆధీనంలోనే ఉంటుందని, బీజేపీ ఉన్నంత వరకు పీఓకే న ు పాకిస్తాన్ వశం కాకుండా చూస్తుందని తెలిపారు. కాశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే ఉంటుందన్నారు. తెలంగాణ ప్రజలకు కశ్మీర్‌తో పని ఏమిటని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, తెలంగాణ ప్రజలు కశ్మీర్ కోసం ప్రాణ త్యాగానికి సిద్ధ పడుతారని చెప్పారు. దేశంలో ఉగ్రవాద నిర్మూలనకు ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఉగ్రవాదులన ు కాపాడుతూ వచ్చిందని ఆరోపించారు. ప్రధాని మోడీపై ఒక్క అవినీతి మరక లేదని, మోడీ కావాలో.. రాహుల్ గాంధీ కావాలో ప్రజలు తేల్చుకోవాలి అని పిలుపునిచ్చారు. మాల సామజిక వర్గానికి అన్యాయం కాకుండా మాదిగ రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రిగా కొండా వెంకటరంగా రెడ్డి వారసుడు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమిలో ప్రధాని అభ్యర్థి లేదని, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఒక్కో నాయకుడు ఒక్కో సంవత్సరం ప్రధానిగా పని చేస్తారని ఏద్దేవా చేశారు.

# యమునోత్రికి పోటెత్తిన భక్తులు

**డెహ్రాడూన్, మే 11:** చార్‌ధామ్ యాత్రకు భక్తులు పోటెత్తారు. శనివారం ఉదయంనుంచే కొండ ప్రాంతంమొత్తం భక్తులతోక్రిక్కిరిసి పోయింది. కిలో మీటర్లమేర క్యూలు కనిపించాయి. గంటలకొద్దీ జనాలు కొండప్రాంతంలో వేచిఉన్నారు. చార్‌ధామ్ యాత్రలోభాగంగా పరమశివుడి పవిత్ర ఆలయాల యిన యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాల తలుపులు శుక్రవారమే తెరుచుకున్నాయి. శీతాకాలంలో మూసివేసిన ఈ ఆలయాలను అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని తెరిచారు. దీనితోభక్తులు ఈజ్యోతిర్లింగాలను దర్శించుకునేందుకు ఉత్తరా ఖండ్ రాష్ట్రానికి పోటెత్తుతున్నారు. శుక్రవారం ఉదయమే యమునోత్రి, కేదార్‌నాథ్ దేవాలయాలు తెరుచుకున్నాయి. మధ్యాహ్నం 12.25 గంటలకు యమునోత్రి దేవాలయ తలుపులు తెరుచుకో వడంతో వేలాదిగాభక్తులు ఆలయానికిచేరుకున్నారు. హిందూ మతంలో చార్‌ధామ్ యాత్రకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఏటా వేసవిలోమొదలయి శీతాకాలం ప్రారంభం అయ్యేవరకూ నిర్వహించే ఈయాత్రలోప్రతి సంవత్సరం లక్షలమంది భక్తులు పాల్గొని ఆలయాలను సందర్శిస్తారు. అయితే యాత్రీకులకు నిర్వహణ అధికారులు ఏర్పాట్లు సక్రమంగా లేవని, ఇరుకైన లైన్లలోగంటల తరబడి నిలుచుంటున్నామని భక్తులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఒక ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించామని, అయితే సజీవంగా తిరిగి వెళ్తామోలేదో తెలియడంలేదని భక్తులువాపోతున్నారు. భద్రత ఏర్పాట్లు కూడా సక్రమంగా లేవని భక్తులు ఆరోపించారు.

## యువరాణి కేట్ ఆరోగ్యంపై

# ప్రిన్స్ విలియమ్ కీలక ప్రకటన

**లండన్, మే 11:** బ్రిటన్ యువరాణి కేట్ మిడిల్టన్ కొన్ని నెలల పాటు బయట ప్రపంచానికి కనిపించక పోవడంతో అనేక వదంతులు వినిపించాయి. చివరకు మార్చిలో తాను కేన్సర్ బారినపడ్డానని, ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నానని స్వయంగా కేట్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో యువరాజు విలియమ్ తొలిసారిగా తన భార్య ఆరోగ్యంపై స్పందించారు. కేట్ ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంతో ఉందని, ఆమె చాలా బాగున్నారని విలియమ్స్ వ్యాఖ్యానించారు. ఇక ఈ యేడాది జనవరిలో కేట్‌కు సర్జరీ జరిగిన తర్వాత కోమాలోకి వెళ్లారనే పుకార్లు వినిపించాయి. సర్జరీ సమయంలో ఆమె బాగానే ఉన్నారని, తర్వాత నుంచి తమకు ఆమె ఆరోగ్యం గురించి ఎలాంటి సమాచారం రాలేదని విలియమ్ దంపతుల కార్యాలయం తెలిపింది. పూర్తిగా కోలుకున్నట్లు వైద్యులు చెప్పేవరకు కేట్ తన విధులకు తిరిగి రాదని చెప్పారు. అయితే, ఆసుపత్రికి వెళ్లినప్పుడు కేట్ పరిస్థితి ఎలా ఉంది? అని మీడియా ప్రశ్నించగా ఆమె బాగానే ఉంది. ధన్యవాదాలు అని విలియమ్స్ బదులిచ్చారు. ఐస్ ఆఫ్ స్కిల్లీలో రెండు రోజుల పర్యటన కోసం ఒంటరిగా వచ్చిన యువరాజు అక్కడి నిరాశ్రయుల సమస్య పరిష్కారం కోసం కొత్త ప్రాజెక్ట్‌ను చేపట్టారు.

మరోవైపు, కేన్సర్ నుంచి కోలుకున్న ఆయన తండ్రి కింగ్ ఛార్లెస్ 3 కూడా విధులకు హాజరవు తున్నారు. సైనిక శిక్షణ కాలేజీని సందర్శిం చిన ఛార్లెస్ అక్కడ అధికారులతో కాసేపు గడిపారు. గత డిసెంబర్ నుంచి కేట్ కనిపించకపోవడంతో పొత్తి కడుపులో శస్త్రచికిత్స తర్వాత కోమాలోకి వెళ్లినట్లు సోషల్ మీడియాలో వదంతులు వ్యాపించాయి.

## వధువును హత్యచేసి తల్లితండ్రులపై వరుడి దాడి

**కొడగు(కర్ణాటక), మే 11:** కర్ణాటకలోని కొడగు జిల్లాలో 16 ఏళ్ల మైనర్‌బాలికను నిశ్చితార్థం అయినా పెళ్ళిచేయలేదని వరుడు హత్యచేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. నిందితుడు వరుడు 32 ఏళ్లప్రకాష్ మైనర్‌బాలిక తలను నరికివేసి తనతో తీసుకువెళ్లిపోయాడు. తనతో నిశ్చితార్ధంచేసిన పెళ్లిని వాయిదావేయడంతో కుట్రలుచేసారన్న అక్కసుతోనే హంతకుడు ఈ ఉదంతానికిఒడిగట్టినట్లు తేలింది. బాలిక ఈ ఏడాదే ఎస్ఎస్ఎల్‌సీ పరీక్షలు రాసిందని, ఆమె పెళ్లి 32 ఏళ్లప్రకాష్‌తో నిశ్చితార్థంచేసారని తేలింది. అయితే కొందరు హక్కులసంఘం ప్రతినిధులు ఈ బాల్యవివాహం జరుగుతోందని, వధువుకు 16 ఏళ్లు నిండలేదని బాలికా సంక్షేమశాఖ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదుచేయడంతో అధికారులు బాలిక మీనా ఇంటికివచ్చి ఇరుపక్షాలకుకౌన్సిలింగ్‌చేసారు. పెళ్లి అంటూచేస్తే పోక్సో చట్టం కింద కేసు నమోదవు తుందని, బాలికా వివాహనిరోధక చట్టంకింద కేసులు నమోదవుతాయని హెచ్చరించడంతో ఇరుకుటుంబాలు మీనాకు 18 ఏళ్లు వచ్చేంతవరకూ వివాహం వాయిదావేసారు. అయితే అప్పుడు కూడా ప్రకాష్‌కే ఇచ్చిచేయాలనినిర్ణయించారు. అయితే తర్వాతరోజు ఉదయం 5.30 గంటలకు ప్రకాష్ మీనా ఇంట్లోకి ప్రవేశించి ఆమె తల్లితండ్రులపై దాడిచేసి గాయపరిచాడు. పదునైన కత్తిని తీసుకుని బాలిక మీనాను బయటికి లాగి వందమీటర్లవరకూ ఈడ్చుకెళ్లాడు. ఆ తర్వాత ఆమె తలను నరికివేసి తనవెంటతీసుకెళ్లి పోయాడని కొడగు ఎస్పీ రామరాజన్ తెలిపారు. హతురాలి తల్లితండ్రులను ఆసుపత్రిలోచేర్చామని, తల్లికితీవ్రగాయాలు అయ్యాయని, తండ్రికి కనిపించే గాయాలేమీ లేవని అన్నారు. నిందితుడిని పట్టివేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హత్యాయత్నం, హత్యనేరాలకింద కేసు నమోదుచేసామని ఎస్పీ తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 12-05-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
పంచమి రా.2.04, ఆరుద్ర ఉ.10.26
వర్జ్యం రా.10.54-12.34
దు.సా.4.51-5.43
శుభసమయం ఉ.4.09-4.53,
మ.2.13-3.04
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ప్రయాణాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**వృషభం :** కీలక నిర్ణయాలలో నిదానం అవసరం. నూతన విద్యలపై ఆసక్తి కలిగి వుంటారు.

**మిథునం:** సోదరుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి. స్థిరాస్థి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**సింహం :** అనుకోని అతిథుల నుండి అహ్వానాలు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి.

**కన్య :** కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడుపుతారు. అనుకోని ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ధనలాభం పొందుతారు.

**వృశ్చికం:** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి వ్యాపారాలు లభిస్తాయి

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**మకరం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. నూతన వస్తులాభం పొందుతారు.

**కుంభం :** భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మీనం :** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జెలెన్‌స్కీ హత్యకు కుట్ర

## బాడీగార్డ్ చీఫ్‌పై వేటు వేసిన అధ్యక్షుడు!

**కీవ్, మే 11:** జెలెన్ స్కీ హత్యకు పన్నిన కుట్రను భగ్నం చేసినట్లు ఉక్రెయిన్ వెల్లడించింది. ఈక్రమంలో అత్యంత ప్రముఖులకు భద్రత కల్పించే స్టేట్ గార్డ్ విభాగాధిపతిని పదవి నుంచి తప్పించింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోది మిర్ జెలెన్ స్కీ సహా మరికొందరు సైనిక అధికారులు రాజకీయ నేతలను హతమార్చేందుకు రష్యా పన్నిన కుట్రను తాము భగ్నం చేశామని ఉక్రెయిన్ అధికారులు కొద్దిరోజుల క్రితం ప్రకటించారు. ఈ ఘటనతో తన వ్యక్తిగత రక్షణను పర్యవేక్షించే విభాగాధిపతి (బాడీగార్డ్ చీఫ్)పై వేటు వేశారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో స్టేట్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్ అధిపతి సెర్గియ్ లియోని డోవిచ్ రుడ్‌ను తొలగించినట్లు వెల్లడించారు. అయితే ఆయన్ను తప్పించడానికి గల కారణాలను మాత్రం బయటపెట్టలేదు.

# ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు

>> చేసేందుకు వీలుగా అరెస్టు వారెంట్ జారీ చేయాలని మరో మెమో దాఖలు చేశారు. దీంతో ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌లు హైదరాబాద్ లోని తమ న్యాయవాదుల ద్వారా అరెస్టు వారెంట్‌ను ఆపాలని నాంపల్లి కోర్టులో ఆగమేఘాల మీద పిటిషన్లు దాఖలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌లో తాము అమాయకులమని చెప్పడంతో పాటు ఈ కేసులో విచారణాధికారులకు సహకరిస్తామని తమ అరెస్టుపై వారెంట్లను ఆపాలని వారు కోర్టును అభ్యర్థించారు. అయితే ఇప్పటి వరకు వీరిని భారత్‌కు రప్పించేందుకు చేసిన ప్రయత్నాలను పోలీసులు కోర్టుకు వివరించడంతో ఇద్దరి అరెస్టుకు వారెంట్ పొందడంలో సఫలమయ్యారు. దీంతో అమెరికాలో వున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులకు షాక్ తగిలిందని చెప్పాలి. వీరి అరె స్టుకు కోర్టు వారెంట్ జారీ చేయడంతో తదుపరి ప్రక్రియలో భాగంగా రాష్ట్ర పోలీసులు సిఐడికి ఈ కేసుకు సంబంధించి సమాచారం అందించి అక్కడి నుంచి సిబిఐకి వివరాలు తెలియచేసేందుకు కసరత్తులు చేబట్టారు. అనంతరం దీనిపై సిబిఐ అధికారులు ఫ్రాన్స్‌లో వున్న ఇంటర్‌పోల్ కార్యాలయానికి తెలంగాణలో వెలుగుచూసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల పాత్ర గురించి, ఫోన్ ట్యాపింగ్ గురించి వివరాలు వెల్లడించి రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యేలా చూస్తారు. ఇద ంతా జరిగేందుకు కొన్ని రోజుల గడువు పట్టే అవకాశం వున్నా ఒకసారి కోర్టు నుంచి అరెస్టు వారెంట్ జారీ అయ్యాక ఆగే సమస్యే వుండదని చెప్పాలి. ఇదే సమయం లో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యాక ఇంటర్‌పోల్ వేగంగా స్పందించి అమెరికాలో వున్న భారత రాయబార కార్యాలయానికి దీని పై సమాచారం అందజేస్తుంది. దీని తరువాత అమెరికా అధికా రులు తమ దేశంలో వుంటున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను భారత్‌కు వీలైనంత త్వరగా పంపించి వేస్తారు. దీనిని పోలీసు పరిభాషలో డిపోర్టైజేషన్ అంటారు. ఒక రకంగా చెప్పాలంటే రెడ్ కార్నర్ నోటీసు జారీ అయితే ఇంటర్‌పోల్ పరిధిలోని 196 దేశాల విమానాశ్రయాలలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు ఎక్కడ దిగినా వెంటనే అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకుని నేరుగా భారత్‌కు తరలిస్తారు.

ఇదే లుకవుట్ నోటీసు విషయంలో భారత్‌లోని విమానాశ్రయాలలో మాత్రమే అరెస్టు చేస్తారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు విచారణాధికారుల ఎదుట లొంగిపోయేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. అవమానకరరీతిలో రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయిన తరువాత, విమానాశ్రయాలలో పోలీసుల చేత అరెస్టవడం కంటే తామే ముందుగా పోలీసుల ఎదుట లొంగిపోవడం ఉత్తమంగా వారు భావిస్తున్నట్లు సమాచారం. తమ లొంగుబాటుపై ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు పోలీసులకు సమాచారం అందించారని తెలిసింది. అయితే వీరిద్దరు ఎన్ని రోజుల్లో లొంగిపోతున్నారనేది తెలియరావడం లేదు. దీనిపై పోలీసు అధికారులు కూడా మౌనం వహిస్తుండడం గమనార్హం.

# 2731 ఆర్టీసీ బస్సులు

>> ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు రోజువారీ నడిచే 1683 సర్వీసులతో పాటు 1048 ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 2731 బస్సులను వివిద ప్రాంతాలకు ఏపిఎస్‌ఆర్‌టిసి ఏర్పాటు చేసిందన్నారు. హైదరాబాద్‌లోని బిహెచ్ ఇఎల్, జీడిమెట్ల, ఈసిఐఎల్, మహాత్మా గాంధీ బస్ స్టేషన్, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, ఎంబిఎక్స్ ఆర్ పాయింట్ నుండి ప్రత్యేక బస్సులు నడుపబడుతున్నాయన్నారు. 11వ తేదీన బిహెచ్ఈఎల్ నుండి 158 స్పెషల్స్, జీడిమెట్ల నుండి 9 స్పెషల్స్, ఈసిఐఎల్ నుండి 13, ఎంబి ఎక్స్ ఆర్ నుండి 61, మహాత్మాగాంధీ బస్ స్టేషన్ నుండి 59, రాజీవ్ గాంధీ ఇంటర్నే షనల్ ఎయిర్ పోర్ట్ నుండి 2 స్పెషల్ బస్సులతో కలిపి మొత్తం 302 బస్సులు ఏర్పాటు చేశార న్నారు. అలాగే 12వ తేదీన బిహెచ్ఈఎల్ నుండి 112 స్పెషల్స్, జీడిమెట్ల నుండి 8 స్పెషల్స్, ఈసిఐఎల్ నుండి 11, ఎంబిఎక్స్ ఆర్ నుండి 40, మహాత్మాగాంధీ బస్ స్టేషన్ నుండి 27, రాజీవ్ గాధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుండి 2 స్పెషల్ బస్సులతో కలిపి మొత్తం 205 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయశామన్నారు. ఇప్పటికే హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుండి వచ్చే వారు ముందస్తు రిజర్వేషన్ చేయించుకోవడం వలన అన్ని బస్సులలో సీట్లు పూర్తిగా నిండి పోయినారన్నారు.

బెంగుళూరు నుండి వివిధ నగరాలకు 11వ తేదీన మొత్తం 323 బస్సులు, 12వ తేదీన రెగ్యులర్‌గా నడిచే బస్సులతో పాటు అదనంగా 269 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. బెంగుళూరు నుండి కడపకు 11వ తేదీన మొత్తం 56 బస్సులు, 12వ తేదీన 43, తిరుపతికి 11వ తేదిన 40, 12 వ తేదీన 36, కర్నూలుకు 11వ తేదీన 31, 12వ తేదీన 25, అనంతపురంకు 11వ తేదీన 55, 12వ తేదీన 47బస్సులను ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా విశాఖపట్నం, బాపట్ల, ఏలూరు, గుంటూరు, కాకినాడ, విజయవాడ తదితర ప్రాంతాలకు కూడా అదనపు బస్సులను ఏర్పాటుచేశా మన్నారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు    fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102 పేజీలు: 8+8 వెల: 8.00


అఫ్ఘాన్‌లో ముంచెత్తిన వరదలు, 300 మంది మృతి 5లో

బిజెపి నేతలపై లైంగిక వేధింపుల కేసు




శనివారం పిఠాపురంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, సభకు హాజరైన అశేష జనసందోహం

## ఇక కొన్ని గంటల్లోనే

# మీ తీర్పుకు 'సిద్ధం'

### చంద్రబాబు మాటలు నమ్మి మోసపోకండి

### పిఠాపురంను మరింత అభివృద్ధి చేస్తా

### బహిరంగసభలో సిఎం జగన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 11, ప్రభాతవార్త :** ఎన్నికల వేళ పిఠాపురంలో రాజకీయం రసవత్తరంగా మారింది, ఒకవైపు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇక నుండి పోటీ చేయడం దానికి తగ్గట్టుగా అధికార పార్టీ వైఎస్సార్సీ రాజకీయ చతురతను చూపుతున్నాయి. 2024 ఎన్నికల ప్రచారాలు ముగుస్తుండంతో చివరి రోజైన శనివారం పిఠాపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బహిరంగ సభను పార్టీ నిర్వహించింది. స్థానిక ఉప్పాడ బస్టాండ్ సెంటర్ల ఏర్పాటు చేసిన సభ కాకినాడ పార్లమెంటు అభ్యర్థి చలమలశెట్టి సునీల్, పిఠాపురం నియోజకవర్గ అభ్యర్థిని వంగా గీత ఆధ్వర్యంలో >>2

## రాష్ట్రానికి ప్రత్యేక హోదా

# పోలవరానికి నిధులు

### అధికారంలోకి వస్తే ఇస్తామన్న రాహుల్

### అవినీతివల్లే బిజెపికి భయపడుతున్న జగన్

### కడప న్యాయసభలో కాంగ్రెస్ అగ్రనేత



శనివారం కడపలో జరిగిన కాంగ్రెస్ న్యాయ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న రాహుల్‌గాంధీ , షర్మిల

**కడప, మే 11, ప్రభాతవార్త బ్యూరో:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సిబిఐ దాఖలు చేసిన చార్జీసీట్‌లో మాజీ సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు చేర్చలేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారం చివరిరోజు కడపలో జరిగిన న్యాయ సభలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ తాము చేసిన జోడో యాత్రకి రాజశేఖర రెడ్డి పాదయాత్ర స్ఫూర్తి అని కొనియాడారు. తన తండ్రి రాజీవ్‌గాంధీకి, రాజశేఖరరెడ్డికి మధ్య రాజకీయ సంబంధం కాకుండా సోదర భావం ఉండేదన్నారు. వైఎస్‌ఆర్ రాష్ట్రానికే కాదు దేశానికి కూడా మార్గదర్శి అన్నారు. తన తండ్రి నిష్క్రమణ తర్వాత రాజశేఖరరెడ్డి అన్ని విషయాల్లో చేదోడు వాదోడుగా ఉండేవారన్నారు. అంతేకాక వైఎస్‌ఆర్ ఎప్పుడు కాంగ్రెస్ సిద్దాంతానికి కట్టుబడి ఉండేవారని, బిజెపిని పూర్తిగా వ్యతిరేఖించేవారని అయితే జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం బీజేపీ నేతల వద్ద మోకరిల్లాడాని విమర్శించారు. దీనికి కారణం ఆయన మీద ఉన్న అవినీతి ఆరోపణలే అన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగాఇచ్చిన హామిలు అమలు కాలేదన్నారు. ప్రత్యేక హోదా ఇచ్చారా, పోలవరం పూర్తి చేశారా, కడప స్టీల్‌ప్లాంట్ నిరి ్మంచారా అని ప్రశ్నించారు. జగన్, చంద్రబాబు, పవన్‌లు బీజేపీ బి టీమ్‌గా మారి రాష్ట్ర ప్రయోజనాలను ప్రధాన మంత్రికి తాకట్టు పెట్టారని తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు. మోడీకి వ్యతిరేకంగా మాట్లాడితే సిబిఐ, ఇడిలు ప్రయోగిస్తారని బయపడుతున్నారని ఎద్దేవ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు లభించే అన్ని వసతులు రాజ్యాంగం ద్వారానే సంక్రమి స్తాయని అలాంటి రాజ్యంగాన్ని నాశనం చేయాలని మోడీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అదే జరిగితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ కోట్లాది మంది పేద ప్రజలజీవితాల్లో వెలుగు నింపాలని ప్రయత్నిస్తుంటే నరేంద్రమోదీమాత్రం సంపన్నులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. ఈఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంతథ్యం అనితాము అధికారం లోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక >>2



## కాంగ్రెస్‌కు ఎటిఎంలా

# తెలంగాణ

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శ

**వికారాబాద్, మే 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఢిల్లీ కాంగ్రెస్ పార్టీకి ఎటిఎం లా మారిందని, రాష్ట్రంలో ఆర్‌ఆర్ టాక్స్ నడుస్తుందని, ఆర్‌ఆర్ అంటే రాహుల్, రేవంత్ రెడ్డి టాక్స్ అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో బిజెపి జనసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హాజరై ప్రసంగించారు. అయోధ్య రామమందిరం విషయంలో 70 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ నాన ్చతూ ఏమీ చేయలేక పోయిందని అమిత్ షా విమర్శించారు.

ప్రధాని మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో రామ్‌మందిరం నిర్మించారని హర్షం వ్యక్తంచేశారు. కనీసం ప్రాణ ప్రతిష్ట సమయంలోన ూ కాంగ్రెస్ నేతలు పాల్గొన లేదని గుర్తు చేశారు. ఓటు బ్యాంకుకు భయపడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు కాలేదని >>2

# పోలింగ్‌కు గట్టి భద్రత

### • సిఇఒ ముఖేష్ కుమార్ మీనా • ఆ ఆరు నియోజకవర్గాల్లో

### ఉదయం 7 గం. నుంచి సాయంత్రం 4 వరకే పోలింగ్

**విజయవాడ మే 11 ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌ను ఈ నెల 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5గంల వరకు నిర్వహిస్తామని ఎపి ఎన్నికల సంఘం ముఖ్య అధికారి ముఖేష్‌కుమార్ మీనా వెల్లడించారు. మావోయిస్టు ప్రాబల్యం ఉన్న అరకు, పద్రో. కురుపాం,. సరూరు నియోజకవర్గాల్లో సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. అయితే పోలింగ్ సమయం ముగిసే సమయానికి క్యూలైనులో ఉన్నవారికి మాత్రం ఓటు వేసేంతవరకు అవకాశం కల్పిస్తామన్నారు. ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆ రోజు ఎన్నికల యంత్రాంగం చేయాల్సి న ఏర్పాట్లను ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వివరిస్తూ పోలింగ్ జరిగే ప్రతి చోట మెడికల్ అటెండెంట్‌తో పాటు తగిన సంఖ్యలో మెడికల్/ ఫస్ట్ ఎయిడ్ కిట్‌లను అందుబాటులో ఉంచాలన్నారు.

పోలింగ్ పార్టీలు, ఓటర్లు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకై ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయాలన్నారు. వడదెబ్బ విషయంలో చేయవలసినవి మరియే చేయకూడని వాటిపై హ్యాండ్ బిల్ ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సరఫరా చేయాలన్నారు. బీఎల్‌ఓతో ఓటింగ్ అసిస్టెంట్ బూత్‌లు, అల్ఫాబెటికల్ క్రమంలో ఓటర్ల జాబితా, పీడబ్ల్యూడీ, వృద్ధాప్య ఓటర్లకు సహాయం అందించాలన్నారు. మీడియా కంట్రోల్ రూమ్, కమ్యూనిటీ కంట్రోల్ రూమ్ మరియు వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్‌లతో కూడిన జిల్లా కంట్రోల్ రూమ్ తప్పకుండా పని చేస్తుండాలన్నరు. ఇవిఎమ్ మెషీన్ల ట్రబులూటింగ్ కోసం సమర్థవంతమైన పోలింగ్ రోజున ఇవిఎమ్ మోషీన్లపై ఫిర్యాదులు అందిన 15-20 నిమిషాలలోపే మెషీన్ల మరమ్మత్తుకు/రిప్లేస్‌మెంట్కు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ఏజెంట్ అదే పోలింగ్ స్టేషన్ నుండి లేదా పొరుగున ఉన్న పొలింగ్ స్టేషన్‌కు చెందిన వ్యక్తి అయి ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేకుంట్లే అదే అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఓటరు అయ్యేలా చూడాలన్నారు.

ప్రతి అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంట్ ప్రతి పిఎస్ వద్ద ఒక పోలింగ్ ఏజెంట్‌ను మరియే ఇద్దరు రిలీఫ్ ఏజెంట్‌లను నియమించేకోవచ్చని, అయితే పిఎస్ లోపల ఒక సమయంలో, ఒక ఏజెంట్ మాత్రమే ఉండాలన్నారు. పోల్ ఫిర్యాదు నిర్వహణ మరియు సమాచార నిర్వహణ కోసం సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. వెబ్‌కాస్టింగ్ కెమెరాలు ఓటు వేసే కంపార్టుమెంట్లు మినహా గరిష్ఠంగా కనిపించే విధంగా ఉంచాలన్నారు. వెబ్‌కాస్టింగ్ ప్రసారం డిస్ట్రిక్ట్ కంట్రోల్ రూమ్ మరియు సిఇఒ కంట్రోల్ రూముకే పరిమితం చేయయాలని, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ లేదా యూట్యూబ్‌లో లేదా వేరే వ్యక్తికి ప్రసారం



చేయకూడదు అన్నారు. పోలింగ్ రోజున పిఎస్ చుట్టూ 200మీటర్ల పరిధిలో ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు. పోలింగ్ స్టేషన్‌కు 200 మీటర్లకు పైబడిన దూరంలో అభ్యర్థి ఎన్నికల బూత్‌ను ఒక టేబుల్, కుర్చీలతో ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. అబ్జర్వర్ మరియు అధీకృత ఎన్నికల /పోలీస్ అధికారులు మినహా ఏ వ్యక్తి కూడా పోలింగ్ స్టేషన్ పరిసరాల్లో (పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల పరిధిలో) మొబైల్/వైర్‌లెస్ సెట్‌లను తీసుకెళ్లడానికి లేదా ఉపయోగించడానికి అనుమతించకూడదన్నారు. >>2



# విపక్షాల విష ప్రచారానికి తెర

### వైఎస్సార్సీకే తిరిగి పట్టం: సజ్జల రామకృష్ణా రెడ్డి

**విజయవాడ,మే11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మరో సారి ప్రజలు తమ పార్టీకి అధికారాన్ని అప్పగించనున్నారని వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఇక విపక్షాల విష్ప్రచారానికి తెరపడినట్టేనని అన్నారు. సిఎం జగన్ గత ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను99 శాతం అమలు చేసారన్నారు. ఇప్పుడు అమలు చేయగలిగిన వాగ్దానాలతో ప్రజల ముందుకు వచ్చారన్నారు. మీడియాతో మాట్లాడుతూ సిఎం జగన్ రాజకీయాల కోసం వాగ్దానాలు, జిమ్మిక్కులు చేయడం రాదన్నారు. ప్రజలకు అబద్దపు వాగ్దానాలు చేయరన్నారు. చేయగలిగిన వాగ్దానాలను మాత్రమే చేస్తానంటారన్నారు. గత ఎన్నికల ప్రణాళికలో 99శాతం వాగ్దానాలను అమలు చేసారన్నారు. అందుకే అన్ని వర్గాలు ఆయనను తమ అక్కున చేర్చుకున్నాయన్నారు.

కాపు నేస్తం ద్వారా ఆ సామాజిక వర్గీయులకు, ఇబిసి నేస్తం అగ్రవర్ణ పేదలకు సీఎం జగన్ అండగా నిలిచారన్నారు. ఈ వర్గాలన్ని ఆయనన్ను తమ సొంత ఇంటి మనిషిగా భావించి ఆదరిస్తున్నారన్నారు. సీఎం జగన్‌ను చంద్రబాబు రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక జనసేన, బిజెపిని కలుపుకుని కూటమిగా వస్తున్నారన్నారు. ఆయన సిక్స్ పాయిట్స్ నో, ఇంకా ఎన్నో వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. జగన్ చేయగలిగిందే చేస్తానని ప్రజలకు ధైర్యంగా చెప్పేసారన్నారు. ఆయన ఇప్పటికే చేసిన వాగ్దానాలను అమలు చేసి, మళ్ళీ ప్రజల తీర్పు కోరుతున్నారన్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు, బిజెపి భాగస్వామ్య ప్రభుత్వ, వారి మద్దతుదారు జనసేన పార్టీలు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదన్నారు. అందుకే జగన్ తమకు ఇచ్చిన మాటమీద ఉంటారనే నమ్మకంతో ఓటు వేసారన్నారు. దేవుని దయవలన, ప్రజల ఆదరణతో వారికిచ్చిన వాగ్దానాలు జగన్ అమలు చేసారన్నారు.

మళ్లీ గతంలో ఇచ్చిన వాగ్దానాలను అనుసరించి అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ. లబ్ధి రెట్టింపు చేస్తూ కొత్తగా 9హమీలు ఇచ్చారన్నారు. ఆయనకు, తమ పార్టీకి కీలక క్యాంపెయినర్లు ప్రజలే అన్నారు. చంద్రబాబు అండ్‌కో ఒక మేనిఫెస్టోతో ముందుకు వచ్చిందన్నారు. ప్రజలు ఎవ్వరి పక్షాన నిలుస్తారనేది, వారి ఇష్టానికే జగన్ వదిలేసారన్నారు. తాను మంచి చేస్తేనే ఓటు వేయమని ప్రజలను సిఎం జగన్ అడుగుతున్నారన్నారు. టిడిపి అధినేత రాజకీయ ఉన్మాదిగా >>2



## ఎన్నికల నేపథ్యంలో

# 2731 ఆర్టీసీ బస్సులు

### ఓట్లు వేయడానికి వచ్చే ప్రజలను తిరిగి తీసుకు వెళ్లేందుకు ప్రత్యేక సర్వీసులు

### ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు

**సచివాలయం. మే 11. ప్రభాతవార్త:** మే 13వ తేదీన సార్వత్రికఎన్నికలు జరుగుతున్న నేపధ్యంలో పొరుగు రాష్ట్రాల నుండి మన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ఓటు వేసేందుకు వచ్చే ప్రయాణీలకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఏపిఎస్ ఆర్‌టిసి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు సంస్థ ఎండి సిహెచ్.ద్వారకా తిరుమలరావు తెలిపారు. మే 8 నుండి 12 తేది వరకు హైదరాబాద్ నుండి వివిధ ప్రాంతాలకు రెగ్యులర్‌గా నడిచే 339 సర్వీసులతో పాటు అదనపు సర్వీసులు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ ప్రత్యేక బస్సు లు కూడా సాధారణ చార్జీలతోనే నడపబడతాయన్నారు. హైదరాబాదు నుండి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు రోజూ నడిచే 339 సర్వీసులతో పాటు 11వ తేదీన 302 మరియు 12న 205 ప్రత్యేక బస్సు లు >>2

## లొంగుబాటలో

# ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు

### ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్, మే 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా వుండి అమెరికాలో తలదాచుకున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవణ్ రావు పోలీసులకు లొంగిపోయేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. దీనిపై వారిద్దరు ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మం డల పోలీసులకు సమాచారం అందించారని సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు ప్రధాన నిందితుడు (ఎ1)గా వుండగా శ్రవణ్ రావు ఎ6 నిందితుడుగా వుండడం తెలిసిందే. ఈ కేసులో వీరిద్దరిని ఆలస్యంగా గత ఏప్రిల్ 29వ తేదీన నిందితుల జాబితాలో చేర్చిన పోలీసులు మొదట లుకవుట్ నోటీసు జారీచేసి వారిని భారత్‌కు రప్పించేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసేందుకు వీలుగా నాంపల్లి కోర్టు నుంచి శుక్రవారం నాడు అరెస్టు వారెంట్ పొందడం తెలిసిందే. నిబంధనల మేరకు విదేశాల్లో వుండే నేరగాళ్లను భారత్‌కు రప్పించేందుకు పోలీసులు మొదట ఎల్‌ఓసి జారీ చేసి దీనిపై వారి కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేసి, వారిచేత నేరగాళ్లపై ఒత్తిడి తెస్తుంటారు. గతంలో భారత్‌లో నేరాలు చేసి విదేశాల్లో తలదాచుకున్న అనేక మంది నేరగాళ్ల విషయంలో పోలీసులు ఇదే అస్త్రాన్ని ప్రయోగించి విజయం సాధించడంతో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల విషయంలో ఇదే ఎత్తుగడను ఎంచుకున్నా రెండు నెలలు కావస్తున్నా పెద్దగా ప్రయోజనం కలగలేదు. ఈ విషయంలో వారి కుటుంబ సభ్యులతో పోలీసులు పలు దఫాలు మాట్లాడి, ఒత్తిడి తెచ్చినా అమెరికాలోని ఇల్లినాయిస్‌లో వున్న ప్రభాకర్‌రావు, మియామిలో వున్న శ్రవణ్ రావు స్పందించలేదు. దీంతో పోలీసులు తప్పనిసరిగా చివరి అస్త్రం కింద ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై రెడ్ కా ర్నర్ నోటీసు జారీ చేసేందుకు వీలుగా నాంపల్లి కోర్టులో మొదట ఒక మెమో దాఖలు చేశారు. ఇందులో ఫోన్ ట్యాపింగ్ కేసులో వీరిద్దరిని నిందితులుగా చేర్చిన విషయాన్ని, అమెరికాలో వున్న వీరిని విచారించాల్సి న అవసరాన్ని తెలిపారు. దీని తరువాత రెడ్ కార్నర్ నోటీసు జారీ >>2


సాధారణ ఎన్నికలు - 2024
లోక్‌సభ మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ఎన్నికల పర్వం దేశానికి గర్వం
ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు -2024
సాధారణ ఎన్నికలు
పోలింగ్ తేది: 13.05.2024
మీ పోలింగ్ స్టేషన్ లొకేషన్ మరియు బిఎల్‌ఓ వివరాలు తెలుసుకోండి
కాల్ 1950 టోల్ ఫ్రీ
voter Helpline App or electoralsearch.eci.gov.in
QR కోడ్‌ను స్కాన్ చేయండి
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఖరీఫ్ సీజను ముంచుకొస్తుండగా, మరో వైపు దేశంలో వాతావరణం నప్రధానంగా వేసవి, రుతుపవనాల పరిస్థితులు క్లిష్టంగా ఉన్నాయి. ప్రధానంగా ఖరీఫ్ వ్యవసాయ నైరుతి రుతుపవనాలపైనే ఆధారపడిఉంది. సకాలంలో రుతుపవనాలు వచ్చి, సమృద్ధిగా వర్షాలు కురిస్తేనే ఖరీఫ్ సాగు ముందుకు సాగే అవకాశం ఉంటుంది. ఏప్రిల్ నుండిజూన్ మధ్య కాలంలో గుజరాత్, మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లు వేడి గాలులకు గురయ్యే ప్రాంతాలుగా అంచనా వేసింది. అధిక సంఖ్యలో రోజుల తరబడి వేడితరంగాలు వీయడంతో ముఖ్యంగా దీనిప్రభావం వ్యవసాయంపై పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనికి తగినట్లుగా ఈవేసవిలో రిజర్వాయర్లలో నీటిమట్టాల స్థాయి గణనీయంగా తగ్గడం ఆందోళన కలిగించే అంశం. గత ఏడాది ఇదే సమయంలో 43 శాతంగా ఉన్న రిజర్వాయర్లలోని నీటి మట్టాలు ప్రస్తుతం 36శాతం వద్ద ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో రుతుపవనాలు సమయానికి రావడం చాలా ముఖ్యం. సకాలంలో రుతుపవనాలు వచ్చి వర్షాలు కురియాల్సిన అవసరం ఉంది. లేకుంటే దాని ప్రభావం ఖరీఫ్‌పంటల సాగుపై చూపే ప్రమాదం ఉంది. దేశవ్యాప్తంగా 150 రిజర్వాయర్లను కేంద్ర జలసంఘం ప్రతీ వారం పర్యవేక్షిస్తుంది. పూర్తి రిజర్వాయర్ స్థాయి (ఎఫ్ ఆర్‌ఎల్)వద్ద మొత్తం ప్రత్యక్షసామర్థ్యంసుమారు 179 బిలియన్ క్యూబిక్ మీటర్లుగాఉంది. దేశంలోని రిజర్వాయర్లలో నీటి మట్టాలు పెంచే విషయంలో వర్షాలు చాలాముఖ్యం. రుతుపవనాలు సాధారణంగా జూన్ నుండి సెప్టెంబరు కాలంలో అందుతాయి. అక్టోబరు, డిసెంబరు మధ్య తక్కువ కాలవ్యవధి ఉన్నఈశాన్య రుతుపవనాలకు పరిమితమైన రాష్ట్రాలు లోబడి ఉంటాయి. ప్రస్తుతం భూమధ్యరేఖ పసిఫిక్ మధ్యస్థ పరి స్థితులున్నాయి. తాజా మాన్‌సూన్ మిషన్ క్లైమేట్ ఫోర్‌కాస్ట్ సిస్టమ్ (ఎంఎంసిఎఫ్‌ఎస్) అంచనా ప్రకారం ఎల్‌నినో పరిస్థితి యొక్క బలం రాబోయే ఖరీఫ్ సీజనులో బలహీనపడి తర్వాత తటస్థంగా మారే అవకాశం ఉంది.

# ఖరీఫ్‌కు కలిసొచ్చే కాలమేనా?

సిహెచ్ వి వి రఘుబాబు

మరికొన్ని రోజుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు, దేశ వ్యాప్తంగా ఖరీఫ్ పంటకాలం ప్రారంభంకానుంది. ఈ సమయంలో వచ్చే వర్షాకాలంలో సకాలం రుతు పవనాలు ప్రవేశించి సాధారణ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉన్నాయనేది ప్రభుత్వ, ప్రైవేటు వాతావరణ సంస్థల తొలి విడత అంచనాలు వెల్లడిస్తున్నాయి. దక్షిణాది పాటు, వాయువ్య, పడమర రాష్ట్రాలు, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో సాధారణ వర్షపాతం ఉంటుందని తేల్చాయి. జూన్ నెల ప్రారంభం కాగానే ఎల్‌నినో ప్రభావంవల్ల కేరళ, కర్ణాటక, గోవా, కొన్ని దక్షిణాది ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక వర్షాలు కురుస్తాయని అంచనా. ఇక భారత వాతావరణ శాఖ రుతుపవనాలు, వర్షపాతం అంచనాలను ఈ నెల15వ తేదీన విడుదల చేయనుంది. సకాలం రుతుపవనాల రాక, సాధారణ వర్షపాతంతో వర్షాధార రైతులకు ఎంతో మేలు జరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. దేశంలో అత్యధిక మంది రైతులు వర్షాల మీద ఆధారపడి పంటలు ఖరీఫ్ పంటలను పండిస్తున్నారు. వర్షపాతం సాధారణం కంటే ఎక్కువ లేదా తక్కువ ఉన్నా ఇటువంటి ప్రాంతాల్లోని రైతులు భారీగా నష్టపోయే వీలుంది. అయితే గతఏడాది ఖరీఫ్ సీజన్‌లో కూడా ఇలాగే వాతావరణసంస్థలు అంచనా వేసినా రుతుపవనాల రాకతోపాటు, వర్షపాతంలో లోటు ఏర్పడింది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు, పలు రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి చివరకు రిజర్వాయర్లలో నీరు లేక ఖరీఫ్ పంటలు ఎండిపోయాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఖరీఫ్ సీజనుపై తెలుగు రాష్ట్రాల్లో ఒక పక్క ఆందోళన ఉన్నా, మరోపక్క ఆశాజనకంగా ఉంటుందనే ఆశ కూడా రైతుల్లో ఉంది. వచ్చే ఖరీఫ్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎరువులపై భారీగా రాయితీని ఇచ్చేందుకు కేంద్రం రూ.24,420 కోట్లను కేటాయించింది. దీంతో ఖరీఫ్ పంటకు ఫాస్ఫేటిక్, పొటాష్ తదితర ఎరువులపై సబ్సిడీగా ఖర్చు చేయనుంది. నత్రజని కిలోకు రూ.47.02, ఫాస్ఫేట్ రూ.28.72 ,పొటాష్ రూ.2.38, సల్ఫర్‌పై సబ్సిడీగా కిలోకు రూ.1.89గా నిర్ణయించింది. డిఏపికి 50 కిలోలబస్తాకు రూ.1,350,ఎంఒపి ఒక్కో బ్యాగ్‌కు రూ.1,670, ఎన్‌పికెకు రూ.1,470 చొప్పున అందుబాటులో ఉంచుతోంది. కాగా తెలంగాణలో వచ్చే నెలలోనప్రారంభమయ్యే ఖరీఫ్ (వానాకాలం) సీజనులో అన్ని పంటలూ కలిపి మొత్తంగా 1.50 కోట్ల ఎకరాల్లో సాగవుతాయని వ్యవసాయశాఖ అంచనా. ఇందులో ప్రధానంగా 65 లక్షల ఎకరాల్లో వరి, మరో 60.53 లక్షల ఎకరాల్లో పత్తి ఉంటుంది. అలాగే 10లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, సోయాబీన్, కందులు 5 లక్షల ఎకరాలు, మినుములు, చిరుధాన్యాల తదితర పంటలు కలిపి మరో 2 లక్షల ఎకరాల్లో, వేరుశెనగ, పెసలు, జొన్న లక్షఎకరాల చొప్పున సాగు చేస్తారని



అంచనా. ఇందుకుగాను 16.50 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలు, 121.16 లక్షల ప్యాకెట్ల పత్తి, 48 వేల క్వింటాళ్ల మొక్కజొన్న విత్తనాలను సిద్ధం చేస్తోంది. ఇక 4.50లక్షల టన్నుల యూరియాను బఫ్ స్టాక్‌గా ఉంచాలని నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా 24 లక్షల టన్నుల మేరఎరువులు అవసరం అవుతాయని ప్రతిపాదించింది. ఇందులో ఒక్క యూరియానే 10.40లక్షల టన్నులు వినియోగం అవుతుందని లెక్కకట్టింది. డిఏపి 2.40 లక్షల టన్నులు, ఎన్‌పికె 10 లక్షల టన్నులు, ఎంఒపి 60 వేల టన్నులు, ఎస్ఎస్‌పి 1 లక్ష టన్నుల మేర రైతులకు అందుబాటులో ఉంచాలని నిర్ణయించింది. అలాగే అత్యధికంగా మే, జూన్ నెలల్లో ఒక్కో నెలకు 4.60 లక్షల టన్నుల చొప్పున ఎరువులను సిద్ధం చేయనుంది. ఈ విధంగా ఈరెండు నెలలకు 9.20లక్షల టన్నుల ఎరువులను కేటాయించనుంది. ఇక ఖరీఫ్ పంటల రుణ పరిమితిని 10 శాతం చొప్పున పెంచుతూ రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ సిరఫారసు చేసింది. ఎకరానికి వరికి రూ.45 వేలు, విత్తన వరి రూ.50 వేలు, జొన్న రూ.20 వేలు, సజ్జ రూ.17 వేలు, మొక్కజొన్న రూ.34వేలు, కంది రూ.24 వేలు, మినుము రూ.21 వేలు, పెసర రూ.22 వేలు, వేరుశెనగ రూ.30 వేలు, నువ్వులు రూ.21 వేలు, పత్తి రూ.46 వేలు, చెరకు రూ.84 వేలు పెంచుతూ సిఫారసు చేసింది. అయితే ఏటా పెరుగుతున్న పెట్టుబడులకు అనుగుణంగా మాత్రం ఈ పెంపుదల ఉండటం లేదు. దీంతో వచ్చే పంటలు పండించేందుకు అవసరమైన పెట్టుబడి కోసం ప్రైవేటుకు అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడుతోంది. మరోపక్క ఖరీఫ్ నుండి కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బివై) పంటల బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ఇందుకుగాను రైతులు చెల్లించాల్సిన బీమా ప్రీమియంలో 50 శాతం మేర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. ఇందులో రాష్ట్ర వాటాగా ఖరీఫ్, రబీ సీజన్లకు రూ.3 వేల కోట్ల మేర భరించాల్సి ఉంటుందని అంచనా. పంట నష్టాన్ని ఇప్పటి వరకూ మండలం యూనిట్‌గా తీసుకుని అంచనా వేసేవారు. దీనిపై పలు విమర్శలు, అభ్యంతరాలు రావడంతో ఇప్పుడు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో 2019-20 సంవత్సరం నుండి పంటల బీమాను గత ప్రభుత్వం నిలిపివేసింది. అప్పటి నుండి రాష్ట్రంలో పంటల బీమా పథకం ఏదీ అమల్లో లేకుండా పోయింది. ఫలితంగా అకాల వర్షాలు, వడ గండ్ల వానలు, కరువు పరిస్థితులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు బీమా పరిహారం లేకుండా పోయింది. తాజాగా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ప్రధానమంత్రి ఫసల్ బీమాలో చేరుతుండటంతో ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలు, రైతులను కాపాడే వీలు కలుగనుంది. కాగా ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్‌లోఅన్ని పంటలు కలిపి దాదాపు 90 లక్షల ఎకరాల్లో సాగు చేసేవీలుంది. ఇందులో వరివిస్తీర్ణం సుమారు 41 లక్షల ఎకరాలు కాగా, వేరుశెనగ 19 లక్షల ఎకారాలు, 15 లక్షల ఎకరాల్లో పత్తి, 7 లక్షల ఎకరాల్లో కందులు, 4లక్షల ఎకరాల్లో చెరకు, 3లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేసే వీలుంది. ఇందుకు గాను మొత్తం సుమారు 200 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో 7 లక్షల క్వింటాళ్ళ వరకూ విత్తనాలను సబ్సిడీపై అందించాలని ఆంధ్రప్రదేశ్ సర్కార్ నిర్ణయించింది. వరి విత్తనాలను జూన్ మొదటి వారంలో, వేరుశెనగ విత్తనాలను ఈ నెల మూడవ వారం నుండి పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లుచేస్తోంది. గిరిజన ప్రాంతాల్లో వరి, వేరుశెనగ విత్తనాలను త్వరలో పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. వచ్చే ఖరీఫ్ సీజనుకు సంబంధించి పత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయల విత్తనాలను రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకే) ద్వారా అందించే ఏర్పాట్లు చేసింది. ఇదే సమయంలో విత్తనాలతో పాటు దాదాపు 19లక్షల టన్నుల ఎరువులను కూడా ఖరీఫ్ సీజన్‌ల పంపిణీ చేయనుంది. ప్రధానంగా రైతులకు ఎరువుల కొరత రాకుండా ఆర్బీకేల్లో సుమారు 2 లక్షల టన్నుల వరకూ ఎరువులు నిల్వలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇక ఈ ఆర్బీకేల ద్వారా వచ్చే ఖరీఫ్ సీజనులో 30 శాతం ఎరువులు, 10శాతం పురుగు మందుల పంపిణీ చేపట్టాని లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ●

రాష్ట్రం

ఒడిశా

అందరిదీ ఒకదారి..ఒడిశాది మరోదారి అంటుంటారు. దానికి కారణం సిఎం నవీన్‌పట్నాయక్ విలక్షణ విధానాలే. ఆయన ఎవరికీ శత్రువుకాదు. కానీ రాసుకు పూసుకు తిరిగే మిత్రుడూ కాదు. అటు లోక్‌సభ ఎన్నికలతోపాటు ఒడిశా అసెంబ్లీకి కూడా ఇప్పుడే ఎన్నికలు జరుగుతూండడంతో నవీన్‌ను ఎలాగైనా తమవైపు తిప్పుకొనడానికి బిజెపి, కాంగ్రెస్‌లు ప్రయత్నించి విఫలమైన తరుణంలో ఒడిశాలోఎటువంటి ఫలితాలు లభిస్తాయనేది ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది. తండ్రి బిజూపట్నాయక్ కంటె ఒడిశాలో బలమైనముద్ర వేసిన నేతగా, సిఎంగా నవీన్‌కు దేశమంతా మంచి పేరు ప్రతిష్టలే ఉన్నాయి. ఏవోకొన్ని ఆరోపణలున్నా అవినీతి కుంభకోణాలలో వినిపించని పేరు ఆయనది. 'నేను, నారాష్ట్రం' అనుకోవడమే తప్ప జాతీయ రాజకీయాలలోకి ఎగబాకాలనీ, ప్రధానమంత్రి కావాలనీ తపించని నేత కూడా ఆయనే. ఆయన సమకాలికులలో ఇతర సిఎం లందరూ ఏదోవిధంగా జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పి పిఎం అవ్వాలనుకున్నవారే. మమత, మాయావతి, జయలలిత, చంద్రబాబు, ములాయంసింగ్..ఇలా చాలామంది ముఖ్యమంత్రులు జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పారుగాని, నవీన్ మాత్రం ఒడిశా దాటి వెళ్లడానికి అంతగా ఎప్పుడూ ప్రయత్నించలేదనే చెప్పాలి. అందుకేనేమో! సిఎంగా దేశంలో సరికొత్త రికార్డు సృష్టించిన జ్యోతిబసు కంటె ముందుకు వెళ్లారు. సిక్కిం మాజీ సిఎం పవన్‌కుమార్ చామ్లింగ్ ఒక్కరికే 24సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన రికార్డు ఉంది. ఆయన తర్వాత ఇంతకుముందు బెంగాల్ మాజీ సిఎం జ్యోతిబసు రెండోస్థానంలో ఉన్నారు. కానీ ఇప్పుడాస్థానాన్ని నవీన్ పట్నాయక్ ఆక్రమించారు. ప్రస్తుతం ఐదోసారి సిఎంగా కొనసాగుతున్న నవీన్ వచ్చేవారం ఒడిశా అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో మళ్లీ విజయం సాధిస్తే దేశంలో అత్యధికకాలం పదవిలో ఉన్న సిఎం స్థానాన్ని అధిరోహిస్తారు. 1997 నుంచి బిజూ జనతాదళ్ (బిజెడి) అధ్యక్షుడిగా ఉన్న నవీన్ ఈసారి అధికారంలోకి రాకుండా అడ్డుకోనడానికి బిజెపి చాలా గట్టి ప్రయత్నాలే చేస్తోంది. నిజానికి ప్రధాని మోడీకి నవీన్ మిత్రుడే. అందుకే పొత్తు పెటుకోవాలని బిజెపి చాలా ప్రయత్నాలు చేసింది.

# మళ్లీ అదే గాలి!

ఎ.వి.వి ప్రసాద్

కానీ వాటన్నిటిని సున్నితంగానే తిరస్కరించి బిజెడి ఒంటరిగానే బరిలోకి దిగింది. గతంలో 2000 సంవత్సరంలో బిజెపితో కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నవీన్ తర్వాత పొత్తు బెడిసికొట్టడంతో ఒంటరిగానే దూసుకుపోతున్నారు. బిజూపట్నాయక్ అంటే ప్రధాన మోడీకి చాలా ఇష్టం. ఆ కారణంతోనే ఈ ఎన్నికలలో బిజెడితో పొత్తుకుదుర్చుకుని ఎంపి సీట్లు మరిన్ని సాధించాలని మోడీ ప్రయత్నించారు.



నవీన్ పట్నాయక్

అయితే అది సాగకపోవడంతో కీలకరాష్ట్రమైన ఒడిశాపై బిజెపి ఆశలు వదులుకో వలసిన పరిస్థితి ఏర్పడింది. బిజెపి పూర్తిగా మోడీ ఆకర్షణపైఆధారపడి ఉన్నట్లుగా, బిజెడి నవీన్ పట్నాయక్‌పై ఆధారపడి ఉంది. అయితే వారిద్దరి మధ్య పొత్తు కుదరకపోవడంతో, ఆ అవకాశాన్ని తాను ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ యత్నించింది. ఓట్ల శాతాన్ని పెంచుకొని పూర్వవైభవం సాధించాలన్నది కాంగ్రెస్ ధ్యేయం. బిజెపి, బిజెడి ఒక్కటే అనే వాదనతో కాంగ్రెస్ ప్రచారం చేస్తున్నా, నవీన్ అభివృద్ధి కార్యక్రమాలు తమను మళ్లీ అధికారంలోకి తెస్తాయని బిజెడి భావిస్తోంది. సీట్ల పంపిణి కుదరకపోవడంతో ఆ రెండుపార్టీలు దూరంగానే ఉన్నా లోపాయికారీగా మద్దతు ఇచ్చుకుంటున్నాయనే అభిప్రాయం వినిపిస్తోంది. గతంలో బిజెడి, కాంగ్రెస్ మధ్య పోటీ ఎక్కువ ఉండేది. 2019లో కాంగ్రెస్‌ను వెనక్కి నెట్టి బిజెపి ముందుకు వచ్చింది. ఆ సంవత్సరం బిజెడి 12 లోక్‌సభ, 112 అసెంబ్లీ సీట్లు దక్కించుకోగా, బిజెపి 8 లోక్‌సభ, 23 అసెంబ్లీ స్థానాలలో విజయం సాధించింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క లోక్‌సభ, 9అసెంబ్లీ సీట్లు మాత్రమే లభించాయి. ఆ తర్వాత నుంచి కాంగ్రెస్ ఒక ప్రతిపక్షంగా కూడా కనిపించలేకపోయింది. గతంలో సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ తరువాత క్రమంగా పట్టు కోల్పోవడంతో బిజెడి తెరపైకి వచ్చింది. అధికారంలో బిజెడి కొనసాగినా, బిజెపి కూడా ఆతానులో ముక్కలాగే చెలామణి అయింది. ఆ క్రమంలో కాంగ్రెస్ పూర్తిగా నష్టపోయింది. 2019లో బాగా బలహీనపడి మూడోస్థానానికి వచ్చిన కాంగ్రెస్ ఈసారి బిజెడి, బిజెపి వ్యతిరేక ఓట్లు సాధించేందుకు గాలం వేస్తోంది. కాంగ్రెస్ ఓట్ల శాతం పెరిగితే దాని వల్ల బిజెడికి లాభంచేకూరుతుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కాంగ్రెస్, బిజెడి మధ్య చీలడంవల్ల ప్రయోజనం బిజెడికే ఎక్కువ కలుగుతుంది. అదే జరిగితే పాతికేళ్ల నవీన్ పాలనకు తెరపడుతుంది. కానీ అది జరగదనీ, ఈపర్యాయం కూడా నవీన్ పట్నాయక్‌నే ముఖ్యమంత్రి పదవి వరిస్తుందనీ బిజెడి నేతలుపేర్కొంటున్నారు. అసెంబ్లీ దక్కకపోయినా, లోక్‌సభ సీట్లు తమకు ఎక్కువగా లభిస్తే చాలునన్న తీరుతో బిజెపి కనిపిస్తోంది. ప్రధాని మోడీ ఒడిశాలో పలుమార్లు ప్రచారంలో పాల్గొనడమేగాక, ఈసారి పునర్వైభవంతో ఓట్లు సాధించాలని భావించారు. అయితే బిజెడి నిశ్శబ్దంగా ముందుకు దూసుకుపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుతం లోక్‌సభతోపాటు ఎపి, ఒడిశా, అరుణాచల్, సిక్కిం అసెంబ్లీకు కూడా ఎన్నికలు జరుగుతున్నాయి. రేపు అంటే 13న రాష్ట్రంలో మొదటి విడతపోలింగ్ జరుగనుంది. తర్వాత 20,25, జూన్ 1న జరిగే మరో మూడు విడతల్లో కూడా రాష్ట్రంలో పోలింగ్ జరుగనుంది. ఈ ఎన్నికల్లో మళ్లీ బిజెడి విజయం సాధిస్తే పట్నాయక్ దేశంలోని ముఖ్యమంత్రులలో అగ్రస్థానం అధిరోహిస్తారనే చెప్పాలి. 21లోక్‌సభ సీట్లలో బిజెపి గత ఎన్నికల్లో 8చోట్ల విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో 400 సీట్లు దాటుతాయి. అందుకే అసెంబ్లీ సీట్లలో బిజెపి మద్దతు, లోక్‌సభ సీట్లలో బిజెడి మద్దతు పొందడానికి ఆరెండు పార్టీలు వ్యూహం పన్నినట్లు తెలుస్తోంది. ఓటర్లు ఏం చెబుతారో చూడాలి. ●

దేశం

లిథువేనియా

ఐరోపా ఖండంలోని అత్యంత కీలక దేశంగా ఉన్న లిథువేనియాలో జరిగిన అధ్యక్ష ఎన్నికలపై యూరోదేశాలు అత్యంత ఆసక్తి చూపిస్తున్నాయి. ప్రస్తుత అధ్యక్షుడు గిటనస్ నౌసేడా రెండోసారి అధ్యక్షపదవి చేపట్టేందుకు శక్తివంచనలేకుండా వ్యూహాలు అమలుచేసారు. ఒకపక్క ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న దండయాత్రలో తనపట్టును పెంచుకుంటున్నదన్న భావన పెరుగుతున్న తరుణంలో జరిగిన అధ్యక్ష ఎన్నికలు అత్యంతకీలకంగా మారుతున్నాయి. ఇప్పటివరకూ లేని విధంగా లిథువేనియా ద్వంద్వ పౌరసత్వ చట్టం అమలుకు పౌరులు మొగ్గుచూపుతున్నారు. వీటికితోడు ఆర్థికస్థితి పరంగా లిథువేనియా పరిపుష్టిగానే ఉన్నా రాజకీయ చైతన్యం ఎక్కువ. ఈనెల 12వ తేదీజరిగిన ఎన్నికల్లో ఎవరు గెలవాలన్నా 50శాతానికిపైగా ఓట్లు సాధించాల్సి ఉంటుంది. సుమారుగా 30 లక్షలకు మించని జనాభా ఉన్న దేశమైన లిథువేనియా స్వతంత్ర దేశంగా ఏర్పడిన తర్వాత పలు సంస్కరణలు కూడా చేసింది. తూర్పున బెలారస్, ఉత్తరానలాత్వియా, పోలండ్, రష్యాలో భాగంగా ఉన్న కాలినన్‌గ్రాడ్ ఆగ్నేయంగాను ఉన్న లిథువేనియాకు స్వీడన్‌తోకూడా జలవనరుల సరిహద్దులున్నాయి. ఈనెల 26వ తేదీ తర్వాత వెలువడనున్న ఫలితాల్లో నౌసేడాభవిష్యత్తు తేలిపోతుంది. ప్రస్తుత అధ్యక్ష ఎన్నికల్లో దేశభద్రత, విదేశాంగ విధానాలు కీలకంగా పనిచేసాయి. అధ్యక్షుడే ఇక్కడ సాయుధదళాలకు సుప్రీం కమాండర్‌గా ఉంటారు. యూరోపియన్ యూనియన్‌లో చేరిక తర్వాత నాటో సభ్యత్వంతో ఉన్న లిథువేనియా అధ్యక్ష ఎన్నికలపై యూరోదేశాలుకూడా ఎక్కువ ఆసక్తితో ఉన్నాయి. ఉక్రెయిన్‌పై పట్టు సాధిస్తున్న రష్యాఅంతరంగ వ్యూహాలపై ఈదేశంతోపాటు పక్కనేఉన్న ఎస్తోనియా, లాత్వియాలకు కూడా ఆందోళన ఉంది. ఈమూడు దేశాలు కూడా సోవియట్ యూనియన్ విచ్ఛిన్నంతర్వాత స్వతంత్ర దేశాలుగా ప్రకటించుకున్నాయి. యూరో యూనియన్‌లో చేరడంతోపాటు నాటోసభ్యత్వంతో కూడాఉన్నాయి. ఇప్పుడు అదే రష్యాకు కడుపుమంట అవుతున్నది. ఉక్రెయిన్ తర్వాత రష్యా మూడింటిపైనా ఫోకస్ పెంచుతుందన్నఆందోళన ఉన్న తరుణంలో లిథువేనియాలో జరిగినఅధ్యక్ష ఎన్నికలు మళ్లీ నౌసేడాకు అధికారం రావాలనే

# నౌసేడాకే పగ్గాలు!

గన్ని మోహన్


పౌరులు కోరుకుంటున్నారు. నౌసేడా వాస్తవానికి ఉక్రెయిన్‌కు బలమైన మద్దతుదారుగా నిలిచారు. అంతేకాకుండా అనేకమందికి ఆశ్రయం కూడా కల్పించారు. రష్యా అణిచివేతకు గురైన వేలాది మందితోపాటు బెలారస్‌నుంచి వచ్చిన పౌరులకు ఆశ్రయం కల్పించింది. 2019 ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎన్నికైన నౌసేడా మరోసారి అధ్యక్ష పదవికి ఎన్నికయ్యేందుకు శక్తివంచనలేకుండా వ్యూహాలు అమలు చేస్తున్నారు.



గిటనస్ నౌసేడా


ప్రత్యర్థులుప్రముఖ న్యాయవాది ఇగ్నాస్‌వేగేలేతోపాటు ప్రధాన మంత్రి ఇన్‌గ్రిడా సైమోనైట్‌కూడా పోటీలో ఉన్నారు. ఓటర్లలో ఎక్కువమంది నౌసేడాకే మద్దతిస్తున్నారని కూడా కచ్చితంగా చెప్పలేని స్థితి నెలకొంది. నౌసేడా కంటే ప్రధాని ఇన్‌గ్రిడా సైమోనైట్‌కు పాలనానుభవం ఎక్కువ ఉన్నందున అటువైపు కూడా మొగ్గుచూపిస్తున్నారు. ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సైమోనైట్ 2020లో ప్రధానిగా ఎన్నికయ్యారు. ప్రస్తుత ఎన్నికలపరంగా సర్వేలను చూస్తుంటే రెండోస్థానంలో ప్రధాని ఇన్‌గ్రిడాలు నిలిచారు. వీరిద్దరూ కూడా ఉక్రెయిన్‌కు మద్దతిచ్చినవారే. మిలిటరీసాయం అందించినవారే. అదే ఇపుడు చిక్కులు తెస్తోందని పౌరులు కలవరపడుతున్నారు. నాటో సభ్యత్వంతోపాటు ఉక్రెయిన్‌కు మిలిటరీ సాయంపై రష్యా గుర్రుగా ఉన్న సంగతి తెలిసిందే. అందులోనూ పుతిన్ దృష్టిపెట్టాడంటే కక్ష సాధించుకునేంతవరకూ ఎవ్వరినీ వదలరన్నది నగ్నసత్యం. అందువల్లనే ఈమూడుదేశాలు తమభవిష్యత్తుపై ఆందోళనతో ఉన్నాయి. దీనికితోడు వీరిద్దరూ కూడా రక్షణరంగ వ్యయాన్ని జిడిపిలో నాలుగుశాతానికి పెంచారు. ఈ పెంపువెనుక ఉక్రెయిన్‌కు మిలిటరీ సాయం ఉందనే రష్యా అనుమానిస్తోంది. అందువల్ల ఉక్రెయిన్ స్వాధీనం తర్వాత రష్యా తప్పకుండా స్వాతంత్ర్యం ప్రకటించుకున్న ఈమూడు దేశాలపైనా దృష్టిసారించే అవకాశం లేకపోలేదు. ఈ అంశాన్ని ఇక పక్కనపెడితే ఇప్పుడు దేశపౌరులు ద్వంద్వ పౌరసత్వానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందుకోసం రాజ్యాంగ సవరణ తప్పనిసరి. నౌసేడా అధికారంలోకి వస్తే ఈ ద్వంద్వ పౌరసత్వంకోసం ప్రాధాన్యతనివ్వాల్సి ఉంది. ఇప్పటివరకూ ఉన్న నిబంధనలు చూస్తేమరోదేశ పౌరసత్వం కోరుకుంటే లిథువేనియా పౌరసత్వాన్ని వదులుకోవాలి. ద్వంద్వ పౌరసత్వం కావాలని మెజార్టీ పౌరులు కోరుతున్నారు. ఇందుకోసం స్నేహపూర్వక దేశాల పౌరసత్వం తీసుకోవచ్చన్న భావనను వ్యక్తం చేస్తున్నారు. 2019లో ఒకసారి ప్రయత్నించినా రిఫరెండమ్‌లో 50కంటే తక్కువ శాతం రావడంతో ప్రయత్నం విఫలం అయింది. ఈద్వంద్వ పౌరనసత్వం వల్ల జనాభా 35లక్షల నుంచి 28 మిలియన్లకు తగ్గిపోయిందన్నభావన పాలకుల్లో ఉంది. రాజ్యాంగసవరణకు విముఖంగా ఉన్నా మెజార్టీ ప్రజల మనోభావాలను గుర్తించకపోతే ఎన్నికల్లో నెగ్గుకు రావడం కష్టం అన్న భావన పెరిగింది. ఇందుకోసం 1992 నాటి రాజ్యాంగానికి విధిగా మళ్లీ సవరణలు చేయాల్సిందే. జన్మతహా లిథువేనియా పౌరసత్వం ఉండి తమ మిత్రదేశాల్లో ఏదోఒక దేశం పౌరసత్వం పొందేందుకు వీలుగా సవరణలు తీసుకురావాలి. వాస్తవానికి ఐరోపా కూటమిలో ఏదేశంలో పౌరసత్వం ఉన్నా ఆకూటమి దేశాల్లో స్వేచ్ఛగా పర్యటించేందుకు కొంత వెసులుబాటుఉంది. లిథువేనియాపరంగా చూస్తే దేశ పౌరులుయూరోయేతర దేశాల్లో పౌరసత్వం ఆశిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఆర్థిక సుస్థిరత, స్వేచ్ఛా జీవనశైలికి పెట్టింది పేరుగా ఉన్న లిథువేనియా అధ్యక్ష ఎన్నికల రాజకీయాలు ఇప్పుడు ఈ ద్వంద్వ పౌరసత్వం చుట్టూ తిరుగుతున్నాయి. అందువల్లనే ఇప్పుడు నౌసేడా ద్వంద్వపౌరసత్వం పట్ల సానుకూలంగానే ఉండటంతో ఎన్నికల్లో ఆయనదే మళ్లీ హవా అని తేలిపోయింది. ●

# అంబేద్కర్ లౌకిక వాదాన్ని వక్రీకరిస్తున్న పార్టీలు!



డాక్టర్
కత్తి పద్మారావు

భారతదేశంలో సూర్యతాపంతోపాటు ఎన్నికల వేడి పెరుగుతుంది. 2024వ లోక్‌సభ ఎన్నికల్లో కృత్రిమ హామీల తుఫాను ఇబ్బడిముబ్బడిగా కురిపిస్తున్నారు అన్ని పార్టీలవారు. అటు ఎన్డీయే, ఇటు ఇండియా కూటమి పోటీలు పడి వాగ్దానాలు చేస్తున్నాయి. ఎన్డీయే కూటమి ప్రధానంగా మతం కేంద్రంగా హిందూ వాదాన్ని బలపరుస్తుంది. రాజ్యాంగానికి, పోయిన ఐదేళ్లలోనే ఎన్డీయే కూటమి తూట్లు పొడుస్తూ వచ్చింది. ముఖ్యంగా భారతదేశంలో అంతర్గతంగా దాగి ఉన్న కులాధిపత్యం, అస్పృశ్యతా భావన, మనస్మృతి, వర్గ తత్వాలను బౌద్ధికంగా, భౌతికంగా విస్తృతం చేయడానికి ప్రయత్నం చేసింది ఎన్డీయే ప్రభుత్వం. అందుకే ప్రత్యామ్నాయంగా ఇండియా కూటమిలో ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్ న్యాయపత్ర పేరిట కాంగ్రెస్ ఏప్రిల్ ఆరున మేనిఫెస్టో విడుదల చేసింది. ఇందులో రాజ్యాంగ రక్షణకు, ముస్లిం రిజర్వేషన్ రక్షణకు వారు ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో మోడీ ఇటీవల నేనేఅసలైన రాజ్యాంగ పరిరక్షకుడిని అని ప్రకటనలు ఇస్తున్నాడు. పైగా అంబేద్కర్ పేరు చెప్పి రాజ్యాంగ పీఠికలో లౌకికవాదాన్ని చేర్చటం కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పని భారతీయ జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి దుష్యంత్ కుమార్ ఢిల్లీలోని తన ప్రధాన పార్టీ కార్యాలయంలోనే మాట్లాడడం ఆశ్చర్యాన్ని గొలుపుతుంది. నిజానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అంతా సెక్యులర్ భావజాలంతో నిండి ఉంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక, ఆర్థిక శాస్త్రంపై వివరణ ఇస్తూ భారతదేశంలో దళితులు అస్పృశ్యత నుంచి బయటపడటానికి కారణం మనుస్మృతి భావజాల ప్రచారమేనని నొక్కి వక్కాణించారు. ఈ సందర్భంగా ఆయన భారతదేశంలో అస్పృశ్యత నివారణ కాకుండా భారతదేశం తాత్కాలికంగా రాజకీయంగా స్వాతంత్ర్యం పొందవచ్చు. కానీ అది ఎప్పుడూ ఇతర దేశాలకు తాకట్టులో ఉంటుంది. ఈసందర్భంగా ఆయన దళితులకు పిలుపునిస్తూ ఈ దుర్భరమైన, దుస్సాహసమైన దారుణమైన జీవితాలతో భూమికి భారంగా మీరు జీవించడానికి కారణం వర్ణవాదం, కులవాదం, అస్పృశ్యత ఆచరణ. వీటిని మీరు ఎదిరించి పోరాడాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ప్రజలను చైతన్యవంతులు చేయడంలో కొత్త పుంతలు తొక్కారు. ఆయన నిర్మాణ కర్త. భారతదేశాన్ని పునర్మించి ఎన్నో ప్రాజెక్టులు, కార్యక్రమాలు, కార్యాచరణ పథకాలు అందించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్థిక శాస్త్రవేత్త, దళితులకు శ్రమ నుండి సంపదను సృష్టించి ఆత్మస్థైర్యాన్ని ఇచ్చారు. దళితులకు ఆత్మగౌరవంగా బతకడం నేర్పారు. శ్రమతో బతకండి సంపదలు సృష్టించి మిగుల్చుకోండి. కొంత సంపద మీ సమాజానికి వినియోగించండి. చెడ్డ అలవాట్లు మానుకోండి. నీతిగా బతకండి. నిజాయితీగా జీవించండి. ఆత్మీయంగా ఉండండి. ఆహారం పంచుకోండి అని దళితులకు బోధించారు. అందుకే అంబేద్కర్ మహాబోధకుడు అయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా ప్రచారం చేసుకునే క్రమంలో ఆయన భావాలను వక్రీకరించడం ఈ మధ్యకాలంలో విపరీతంగా పెరిగింది. బిజెపి వాళ్లు, ఆర్ఎస్ఎస్ వారు ఎంతగా దాన్ని అన్వయించాలని ప్రయత్నించినా ఆయన భావాలు పూర్తిగా వారికి ప్రత్యామ్నాయమైనవి అని స్పష్టమవుతుంది. ముఖ్యంగా అంబేద్కర్ ప్రపంచ మేధావిగా వెలుగొందడానికి కారణం మనుస్మృతికి ప్రత్యామ్నాయంగా భారత రాజ్యాంగాన్ని నిర్మించడమే. భారత రాజ్యాంగం 15వ ఆర్టికల్ కులతత్వాన్ని పూర్తిగా నిరాకరిస్తుంది. 17వ ఆర్టికల్ అస్పృశ్యత నివారణను స్పష్టం చేస్తుంది. ముఖ్యంగా అంబేద్కర్ కులం భారతదేశ సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక ఉన్నతికి గొడ్డలిపెట్టు అని చెప్పారు. కులం ఒక మురికి కూపం అని, అందులో జొరబడ్డ వారు జ్ఞానసముపార్జన చేయలేరని, సమాజాన్ని సమతుల్యంగా చూడలేరని, సామాజిక భవితవ్యానికి బాటలు



వేయలేరని, అంబేద్కర్ స్పష్టం చేశారు. అందుకే ఆయన 'రెనడే, గాంధీ, జిన్నా' అనే గ్రంథంలో వ్యక్తి ఎంత గొప్పవాడైనా భారతదేశంలో వర్ణతత్వం, కులతత్వం మూఢాచారం, స్త్రీ ద్వేషం ఉన్నవాడు ఒక సందేశకుడిగా ఎదగలేడని స్పష్టం చేశారు. ఇందులో ఆయనే వ్యక్తిత్వ నిర్మాణ సూత్రాలను రెనడేని అన్వయిస్తూ రెనడే బ్రాహ్మణుడిగా పుట్టినా ఒక సంస్కర్తగా, ఒక పరిణామ వాదిగా, ఒక విద్యున్నత భావ ప్రభంజనుడిగా ప్రజ్వలించడానికి కారణం ఆయనలోని కులరహిత భావ చైతన్యమే అని స్పష్టం చేశారు. అదే మహాత్మాగాంధీ వర్ణతత్వాన్ని సమర్థిస్తున్నారు. జిన్నా మతతత్వాన్ని సమర్థిస్తున్నారు. అందువల్ల భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం మత,వర్ణ, వాద ఘర్షణలలో కకావికలం అవుతుందని చెప్పారు. డాక్టర బి.ఆర్ అంబేద్కర్ రాజకీయ జ్ఞాన తత్వజ్ఞుడు ప్రతి రాజకీయవాదికి రాజ్యాంగం అనేది దిక్సూచిగా ఉండాలి. రాజ్యాంగేతరమైన భావాలు కలవాళ్లు తమ సొంత భావాలతో సంస్థలు నిర్మించుకొని వాటికోసం పోరాడాలి తప్ప రాజ్యంలోకి ప్రవేశించి వారి భావజలాలను ప్రజల మీద రుద్దకూడదు అని అంబేద్కర్ చెప్పారు. నేడు భారతదేశ ఆర్థిక సామాజిక సాంస్కృతికమైన సంక్షోభంలో ఉండటానికి పార్లమెంటు సభ్యులే కారణం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్లమెంటు సభ్యులకు ఒక రాజకీయ వ్యక్తిత్వం ఉండాలని చెప్పారు. తాము గెలిచిన నియోజకవర్గంలో కనీసం నివాసగృహం లేనివారు, మొత్తం ఐదు సంవత్సరాలలో కనీసం ఐదుసార్లు అయినా పార్లమెంటు నియోజకవర్గాన్ని పర్యవేక్షించనివారు, రాష్ట్రాన్ని గురించి కానీ, నియోజకవర్గ సమస్యలను గురించి కానీ ఒక్కసారైనా మాట్లాడని వారి సంఖ్య ఎక్కువగా ఉంది. దీనివల్ల పార్లమెంట్లో జరుగుతున్న చర్చల్లో ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? నిరుద్యోగం ఎందుకు వికృతి అవుతుంది? స్త్రీలపై అత్యాచారాలు ఎందుకు పెరుగుతున్నాయి? కోటీశ్వరులు మరింత ధనాధిపతులు ఎందుకు అవుతున్నారు? దళితుల మీద దాడులు ఎందుకు జరుగుతున్నాయి? వలస కూలీల జీవితాలు అంత దుర్భరంగా ఎందుకు ఉంటున్నాయి? పట్టణాలు ఎడారులుగా ఎందుకు మారుతున్నాయి? ఈ అంశాల మీద దేశవ్యాప్తంగా చర్చించే వాళ్లు తక్కువ అయ్యారు. చివరకు పార్లమెంటు భవనం కూడా మతీకరించే విధానాలు మోడీ గారి ప్రభుత్వంలో పెరిగాయి. సామాజిక జీవితం లేని, కుటుంబ జీవితంలోని యోగులు, స్వాములు, ఎంపిలుగా మారి పార్లమెంటులో మత నినాదాలు ఇచ్చేస్థాయికి పార్లమెంటు దిగజారింది. ప్రతి పార్లమెంటు సభ్యుని చేతిలో భారత రాజ్యాంగ ప్రతి ఉండాలని నిబంధన నియమించాల్సిన సందర్భం ఇది. పెద్దపెద్ద పట్టణాల్లో చదువుకున్న వాళ్లు, విజ్ఞత ఉన్నవాళ్లు ఓటు వేయడానికి బయటకు రావడం లేదు. పార్టీల వారీగా 45 శాతం కంటే నగరాల్లో ఓటు వినియోగం తగ్గుతుంది. కారణం ఏమిటి అంటే రాజ్యాంగ విలువలను రాజకీయ పార్టీలు విధ్వంసం చేస్తున్నాయనే భావన ఆలోచనపరుల్లో పెరుగుతుంది. ముఖ్యంగా భారతదేశం యువత మత్తుమందుల మత్తులో ఈదులాడుతుంది. ఈ రోజున భారతదేశంలోని యువతలో 50 శాతం మంది మత్తుమందులు తీసుకుంటున్నారు. నల్లమందు, కొకైన్, హెరాయిన్, మార్ఫింగ్, డెమోరాల్, డార్వోన్, మేథోడాన్, వికోడిన్, ఆ క్లోకోడిన్, చెర్రస్ వంటి వాటితోపాటు డ్రగ్స్‌ను అనేక రూపాల్లో తీసుకొని ఆలోచనా శూన్యులుగా జీవిస్తున్నారు. ప్రపంచ జనాభాలో సుమారు 10శాతం మంది మాదకద్రవ్యాలకు బానిసలు అయితే మనదేశంలో యువత 30శాతం మంది మాదకద్రవ్యాలకు బానిసలుగా ఉన్నారు. 1986 మార్చి 17న నార్కోటిక్ కంట్రోల్ బ్యూరోని ఢిల్లీలో ఏర్పాటు చేశారు. వారు ఇచ్చిన వివరాల ప్రకారం రెండువేల సంవత్సరంలో డ్రగ్స్‌కారణంగా 1.5లక్షల మంది మరణించారు. దీనంతటికీ కారణం మతంమత్తును ప్రచారంచేయడం, జ్ఞానశూన్యులుగా యువతను తయారు చేయడం. ఎన్నికల సందర్భంగా ఉద్వేగపూరితమైన ఉపన్యాసాలు, అసత్యభాషణలు రాజకీయ నాయకులు మానివేసి రాజ్యాంగం ఇచ్చిన మాట్లాడే హక్కుకు సత్య పరిమళాలు ప్రసరింప చేసినట్లయితే దేశంలో ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకికవాదం, కుల నిర్మూలన భావం, స్త్రీ విముక్తి భావన, స్త్రీ విముక్తి ఆచరణ, మానవ హక్కుల పర్యవేక్షణ జరుగుతాయి. అంబేద్కరయే లౌకికవాద దృక్పథానికి దిక్సూచి. ఆ మార్గంలో నడవాలి. ●

# కాంగ్రెస్‌కు విపక్ష హోదా కూడా దక్కదు

## ప్రధాని మోడీ జోస్యం

**భువనేశ్వర్, మే 11:** భారతీయ జనతా పార్టీ తొలిసారి ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు సాధించి డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. ఈ నెల 13న ఒడిశాలో కీలకమైన లోక్‌సభ,అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కాంధమాల్‌లో శనివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో మోడీ మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికల్లో 400కు పైగా సీట్లలో ఎన్డీయే గెలువనుందని,విపక్షంలో కూర్చునేందుకు అవసరమైన సీట్లు కూడా కాంగ్రెస్‌కు రావని చెప్పారు.

**కాంగ్రెస్‌కు 50 సీట్ల కంటే తక్కువే:** జూన్ 4న ఎన్డీయేకు 400కు పైగా సీట్లను కట్టబెట్టేందుకు దేశ ప్రజలు స్థిరనిశ్చయంతో ఉన్నారు. కాంగ్రెస్‌కు విపక్షంలో కూర్చునేందుకు అవసరమైన సీట్లు కూడారావు. 50 కంటే తక్కువ సీట్లే వారికి వస్తాయి' అని మోడీ అన్నారు.



ఒడిశా ప్రజలు తన పట్ల అపారమైన ప్రేమ, మద్దతు కనబరుస్తున్నారని, ప్రజలు తనమీద ఉన్న నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా నిస్వార్థ సేవ చేస్తానని ప్రధాని హామీ ఇచ్చారు. 26 యేళ్ల క్రితం ఈరోజే అటల్‌బిహార్‌వాజపేయి ఇక్కడ పోఖ్రాన్ పరీక్ష నిర్వహించారని, అది ప్రపంచంలోని భారతీయులందరికీ గర్వకారణమైందని గుర్తు చేశారు. ప్రపంచానికి భారతదేశ సత్తాను తొలిసారి చాటిన సందర్భమిదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం పాకిస్థాన్ దగ్గర కూడా అణుశక్తి ఉందంటూ భారతీయుల మనసుల్లో భయాలు నాటుతోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ హయాంలో ఉగ్రదాడులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఓటు బ్యాంకు భయాలే అందుకు కారణమని మోడీ విమర్శించారు. కాంగ్రెస్ బలహీనమైన మైండ్‌సెట్ కారణంగానే జమ్మూకశ్మీర్ ప్రజలు దశాబ్దాలుగా బాధితులయ్యారని అన్నారు. 26/11 దాడుల తర్వాతకూడా కాంగ్రెస్‌పార్టీ ఓటు బ్యాంకు భయాలతో ఎలాంటి దర్యాప్తు జరిపించ లేదన్నారు. వికసిత్ భారత్‌లో వికసిత్ ఒడిశా కోసం ప్రజల ఓటుచాలా ముఖ్యమంత్రి, మీ ఒక్క ఓటుతో ఇక్కడ డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పడుతుందని, కమలం బటన్ నొక్కి బిజెపి అభ్యర్థి విజయానికి సహకరించాలని మోడీ పిలుపునిచ్చారు.

**ఒడిశాలో ఎన్ని జిల్లాలు ఉన్నాయో పేపర్ చూడకుండా చెప్పండి?: సిఎం నవీన్‌కు మోడీ సవాల్**

ఎన్నికల ప్రచారంలో ప్రధాన పార్టీలు విమర్శలు గుప్పించుకోవడం పరిపాటి. ఒడిశాలో మాత్రం అధికార బిజెడి, విపక్ష బిజెపి మధ్య మాత్రం పెద్దగా విమర్శలు చోటుచేసుకోవు. ఆసక్తికరంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం కాంధమాల్‌లో జరిగిన ఎన్నికల ప్రచారసభలో ముఖ్యమంత్రి, బిజెడి నేత నవీన్‌పట్నాయక్‌కు సవాల్ విసిరారు.ఒడిశాను సుదీర్ఘకాలంగా పాలించిన పట్నాయక్ పేపరు చూడకుండా అన్ని జిల్లాల పేర్లు చెప్పాలని ఛాలెంజ్ చేశారు. జిల్లాల పేర్లే ఆయన చెప్పలేకపోతే మీ బాధ ఆయనకు ఎలా తెలుస్తుంది?' అని ప్రధాని నిలదీశారు. రాష్ట్ర ప్రజల సామర్థ్యంపై ప్రభుత్వానికి నమ్మిక లేదని తాను అనుకుంటున్నానని, ఒడిశా గణనీయంగా అభివృద్ధి చెందడానికి అపనమ్మకమే అవరోధంగా నిలుస్తోందని అన్నారు. పర్యాటక రంగానికి విస్తృతమైన అవకాశాలు ఇక్కడ ఉన్నాయని మోడీ అన్నారు.

## అఫ్ఘాన్‌ను ముంచెత్తిన వరదలు: 300మంది మృతి



**కాబూల్,మే 11:** తాలిబన్ పాలిత దేశమైన ఆఫ్ఘానిస్తాన్‌ను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. ఉత్తర అఫ్గానిస్థాన్‌లో తాజాగా కురిసిన వర్షాలకు వరద పోటెత్తింది.దీంతో చాలా ప్రాంతాలు నీటమునిగాయి. వరదల కారణంగా భారీగా ఆస్తి,ప్రాణ నష్టం సంభవించింది.ఉత్తర అఫ్ఘానిస్తాన్‌లో వరదల కారణంగా ఒక్కరోజులోనే కనీసం 200 వందలమంది ప్రాణాలు కోల్పోయినట్లు తాలిబన్ అధికారులు ప్రకటించారు. అనేక ఇళ్లు వరదలకు కొట్టుకుపోయాయి. సుమారు 100 మందికి పైగా గాయ పడినట్లు చెప్పారు. బాగ్లాన్ ప్రావిన్స్‌లోని ఐదు జిల్లాలో భారీ వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతైనట్టు తెలిపారు. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు 100 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ విషాదం నుంచి కోలుకోకముందే మరోసారి వరదలూ ఆఫ్ఘాన్‌ను ముంచెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా ప్రాంతాలను వరదలు చుట్టుముట్టింది. దీంతో ప్రజలు ఎటు వెళ్లలేక ఇళ్లలోనే చిక్కుకు పోయిన పరిస్థితి రంగంలోకి దిగి అధికారులు వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టారు.ప్రజలు ఎటువెళ్లలేక ఇళ్లలోన చిక్కుకుపోయిన పరిస్థితి. వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టారు. కాబూల్‌కు ఉత్తర అఫ్ఘానిస్థాన్‌ను కలిపే రహదారి మూసివేసినట్లు అధికారులు తెలిపారు.ఈ వర్షాలకు దాదాపు రెండు వేల ఇళ్లు, మసీదుల, పాఠశాలలు దెబ్బతిన్నట్టు తెలిపారు.

## బాలుడి మృతదేహాన్ని వదలి..బాధలో ఉన్న పేరెంట్స్‌ను తీసుకెళ్లిన విమానం

**ఇస్లామాబాద్, మే 11:** ఆరేళ్ల కుమారుడిని కోల్పోయిన బాధలో ఉన్న పేరెంట్స్‌కు ఆ విమానయాన సంస్థ మరింత దుఃఖాన్ని మిగిల్చింది. బాలుడి మృతదేహాన్ని వదిలి కేవలం తల్లిదండ్రులను తీసుకెళ్లింది. ఎయిర్‌పోర్టుకు చేరిన తర్వాత ఈ విషయం తెలుసుకున్న బాలుడి పేరెంట్స్ ఆ విమానయాన సంస్థ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్‌లో ఈ సంఘటన జరిగింది. పివోకేలోని స్కర్డులో కత్షి గ్రామానికి చెందిన ఆరేళ్ల ముజ్తబా శరీరంలో కణితి ఏర్పడడంతో అనారోగ్యానికి గురయ్యాడు. రావల్పిండిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆ బాలుడు మరణించాడు. కాగా, కుమారుడి




మృతదేహాన్ని సొంత గ్రామానికి రోడ్డు మార్గంలో తరలించేందుకు ఒకరోజు సమయం పట్టడంతో విమానంలో తరలించాలని తల్లిదండ్రులు భావించారు. బాలుడి మృతదేహాన్ని ఇస్లామాబాద్ ఎయిర్‌పోర్టుకు చేర్చారు. అయితే తీవ్ర విషాదంలో మునిగిన ఆ పేరెంట్స్‌కు పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది షాక్ ఇచ్చారు. మంత్రి కోసం నాలుగు గంటలు ఆలస్యంగా బయలుదేరిన ఆ విమానం ఉద్దేశపూర్వకంగా బాలుడి మృతదేహాన్ని ఎయిర్‌పోర్టులో వదిలేసినట్లు ఆ దేశ మీడియా ఆరోపించింది. మరోవైపు స్కర్డు ఎయిర్‌పోర్ట్‌లో ఆ విమానం ల్యాండైన తర్వాత ఈ విషయం తెలుసుకున్న బాలుడి తల్లిదండ్రులు షాక్ అయ్యారు. ఆ విమానయాన సంస్థపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే పొరపాటు జరిగిందని, దీనిని సరిదిద్దుతామని పిఐఎ వివరణ ఇచ్చింది.

## రష్యాప్రధాన మంత్రి మిఖైల్ మిఘస్తిన్ పునర్నియామకం

**మాస్కో, మే 11:** రష్యా ప్రధాన మంత్రిగా మిఖైల్ మిఘస్తిన్‌ను దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పునర్నించారు. 58 ఏళ్ల మిషస్తిన్ నాలుగేళ్లుగా ప్రధానిగా ఉన్నారు. ఇటీవల పుతిన్ రష్యా అధ్యక్షుడి అయిదోసారి ఎన్నికఅవడంతో



మంత్రి మండలిలాంఛన ప్రాయంగా రాజీనామా చేసింది. ఈ నేపథ్యంలో మిషస్తిన్‌కు పుతిన్ తిరిగి ప్రధాని పీఠాన్ని అప్పగించారు. ఆయన కేబినెట్ ఇటీవలి వరకు కొనసాగిన వారిలో చాలా మంది తిరిగి పాత విధుల్లో యథాతథంగా చేరే అవకాశాలు ఉన్నాయి. రక్షణ మంత్రి సెర్పీ షోయిగు భవిష్యంపై మాత్రం నీలినీడలు కమ్ముకున్నాయి. ఉక్రెయిన్‌లోని ఖర్కివ్ ప్రాంతంలో దాడుల ఉధృతిని రష్యా మరింతగా పెంచింది. ఆ ప్రాంతంలోని వొవ్‌చాన్స్క్‌పై భారీగా ఫిరంగి గుళ్ల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో ఓ పౌరుడు మృత్యువాత పడగా, మరో అయిదుగురు గాయపడ్డారు. రష్యాతో సరిహద్దు కేవలం 5కిలోమీటర్ల దూరంలో వొవ్‌ఛాన్స్క్ ఉంది. అక్కడి నుంచి ప్రజలను తరలించేందుకు ఉక్రెయిన్ శ్రమిస్తోంది. అదే సమయంలో రష్యా బలగాలు ఎదుర్కొనేందుకు మరింత మంది సైనికులను ఆ ప్రాంతానికి పంపించింది.

## బహిరంగ చర్చకు సిద్ధమైన రాహుల్ గాంధీ..బిజెపి నేత సెటైర్లు

**న్యూఢిల్లీ,మే 11:** లోక్‌సభ ఎన్నికలపై బహిరంగ చర్చలో పాల్గొనాలని కోరుతూ సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తితో సహా కొంతమంది ప్రముఖులు ఇటీవల మోడీ, రాహుల్ గాంధీలకు లేఖ రాశారు. ఆ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, ప్రధాని అందుకు అంగీకరించారని రాహుల్ గాంధీ అన్నారు. ప్రధానమంత్రి మోడీతో చర్చకు సిద్ధమైన కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై బీజేపీ అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది కీలక వ్యాఖ్యలు చేశారు. సమస్యలపై ఆయనకున్న అవగాహనను, ఆయన స్థితిగతులను త్రివేది ప్రశ్నించారు. 2024లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండియా కూటమి గెలుస్తుందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుధాన్షు త్రివేది విరుచుకు పడ్డారు. అమేథీ నుంచి నామినేషన్ దాఖలు చేయలేని వ్యక్తి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం గురించి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. 'మీ పేరు రాహుల్ గాంధీ' అని ఎగతాలి అన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో అమేథీలో స్మృతీ ఇరానీ చేతిలో ఓడిపోయిన రాహుల్ గాంధీ ఈ సారి రాయ్‌బరేలీ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నారు. రాయ్‌బరేలీలో బీజేపీ అభ్యర్థి దినేష్ ప్రతాప్ సింగ్ బరిలో



ఉన్నారు. అయితే అమేథీ నుంచి రాహుల్ గాంధీ కుటుంబానికి సన్నిహితుడు కిషోర్ లాల్ శర్మ పోటీ చేస్తున్నారు.

## మోడీకి 75 యేళ్లు వచ్చినా ప్రధాని అవుతారు

### కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, మే 11:** నరేంద్రమోడీ మళ్లీ దేశానికి ప్రధానమంత్రి అవుతారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆయన మూడోసారి పాలనను పూర్తి చేస్తారని చెప్పారు. వచ్చే ఏడాది ప్రధాని మోడీకి 75 ఏళ్లు నిండుతాయని, అప్పుడు ఆయన పదవీ విరమణ చేస్తారని ఢిల్లీ



సిఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్‌ను సిఎం పదవి నుంచి దించుతారని, అమిత్ షాను ప్రధానిని చేస్తారని వ్యాఖ్యానించారు. కాగా, కేజ్రీవాల్ వ్యాఖ్యలపై అమిత్ షా స్పందించారు. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఈ అంశంపై ఆయన మాట్లాడారు. మోడీజీకి 75 ఏళ్లు నిండినందుకు సంతోషించాల్సిన అవసరం లేదని అరవింద్ కేజ్రీవాల్‌కు, ఇండియా బ్లాక్‌కు నేను చెప్పాలనుకుంటున్నా. మోడిజీ ప్రధాని కాలేరని బిజెపి రాజ్యాంగంలో లేదు. మళ్లీ ఆయనే ప్రధాని అవుతారు. పదవీ కాలాన్ని పూర్తి చేస్తారు అని అన్నారు.

## గవర్నర్ విడియోల పెన్‌డ్రైవ్ ఉంది..మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు



**కొల్‌కతా,మే 11:** రాజ్‌భవన్ ఉద్యోగిపై లైంగిక వేధింపుల ఆరోపణల వ్యవహారంలో గవర్నర్ చూపించిన వీడియో ఎడిటెడ్ అని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. తన వద్ద ఫుల్ వీడియో పెన్‌డ్రైవ్ ఉందన్నారు.పశ్చిమ బెంగాల్ గవర్నర్ సి.వి.ఆనందబోస్ పై ఓ మహిళ చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అయితే, ఆ ఆరోపణలను ఖండించిన గవర్నర్.. ఘటన జరిగినట్లు చెబుతున్న మే 2వ తేదీకి సంబంధించిన సీసీ టీవీ ఫుటేజీని సాధారణ పౌరులకు చూపించారు.దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఆ వీడియోలు ఎడిటెడ్ అని ఆరోపించారు. గవర్నర్ ఇంకా తన పదవికి ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు.'ఎడిట్ చేసిన వీడియోను గవర్నర్ విడుదల చేశారు. నేను మొత్తం ఫుటేజీ చూశారు. అందులో దిగ్భ్రాంతి కలిగించే దృశ్యాలున్నాయి.దీంతో పాటు మరికొన్ని వీడియోల పెన్‌డ్రైవ్ నా దగ్గర ఉంది. ఆయన ప్రవర్తన చాలా అభ్యంతరంగా ఉంది' అని దీదీ దుయ్యబట్టారు.'దీదీగిరి సహించబోమని గవర్నర్ అంటున్నారు. కానీ ఆయన దాదాగిరి ఇక పని చేయదు. మహిళలపై వేధింపులకు పాల్పడిన ఆయన పదవి నుంచి దిగిపోవాలి. ఇంతవరకు ఎందుకు రాజీనామా చేయలేదో కారణాలు చెప్పాలి. ఆయన గవర్నర్‌గా ఉన్నంతకాలం నేను రాజ్‌భవన్‌కు వెళ్లను'అని మమత అన్నారు. గత నెల 24న, ఈనెల 2న గవర్నర్ తనతో అభ్యంతరకరంగా ప్రవర్తించారని రాజ్‌భవన్‌లో పనిచేసే ఓ కాంట్రాక్టు మహిళా ఉద్యోగి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఉద్యోగ విషయమై తనను గవర్నర్ రెండుసార్లు పిలిపించారని, ఆ రెండు సందర్భాల్లో వేధింపులకు గురి చేసినట్లు ఆమె ఆరోపించారు. అయితే వీటిని ఆనంద్‌బోస్ కొట్టిపారేసారు. ఈ క్రమంలో నాటి సీసీ టీవీ దృశ్యాలను గవర్నర్ సాధారణ పైరులకు చూపించారు. అయితే, దీనిపై బాధితురాలు అభ్యంతరం వ్యక్తం చేశారు.తన ముఖాన్ని బ్లర్ చేయకుండా వాటిని బయటపెట్టారని ఆవేదన చెందారు. దీనిపై రాష్ట్రపతికి లేఖ రాయనున్నట్లు తెలిపారు.

## జునాగఢ్‌జిల్లా బిజెపిలో లుకలుకలు

## బిజెపి అభ్యర్థి ఓటమికి పార్టీనేతల కుట్రలు

**అహ్మదాబాద్, మే 11:** మూడో దశ సార్వత్రిక ఎన్నికల్లో గుజరాత్ స్థానాలకు ఎన్నికలు ముగిసినా పార్టీలో అంతర్గత కుమ్ములాటలు బయటపడ్డాయి. కాంగ్రెస్‌మాజీ సభ్యుడు బిజెపిలో ఇటీవలే చేరిన అరవింద్ లాదాని పార్టీఅధ్యక్షుడు సిఆర్‌పాటిల్, ప్రధానకార్యదర్శి రత్నాకర్‌కు లేఖరాస్తూ తన ఓటమికి మాజీ మంత్రి జవహర్ చావ్డా కుటుంబం పనిచేసిందని ఆరోపించారు. మనవదార్‌ఉప ఎన్నికలో జవహర్ కావాలనే తన ఓటమికి కృషిచేసారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికలతోపాటే ఐదు అసెంబ్లీ స్థానాలకు గుజరాత్‌లో ఈనెల 7వ తేదీ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. లాదాని మనవదర్ స్థానంనుంచి పోటీచేసారు. ఈస్థానం జునాగఢ్ జిల్లాలో ఉంది. మనవదర్ ఎమ్మెల్యే జవహర్ చావ్‌డా ఆయన కుమారుడు కూడా తన ఓటమికి ప్రచారంచేసారన్నారు. మాజీ ఎమ్మెల్యే కుమారుడు రాజ్ చావ్‌డా, జవహర్ కుమారుడు సుమారు వెయ్యిమంది బిజెపికార్యకర్తలతో తన ఫ్యాక్టరీలో రహస్య సమావేశం నిర్వహించారన్నారు. ఈసభలోనే చావ్డాకుమారుడు కార్యకర్తలను కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి పనిచేయాలని సూచించారని, తన తండ్రి ఓటమికి ప్రతీకారం తీర్చుకుందామని పిలుపు ఇచ్చాడని లాదాని తన ఫిర్యాదులో వివరించారు. జవహర్‌చావ్డా 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే స్థానంనుంచి లాదాని చేతిలోనే ఓటమి పాలయ్యారు. ఇపుడు అదే కక్షతో తన ఓటమికి తండ్రీకొడుకులు పనిచేసారని లాదాని రాష్ట్ర బిజెపి హైకమాండ్‌కు ఫిర్యాదు చేసారు.



## బిజెపి నేతపై లైంగిక వేధింపుల కేసు



**బెంగళూరు, మే 11:** కర్ణాటకలో ప్రజ్వల్‌రేవణ్ణ లైంగిక వేధింపుల కేసులతో జెడిఎస్ సతమతం అవుతుంటే ఇపుడు బిజెపికి కూడా అదే సమస్య వచ్చిపడింది. బిజెపి నాయకుడు దేవరాజె గౌడ ఒకదళిత మహిళపై గడచిన పదినెలలుగా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆ మహిళ ఫిర్యాదుచేయడంతో దేవరాజును కూడా పోలీసులు అదుపులోకితీసుకున్నారు. హసన్ పోలీస్‌స్టేషన్‌లో గత ఏప్రిల్1వ తేదీనే పోలీసులు కేసునమోదుచేసారు. ప్రజ్వల్‌రేవణ్ణ సెక్స్‌కుంభకోణాలు వెలుగులోకి రావడంతో ఇపుడు దేవరాజ్‌గౌడ కేసు కూడా వెలుగులోకి వచ్చింది. అంతేకాకుండా దళిత మహిళ గౌడపై ఎస్సీ ఎస్టీ కేసు కూడా నమోదుచేసారు. చిత్రదుర్గలో అదుపులోనికి తీసుకున్న పోలీసులు హసన్‌కు తీసుకువచ్చి కేసు విచారణచేస్తున్నారు. గతంలో ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక వేధింపుల గురించి ఇదే దేవరాజ్ బిజెపి నాయకత్వానికి ఫిర్యాదులుచేస్తూ హసన్ టికెట్‌మళ్లీ ఆతడికే ఇవ్వవద్దని కూడా పార్టీ హైకమాండ్‌ను హెచ్చరించారు. తన ఆస్తుల అమ్మకానికి సంబంధించి సాయం చేస్తానని నమ్మబలుకుతూ దేవరాజ్ గడచిన పదినెలలుగా తనపైలైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని ఆమహిళ ఆరోపించింది. ఆమహిళ భర్తకూడా గౌడపై ఫిర్యాదుచేస్తూ తన ఇంట్లోకిచొరబడి దూషిస్తూ తనను బెదిరించారని వేరొక ఫిర్యాదుచేసాడు. రహస్యప్రాంతాలకు తీసుకువెళ్లి ఆమెపై లైంగిక దాడికి పాల్పడేవాడని, ధిక్కరించిన వారిని చంపేస్తానని, కుటుంబాన్ని హతమారుస్తానని బెదిరించేవాడని ఈ దళిత భార్యాభర్తలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# 'పోల్' పదనిసలు



శనివారం ఉత్తరప్రదేశ్‌లోని కనౌజ్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న సమాజ్‌వాది పార్టీఅధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్

## పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై నమ్మకంలేనివారితో పొత్తు పెట్టుకోను

### ఎన్డీయేలో చేరాలన్న మోడీకి పవార్ స్పందన..



**ముంబై, మే 11:** నకిలీ ఎన్సీపీ అంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై ఎన్సీసీ (శరద్ చంద్ర పవార్) చీఫ్ శరద్‌పవార్ స్పందించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని వారితో(బీజేపీ) తాను ఎప్పటికీ పొత్తుపెట్టుకోనని స్పష్టం చేశారు. మహారాష్ట్రంలోని సందూర్ బార్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ మాట్లాడుతూ శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గానికి ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన వర్గాన్ని ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌లో విలీనమై ఉనికి కోల్పోవడంకన్నా అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండేతో చేతులు కలపాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎన్డీయేలో చేరాలని తెలిపారు.'గత 40-50 ఏళ్లుగా మహారాష్ట్రకు చెందిన ఓ ప్రముఖ నాయకుడు (శరద్ పవార్) రాజకీయాల్లో క్రియాశీలంగా ఉన్నారు. బారామతి లోక్‌సభ స్థానంలో పోలింగ్ తర్వాత ఏమవుతుందో అని ఆయన ఆందోళన చెందుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. జూన్ 4 అనంతరం చిన్నపార్టీలు మనుగడ కోసం కాంగ్రెస్‌లో విలీనం చేయాలని ఆయన అంటున్నారు' అని మోడీ తెలిపారు. నకిలీ ఎన్సీపీ,నకిలీ శివసేన ఇదే ఆలోచనతో ఉన్నట్లు శరద్‌పవార్, ఉద్ధవ్ ఠాక్రేల పార్టీల గురించి ఎద్దువా చేశారు.దీనిపై శరద్ పవార్ మాట్లాడుతూ మోడీ ఆఫర్‌ను తిరస్కరిస్తున్నట్లు చెప్పారు. తాను గాంధీ-నెహ్రూ భావజాలాన్ని ఎన్నడూ వదులుకోనని, ముస్లిం వ్యతిరేక విధానాలు అవలంభించే వారితో చేతులు కలపనని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, బీజేపీ నేతల్లో ఓటమి తాలుకు భయం కన్పిస్తోందని, అందుకే తన ప్రసంగాన్ని మతపరమైన వ్యాఖ్యలు చేస్తూ తమపై వస్తున్న ప్రతికూలతను మార్చుకోవాలని ప్రయత్నిస్తున్నారంటూ మండిపడ్డారు. మోడీ పాలనలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ముప్పు పొంచి ఉందన్నారు. ఇందుకు సీఎంలు అరవింద్ కేజ్రీవాల్, హేమంత్‌సొరెన్‌లను అరెస్టు చేసిన ఉదాహరణలను ఆయన ప్రస్తావించారు. 'కేజ్రీవాల్, సొరెన్‌లను అరెస్ట్ చేసి కటకటాల వెనక్కినెట్టారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర నాయకత్వం పాత్ర లేకుండా ఇదిసాధ్యం కాదు. ప్రజాస్వామ్యం వ్యవస్థపై వారికి ఎంత విశ్వాసం ఉందో ఇది తెలియజేస్తోంది. ప్రధానమంత్రి మోడీ ఇటీవలి ప్రసంగాలు వర్గాల మధ్య చీలికలు సృష్టించేలా ఉన్నాయి. మోడీ ప్రసంగాలు ప్రధాని పదవికి తగినవి కావు. ఇది దేశానికి ప్రమాదకరం. శివసేన(యూబీటీ), ఎన్సీపీలను నకిలీ అని విమర్శించడం సరి కాదు. డూప్లికేట్ అని పిలిచే హక్కు ఆయనకు ఎవరిచ్చారు? అని శరద్ మండిపడ్డారు.

## వరుణ్ సమర్థుడైన నాయకుడు: మేనకా గాంధీ

**న్యూఢిల్లీ, మే 11:** తన కుమారుడు వరుణ్ గాంధీ సమర్థుడైననాయకుడని ఆయన తల్లి మేనకా గాంధీ స్పష్టం చేశారు.అతడిపై తనకు విశ్వాసం ఉందన్నారు. కొందరు ఎంపీలు అయి రాజకీయ నాయకులవుతారు.మరి కొందరు ఎంపీ అవకుండానే రాజకీయ నాయకులవుతారన్నారు. అందుకు మాజీ ప్రధాని చంద్రశేఖర్ అంశాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. ఈ ఎన్నికల్లో పిలిబిత్ లోక్‌సభస్థానాన్ని వరుణ్ గాంధీకి బీజేపీ అగ్రనాయకత్వం కేటాయించలేదు. దీంతో వరుణ్ గాంధీ భవిష్యత్ ఏమిటంటూ విలేకర్లు అడిగిన ప్రశ్నకు మేనకాగాంధీ పైవిధంగా సమాధానమిచ్చారు. అయితే పార్టీ నిర్ణయాన్ని తాను వ్యతిరేకించనని గౌరవిస్తానని ఆమె తెలిపారు.ఎన్నికల బరిలో ఎవరిని అభ్యర్థులుగా నిలపాలనేది పార్టీ నిర్ణయిమన్నారు. సుల్తాన్‌పుర్ నుంచి మరోసారి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలవడం పట్ల మేనకా గాంధీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గ ప్రజలకు మరోసారి సేవచేసుకునే అవకాశం తనకు కలిగిందన్నారు. ఇక సుల్తాన్‌పూర్ పొరుగున



ఉన్న రాయ్‌బరేలీ నుంచి బరిలో దిగిన రాహుల్‌గాంధీ స్పందించేందుకు ఆమె నిరాకరించారు.అలాగే రాహుల్ గాంధీ అత్యంత సన్నిహితుడు శ్యామ్ పిట్రో ఇటీవల చేసిన వారసత్వ పన్ను వ్యాఖ్యలపై మేనకాగాంధీ స్పందించారు.ఈ విధానాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. గత ఎన్నికల్లో వరుణ్ గాంధీ పిలిబిత్ లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించారు. అయితే ఈ ఎన్నికల్లో ఆ లోక్‌సభ స్థానాన్ని మరొకరికి బీజేపీ కేటాయించిన సంగతి తెలిసిందే.ఆ క్రమంలో విలేకర్లు అడిగిన ప్రశ్నకు మేనకా గాంధీ పైవిధంగా స్పందించారు.

## ఇండోర్‌లో బిజెపిని ఓడించేందుకు కాంగ్రెస్ 'నోటా' ప్రచారం

**న్యూఢిల్లీ, మే 11:** ఇండోర్ లోక్‌సభ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకోవడం, ఆ తర్వాత బిజెపిలో చేరడం వంటి గాయాలతో సతమతమవుతున్న కాంగ్రెస్ బిజెపి, ఎన్డీయే కూటమి అభ్యర్థులకు గుణపాఠం చెప్పేందుకు కసరత్తులుచేస్తోంది. అధికార పార్టీకి గట్టిషాక్ ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఇపుడు నోటాపై ఫోకస్ పెట్టింది. 1989 తర్వాత కాంగ్రెస్ పార్టీ ఇండోర్ నియోజకవర్గం గెలుచుకున్న సందర్భంలేదు. ఓటర్లపరంగా భారీ సంఖ్యలో ఉంది. వైశాల్యం కూడా ఎక్కువే. ఈసారి కనీసం అభ్యర్థిని దించే పరిస్థితుల్లో కూడా పార్టీ లేదు. బిజెపి నామిని సిట్టింగ్ ఎంపి శంకర్ లాల్వానీ పోటీకి దిగితే కాంగ్రెస్ ఈసారి అక్షయ్‌కాంతిబామ్‌కు టికెట్ ఇచ్చింది. అయితే నామినేషన్ల ఉపసంహరణ గడువు రోజు అనూహ్యంగా అభ్యర్థి పోటీనుంచి తప్పుకోవడంతో ఇపుడుకాంగ్రెస్‌కు అభ్యర్థి కరువయ్యాడు. పార్టీ గుర్తుపై పోటీచేసేందుకు ప్రత్యామ్నాయ అభ్యర్థికి అవకాశం లేకపోవడం, హైకోర్టు కూడా తిరస్కరించడంతో ఇపుడు కాంగ్రెస్ పార్టీ నోటా ప్రచారం చేపట్టింది. ఇప్పటికీ ఇండోర్‌లో 13 మంది




అభ్యర్థులు పోటీలో ఉన్నా వారెవ్వరూ బిజెపి అభ్యర్థికి పోటీ ఇవ్వలేరని తేలడంతో కాంగ్రెస్ పార్టీప్రధానంగా నోటా ప్రచారంచేపట్టింది. నాలుగోదశ ఎన్నికల్లో అంటే సోమవారం పోలింగ్‌లో ఇండోర్‌నియోజకవర్గం కూడా ఉంది. రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ జీతూ పట్వారి మాట్లాడుతూ పార్టీ ఇతర అభ్యర్థులు ఎవ్వరికీ మద్దతివ్వదని, అందువల్ల ప్రజలను నోటాకే వేయాలని ప్రచారంచేస్తూ బిజెపిని శిక్షించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సజ్జన్‌వర్మ, మరో సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు శోభా ఓఝా కూడా ఇదేవిధంగా నోటాకు విస్తృత ప్రచారం చేస్తున్నారు.

## ఎన్నికలసభలో తడబడిన బీహార్ సిఎం నితీష్‌కుమార్



**హాజీపూర్, మే 11:** సార్వత్రిక ఎన్నికల సమరంలో నాయకుల చేసే ప్రసంగాల్లో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. బీహార్ సీఎం నితీష్‌కుమార్ ఎల్జేపి నేత చిరాగ్ పాశ్వాన్‌కు మద్దతుగా జరిగిన ఎన్నికల సభ లో చిరాగ్‌జీని గెలిపించండి అనడానికి బదు లుగా దివంగత కేంద్రమంత్రి చిరాగ్‌తండ్రి రామ్‌విలాస్‌జీని గెలిపించండి అంటూపిలుపు నిచ్చారు. దీనితో అటు సభికులు, ఇటు వేదికపై ఉన్న నాయకులు కూడా అవాక్కయ్యారు. దీనితో తన పొరపాటును తెలుసుకుని సరిదిద్దుకునే యత్నం చేసిన నితీష్‌కుమార్ రామ్‌విలాస్ తదుపరి తరం యువనేత చిరాగ్‌పాశ్వాన్‌ను ఈసారి మీరు ఓటువేసి ఆశీర్వదించాలంటూ మరో సారి పిలుపునిచ్చారు. 2020సంవత్సరంలో రామ్‌విలాస్ చనిపోయిన తర్వాత ఆసీటులో ఆయన సమీ పబంధువు పశుపతి పరాస్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎల్జేపిలో చీలిక రావడం ఆపై చిరాగ్‌పాశ్వాన్ మోడీకే మద్దతు ప్రకటించి ఎన్డీయేకే విధేయునిగా మారాడు.

# పోస్టల్ బ్యాలట్ రికార్డు 90శాతం


మీడియాతో మాట్లాడుతున్న కెఆర్ సూర్యనారాయణ

**విజయవాడ, మే 11, ప్రభాత'వార్త'** :ఎన్నికల విధులో పాల్గొని పోస్టల్ బ్యాలట్‌ను సద్వినియోగం చేసుకుని రికార్డు స్థాయిలో 90శాతం పైన పోస్టల్ బ్యాలట్ లో పాల్గొన్న ఉద్యోగులందరికి ఉద్యోగ ఐక్యవేదిక తరపున కెఆర్ సూర్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఈ పోస్టల్ బ్యాలట్‌లో ఓటు వేయడానికి వచ్చిన ఇబ్బందుల వల్ల ఓటు వేయలేని వారికి తిరిగి అవకాశం కల్పించాలన్నారు. ఉద్యోగుల జిపిఎఫ్ ఎకౌంట్లో వారి అనుమతి లేకుండా డబ్బులు తీసుకున్న అధికా రులపైనా, సిపిఎస్ నెలవారీ మినహాయింపులను వారి ప్రాన్ ఖాతా నందు జమ చేయని అధికారులపై చట్టబద్ధమైన పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులందరూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు.

కార్యక్రమంలో ఐక్యవేదిక సెక్రటరీ జనరల్ బాజ్‌పఠాన్, మాగంటి శ్రీనివాస్‌రావు, కేదారేశ్వరరావు, జెడి రాజేంద్రప్రసాద్, నరసింహారావు, ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

# సీమ రైల్వే ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యుల భర్తీకి నోటిఫికేషన్

**గుంతకల్లు రైల్వే, మే 11 ప్రభాతవార్త** రాయలసీమలోని రైల్వే ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను కాంట్రాక్టు పద్దతిలో భర్తీకి చేసేందుకు సంబంధిత ఉన్నతాధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో జనరల్ ఫిజిషియన్, సర్జన్, గైనకాలజిస్టులతో పాటు మధనపల్లె, రేణిగుంట రైల్వే స్టేషన్లలోని రైల్వే హెల్త్ యూనిట్ కేంద్రాలలో సిఎండి-జిడిఎంఓ పోస్టులను భర్తీ చేయనున్నారు. జనరల్ ఫిజిషియన్ పోస్టులకు ఎంబిబిఎస్, ఎండి/ డిఎన్‌బి ఫిజిషియన్ విద్యార్హత కాగా, సర్జన్ పోస్టుకు ఎంబిబిఎస్.ఎంఎస్/డిఎన్‌బి జనరల్ సర్జరీ చేసిన వారు అర్హులు. సిఎంఓ-జిడిఎంఓ పోస్టులకు ఎంబిబిఎస్ పూర్తి చేసి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాచే గుర్తింపు పొందిన అభ్యర్థులు అర్హులు. ఫిజిషియన్, జనరల్ సర్జన్ పోస్టులకు ఎంపికైన వారికి, రైల్వే బోర్డు నిబంధనల మేరకు మొదటి సంవత్సరంలో నెలకు రూ.95వేలు, రెండో సంవత్సరం నుంచినెలకు 1,05,000 రూపాయల పారితోషికం ఉంటుంది. అలాగే సిఎంఓ-జిడిఎంఓ పోస్టులకు ఎంపికైన వారికి నెలకు రూ.75వేల పారితోషికం ఉంటుంది. కేంద్ర, రాష్ట్రాల్లో సర్వీసులలో పని చేసి పదవీ విరమణ చేసిన వారికి, ముఖ్యంగా రైల్వేలో వైద్యులుగా పని చేసి పదవీ విరమణ గావించిన వారికి తొలి ప్రాధాన్యత ఉంటుందని రైల్వే శాఖ తమ నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. అర్హులైన అభ్యర్థులు తమ ధృవీకరణ పత్రాలతో సీనియర్ డిపిఓ, గుంతకల్లు అట్ జి.మెయిల్.కామ్‌కు తమ దరఖాస్తులను మెయిల్ ద్వారా చేసుకోవాలి.

# నేడు ఇంద్రకీలాద్రిపై జగద్గురు ఆదిశంకరుల జయంతి ఉత్సవాలు


గోవత్సాన్ని పరామర్శిస్తున్న ఇఓ కెఎస్ రామారావు

**ఇంద్రకీలాద్రి, మే 11, ప్రభాత'వార్త'** : దుర్గమ్మ ఆలయంలో ఆదివారం నాడు జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతి సందర్భంగా ఉదయం 8.30 గంటలకు శ్రీ అమ్మవారి ఆలయం ఎదురుగా గల రావిచెట్టు వద్ద వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు నగరోత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ నగరోత్సవం కనకదుర్గానగర్, కెనాల్‌రోడ్డు, వినాయకుని గుడి, రథం సెంటర్, దుర్గాఘాట్‌రోడ్డు మీదుగా కొండపైకి చేరుతుందన్నారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి రు.1లక్ష 116ల విరాళాన్ని విజయవాడకు చెందిన చిటమట కనకాంబరం పేరిట దాత సి ఏడుకొండలు, ఆయన కుటుంబసభ్యులు శనివారం అధికారులకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

**- స్వర్ణతాపడం పనులకు విరాళం:** దుర్గమ్మ ఆలయానికి జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు రు.1లక్ష విరాళాన్ని హైదరాబాద్‌కు చెందిన బండారు విశ్వనాథ్ ఆయన కుటుంబసభ్యులు శనివారం అధికారులకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

**- గోశాలను పరిశీలించిన ఇఓ:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న గోశాలను ఇఓ కెఎస్ రామారావు శనివారి పరిశీలించారు.

గోమాతలను, వత్సాలను పరిశీలించారు. అనంతరం అక్కడ గోమతలకందిస్తున్న సేవలను, విరాళాల కౌంటర్‌వివరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు.

# తిరుమల సమాచారం

## ప్రధాని మోడీ నేతృత్వంలో దేశం మరింత ముందుకు వెళ్లాలి

### అన్ని వర్గాలకు సంక్షేమపథకాలు అమలుచేశాం

### శ్రీవాణి బ్రేక్‌లో బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా



**తిరుమల,మే 11 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందని, ఇప్పటికే ఆ ఫలాలు దేశంలో కనిపిస్తున్నాయని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. మోదీ నేతృత్వంలో భారతదేశం మరింత ముందుకు వెళ్ళాలని, అందుకు అవసరమైన శక్తిని ప్రసాదించాలని దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించానని చెప్పారు. అన్ని రంగాల్లోనూ అభివృద్ధిదిశగా పయనిస్తున్న భారతదేశం ఖ్యాతి ప్రపంచ దేశాల్లో మరింతగా ఇనుమడింపజేసేందుకు మోదీ సుపరిపాలన దోహదపడుతుందన్నారు. స్వామివారి ఆశీస్సులతో దేశప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వేడుకున్నానన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి తిరుమలకు చేరుకున్న జెపి నడ్డా శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయంలోనికి చేరుకున్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు భానుప్రకాష్‌రెడ్డి, కోలా ఆనంద్, సామంచి శ్రీనివాస్ నడ్డాతో బాటు ఆలయంలోనికి చేరుకుని ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలో శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టును దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా తిరుమల ఆలయం దర్శనంకు ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్‌ద్వారా టిక్కెట్లు కొనుగోలుచేశారు. మొత్తం 25మంది అనుచరులకు తిరుపతి రేణిగుంట విమానాశ్రయంలో శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ టిక్కెట్లు కొనుగోలుచేశారు.

## అంతా మంచి జరగాలని వేడుకున్నా

### - తిరుమలేశుని దర్శనంలో చంద్రబాబు



**తిరుమల,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఈ రాష్ట్రానికి,ప్రజలకు అంతా మంచి జరగాలని టిడిపి అధినేత ,జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు ఆకాంక్షించారు. రాష్ట్రంలో సోమవారం జరిగే ఎన్నికల పోలింగ్‌కు ముందు శనివారం సాయంత్రం ఆయన చిత్తూరుజిల్లా కేంద్రంలోజరిగిన బహిరంగ సభలో పాల్గొని తిరుమలకు వచ్చారు. తమ ఇష్టదైవమ్ కులదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి రాత్రి 8.40గంటలకు ఆలయంలోనికి చేరుకున్నారు. పదినిమిషాల వ్యవధిలో దేవదేవుడ్ని దర్శించుకుని ఆలయం వెలుపలకు వచ్చారు. టిటిడి అధికారులు చంద్రబాబుకు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. వేదాశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. చంద్రబాబు వెంట తెలుగుయువత రాష్ట్రనేత శ్రీధర్‌వర్మ, తిరుమల నేత రాజుయాదవ్ ఉన్నారు. ఆలయం వెలుపల భక్తులకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా కొందరు భక్తులు,అభిమానులు చంద్రబాబుకు జై అనే నినాదాలు చేయడంతో ఆయన వారిని సుతిమెత్తగా మందలించి ముందుకు కదిలారు.

## శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి రవీంద్రబాబు



**తిరుమల,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని స్వామి వారిని వేడుకున్నట్లు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవీంద్రబాబుతెలిపారు. శనివారం ఉదయం కుటుంబంతో కలసి శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న జస్టిస్ రవీంద్రబాబు దంపతులు ధ్వజస్తంభానికి మొక్కారు. శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పిఠాపురంలో రామ్‌చరణ్ సందడి!

## - ప్రముఖ పుణ్యక్షేత్రం పాదగయలో ప్రత్యేక పూజలు

## - బాబాయ్ జనసేన పవన్ కళ్యాణ్ గెలుపు కోసం ప్రచారం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 11, ప్రభాతవార్త** : మెగాస్టార్ చిరంజీవి తనయుడు మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం కోసం విచ్చేశారు. హీరో రామ్‌చరణ్ అభిమానుల కోలాహలం మధ్య పండుగ వాతావరణంలా కాసేపు సందడి చేశారు. శనివారం ఆయన తల్లి సురేఖ, మావయ్య అల్లు అరవిందులతో హైదరాబాద్ నుండి రాజమండ్రి విమానాశ్రయంకు వచ్చారు. అక్కడి నుండి రోడ్డు మార్గం గుండా పిఠాపురం చేరుకున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న పాదగయ క్షేత్రంలో అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన పురూహితీక అమ్మవారిని, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. రామ్‌చరణ్, కొణిదెల సురేఖ, అల్లు అరవింద్‌లు దర్శనమనంతరం అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిసేందుకు గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో నివాసానికి వెళ్లారు. అక్కడ నుండి గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో నిర్వహించి తలపెట్టిన జనసేన ర్యాలీలో అధినేత పవన్ కళ్యాణ్‌తో కలిసి జనసేన పార్టీకి మద్దతు పలకాలని అభిమానులను కోరనున్నారు. రామ్‌చరణ్ వెంట ప్రముఖులు, తదితరులు ఉన్నారు.

# నంద్యాల వైఎస్సార్సీకి మద్దతుగా అల్లు అర్జున్ ఎన్నికల ప్రచారం


అభిమానులకు అభివాదం చేస్తున్న అల్లు అర్జున్

**నంద్యాల క్రైం, మే 11, ప్రభాతవార్తః** శనివారం నంద్యాలో సినీనటుడు అల్లు అర్జున్‌కు పట్టణ పురవీధుల్లో అభిమానులు, నాయకులు మహిళలు పెద్ద ఎత్తున యువత అపూర్వ స్వాగతం పలికారు. రోడ్లకిరువైపులా పుష్పా, అల్లు అర్జున్ అంటూ చేతలు ఊపుతూ స్వాగతించారు.వేలాది మంది ప్రేక్షకులు, అభిమానులు, పెద్ద ఎత్తున అల్లు అర్జున్ అంటూ నినాదాలు చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సినీహీరో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తను నంద్యాల వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించెందుకు నంద్యాలకు వచ్చినట్లు తెలిపారు.

ఆయనతో పాటు మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, నాగిని రవిసింగారెడ్డి, ధరణిరెడ్డిలు ఉన్నారు.



# మంగళగిరి చేనేతకు పూర్వవైభవం లోకేష్‌తోనే సాధ్యం

## - ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

**మంగళగిరి,మే 11,ప్రభాతవార్త :** మంగళగిరి చేనేతకు మరలా పూర్వవైభవం తీసుకురావడం నారా లోకేష్‌కే సాధ్యమని శాసనమండలి సభ్యురాలు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనురాధ అన్నారు. బిజేపి, జనసేన బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నారా లోకేష్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక 8,9,21,22వార్డులోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ, సుందరయ్యనగర్, శ్రామికనగర్, సూర్యనారాయణ నగర్, ఆంజనేయకాలనీ, వీవర్స్ కాలనీ, సాయినగర్ లో జరిగిన ప్రచార ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ళ రాక్షస జగన్మోహనరెడ్డి పాలనలో చేనేత చిన్నాభిన్నమైందని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం వారి ఉన్నతికోసం నిరంతరం శ్రమించే తెలుగుదేశం పార్టీ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు కుమారుడుగా నారా లోకేష్ మంగళగిరిలో పోటీ చేయడం మంగళగిరి ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కనుమరుగువుతున్న చేనేతకు ప్రాణం పోయాలని నాయకుడు నారా లోకేష్ దానికి పరిపూర్ణమైన న్యాయం చేయడానికి కంకణం కట్టుకున్నారన్నారు. చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు వారికి ఆదాయ వనరులు సమృద్ధిగా లభించేందుకు పరిశ్రమ మనుగడకు అనేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. భవిష్యత్ తరాల కోసం నిరంతరం ఆలోచన చేస్తున్నారని ఇలాంటి నాయకుడిని తప్పనిసరిగా మంగళగిరి నియోజకవర్గ ప్రజలు ఆదరించి అత్యధిక వేల మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్‌ను అత్యధిక

# వైఎస్సార్సీ అరాచక పాలనకు చరమగీతం పాడాలి

## - దుర్గాడ రోడ్‌షోలో పవన్ - ఘనస్వాగతం పలికిన గ్రామస్తులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 11, ప్రభాతవార్త :** వైసిపి అరాచక పాలనకు చమరగీతం పాడాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో రోడ్‌షో నిర్వహించారు. చేబ్రోలు గ్రామంలోని తన నివాసం నుండి జాతీయ రహదారి మీదుగా దుర్గాడ చేరుకున్న పవన్‌కు దారి పొడవునా జనసేన, టిడిపి కార్యకర్తలు, జనసేన వీర మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ప్రజల రక్తాన్ని పన్నుల రూపంలో జలగల త్రాగుతున్న జగన్ అరాచక పాలనకు చమరగీతం పాడాలన్నారు. దుర్గాడ గ్రామంలో మిరప రైతులు వర్షాలకు పంటలు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న వైసిపి ప్రభుత్వం వారికి ఎటువంటి ఆర్థిక సహాయం అందించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులందరిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పిఠాపురం నుండి పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల భవిష్యత్తుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పవన్‌ను చూసేందుకు ప్రజలు ఎగబడ్డారు. పెద్ద సంఖ్యలో యువకులు మోటార్ సైకిల్‌పై పవన్ కాన్వాయ్‌ని అనుసరిస్తూ రోడ్‌షోలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేస్తూ పవన్ ముందుకు సాగారు. ఈ సందర్భంగా భూహక్కు చట్టం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులతో మాట్లాడిన పవన్ వారి సమస్యలను తెలుసుకున్నారు. పవన్ వెంట టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, కాకినాడ ఎంపి అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జనసేన జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ పలువురు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పాదయాత్ర చేసిన పవన్:** ఎన్నికల ప్రచారంలో భాగంగా దుర్గాడలో రోడ్‌షో నిర్వహించిన అనంతరం కార్యకర్తల కోరిక మేరకు జనసేనాని పాదయాత్ర నిర్వహించారు. చేబ్రోలు గ్రామ శివారు దుర్గాడ మూడు రోడ్ల జంక్షన్ నుండి తను నివాసం ఉంటున్న ఇంటి వరకు పవన్ పాదయాత్ర సాగింది. సుమారు రెండు కిలోమీటరు పైగా పాదయాత్ర నిర్వహించిన పవన్ ప్రజలకు అభివాదం చేస్తూ ఓట్లను అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. అడుగడుగునా మహిళలు పవన్‌ను ఆపి హారతులు ఇచ్చారు.

# ఎన్‌డిఎకు ఆర్‌పిఐ మద్దతు

## : కేంద్రమంత్రి రాందాస్ అథవాలే


మీడియాతో మాట్లాడుతున్న రాందాస్ అథవాలే

**విజయవాడ, మే 11, ప్రభాత'వార్త' :** 2024 సార్వత్రిక ఎన్నికల్లో తమ ఆర్‌పిఐ పార్టీ ఎన్‌డిఏకు మద్దతుగా నిలుస్తున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి రాందాస్ అథవాలే తెలిపారు. తమ ఆర్‌పిఐ (రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా) పార్టీకి మద్దతు తెలిపిన కార్యకర్తలు, అభిమానులు, ఓటర్లందరూ ఎన్‌డియే కూటమికి ఓటు వేయాలని రాందాస్ అథవాలే అన్నారు. శనివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఏపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాని మోడిపై ఆరోపణలు చేయడంలో వున్న నిజాలు ఓటర్లందరికి తెలుసునన్నారు. ఓటు రూపంలో వారికి సమాధానం చెప్తారన్నారు. విజయవాడ పార్లమెంట్‌లో పేరం శివనాగేశ్వరరావు యాదవ్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని ఈ రోజు ఏపిలోని పరిస్థితుల దృష్ట్యా మేము ఎన్‌డియే కూటమికి మద్దతు తెలుపుతున్నామన్నారు. అనంతరం విజయవాడ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరం శివనాగేశ్వరరావు మాట్లాడుతూ తమ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు తాను పోటీనుండి విరమించుకుంటునన్నారు. తమ ఎన్నికలగుర్తు బ్యాలట్‌లో వుంటుందని, కానీ తమ మద్దతు దారులందరూ సైకిల్ గుర్తుకు ఓటేయాలన్నారు.

# జెలెన్‌స్కీ హత్యకు కుట్ర.. బాడీగార్డ్ చీఫ్‌పై వేటు వేసిన అధ్యక్షుడు!

**కీవ్, మే 11:**జెలెన్ స్కీ హత్యకు పన్నిన కుట్రను భగ్నం చేసినట్లు ఉక్రెయిన్ వెల్లడించింది. ఈక్రమంలో అత్యంత ప్రముఖులకు భద్రత కల్పించే స్టేట్ గార్డ్ విభాగాధిపతిని పదవి నుంచి తప్పించింది.ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోది మిర్ జెలెన్ స్కీ సహా మరికొందరు సైనిక అధికారులు రాజకీయ నేతలను హతమార్చేందుకు రష్యా పన్నిన కుట్రను తాము భగ్నం చేశామని ఉక్రెయిన్ అధికారులు కొద్దిరోజుల క్రితం ప్రకటించారు. ఈ ఘటనతో తన వ్యక్తిగత రక్షణను పర్యవేక్షించే విభాగాధిపతి (బాడీగార్డ్ చీఫ్)పై వేటు వేశారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో స్టేట్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్ అధిపతి సెర్గియ్ లియోనిడోవిచ్ రుడ్‌ను తొలగించినట్లు వెల్లడించారు. అయితే ఆయన్ను తప్పించడానికి గల కారణాలను మాత్రం బయటపెట్టలేదు. ఇదిలా ఉంటే కొద్ది రోజుల క్రితం వెలుగులోకి వచ్చిన ఈ కుట్రకు సంబంధించిన స్టేట్ గార్డ్ విభాగానికి చెందిన ఇద్దరు కర్నల్స్‌ను అదుపులోకి తీసుకున్నారు. రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ పన్నిన హత్యా ప్రణాళిక అమలులో వారిది అనుమానాస్పదం.

# పురం అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టో

## - రోడ్‌షోలో బాలకృష్ణ


బహిరంగసభలో ప్రసంగిస్తున్న బాలకృష్ణ

**హిందూపురం, మే 11 ప్రభాతవార్త** హిందూపురం నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టోను రూపొందించినట్లు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రకటించారు. ఎన్నికల ప్రచారం ముగింపు రోజున శనివారం సాయంత్రం నంది సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రైల్వే రోడ్డులో జెవిఎస్ ప్యారడైజ్ వద్దకు రాగానే సీనియర్ నేత జెఈ వెంకటస్వామి ఆధ్వర్యంలో మున్సిపల్‌మాజీచైర్మన్ అనిల్‌కుమార్, వేణుగోపాల్, కార్యకర్తలు పెద్దఎత్తున బాణసంచా పేల్చి జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. రోడ్‌షో అనంతరం స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో బాలకృష్ణ ప్రసంగించారు. హిందూపురం రెవెన్యూ డివిజన్ చేస్తామని, సోమందేపల్లి నుండి తూముకుంట వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి ఏర్పాటుకు కృషి చేస్తామని, పూలకుంట హైవే నుండి తూముకుంటకు ప్రత్యేక ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేస్తామన్నారు. ఉర్దూ డిగ్రీ కళాశాల, లేపాక్షి నాలెడ్జ్ హబ్ ద్వారా వేలాది మందికి ఉద్యోగాల కల్పన చేస్తామని హామి ఇచ్చారు. రాష్ట్రంలో జగన్ పాలన అంతమయ్యే రోజులు దగ్గరపడ్డాయని మరలా చంద్రబాబును సిఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. రోడ్‌షోలో బాలయ్యతో పాటు ఆయన సతీమణి వసుంధరదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యదర్శులు డాక్టర్ సురేంద్రబాబు, జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, రాష్ట్ర కార్యదర్శి ఆనంద్, పట్టణ అధ్యక్షులు రమేష్‌కుమార్, గ్రీన్‌పార్క్ నాగరాజు, మంగేష్, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు కొడికొండ బాలాజీ, మండలాల కన్వీనర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# వధువును హత్యచేసి తల్లితండ్రులపై వరుడి దాడి

**కొడగు(కర్ణాటక), మే 11:** కర్ణాటకలోని కొడగు జిల్లాలో 16 ఏళ్ల మైనర్‌బాలికను నిశ్చితార్థం అయినా పెళ్ళిచేయలేదని వరుడు హత్యచేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. నిందితుడు వరుడు 32 ఏళ్లప్రకాష్ మైనర్‌బాలిక తలను నరికివేసి తనతో తీసుకువెళ్లిపోయాడు. తనతో నిశ్చితార్థంచేసిన పెళ్లిని వాయిదావేయడంతో కుట్రలుచేసారన్న అక్కసుతోనే హంతకుడు ఈ ఉదంతానికిఒడిగట్టినట్లు తేలింది. బాలిక ఈ ఏడాదే ఎస్ఎస్ఎల్‌సీ పరీక్షలు రాసిందని, ఆమె పెళ్లి 32 ఏళ్లప్రకాష్‌తో నిశ్చితార్థంచేసారని తేలింది. అయితే కొందరు హక్కులసంఘం ప్రతినిధులు ఈ బాల్యవివాహం జరుగుతోందని, వధువుకు 16 ఏళ్లు నిండలేదని బాలికా సంక్షేమశాఖ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదుచేయడంతో అధికారులు బాలిక మీనా ఇంటికివచ్చి ఇరుపక్షాలకుకౌన్సిలింగ్‌చేసారు. పెళ్లి అంటూచేస్తే పోక్సో చట్టం కింద కేసు నమోదవుతుందని, బాలికావివాహనిరోధక చట్టంకిందకేసులునమోదవుతాయని హెచ్చరించడంతో ఇరుకుటుంబాలు మీనాకు 18 ఏళ్లు వచ్చేంతవరకూ వివాహం వాయిదావేసారు.

కుండదు. కానీ చర్మంపై అక్కడక్కడా వచ్చే తెల్ల మచ్చలు అందాన్ని పాడుచేస్తాయి. శరీరంలో మెలనిన్ ఉత్పత్తి తక్కువ కావడంతో ఈ మచ్చలు ఏర్పడు తుంటాయి. కొన్ని చిట్కాలను పాటించడం ద్వారా నివారించవచ్చు.

**దానిమ్మ తొక్కలు ...** చెంచా దానిమ్మ తొక్కల పొడికి అదే పరిమాణంలో రోజ్‌వాటర్‌ను కలిపి ముఖానికి రాయాలి. పావుగంటాగి చల్లటి నీటితో కడిగి శుభ్రం చేస్తే సరి. ఇది చర్మాన్ని లోపలి నుంచి హైడ్రేట్ చేస్తుంది. దురద, యాక్నే నుంచి రక్షణ కల్పించి ముఖాన్ని మెరిపిస్తుంది. మచ్చలనీ తగ్గిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడతాయి.

**టీ ట్రీ ఆయిల్..** చర్మంపై మచ్చలు, మురికిని తొలగించడంలో సమర్థవంతంగా పని చేస్తుంది. ఇందులోని యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ లోణాలు చర్మాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడతాయి. శరీరం నుంచి వెలువడే

# తెల్ల మచ్చల సమస్యకు..



చెమట బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీని కారణంగా అనేక చర్మ సమస్మలు కలుగు తాయి. ఇలా కాకూడదంటే టేబుల్‌స్పూన్ ఆలివ్ ఆయిల్‌కి అదే పరిమాణంలో కొబ్బరి నూనె, పదిచుక్కల టీ ట్రీ ఆయిల్ కలిపి మృదువుగామర్దన చేయాలి. అరగంటాగి గోరువెచ్చని నీళ్లతో శుభ్రపరచాలి. ఇలా రోజూ రెండు సార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

**కొబ్బరినూనె:** ఇందులో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు పుష్కలం.ఇవి చర్మంపై ఫంగల్ ఇన్‌ఫెక్షన్లను తొలగించి ముఖాన్ని మెరిపిస్తాయి. రోజూ నిద్రించే ముందు రాస్తే..తగిన తేమ అంది చర్మం నిగనిగలాడుతుంది.

**నిమ్మ, చక్కెర స్క్రబ్..** చెంచా చక్కెరకికొద్దిగా నిమ్మరసం తేనె కలిపి సమస్యల ఉన్న చోట రాయాలి. నిమ్మలోని సి విటమిన్ పిహెచ్ స్థాయుల్ని సమతుల్యం చేస్తుంది. తెల్లమచ్చలను నివారిస్తుంది. తేనేలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి తగినంత తేమను అందించిమెరిసేలా చేస్తాయి.

**చందనం, రోజ్‌వారట్ మాస్క్:** తగినంత చందనం పొడికి సరిపడా గులాబీనీరు కలిపి మెత్తని పేస్టు చేసుకోవాలి. దీన్ని తెల్లమచ్చలున్న చోట రాసి ఆరాక చల్లటి నీటితో శుభ్రం చేస్తే సరి. గంధంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ముఖాన్ని తేమగా కాంతమంతంగా కనిపించేలా చేస్తాయి.

## త్యాగమూర్తి



స్వచ్ఛమైన అనురాగానందించే అమ్మ ప్రేమ
ఆకాశమంత ఎత్తు !
ఏ కల్మషం లేని అమ్మ ప్రేమ
సముద్రమంత లోతు!
తన బిడ్డల భవిష్యత్తు కోసం..
నిత్యం శ్రమించే శ్రామికురాలు అమ్మ
కన్న బిడ్డల ఉన్నతి కోసం..
నిరంతరం కృసి చేసే త్యాగమూర్తి అమ్మ
దైవానికి ప్రతిరూపం..
మానవత్వానికి మరో రూపం అమ్మ !

- కాయల నాగేంద్ర

# 'భగవంతుని ప్రతిరూపం అమ్మ ఒకటే'




**అమ్మ భాషకు అందని గొప్ప భావం కనిపించే ప్రత్యక్ష దైవం. ఆది గురువు అమ్మ మంచి నడత, నడక నేర్పేది అమ్మ తల్లిని మించిన ప్రేమా మృత మూర్తి ఈ ప్రపంచంలోనే లేదంటే అతిశయోక్తి కాదు. ఈ ప్రపంచం ఆధునికతతో తన రూపం మార్చుకున్న అమ్మ ప్రేమ అజరామజనం, ఎన్నటికీ చెరగని మధురానుభవం. అమ్మ ఆశీస్సులు కొండంత అండ. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గుండెల్లో దాచుకొని కాపాడే మనసత్తత్వం కేవలం అమ్మకి మాత్రమే ఉంటుంది. ఈ సృష్టికి మూలమైన అమృతభాండం పంచే అనురాగం, మమకారం, ఆప్యాయత వెలకట్టలేని ప్రేమ అమ్మది.**

అందుకే ఆ నింగి కూడా తలవంచుతుంది అమ్మ పంచే అనురాగానికి సముద్రం కూడా చిన్న బోతుంది అమ్మ తనలో దాచుకున్న కన్నీళ్లను చూసి వెన్నెల కూడా దాసోహం అవుతుంది తన అందమైన ఆత్మీయతకి అమృతం కూడా అవసరం ఉండదు అమ్మ చేతి గోరుముద్దలకి అందుకే అమ్మలో సహనం, క్షమాగుణం, ఓర్పు, స్నేహం లాంటి అద్భుతమైన ప్రవృతులు సజీవంగా ఉంటాయి. అమ్మ లేకపోతే జననం లేదు. అమ్మ లేకపోతే గమననం లేదు, అమ్మలేకపోతే ఈ సృష్టిలేదు. దేవుడు లేడనే మనిషి ఉంటాడు కానీ అమ్మ లేదనే మనిషి ఉండడు. మనిషి జీవితాంతం వెంట ఉండేది తల్లి ప్రేమే. ఈ ప్రపంచం తల్లికిచ్చిన గౌరవం వేరే ఏ బంధానికి ఇవ్వదు. తల్లి ప్రతిక్షణం తన బిడ్డ కోసమే పరితప్పిస్తూ ఉంటుంది. 10 నెలలు మెసి పాలిచ్చి పెంచి బిడ్డకు ఎన్నో సేవలు చేస్తుంది. ఆశలన్నీ ధారపోసి పెంచుకుంటుంది. అమ్మ ప్రేమ లో ఎలాంటి స్వార్థం ఉండదు. అహర్నిశలు కష్టపడుతుంది. ఎన్ని కష్టాఎదురైనా బిడ్డ సుఖం కోసం చిరునవ్వుతో అధిగమిస్తుంది. అందుకే ఈ లోకంలో అన్నింటి కన్నా అమూల్యమైనది. అతి మధుర మైనది అనంతమైనది అమ్మ అనురాగం మాత్రమే. ఎన్ని బం ధాలు ఉన్నా మాతృప్రేమలో ఉన్న అనుభూతి మాటలకందనంత గొప్పగా ఉంటుంది. ఇంత గొప్ప ప్రేమామృత మూర్తిని పూజించే రోజు ఎలా వచ్చిందో తెలుసుకుందాం. 'యాన్ మేరియా జార్విస్' అనే మహిళ అమెరికన్ సివిల్ వార్ టైంలో 'వార్ స్లోజర్స్'కి చాలా సేవలుచేసింది. అంతేకాకుండా 'మదర్స్ డే వర్క్స్ క్లబ్'ని స్థాపించి పబ్లిక్ హెల్త్ కోసం పనిచేశారు. ఆమె మరణించిన తర్వాత ఆమె కూతురు అన్న జార్విస్ తన తల్లి చేసిన సేవలకి గుర్తుగా మాతృదినోత్సవాన్ని సెలవు రోజుగా ప్రకటించమని 1905 నుంచి క్యాంపెయిన్ మొదలు పెట్టింది. ఆ తర్వాత 1908లో తన తల్లిని గుర్తు చేసుకుంటూ మెమోరియలల్ సెయింటళ్ యాండ్రోస్ మెథడ్రా లాజికల్ చర్చిలో మొట్టమొదటిసారిగా మాతృదినోత్సవాన్ని జరిపారు. కానీ అధికారికంగా మాతృదినోత్సవం కోసం 1908లో పెట్టిన ప్రపోజల్‌ని రిజెక్ట్ చేసింది. యూఎస్ గవర్నమెంట్ ఆ తర్వాత 1911లో అధికారికంగా మాతృదినోత్సవాన్ని ప్రభుత్వం వారే ప్రకటించారు.



అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మే రెండువ ఆదివారం రోజున మనమంతా మాతృదినోత్సవాన్ని జరుపుకుంటు న్నాము. మన సంస్కృతిలో మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అని చెప్పారు. అంటే తల్లి తండ్రి, గురువు దైవంతో సమానం. మనం తల్లిని పూజిస్తాము దైవంతో సమానంగా చూస్తాం. అందుకే దేవుడు అన్ని చోట్ల ఉండలేక అమ్మని సృష్టించాడు. ఈ సృష్టిలోని జీవరాశులన్నింటి పుట్టకకు అమేనమూల కారణం. ప్రతి మనిషికి తొలి గురువు అమ్మ. మనం వేసే ప్రతి అడుగును నడిపించే మార్గదర్శి. దేవతా మూర్తులంతా కూడా అమ్మ ఆలనా పాలనలోనే అంతటివారయ్యారు. అందుకే స్వర్గం ఎక్కడుంది అంటే తల్లి పాదాల చెంతనే ఉంది అంటారు పెద్దలు. మనం ఈ భూమాత పొత్తిళ్లలోకి రావడానికి 9 నెలల ముందు నుంచే అమ్మ తన కడుపులో దాచుకొని కంటికి రెప్పలా కాపాడుతుంది మనల్ని. తాను పురటి నొప్పుల్ని పంటి బిగుపున భరిస్తూ మనకి అద్భుతమైన, అందమైన మాన జన్మనిస్తుంది. మనం ఆకలి అని అడగకముందే పాలిచ్చి లాలిస్తుంది. మనకి మాటలురాకపోయినా అర్థం చేసుకొని మన అవసరాలకు తెలుసుకొని అన్ని ప్రేమతో అందిస్తుంది. తీరుస్తుంది. మనం పాఠశాలకు వెళ్లకముందే ఎన్నో పాఠాలు నేర్పిస్తుంది. మనకి స్నేహతులంటే ఎవరో తెలియక ముందు మనతో స్నేహం చేసి ఆడిస్తుంది. లాలిస్తుంది. ప్రాణప్రదంగా చూసుకుంటుంది. ఇలా అమ్మ గురించి ఎంత చెప్పినా తరగని కావనయంగానే ఉంటుంది. దేవతలకు అమృతాన్ని పంచిన దేవుడు అంతకంటే కమ్మనైన ప్రేమామృతాన్ని అమ్మ ద్వారా మనకు అందించాడు. ఇంతకంటే అదృష్టం ఉంటుందా? ఈ జన్మకు అందుకే లోకమంతా ఓ వైపు ఉంటే/ అమ్మవైపు నేనుంటానంటాడు' ఓ కవి అమ్మ ఉంటే అన్ని ఉన్నట్టే. అందరూ ఉన్నట్టే. ఓదార్చిన, ఓ దారి చూపిన, బాధను తరిమిన, బాధ్యతను తెలిపిన బంగారు భవిష్యత్తును అందించిన అది అమ్మ దీవెనే కొలిస్తేనే పలికేది ఆ దేవుడు కానీ పిలవకుండా పలికేదీ అమ్మ మనసు మాత్రమే అని ఓ కవి అన్నాడు. అమ్మ వంటిది అంత మంచిది అమ్మ ఒక్కటే అని మనసుని తట్టేలా మనసు కవి అన్నారు. అందరికీ ఇలవేల్పు అమ్మ ఒక్కటే/అమ్మ ఉన్న ఇంటిలో లేనిది ఏది/ అని మరో కవి వివరణ ఇస్తే, నేల మీద ఉదయించిన దేవతరా అమ్మ/ కన్నీళ్లు, చనుబాలు కలబోస్తే ఆజన్మ/ అంటూ తల్లికి వందనాలు చెప్పిన వారు ఒకరు. ఎవరు రాయగలరు అమ్మ అనే మాటకన్నా కమ్మని కావ్యం/ ఎవరు పాడగలరు అమ్మ అనే పాట కన్నా తీయని రాగం అని సరివెన్నల వారు కవితాత్మకంగా విరభూయించారు. పెదవే పలికిన తీయన మాటే అమ్మ/ కదిలే దేవత అమ్మ' అనే పాట మనందరి చెవుల్లో ఇప్పటికీ మారుమ్రెగుతూనే ఉంది. సినారె గారు సృష్టిలో అన్నింటికంటే ముందుండేది. ప్రథమ ప్రాధాన్యత పొందేది అమ్మే నని అద్భుతంగా వర్ణించారు. మరో సిని మహాకవిగారు అంటారు అమ్మంటే అంతులేని సొమ్మురా/ అది ఏనాటికి తరగని భాగ్యమ్మురా/ అమ్మ మనసు అమృతమే చూడరా/ అమ్మ ఒడిలో స్వర్గమే ఉందిరా. అన్నారు. మరి నిజమే కదండీ అమ్మంటే అంతులేని సొమ్ము తరగని భాగ్యం. అమ్మ మనసు అమృత బాండం. ఇంకా స్వర్గ సౌఖ్యాలు అని అమ్మ బడిలోనే ఉంటాయని ఎంతో అద్భుతంగా చెప్పారు. అందుకే ఈ ప్రపంచంలో పూజించాల్సిన వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే ఆమె కన్న తల్లి. అమ్మను నమ్మినవాడు నేలను నమ్మినవాడు ఈభూమి మీదే స్వర్గన్ని చవి చూస్తాడని పెద్దల మాట. మాతృదేవోభవ అంటూ అమ్మని పూజిద్దాం, అమ్మ మనసు గెలుచుకుందాం. మాతృదినోత్సవ సందర్భంగా మాతృమూర్తులందరికీ శాల్యూట్.

- పింగళి భాగ్యలక్ష్మి

**పసిపాపను వదిలేసి విధులకు వెళ్లాలంటే ఏ తల్లికి మనసొప్పుతుంది? ఇంట్లో వాళ్లని చూసుకునేదుకు ఎవరూ లేకపోతే ఆ ఇబ్బంది వర్ణనాతీతం. అలాగని కేర్‌టేకర్‌ని నియమించుకన్నా ఎన్నో భయాలు. మరేం చేయాలి? మీకోసం ఈ చిట్కాలు.**

# అపరాధ భావం లేకుండా..



★ పాప అన్నం సరిగా తిందో లేదో నిద్రపోతుందో, ఆడుకుంటుందో.. అంటూ బోలెడు సందేహాలు, అనుమానాలు వస్తుంటాయి. దీనికి బెంగ ఎందుకు? ఇంట్లో రెండు హిడెన్ కెమెరాలు, రెండు సిసి కెమెరాలను బిగించుకోండి. ఒకవేళ డేకేర్ సెంటర్‌లో వదిలి వెళ్లినా.. అక్కడా ఆ సౌకర్యం ఉందో లేదో చూసి చేర్చండి. వాటిని మీ ఫోన్‌కి అనుసంధానించుకుంటే సరి. భరోసాగా ఉంటుంది.

★ పిల్లలు లేవకముందే గడపదాటి, వాళ్లు నిద్రపోయాక ఇంటికి చేరుకుంటున్నారా? దాంతో పిల్లల్లో అభద్రత చేరుతుంది. వాళ్లతో గడిపే సమయం లేక మీకూ బెంగగా ఉంటుంది. సెలవురోజులే కాబట్టి.. వారిని ముందే నిద్రలేపండి. మీతోపాటు ఉదయపునడకకు తీసుకెళ్లండి. రోజంతా ఎలా గడిచిందో? తన అవసరాలు, అభిప్రయాలూ.. అడిగి తెలుసుకోండి.

★ వేసవి సెలవుల్లోనూ పిల్లల్ని ఇంట్లోనే వదిలి ఆఫీసుకెళ్లాల్సి వస్తోందా? ఇలాంటప్పుడు స్నేహితులు, సరదాలు లేకపోతే వారు మరిత ఇబ్బందిగా ఫీలవుతారు. వీలైతే ఏ హాబీ, క్లాసుల్లోనో చేర్చండి. ఇంట్లోనే ఉండి ఆన్‌లైన్ శిక్షణ తీసుకునేలా చేయండి. అప్పుడు మీకు కాస్త బెంగ తగ్గుతుంది.

★. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడూ, ఇతరత్రా అవసరాలు ఏర్పడి నప్పుడు.. ఆఫీసు నుంచి తక్కువ సమయంలోనే వారిని చేరుకునేంత దగ్గరలో ఇల్లు తీసుకోండి. ఇరుగు పొరుగుతో, స్నేహితులతో సాన్నిహిత్యం ఉన్నప్పుడు కాస్త భరదంగానూ ఉండచ్చు. □

# సాయం చేద్దాం

అంతర్వాణి



'కాబట్టి నేను త్రాగునట్లు నీవు దయచేసి నీ కడవను వంచుమని నేను చెప్పగా నీవు త్రాగుము నీ ఒంటెలకును నీళ్ల పెట్టెదనని యే చిన్నది చెప్పునో ఆమెయే నీ సేవకుడైన ఇస్సాకుకొరకు నీవు నియమించినదై యుండునుగాక..' (ఆది 24:14), 'త్రాగుటకై పాత్రతో కొంచెము నీళ్ల నాకు తీసికొనిరమ్మని వేడుకొనెను' (1 రాజులు 17:10), 'యేసు నాకు దాహమునకిమ్మని ఆమె నడిగెను' (యోహాను 4:7). ఇక్కడ మూడు సన్నివేశాలు మనకు కనిపిస్తున్నాయి. మొదటిది అబ్రాహాము దాసుడైన ఎలీయెజెరు రిబ్కాను తాగేందుకు నీళ్ల ఇవ్వమని అడిగాడు. అలా అడిగినప్పుడు ఎవరైనా నీవు తాగుము, నీ ఒంటెలకు నీటిని పెట్టెదని చెబుతుందో ఆమె తన యజమానుడైన ఇస్సాకు భార్యగా ఉంటుందని దేవుడి సన్నిధిలో ప్రార్థన చేశాడు. ఆవిధంగా రిబ్కా ఎలీయెజెరుకు, అతని ఒంటెలకు నీటిని ఇచ్చి, ఇస్సాకు భార్యగా అయ్యింది. రెండవ సన్నివేశం ఏలీయా సారెపతు విధవరాలిని తాగేందుకు నీటిని ఇవ్వమని అడిగాడు. ఆమె అతనికి నీటితోపాటు తినేందుకు రొట్టెను కూడా ఇచ్చింది. ఇలా ఇచ్చిన ఆ విధవరాలు కరవురోజులన్ని ఆమె, ఆమె కుమారుడు, ఏలీయా పోషించబడ్డారు. మూడవసన్నివేశం కొత్తనిబంధనలో యేసుప్రభువు సమరయనే సుఖారను ఊరికి వచ్చి, సమయర స్త్రీని తాగేందుకు నీటిని ఇవ్వమని అడిగాడు. ఈ సన్నివేశంలో యేసుప్రభువు సమరయ స్త్రీకి తాను ఎవరో బయలుపరచుకోవడం మాత్రమే కాక, ఆ ఊరిలోని వారందరినీ రక్షణలోకి నడిపించింది. దాహం తీర్చేందుకు నీటిని ఇచ్చిన రిబ్కా, సారెపతు విధవరాలు, సమరయస్త్రీ ఈ ముగ్గురు స్త్రీలు దీవించబడ్డారు. చరిత్రలో గొప్ప మహిళలుగా నిలబడ్డారు. అవును మనం చేసేసాయం చిన్నదే కావచ్చు. కానీ దానివల్ల గొప్ప మేలు, ఆశీర్వాదాలను మనం పొందగలం. 'బీదలను వెక్కిరించువాడు వారి సృష్టికర్తను నిందించువాడు' (సామెతలు: 17: 5). 'మరియు శిష్యుడని యెవడు ఈ చిన్నవారిలో ఒకనికి గిన్నెడు చన్నీళ్ల మాత్రము త్రాగనిచ్చునో వాడు తన ఫలము పోగొట్టుకొనడని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను' (మత్తయి 10: 42). ఈమాటను యేసుప్రభువే స్వయంగా చెప్పాడు. కాబట్టి చిన్నచిన్న సాయం గొప్ప దీవెనల్ని తీసుకొస్తుంది. మనం వేలు, లక్షల రూపాయల సాయం చేయలేకపోవచ్చు. కానీ మనతోటి సహోదరుడు ఇబ్బందుల్లో ఉంటే వారిని ఆదుకోవడం మన ధర్మం. భౌతికంగానే మనం సాయం చేయలేకపోవచ్చు. కానీ వారు కొన్నిసార్లు చెప్పుకోలేని సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఉండొచ్చు. ఆరోగ్యసమస్యలు ఉండొచ్చు. ఒక్క ఫోన్‌కాల్‌తో వారిని ఓదార్చవచ్చు. వారి సమస్యలపై మనమూ భారం కలిగి, సాయం చేయాలి. అది మాటసాయం కావచ్చు, ప్రోత్సహించడం కావచ్చు, వారిగురించి ప్రార్థన చేయడం కావచ్చు. ఏదైనా మనకు చేతనైనంతమట్టుకు సాయం చేద్దాం. మేలైనది చేద్దాం. మనం చెడ్డవారమైనా దేవుడు మనల్ని ప్రేమిస్తూనే ఉన్నాడు. మనకు సాయం చేయకుండా ఆయన మౌనంగా వుండడం లేదు. మనల్ని ఆదుకుంటున్న దేవుడు, మనల్ని ప్రేమి స్తున్న ప్రభువులాగా మనం ఇతరులను ప్రేమిద్దాం, సాయం చేద్దాం.

-పి.వాణిపుష్ప

# సమోస రుచులు

సమోస ఎప్పుడూ ఒకేతీరేనా? అంటే ఇలా వెరైటీగా ప్రయత్నించొచ్చు. పుట్టగొడుగులతో చేస్తే.. పొట్ట నిండాల్సిందే! చికెన్‌తో కలిపితే చిటికెలో ప్లేట్ ఖాళీ.. కూరగాయలు కూరితే మనం ఆవురావురుమన్నాల్సిందే.. రాగిపిండితో చేశారా? ఆ రుచికి సాగిలపడాల్సిందే.

## ఆలూతో...



**కావాల్సినవి:** తగిన ఉల్లిపాయ-ఒకటి, తరిగిన పచ్చిమర్చి-మూడు, అల్లం తరుగు-చెంచా, ఆలూ-ఆరు, బఠాణీలు-పావు కప్పు, జీలకర్ర-అర చెంచా, కాజూ-గుప్పెడు, కిస్‌మిస్-ఏడెనిమిది, గరంమసాలా, చాట్ మసాలా-చెంచా చొప్పున, ఉప్పు-తగినంత, నూనె-వేయించడానికి సరిపడా.

**తయారీ :** ఆలుగడ్డలను శుభ్రంగా కడిగి కుక్కర్‌లో వేయాలి. ఇందులోనే బఠానీలను వేసి నాలుగైదు కూతలు వచ్చేవరకు ఉడికించాలి. ఇప్పుడు వీటిని చల్లార్చి పొట్టుతీసి మెదిపి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి వెలిగించి పాన్ పెట్టి నూనె పోయాలి. అది వేడయ్యాక జీలకర్ర, కాజూ కిస్‌మిస్ వేసి వేయించాలి. ఇప్పుడు ఉల్లిపాయ, పచినచమర్చి ముక్కలు, అల్లం తరుగు కూడా కలిపి మరికాసేపు వేయిస్తేసరి. ఉల్లిపాయలు కాస్త గోధుమ రంగులోకి వచ్చిన తర్వాత ఉడికించిన ఆలూ, బఠాణీలు కూడా వేసి కలపాలి. దీంట్లో గరంమసాలా, చాట్ మసాలా, ఉప్పు వేసి బాగా కలపాలి. అంతే సమోసాలకు మసాలా కూర సిద్ధమైనట్లే. ఈ కూరను నత్రికోణాకారంలో చుట్టుకున్న చపాతీలో పెట్టి అంచులు మూసే యాలి. వీటిని కాగే నూనెలో వేసి బాగా వేయించు కోవాలి. నరగీన్ చట్నీ టొమాటో సాస్‌తో తీసుకుంటే బాగుంటాయి.

## చికెన్‌తో...



**కావాల్సినవి :** చికెన్ ముద్ద-200గ్రా, నూనె-మూడు చెంచాలు, తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి ముక్కలు- రెండు చొప్పున, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా, పసుపు-పావు చెంచా, కారం-చెంచాన్నర, గరంమసాలా, ధనియాల పొడి, జీలకర్ర పొడి-అరచెంచా చొప్పున, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు-కాస్తంత, నిమ్మ రసం-రెండు చెంచాలు.

**తయారీ:** పాన్‌లో నూనె పోసి వేడయ్యాక ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేయించాలి. అల్లం వెల్లుల్లి ముద్ద జత చేయాలి. ఆ తర్వాత చికెన్ వేసి కలపాలి. దీంట్లో కారం, పసుపు, ధనియాల పొడి, గరంమసాలా, జీలకర్ర పొడి, తగినంత ఉప్పు, నిమ్మరసం వేసి బాగా కలపాలి. చికెన్ ఉడికిన తర్వాత చివరగా కొత్తిమీర తరుగు వేసి కలిపేయాలి. ఈ మిశ్రమాన్ని వేరొక గిన్నెలోకి తీసుకుని చల్లార్చాలి. ఇప్పుడు చపాతీ పిండిని తీసుకుని కోడిగుడ్డు ఆకారంలో కాస్త మందంగా పూరీలా చేసుకోవాలి. దీంట్లో చికెన్ మిశ్రమాన్ని కూర్చి సమోసాలా చేయాలి. ఇలా తయారుచేసి పెట్టుకున్న సమోసాలను వేడి నూనెలో మంటను మధ్యస్థంగా పెట్టి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. వీటిని టొమాటో కెచప్‌తో తీసుకుంటే చాలా రుచిగ ఉంటాయి.

## చీజ్‌తో ..



**కావాల్సినవి :** ఉడికించిన బంగాళాదుంపలు-రెండు, ఉడికించిన స్వీట్‌కార్న్-కప్పు, చీజ్ తురుము-100 గ్రా, అల్లం తరుగు-చెంచా, తరిగిన పచ్చిమిర్చి-మూడు, కారం, జీలకర్రపొడి, చాట్ మసాలా-చెంచా చొప్పున, ఉప్పు-తగినంత, నిమ్మరసం-రెండు చెంచాలు కొత్తిమీర తరుగు-కొద్దిగా.

**తయారీ :** పెద్ద గిన్నె తీసుకుని పై పదార్థాలనినంటినీ ఒకదాని తర్వాత మరొకటి వేసుకుంటూ బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని సమోసా ఆకారంలోచేసిన చపాతీలో పెట్టి అంచుటు మూసేయాలి. దీన్ని వేడి వేడి నూనెలో మంటను మధ్యస్థంగా పెట్టి లోపలి పదార్థాలనీ ఉడికేలా చేయించుకోవాలి.

## పుట్ట గొడుగులతో..



**కావల్సినవి :** మష్రూమ్ తరుగు-కప్పు, అల్లం తరుగు-చెంచా, తరిగిన పచ్చిమిరపకాయలు-మూడు, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు-కొద్దిగా, జీలకర్ర పొడి, చాట్ మసాలా, నిమ్మరసం-చెంచా చొప్పున, నూనె వేయించడానికి సరిపడా, ఉడికించిన బంగాళాదుంపలు-రెండు

**తయారీ :** పొయ్యి మీద పాన్‌పెట్టి నూనె వేసి పచ్చిమిర్చి, అల్లం తరుగును వేయించుకోవాలి. దీంట్లోనే సన్నగా తరిగిన మష్రూమ్‌ను వేసి కాసేపు వేయించాలి. దీనికి ఉడికించిన ఆలూ, ఉప్పు, జీలకర్ర పొడి, చాట్ మసాలా, కొద్దిగా నిమ్మరసం జత చేయాలి. చివరగా కొత్తిమీరను కూడా వేసి చక్కగా కలపాలి. దీన్ని చల్లార్చుకోవాలి. పొడి పిండి చల్లుకుంటూ పూరీలా చేసుకోవాలి. దీన్ని రెండు భాగాలుగా చేసుకోవాలి. ఒక్కో ముక్కను తీసుకుని మష్రూమ్ ముద్దను పెట్టి సమోసాలా చేసుకోవాలి. దీన్ని కాగే నూనెలో వేస్తూ గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చేవరకు వేయించాలి.

## రాగిపిండితో..



**కావాల్సినవి :** రాగిపిండి-కప్పు, ఉల్లిపాయ ముక్కలు-అర కప్పు, ఉప్పు-తగినంత, జీలకర్ర-పావు చెంచా, అల్లం తరుగు, చింతపండు గుజ్జు-పెద్ద చెంచా చొప్పున, తరిగిన పచ్చిమిర్చి-రెండు, జీడిపప్పు, కిస్‌మిస్-ఏడెనిమిది చొప్పున, కీర ముక్కలు, బఠాణీ-అర కప్పు చొప్పున, పసుపు- చిటికెడు, బంగాళాదుంప-ఒకటి, నూనె-తగినంత వాము-కొద్దిగా.

**తయారీ :** గిన్నెలో రాగిపిండి, ఉప్పు, వాము, నూనె వేసిచపాతీ పిండిలా కలపాలి. దీన్ని పది నిమిషాలు పక్కన పెట్టుకోవాలి. పాన్‌లో నూనె వేసి డ్రైఫ్రూట్స్‌ను వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే పాన్‌లో మరికాస్త నూనె వేసి ఉల్లిపాయ, పచ్చిమిర్చి, అల్లం ముక్కలు, పసుపు, ఉప్పు, వాము, జీలకర్ర వేసి వేయించు కోవాలి. ఇందులోనే ఉడికించిన బఠాణీ, ఆలూ ముక్కలు, కీర ముక్కలు చింతపండు గుజ్జు వేసి మరికాసేపు వేయించాలి. చివరగా డ్రైఫ్రైట్స్ వేసి కలిపి పక్కన పెట్టాలి. ఇప్పుడు రాగిపిండిని చపాతీలా చేసి డ్రైఫ్రూట్, ఆలూ మసాలా మిశ్రమాన్ని ఇందులో వేసి చివర్లు మూసేయాలి. ఇలా చేసుకున్న సమోసాలను డీప్ ఫ్రై చేసుకుంటే సరి. అవెన్‌లోనూ బేక్ చేసుకోవచ్చు. □

## చెలి చిట్కా

బెల్లంతో వేరుగ శగపప్పు ఉండలు చేసేటప్పుడు బెల్లంలో కొంచెం పంచదార కలపండి ఇలా చేస్తే శనక్కాయపప్పు ఉండలు త్వరగా మెత్తబవు □




# తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పదనిసలు

(ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్)

లోక్‌సభ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. సాయంత్రం 6 గంటల తర్వాత అంతా గప్‌చుప్ అయ్యింది. మైకుల హోరు బంద్ అయింది. కానీ తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో జాతీయ స్థాయి అగ్రనేతలు పాల్గొనడం విశేషం. వారి ప్రచారంలో పరస్పర విమర్శలు ఉన్నా జాతీయ స్థాయి దృష్టిని ఆకర్శించే అంశాలు చర్చకు వచ్చాయి. రాష్ట్ర స్థాయిలో కూడా తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు పరస్పరం విసురుకున్న సవాళ్లు కూడా చర్చనీయాంశం అయ్యాయి. మొత్తంగా తెలంగాణలోని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పదనిసలు ఉన్నాయి. శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మల్లిఖార్జున ఖర్గే భువనగిరిలో నిర్వహించిన సభలో మాట్లాడారు. తర్వాత హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ గుల్బర్గా నుంచి నారాయణపేట చేరుకొని అక్కడ మహబూబ్‌నగర్ ఎంపీఅభ్యర్థి డికె అరుణకు మద్దతుగా ప్రచారం చేశారు. తర్వాత సాయంత్రం హైదరాబాద్‌లో ఎల్బీ స్టేడియంలో హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, భువనగిరి, చేవేళ్ల అభ్యర్థుల గెలుపుకోసం భారీ బహిరంగ సభలో ప్రజల్లో జోష్ పెంచే విధంగా ప్రసంగం చేశారు. పాతబస్తీ పరిస్థితిపై ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంలో భాగంగా గురువారం ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ నర్సాపూర్, సరూర్‌నగర్ సభల్లో పాల్గొన్న విషయం తెలిసిందే. సరూర్‌నగర్ సభ ముగిసిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డితో కలిసి నగరంలో ఆర్టీసి బస్సును ఎక్కి మహిళా ప్రయాణికులతో ముచ్చటించి కొత్త జోష్ నింపారు. ఆర్టీసి ఉచిత బస్సు సౌకర్యంపై ఆరా తీశారు. గురువారం ఉదయం భువనగిరి సభలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. దాదాపుసగం స్థానాలకు ఇప్పటికే పోలింగ్ పూర్తవడంతో కాంగ్రెస్, బిజెపి ప్రధానంగా తెలంగాణపై దృష్టి సారించాయి. మెజారిటీ సీట్లలో గెలుపే లక్ష్యంగా పార్టీ అగ్రనేతలు ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ బస్సు యాత్రలు చేస్తూ బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. శుక్రవారం సాయంత్రం సిరిసిల్ల రోడ్ షోలో, సిద్దిపేట బహిరంగ సభలో పాల్గొని కెసిఆర్ బస్సు యాత్రలు ముగించారు. శనివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లో తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. కాగా, బస్సు యాత్రలో కాంగ్రెస్ టార్గెట్‌గా విమర్శలు చేస్తూనే బిజెపిపైనా అస్త్రాలు సంధించారు. మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు ప్రచారంలో పాల్గొంటున్నారు. వారి ప్రచారాలు శనివారం సాయంత్రం ముగించనున్నారు. ఆగస్టు15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ హామీని అమలు చేస్తానని సిఎం రేవంత్ రెడ్డి చెబుతుండటంతో సాధ్యంకాదంటూ బిఆర్ఎస్ సవాళ్లు విసిరింది. రుణమాఫీపై అంశం ఒట్లు, సవాళ్ల దాకావెళ్లింది. హరీశ్‌రావు రాజీనామా చేస్తానంటూ అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లడం చర్చనీయాంశమైంది. ఈఎన్నికల్లో ప్రచారాలసందర్భంగా వాడినభాషలపై అటు కేసిఆర్‌కు,ఇటు సిఎం రేవంత్‌రెడ్డికి ఈసీనోటీసులు ఇచ్చింది.

**సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గాడిద గుడ్డు**

సిఎం రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల్లో 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా విస్తృతంగా ప్రచారం చేశారు. జనజాతర సభలకు హాజరవుతూ బిజెపిని లక్ష్యం చేసుకొని విమర్శలుచేశారు. కేంద్ర ప్రభుత్వం



తెలంగాణకు ఈ పదేండ్లలో ఇచ్చేందేమీ లేదని చెప్పారు. గాడిద గుడ్డు బొమ్మను ప్రతి సభలో ప్రదర్శిస్తూ, బిజెపి ఏమీఇవ్వలేదన్న మెస్సేజ్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల క్యాంపెయిన్ అంతా రిజర్వేషన్ల రద్దు చుట్టే తిరుగుతోంది. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, ఆర్ఎస్ఎస్ అజెండాను అమలుచేస్తుందనే అంశాన్ని సిఎం రేవంత్‌రెడ్డి తెరపైకి తెచ్చారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టారు. ఇది ఈఎన్నికల్లో జాతీయ స్థాయి ఎజెండగా మారింది. అయోధ్య రామ మందిరం నినాదంతో క్యాంపెయిన్‌కు బయల్దేరిన మోడీ, షా, నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్ రేవంత్‌రెడ్డి తెరపైకి తెచ్చిన రిజర్వేషన్ల రద్దు అజెండాతో తాము రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని వివరణ ఇచ్చుకునే పనిలో పడ్డారు. రాజ్యాంగాన్ని రద్దు చేయబోమని, తన కంఠంలో ప్రాణంఉన్నంత వరకు రిజర్వేషన్లు రద్దుకావని సాక్షాత్తూ ప్రధాని మోడీయే హామీ ఇస్తుండటం విశేషం. ఇదే తరుణంలో అమిత్‌షా వీడియో మార్ఫింగ్ కేసు కూడా కలకలం రేపింది. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు గాంధీభవన్‌కు వచ్చి నోటీసులు ఇవ్వడంతో పాటు కాంగ్రెస్ సోషల్ మీడియా నిర్వాహకులను అరెస్ట్ చేయడంతో పాటు ఏకగా సిఎం రేవంత్‌రెడ్డిపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రాహుల్‌గాంధీ ఏకంగా భారత రాజ్యాంగం పుస్తకాన్నే సభలో ప్రదర్శిస్తూ అణగారిన వర్గాల గొంతు రాజ్యాంగం అని చెబుతూ దాని కాపాడుతామని భరోసా ఇచ్చారు. అధికారంలోకి రాగానే కులగణన చేసట్టి రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. కాగా, శనివారం ప్రియాంకగాంధీతో కలిసి తాండూర్, కామారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఉదయం 10 గంటలకు పఠాన్‌చెరు కార్నర్ మీటింగ్‌లో సిఎం పాల్గొననున్నారు. మధ్యాహ్నం 1 గంటకు తాండూర్ జనజాతర సభకు ప్రియాంక గాంధీతో కలిసి సిఎం హాజరయ్యారు సాయంత్రం 3.15 గంటలకు ప్రియాంక గాంధీతో కలిసి కామారెడ్డి రోడ్‌షోలో పాల్గొన్నారు. అక్కడే ప్రచార కార్యక్రమాన్ని ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆఖరు రోజు పర్యటన కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షామీడియాతో మాట్లాడారు. అమిత్‌షా పాతబస్తీ ఎన్నికల ప్రచారంలో చిన్న పిల్లలను ప్రచారానికి వినియోగించుకున్నారని ఆరోపణ రావడంతో ఈసీ కేసు నమోదు చేసింది. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ పిసిసి చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ఊపిరి సలపనీయకుండా బిజెపి, బిఆర్ఎస్‌లకు ధీటుగా ప్రచార సభలు నిర్వహించారు. పార్టీ ప్రచారం మొత్తం తన భుజ స్కందాలపై వేసుకొని ప్రచారాలు నిర్వహించారు. ఏప్రిల్ 6వ తేదీన తుక్కుగూడలో జరిగిన జనజాతర సభతో తన ఎన్నికల ప్రచారం మొదలుపెట్టి, మొత్తం 27రోజుల్లో 57సభలు,కార్నర్ మీటింగ్‌లు, రోడ్‌షోలలో ప్రచారాన్ని హోరెత్తించారు. కొన్నిసార్లు ఒక్క రోజులోనే 4 మీటింగ్‌లు వివిధ నియోజకవర్గాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీలు ముఖ్యమంత్రితో కలిసి కొన్ని ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. రేవంత్‌రెడ్డి వాగ్దాటిని ప్రజలలో ఆయనకున్న ఇమేజ్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో సైతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రచారాన్ని ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించి ఇతర రాష్ట్రాలకు సైతం ఆయనను ప్రచారానికి పంపింది. రాష్ట్రంలో ఎంతటి బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ దానిని పక్కన పెట్టి కర్ణాటక, కేరళల్లో సైతం పర్యటించి అక్కడి పబ్లిక్ మీటింగ్, రోడ్‌షోలలో ఆయన పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్‌గాంధీ నామినేషన్ కార్యక్రమానికి సైతం హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణంలో కాంగ్రెస్ కు అనుకూలంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారం మధ్యలో వివిధజాతీయ, రాష్ట్రస్థాయి పత్రికలకు, ఛానళ్లకు ఇంటర్వ్యూలుఇచ్చారు. బిజెపి అధికారంలోకి వస్తే దేశానికి జరగబోయే నష్టం గురించి ఆయన చేసిన ప్రసంగాలు సంచలనం సృష్టించాయి.

# కళ్యాణ'దుర్గం' సింహాసనం దక్కేదెవరికో?

(ప్రభాతవార్త / కళ్యాణదుర్గం) కరవుకు పుట్టినిల్లు కళ్యాణదుర్గం. ఇక్కడ కరవు పరిస్థితులు తాండవిస్తుంటాయి. తీవ్ర వర్షాభావంతో పంటలు పండించలేక రైతులు, రైతు కూలీలు, ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక యువత వలస జీవితాల కోసం నగరాలకు తరలిపోతున్న దృశ్యాలు ఇక్కడ నిత్య దర్శనాలు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాలు కూలీల కడుపు నింపడానికి చాలడం లేదు. వర్షాధారంగా పండించే వేరుశనగ పంట సాగును రైతులు దాదాపుగా పండించడమే నిలిపివేసారు. కాస్త అర్థికంగా ఉన్న రైతులు లక్షలు పోసి బోరు బావులు తవ్వుకుని, టమోటా, కర్బూజా, మామిడి, జామ, అరటి, దానిమ్మ, బొప్పాయి, డ్రాగన్‌ఫ్రూట్ లాంటి పలు రకాల పండ్లతోటల సాగు చేసుకుంటూ వాణిజ్య పంటల సాగుతో వచ్చీ, రాని మార్కెట్ ధరలతో పోరాటం సాగిస్తున్నారు. కిసాన్ రైలు ద్వారా డిల్లీ మార్కెట్ లో గిట్టుబాటు ధర కోసం ప్రయత్నించిన సందర్భాలు ఉన్నాయి. కాగా వేరుశనగ తరువాత ఎక్కువగా పండించే టమోటా పంట గిట్టుబాటు ధర లేక రోడ్లపైన పడేసే పరిస్థితులు ఇక్కడ సర్వసాధారణం. ఎప్పుడో పదేళ్లకొకసారి గిట్టుబాటుధర దొరికితే లక్షాధికారులు అయిన సందర్భాలు ఉన్నాయి. అయితే అలాంటి ధర కోసమే అలుపెరగకుండా రైతులు నష్టాలను ఓర్చుకుని ధర వస్తుందనే ఆశతో టమోటా సాగు చేస్తూనే ఉన్నారు.ఇలాంటి కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతులు, పేద, బడుగు, బలహీన మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతోనే కాస్త ఊరట పొందుతున్నారనడంలో సందేహం లేదు. ఈ నియోజకవర్గంలో కరువు పరిస్థితులు ఎలా ఉన్నా, రాజకీయంగా మాత్రం విజ్ఞతతో విలక్షణగా వ్యవహరించే ఓటర్లుకు కళ్యాణ దుర్గం పేరుందనేందుకు గతంలో జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పులే అద్దం పడుతున్నాయి. 1972లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.లక్ష్మీదేవి 15,721 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 1978లో జనతా పార్టీ హిందీ నరసప్ప 3,427 ఓట్లతో గెలుపొందారు. 1983లో టిడిపి అవిర్భావం తరువాత టిడిపి అభ్యర్థి బి.సి.మారెప్ప 21,779 ఓట్లతో గెలుపొందారు. 1985లో జరిగిన ఎన్నికల్లో టిడిపి-సిపిఐ ఉమ్మడి అభ్యర్థి బి.టి.భక్షీరప్ప 25,020 మెజారిటీతో గెలుపొందారు. 1987 ఉప ఎన్నికల్లో టిడిపి-సిపిఐ ఉమ్మడి అభ్యర్థిగా బి.సి గోవిందప్ప 3,021 ఓట్లతో గెలుపొందారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీదేవి 4,742 ఓట్లతో విజయం సాధించారు. 1994లో టిడిపి అభ్యర్థి బి.సి గోవిందప్ప 56,072 భారీ మెజారిటీతో గెలుపొందారు. 1999లో టిడిపి అభ్యర్థి శారదాబా 22.882 ఓట్ల అధిక్యతతో గెలుపొందారు.2004లో టిడిపి బిసి గోవిందప్ప 9652 ఓట్లతో గెలుపొందారు.2009లో జనరల్ క్యాటగిరిగా మారడంతో తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్అభ్యర్థి నీలకంఠాపురం రఘువీరారెడ్డి 4388 ఓట్లతో గెలుపొంది అభివృద్ధికి బాటలు వేసారు. 2014లో విభజన రాష్ట్రంలో టిడిపి అభ్యర్థి హనుమంత



రాయచౌదరి 22,319 ఓట్లతో గెలుపొందారు. 2019లో వైసిసి అభ్యర్థి ఉషశ్రీచరణ్ 19,896 ఓట్ల అధిక్యతతో విజయం సాధించారు. ఈ విజయాలను పరిశీలిస్తే జనతాపార్టీ, సిపిఐ,కాంగ్రెస్, టిడిపి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలను కూడా అదరించిన తీరు స్పష్టం అవుతుంది. 2024 ఎన్నికల్లో టిడిపి-వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**హోరాహోరీగా పోటీ :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2019లో అధికారంలోకి వచ్చాక నవరత్నాల పథకాలతో సాగించిన సంక్షేమ పథకాల పాలన తరువాత 2024లో జరుగుతున్న ఎన్నికలు టిడిపి-వైకాపాలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో హోరాహోరీగా సాగుతున్నాయి. తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా స్థానికేతరుడు ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబు పోటీ చేస్తుండగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కూడా స్థానికేతరుడు బి.సి వర్గానికి చెందిన వాల్మీకి సామాజిక వర్గ నాయకుడు తలారి రంగయ్య పోటీ పడుతున్నారు. కళ్యాణదుర్గం నియోజక వర్గంలో మొత్తం 2,30,785 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,14,356 మంది, మహిళలు 1,16,422 మంది, ఇతరులు 7 మంది ఓటర్లుగా ఉన్నారు. పురుషుల కంటే మహిళ ఓటర్లే అధికంగా ఉండటంతో అభ్యర్థి గెలుపులో కీలకపాత్ర పోషించనున్నారు. కళ్యాణదుర్గం నియోజక వర్గంలో బి.సి సామాజిక వర్గం అధికంగా ఉండటంతో టికెట్లు ఆదరిస్తే గెలుపు సాధ్యమనే ఈక్వేషన్‌తో బీసీకి టిక్కెట్టు ఇచ్చినట్లు వైకాపా వర్గాలు పేర్కొంటున్నాయి. ఐఎఎస్ స్థాయి అధికారిగా ప్రజా సమస్యల పరిష్కారంలో అనుభవం ఉన్న తలారి రంగయ్య అభివృద్ధికి బాటలు వేస్తారని ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా టిడిపి అభ్యర్థిగా ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబు వెనుకబడిన కళ్యాణదుర్గంను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పోటీ చేస్తున్నామని, రెండు దశాబ్దాలుగా నిలిచిపోయిన బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు ప్రాజెక్టు పనులు రెండేళ్లలో పూర్తి చేసి 114 చెరువులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా, తారు రోడ్డుల నిర్మాణాలు, మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి, యవతకు ఉపాధి ఉద్యోగాల అజెండాతో ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. వీరితో పాటు జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాంభూపాల్‌రెడ్డి పోటీ చేస్తున్నా అయన ప్రభావం అంతంత మాత్రంగానే ఉండనుందని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రధానంగా టిడిపి-వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీల మధ్యే యుద్ధం సాగుతోంది. ఇరువర్గాలు పోటా పోటీగా ప్రచారం సాగిస్తున్నాయి. అన్ని పార్టీలను అదిరించిన కళ్యాణదుర్గం ప్రజలు ఎవరిని ఆదిరిస్తారో వేచి చూడాల్సి ఉంది. కళ్యాణదుర్గం కరవు నివారణకు ప్రాధాన్యత ఇచ్చే పథకాలపై విజయావకాశాలు ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

# ఉదయగిరి పీఠం ఎవరిని వరించునో!

(ప్రభాతవార్త / వింజమూరు)

ఉదయగిరినగరం క్రీస్తుశకం 14వ శతాబ్దానికి చెందినది. ఇది ఒడిశాలోని గజపతులలకు అధిపతి అయిన గజపతి స్థానిక రాజ్యానికి రాజధానిగా ఉండేది క్రీ.శ 1512లో విజయనగరం కృష్ణదేవరాయల పాలనలోకి రాగా గజపతి నిర్మించిన ఉదయగిరి కోట చాలా ధాన్యాల దుర్భేధ్యంగా ఉండేది. కృష్ణదేవ రాయలు 18నెలల పాటు కొనసాగించి దుర్భేధ్యమైన కోటను వశపరచుకున్నాడు. గజపతులు, విజయనగర సామ్రాజ్య కాలంలో కోట బాగా విస్తరించబడింది. నగరం చుట్టుప్రక్కల వెయ్యి అడుగుల ఎత్తు ఉన్న కొండ గోడలతో చుట్టబడి ఉండేది. కోట 13భవనాలనుకలిగి వాటిలో 8కొండపైన, 5కొండ కిందిభాగాన ఉండేవి. విజయనగర సామ్రాజ్య పతనం అనంతరం అబ్దుల్ అరాఫత్ సుల్తాన్ అహ్మద్ ప్రాక్షసే పాలించబడింది. 1682లో అబ్దుల్ అరాఫత్ అతని వారసులు 1859 వరకు నియంత్రించగలిగారు. పూర్వం ఎంతో ప్రాముఖ్యత కలిగిన ప్రనదేశంగా ఇప్పుడు పట్టణాన్ని చుట్టుముట్టిన గోడలుదాదాపు పూర్తిగా కనుమరుగై పోయాయి.1955లో ఉదయగిరి జనరల్ కాగా షేక్ మౌలానా సాహెబ్ కాంగ్రెస్‌పార్టీ తరపున, 1962లో కాసిం వెంకటరెడ్డి (కాంగ్రెస్‌పార్టీ), 1967లో స్వతంత్ర అభ్యర్థిగా ఎం.ధనేకుల నర్సింహం, 1972లో పొన్నుబోయిన చెంచురామయ్య (కాంగ్రెస్), 1978, 1983లలో జనతాపార్టీ తరపున పుప్పవరపు వెంకయ్యానాయుడు, 1985లో మేకపాటి రాజమోహన్‌రెడ్డి (కాంగ్రెస్), 2004లో మేకపాటిచంద్రశేఖర్‌రెడ్డి (కాంగ్రెస్). 2009లో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కాంగ్రెస్, 2012 ఉప ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, 2014లో తెలుగు దేశం అభ్యర్థిగా బొల్లినేని వెంకట రామారావ్, 2019వైసిపి అభ్యర్థిగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు విజయం సాధించారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన వైసిపి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని పార్టీ సస్పెండ్ చేయడంతో తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తు తం ఆయన సోదరుడు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి వైసిపిఎమ్మెల్యే అభ్యర్థిగాబరిలో నిలిచి ఉండగా టిడిపి అభ్యర్థిగా ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్ బరిలో నిలిచారు. ఇద్దరు మొదటిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినవారు. మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి రాజకీయ అనుభవం, చతురత కలిగిన వ్యక్తి. గతంలో తన సోదరులు గెలుపుకోసం పరోక్షంగా రాజకీయంగా సూచనలు, సలహాలు అందించి విజయం కోసం కృషి చేశారు. అదే విధంగా కాకర్ల సురేష్ రెండు సంవత్సరాల క్రితం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ అనూహ్యంగా బొల్లినేని వెంకటరామారావు ను అధిగమించి తను టిక్కెట్ సంపాదించుకున్నాడు. ట్రస్ట్ సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లి తన విజయానికి సహకరించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అలాగే కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా కలిగిరికి చెందిన సోము అనిల్‌కుమార్‌రెడ్డి బరిలో ఉన్నారు. ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం కొత్త అయినా తన విజయానికి కృషి చేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. బిఎస్పీ అభ్యర్థిగా కాకుటూరు పుష్పాంజలి పార్టీ అభ్యర్థిగా నల్లపునేని వెంకటేశ్వర్లు పార్టీకి అభ్యర్థిగా పైడి మనోహర్, ఎమ్మెల్యే బరిలో ఉన్నారు. స ంతంత్ర అభ్యర్థులుగా వేణుగోపాల్, వెంకటరమణారెడ్డి, కె.కృష్ణారెడ్డి తదితరులు పోటీలో నిలిచారు. ఉదయగిరిలో పురుష ఓటర్లు 118869, స్త్రీలు 120641, ట్రాన్స్ జజెండర్ 9 ఉన్నారు. మొత్తం 239519 ఓటర్లు ఉన్నారు. గిరి పీఠం ఎవరిని వరిస్తుందో ఎవరిని అదృష్టం వరిస్తుందో చూడాల్సి ఉంది.







# బనగానపల్లె బాద్‌షా పట్టం కోసం పోటాపోటీ

(ప్రభాతవార్త / బనగానపల్లె)

దేశంలో 1951 సార్వత్రిక ఎన్నికలు ప్రారంభమైనప్పటికి ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్‌లో 1967లో ఏర్పడిన పాణ్యం అసెంబ్లీలో బనగానపల్లె ఒకభాగంగా ఉండేది. మొదటిసారి జరిగిన ఎన్నికల్లో వి రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందగా ఆ తరువాత ఏరాసు అయ్యపు రెడ్డి, ఏరాసు ప్రతాప్‌రెడ్డి, చల్లా రామకృష్ణారెడ్డిలు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. అప్పటికే ఫ్యాక్షన్ కుటుంబ సభ్యుల పోగొట్టుకున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి 1985లో తమ ప్రత్యర్థి బిజ్జం సత్యనారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి కాంగ్రెస్‌నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. నాటి నుంచి రాజకీయ రణరంగానికి బనగానపల్లె వేదికగా మారింది. ఈతరుణంలో 1993లో ముఖ్యమంత్రిగా ఉన్న కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి కోసం జరిగిన మధ్యంతర ఎన్నికల్లో కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. 1994లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి పై కాంగ్రెస్ నుంచి కాటసాని రాంభూపాల్‌రెడ్డి తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో జరిగిన ఎన్నికల్లో తిరిగి కాటసాని ప్రత్యర్థి కుటుంబం బిజ్జం సత్యంరెడ్డి కుమారుడు బిజ్జం పార్థసారథరెడ్డి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి కాటసాని రాంభూపాల్‌రెడ్డి పై విజయం సాధించడం జరిగింది. ఆ తరువాత బిజ్జం తండ్రి సత్యనారాయణరెడ్డిని ప్రత్యర్థులు హతమార్చడం జరిగింది.



2004లో రాష్ట్రముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాటసాని, బిజ్జం వర్గాల మధ్య ఫ్యాక్షన్ రాజకీయాలకు స్వస్తి పలికేందుకు సయోధ్య కుదర్చడం జరిగింది. ఇందులో భాగంగా రాజకీయ ప్రత్యర్థిగా పోటీ చేయకూడదని కూడా ఒప్పందం చేసుకోవడం జరిగింది. దీంతో బిజ్జం పార్థసారథిరెడ్డి రాజకీయాలను వదిలి వ్యాపారం వైపు వెళ్లడం జరిగింది. అనంతరం నియోజకవర్గాల పునర్విభజనలో బనగానపల్లె కొత్త నియో జక వర్గంగా ఏర్పడింది. 2009లో జరిగిన ఎన్నికల్లో బనగానపల్లె నియోజక వర్గం నుండి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి, కా ంగ్రెస్ అభ్యర్థిగా దివంగత మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి, టీడీపీ అభ్యర్థిగా ఎర్రబోతుల వెంకటరెడ్డిల మధ్య పోటీ నడిచింది. కాని ఈ పోటీలో చల్లా, కాటసానిల మధ్యనే హోరాహోరీగా పోటీ కొనసాగి నప్పటికి కాటసాని రామిరెడ్డి 13,685 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో మొట్టమొదటిసారి బనగానపల్లె ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డి నిలిచారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి బీసీ జనార్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నుంచి కాటసాని రామిరెడ్డి తలపడ్డారు. ఇందులో బీసీజనార్ధన్‌రెడ్డి 17,341 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. అంతగా రాజకీయ మూలాలు లేకపోయిన్పటికి బీసీ జనార్ధన్‌రెడ్డి జనంలో రాణించారు. 2019లో జరిగిన ఎన్నికల్లో 2014లో తలపడిన బీసీ, కాటసాని లు మరోమారు అదే పార్టీ లో బరిలో దిగారు. ఈ ఎన్నికల హోరాహోరీ పోటీల్లో కాటసాని రామిరెడ్డి 13,384 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రత్యర్థి బిజ్జం వర్గంతో సయోధ్య కుదిరినప్పటి నుంచి అటు బిజ్జం వర్గంతో రాజకీయ మిత్రులుగా ఉంటూ కాటసాని ప్రజలకు అందుబాటులో ఉండి నియోజక వర్గం అభివృద్ధికి తనదైన శైలిలో కృషి చేస్తూ గతానికి ఎంతో భిన్నంగా ప్రజలతో మమేకమైతూ ముందుకు కొనసాగుతున్నారు. అలాగే బీసీ



# పుంగనూరులో త్రిబుల్ ఆర్..

(ప్రభాతవార్త / పుంగనూరు)

రాష్ట్ర రాజకీయాలలో పుంగనూరు నియోజక వర్గం దివంగత ఎన్టీఆర్ కాలం నుంచే ఎపుడూ కొత్త వివాదాలకు తెర తీస్తూనే ఉంటుంది. ఇదే సాంప్రదాయం ఇపుడుకూడా వివాదాస్పద, సమస్యాత్మక నియోజక వర్గంగా మారింది. ప్రస్తుతం ఆందోళనకర ఎన్నికల వాతావరణం చోటు చేసుకోవడంతో ఈదఫా ఎన్నికలను కేంద్ర బలగాల బందోబస్తుతో, నిఘా కెమెరాల మధ్య నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలు జారీచేసింది. పుంగనూరు నియోజవకర్గం 1951నుంచి చారిత్రాత్మక ప్రాధాన్యతను సాధించింది. ఇక్కడి జమీందారి వారసులను కాదని,తొలిసారిగా ప్రజలు 1951 ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి బాడాల కృష్ణమూర్తిరావు జోలె పట్టుకుని ఓటర్లను అభ్యర్థిస్తే, ఆయనను గెలిపించడమే కాకుండా, ఆయనకు ప్రతి కుటుంబమూ విరాళాలు కూడా అందచేశారు. అప్పట్లో ఓడిపోవడం జమీందారి వారసుల వంతైంది. ఈ క్రమంలో 1983లో తెలుగుదేశం నుంచి ఎన్నికయిన బగ్గిడి గోపాల్ ఎన్టీఆర్‌తో విభేదించి వార్తల్లోకి ఎక్కారు. 1985 నుంచి 1996వరకు తెలుగుదేశానికి ఈ నియోజకవర్గంలో కంచుకోటగా నిలిచింది. 1999లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్.శ్రీధర్ రెడ్డి, 2004లో ఎన్.అమరనాథరెడ్డి తెలుగుదేశం నుంచి ఎన్నికయ్యారు. 2009 నుంచి 2019వరకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెండుసార్లు కాంగ్రెస్‌నుంచి, ఒకదఫా వైకాపా నుంచి ఎన్నికయ్యారు. 2024 ఎన్నికలలో ప్రధానంగా ముగ్గురిమధ్యన పుంగనూరులో ఎన్నికల పోరుసాగనుంది. ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న పెద్దిరెడ్డి వైకాపా తరపున పోటీలో ఉండగా, తెలుగుదేశం నుంచి చల్లా రామచంద్రారెడ్డి పోటీపడుతున్నారు. వీరిద్దరితో పాటూ తనే స్వంతంగా భారతీయ చైతన్య యువజన పార్టీని స్థాపించిన బిసివై నాయకుడు బోడేరామచంద్రయాదవ్ కూడా బిసి గళం వినిపిస్తూ వీరిద్దరితో పోటీ పడుతున్నారు. ఇలా ఒకే పేరున్న ముగ్గరు రామచంద్రుల మధ్యన పోరు ఇపుడు ప్రధానంగా మారింది. తొలినుంచి ఈనియోజకవర్గంలో రెండు ప్రధాన పార్టీల మధ్యనే పోటీ ఉంటుండగా, ఇపుడు బిసివై పార్టీ పెట్టిన బోడే రామచంద్రయాదవ్, పెద్దిరెడ్డిపై పోరాడుతూ వెనుకబడిన పుంగనూరుకు తానుఅండగా నిలబడుతానని కోరుతూ ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఈనేపథ్యంలో మూడుసార్లు రాష్ట్ర వ్యాప్తంగా అలజడి జరిగిన సంఘటనలకు ముగ్గరూ కారకులుగా నిలబడ్డారు. గతంలో మంత్రి స్వంత మండల కేంద్రం సదుంలో రైతుభేరీ నిర్వహించేందుకు యాదవ్ చేసిన పోరాటం,ఆయన ఇంటిపై జరిగిన దాడి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఇదే క్రమంలో గతేడాది చంద్రబాబు రోడ్‌షో సందర్భంగా జరిగిన రాళ్లదాడుల ఘటనలు దుమారం రేపాయి. మరోసారి మొన్నటికి మొన్న మంత్రి స్వగ్రామంలో ప్రచారానికి వెళ్ళిన యాదవ్, సదుం పోలీస్‌స్టేషన్ ఎదురుగా జరిగిన యాదవ్ వాహనాల కాల్చివేత ఘటనలలో ఏకంగా రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్, డిఐజి అమ్మిరెడ్డిని కేంద్ర ఎన్నికల సంఘం విధులనుంచి తప్పించింది. ఇదే సంఘటనలో పలమనేరు డిఎస్పీ,సదుం ఎస్ఐలను విధులనుంచి తప్పించింది. ఇలా పుంగనూరులో వరుసగా జరుగుతున్న అల్లర్లకు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల రణంలో నిలిచిన ముగ్గురు అభ్యర్థులూ బాధ్యులు. ఎన్నికలలో ముగ్గరు ప్రధాన అభ్యర్థులున్నప్పటికీ గెలుపు ఓటముల అంచనాలో ఎవరెవరి ధీమా వారికుంది. 2014 నుంచి తాను చేసిన కృషి, 2019 నుంచి చేసిన పుంగనూరుకు చేసిన అభివృద్ధిలను పెద్దిరెడ్డి ప్రజలకు వివరిస్తున్నారు. అయితే, 1989లో పీలేరులో ఇదే పెద్దిరెడ్డిపై ఓటమి పాలైన చల్లా రామచంద్రారెడ్డి ఇపుడు పుంగనూరు నుంచి ఇదే పెద్దిరెడ్డిపై పోటీకు దిగారు. తొలినుంచి తెలుగుదేశంకు కంచుకోటగా ఉన్న పుంగనూరులో మరోసారి పార్టీ జెండా పాతేందుకు తాను సిద్దంగా ఉన్నానని, దౌర్జన్యాలు,అరాచకాలకు చెక్‌పెట్టేందుకు తనకు మద్దతివ్వాలని ఆయన ప్రజలను కోరుతున్నారు. వీరిద్దరితో పాటూ బరిలో ఉన్న బోడే రామచంద్రయాదవ్ 2019 ఎన్నికలలో జనసేన తరఫున పోటీచేసి 17వేలవరకు ఓట్లు సాధించారు. ఆయన ఇపుడు రెండు ప్రధాన పార్టీలు ప్రజల ఆస్తులను,మనశ్శాంతిని కొల్లగొడుతున్నాయని, సుస్థిర అభివృద్ధికి తనకు మద్దతివ్వాలని కోరుతూ,దెబ్బమీద దెబ్బలు తినేందుకు కూడా సిద్దపడుతూ ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఇపుడు ఈ ఎన్నికలు ఈముగ్గరు రామచంద్రులకూ ఎంతో ముఖ్యం కాగా, ప్రజలకు కూడా అంతే ముఖ్యంగా పరిగణిస్తున్నాయి. ఎవరికి ధీమాలో వారుండగా, ఎంత మెజార్టీ సాధించాలని పెద్దిరెడ్డి రామచంద్రుడు, ఎలాగైనా గెలుపు సాధించాలని చల్లా రామచంద్ర, ప్రజల మద్దతు పొంది అసెంబ్లీలో అడుగుపెట్టాలని బోడే రామచంద్రలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఎపుడూలేనిది పెద్దిరెడ్డి ప్రతి వర్గాన్నికలిసి ఓటేయాలంటున్నారు. బిజెపి, జనసేన వర్గాలను నాయకులను కలిపి ప్రజల్లో మద్దతు పొందాలని చల్లా కోరుతున్నారు. ప్రజలకోసం ఆస్తులు పోగొట్టుకుని అవస్థలు పడుతూ బోడే రామచంద్ర వెనక్కు తగ్గక ప్రజలను కలుస్తూ అభ్యర్థిస్తున్నారు.







తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102 పేజీలు: 8+8 వెల: 8.00



బాబు సూపర్ 6

## తెలుగు జాతి లక్ష్యం... నినాదం
## వికసిత ఆంధ్రప్రదేశ్ - వికసిత భారత్

పూర్తి మేనిఫెస్టో కోసం స్కాన్ చేయండి



అన్నివిధాలా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాలలో
ప్రగతి వెలుగులు నింపేందుకు... రాష్ట్రాన్ని స్వర్ణయుగంలోకి తీసుకువెళ్లేందుకు మోదీ గ్యారెంటీ -
బాబు ష్యూరిటీ - పవన్ సిన్సియారిటీతో కూడిన డబుల్ ఇంజన్ సర్కార్‌ను తెచ్చుకుందాం

### బాబు ష్యూరిటీ

- యువతకు 20 లక్షల ఉద్యోగాలు / నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి
- స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000
- ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం
- ప్రతి మహిళకి నెలకు రూ.1500 (19 సం॥ నుంచి 59 సం॥ వరకు)
- ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- నెలనెలా ఇంటివద్దకే రూ.4000 పింఛన్
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛన్
- జూలై 2024లో ఇంటివద్దకే రూ.7000 పింఛన్

### మోదీ గ్యారెంటీ

- ప్రపంచంలో భారతదేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థికశక్తిగా తీర్చిదిద్దుతాం. దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను బలమైన ఆర్థికశక్తిగా అభివృద్ధి చేస్తాం
- ఏపీని మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా తయారు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- పారదర్శకంగా ప్రభుత్వ నియామకాలు. రాష్ట్రంలో ఉన్నత విద్యాకేంద్రాల ఏర్పాటు
- అణగారిన వర్గాల విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు
- ముద్ర యోజన : మహిళల స్వయం ఉపాధికి, వ్యాపారాలకు 20 లక్షల వరకు రుణాలు
- విశ్వకర్మ యోజన : చేతి వృత్తిదారులకు నైపుణ్య శిక్షణ, పూచీకత్తులేని రుణాలు, మార్కెటింగ్ సాయం
- విద్యుత్ బిల్లులు తగ్గించేందుకు సూర్య ఘర్ పథకం
- మధ్యతరగతి వారి సొంతింటి కల నెరవేరుస్తాం

LAND TITLING ACT
ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు
ప్రజల ఆస్తులకు రక్షణ

No. 1712/Elec.A/A2/2024-75

## ఎన్డీయే కూటమికి ఓటేద్దాం - బాబును మళ్ళీ రప్పిద్దాం



శనివారం తిరుపతిలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాకు జ్ఞాపికను అందజేస్తున్న నారా లోకేష్

# ఇది కురుక్షేత్ర సమరమే

>> విసిరారు. రాయలసీమకు ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందనే విషంపై ఎన్నికల అనంతరం సైతం తాను చర్చకు సిద్ధమని చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధికి మారుపేరుగా నిలిస్తే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతిలో ఎలక్ట్రానిక్ హబ్‌ను ఏర్పాటు చేసి పలు పరిశ్రమలు తీసుకువచ్చారని, అలాగే ప్రధానిగా వాజ్‌పేయి వున్న సమయంలో మలేషియాలో తాను చూసిన రోడ్ల తరహాలో రోడ్లు వేయాలని నిర్ణయించి నేషనల్ హైవేను ఆధునీకరించడానికి ఆయన చేత ఒప్పించి మొదటి నేషనల్ హైవేను రాయలసీమ జిల్లాకు తీసుకువచ్చిన ఘనత తనదన్నారు. అలాగే అప్పటి కేంద్ర ప్రభుత్వంతో పోరాడి టెలికమ్యునికేషన్‌లో డీరెగ్యులైజేషన్ తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి సెల్‌ఫోన్లు అందుబాటులోకి తీసుకువచ్చానన్నారు. అలాగే టెక్నాలజీ ఒక్కటే వుంటే సరిపోదని భావించి 65 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టి పలు ప్రాజెక్టులు నిర్మించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది అన్నారు. ఈ ఐదేళ్ళ పాటు తాను ముఖ్య మంత్రి గా వుంటే చిత్తూరు నగరానికి అడవిపల్లి రిజ ర్వాయర్ నుండి నీటిని తీసుకువచ్చి సస్యశ్యా మలం చేసివుంటానన్నారు. ఈ ఐదేళ్ళుగా చిత్తూరు జిల్లాకు ఒక్క చుక్క నీటిని సైతం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకురాలేదని విమ ర్శించారు. కుప్పంలో సినిమా సెట్టింగ్ తరహాలో వేసి తన నియోజకవర్గం కుప్పంలో కృష్ణా నదీ జలాలు తీసుకురావడానికి గేట్లు తీశారని సిఎం వైఎస్ జగన్ విమానం ఎక్కగానే నీళ్ళు ఆగిపో యాయని ఎద్దేవా చేశారు. చిత్తూరు మున్సిపల్ ఎన్నికల్లో రిగ్గింగ్ జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలకు భరోసా ఇవ్వడానికి తాను వస్తే తనను విమానాశ్రయం నుండి వెనక్కి పంపారని దీనికి మొత్తం రానున్న రోజుల్లో వడ్డీ చెల్లించాల్సి వుంటుందని ప్రతిపక్ష నేత వైకాపా నాయకులకు ఉద్దేశించి పేర్కొన్నారు. జిల్లాలోని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పదవులు అన్ని తనకే వుండాలని కొడుకు ఎంపీ, సోదరుడు ఎమ్మెల్యే, కాంట్రాక్టు పనులు మొత్తం తానే చెయ్యాలని భావించి దోపిడి చేశారని ఆరోపించారు. వైకాపా నాయకులు చేసిన దోపిడిని తిరిగి కక్కించే వరకు తాను నిద్రపోనని ఆయన శపథం చేశారు. మహిళలు, యువత, చిరుద్యోగులు, వ్యాపారులు రోడ్డెక్కారని వీరందరి లక్ష్యం సిఎం వైఎస్ జగన్‌ను గద్దె దింపడం ఒక్కటే అన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సామాజిక న్యాయంపై కల్లిబొల్లి మాటలు చెప్పి ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. రాయలసీమ జిల్లాల్లో మొత్తం 52 స్థానాలు వుంటే ఒక్క స్థానం అయినా బలిజ సామాజిక వర్గానికి వైకాపా కేటాయించిందా! అని ప్రశ్నించారు. అలాగే చిత్తూరు జిల్లాలో కమ్మ సామాజిక వర్గానికి ఒక్క స్థానం అయితే వైకాపా కేటాయించిందా! అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లాలో రెడ్డి సమాజిక వర్గానికి నాలుగు స్థానాలు కేటాయించిందని దీనిని చూసి ఏ పార్టీ సామాజిక న్యాయం అమలు చేస్తుందనే విషయంను ప్రజలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు అసెంబ్లీ అభ్యర్థి గురజాల జగన్మోహన్‌నాయుడు, పూతల పట్ట తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ మురళీమోహన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అద్యక్షుడు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్యే సికె బాబు, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, సిట్టింగ్ ఎమ్మెల్యే, తిరుపతి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, మాజీ మేయర్ కఠారి హేమలత, దివంగత టిటిడి ఛైర్మన్ డికె ఆదికేశవులు తనయుడు డిఎ శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు డికె బద్రీ నాథ్, తెలుగుదేశం నాయకులు చంద్రప్రకాష్ తది తరులు పాల్గొన్నారు.



శనివారం నంద్యాల ప్రజాగళం సభలో మాట్లాడుతున్న నారా చంద్రబాబు నాయుడు

# సైకో పాలనకు చరమగీతం పాడుదాం

## తొలి సంతకం మెగా డిఎస్సీపైనే
## వికలాంగులకు ప్రతినెలా రూ.6వేలు పెన్షన్
## సీమకు గోదావరి నీళ్లు తెచ్చి సస్యశ్యామలం చేస్తా
## నంద్యాల ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు

**నంద్యాల, మే 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి కూటమిని అధికారంలోకి ప్రజలు తెచ్చి సైకో పాలనను తరమికొట్టాలని అధికారంలోకి వచ్చిన తరువాత తొలి సంతకం మెగా డిఎస్సీ పైనే పెడతానని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు హామి ఇచ్చారు. వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచుతానని స్పష్టం చేశారు. నంద్యాలలో శనివారం ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండను సైతం లెక్కచేయకుండా అడబిడ్డలు, కార్యకర్తలు అందరు సభకు వచ్చారు. నంద్యాలకు రాగానే నాకు సెప్టెంబరు 9 గుర్తు వస్తుంది. ఇక్కడ లాస్ట్ మీటింగ్ పెట్టి తెల్లవారితో హైదరాబాద్ వెళ్లాలని ఆ రోజు రాత్రి ఇక్కడే బస చేశాను, రాత్రి అరెస్టు చేసి జైలు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు అగుతే ఎల్లుండి సైకో జగన్‌ను ఇంటిపంపే రోజు అని సైకోని వదిలించుకోవడానికి మీరందరు సిద్ధమా అని ప్రజలచే పలికించారు. నామీద ఎన్ని కేసులు పెట్టి అరెస్టు చేసినా నేను భయపడతానా..? జైలులో నన్ను చంపుతామా బెదించారు. అయినా నేను భయపడలేదు. నన్ను చంపితే వైసీపీ వారు ఏవరి మేడకు వారు ఊరివేసుకోవాల్సి వస్తుందన్నారు. నేను ఎప్పుడు ప్రాణానికి భయపడలేదు. మీ ప్రాణాలు, మీ ఆస్తులు కాపాడడానికి లా అండ్ అర్డర్ సక్రమంగా నడిపించాను. తిరుపతి వద్ద 24 క్లైమోవర్ మైన్స్ నామీద బ్లాస్ట్ చేస్తే ఆరోజు నన్ను ఆ వెంకటేశ్వరస్వామి కాపాడారు. అంత పెద్ద ప్రమాదం నుంచి గెలిచి వచ్చిన నేను ఈసైకోకి భయపడతానా అన్నారు. హైదరాబాద్ అంతా అభివృద్ధి జరగడానికి కారణం ఏవరు? ఇప్పుడు అక్కడ ఐటి ఉద్యోగులు ప్రపంచమంతా వెళ్లి డబ్బులు సంపాదిస్తున్నారు. రాష్ట్రంలో అద్దంలాంటి నేషనల్ రోడ్లు వచ్చాయంటే దానికి కారణం నేనే అన్నారు. మీరు వాడుతున్న సెల్‌ఫోన్లు తీసుకువచ్చాను. సైకో జగన్ తనకు ఫోన్ లేదు, అడ్రస్ లేదని చెబుతున్నారని విమర్శించారు. అమరావతిని ప్లాన్ చేశాను హైదరాబాద్ కంటే గొప్పగా చేయాలని నిర్ణయించుకొని అమరావతిని రాజధానిగా చేయాలనుకున్నాను. ఇప్పుడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. రాజధాని ఏది అంటే మూడు ముక్కల తిక్కలోడు మూడు రాజధానులలంటూ నాటకాలు అడుతున్నారని జగన్ విశాఖపట్నంలో ప్రమాణస్వీకారం చేస్తారంటూ ఇడుపులపాయలో తన తండ్రి సమాధి పక్కన చేయమనండి అని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి పునాదులు వేసిన పార్టీ టిడిపి పార్టీ అని పేర్కొన్నారు. నంద్యాలకు బై ఎలక్షన్‌కు వచ్చి రోడ్లు వెడెల్పు చేస్తానని చెప్పాను చేసి చూపించాను. 14,500 టిడ్కో ఇళ్లు కట్టించాను ఐదు సంవత్సరాలు అయిన నేను కట్టిన ఇళ్ళకు సైకో రంగులు వేసుకున్నాడు కానీ మీకు ఇవ్వలేదు. కరెంటు స్థంబాలు, స్మశానాలను కూడ వదలిపెట్టకుండా ఈ రంగుల పిచ్చోడు వైసీపీ రంగులు వేసుకొని నేను మొత్తం మార్చేశానని చెపుతున్నాడన్నారు. ఎన్నికల ముందు పాదయాత్రకు వచ్చారు. బుగ్గలు నిమిరాడు, తలపై ముద్దులు పెట్టాడు, అధికారంలోకి వచ్చిన తరువాత పిడి గుద్దులు గుద్దాడు. అందుకేనేమో ఇదేం ఖర్మ అని కార్యక్రమంతో రాష్ట్రమంతా తిరిగి సమీక్ష చేసి మీకు అండగా నిలబడ్డానన్నారు. వీరికి కూల్చడం తెలుసు కానీ, కట్టడం తెలియదన్నారు. విధ్వంసం మొదలైంది మా ఇంటిపక్కనున్న ప్రజావేదిక కూల్చివేతతోనే అప్పటి నుండి ఈ సైకో జగన్‌రెడ్డి దేనిని వదిలిపెట్టకుండా కూల్చివేస్తున్నారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత సాగునీటి రంగాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. మీకు విధ్వంసం పాలన కావాలా? అభివృద్ధి పాలన కావాలా? సంక్షేమ పాలన కావాలా? సంక్షోభ పాలన కావాలా? మీ బిడ్డలకు ఉద్యోగాలు కావాలా? గంజాయి డ్రగ్స్ కావాలా. నడిపించే నాయకుడు కావాలా? నరరూప రాక్షసులు కావాలా? విలువ ఇచ్చే ముఖ్యమంత్రి కావాలా? సైకో ముఖ్యమంత్రి కావాలా? ఆస్తులకు రక్షణ కావాలా? గతంలో రూ.40 వుండే క్వాటర్ బాటిల్ ఈరోజు రూ.200 అయింది అది కూడ జే ట్యాక్స్‌తో జే బ్రాండ్ మద్యం చిన్న చిన్న కోట్లులో కూడ అన్‌లైన్ పే మెంట్ విధానం ఉంది. మరి మందు షాపుల్లో ఎందుకు లేదన్నారు. నేను అధికారంలోకి వచ్చిన తరువాత జే బ్రాండ్ రద్దుచేసి మీ ఆరోగ్యాన్ని కాపాడుతా, ధరలు కూడ నియంత్రిస్తా, కరెంటు బిల్లు నియంత్రణ చేస్తానని ప్రజలకు హామి ఇచ్చారు. మళ్లి ఈసారి ఎన్నికల్లో ఎక్కడా ఫ్యాన్ తిరిగితే ఆ ప్రాంతానికి మళ్లి కష్టాలే అన్నారు. గతంలో బాబాయ్ శవంతో శవ రాజకీయం చేశారన్నారు. కోడి కత్తి డ్రామా, గుళకరాయి డ్రామాలు ప్రజలకు వద్దు మీకు సంక్షేమం కావాలన్నారు. మీ కోసం నేను ఒక మేనిఫెస్టో ఇచ్చా, జగన్ ఒక మేనిఫెస్టో ఇచ్చారు. చిలకలూరు పేట సభలో జగన్ మాట్లాడారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే పథకాలు కొనసాగింపు లేదంటే పథకాలు ముగింపేనని చెప్పారు. నేను పేదవారి వైపు ఉంటాను. సంక్షేమాని అభివృద్ధి చేస్తాను. జగన్ నొక్కిన బటన్ వల్ల ఏవరికి అభివృద్ధి లేదు. జనవరిలో బటన్ నొక్కితే మే వరకు కూడ మీ అకౌంట్‌లకు డబ్బు రాలేదు. ఆ డబ్బులు పడడానికి ఇంకా ఎన్నిగంటలు పడుతుందో అన్నారు. 99 శాతం హామిలు పూర్తిశాడంటా, అక్కలకు, చెల్లెలకు ఇళ్లు కట్టించారటా, టిడిపి వచ్చిన తరువాత సంపద సృష్టించి ఆదాయాని పెంచి పేదవారికి పంచుతానని హామి ఇస్తున్నానన్నారు. నామిత్రుడు పవన్‌కళ్యాణ్ సీని రంగాల్లోనే కాదు రాజకీయాల్లో కూడ నిజమైన హీరో ప్రజల కోసం పనిచేసే వ్యక్తి అని ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఈరోజు మీకోసం సూపర్ సిక్స్ పథకాలు తీసుకువచ్చామని ఈవన్ని అమలు చేసి తీరుతామన్నారు. మీ భూమి మీది కాదంటా జగన్ భూ హక్కు చట్టం కింద మీకిచ్చారంటా మీ భూమి పాస్‌పుస్తకం రాజముద్ర ఉండాలి. లేదా మీ ముద్ర ఉండాలి తప్ప ఈ సైకో ఫోటో కాదన్నారు. రానున్న ఎన్నికల్లో ఒక్కొక్కరు ఒక్కొక్క దెబ్బకొడితే జగన్‌రెడ్డి గూబ గుయ్యి అనాలి. అన్నక్యాంటిన్లు, దుల్హన్, రంజాన్ తోఫా, విదేశీ విద్య, చంద్రన్న భీమా మీ ఆరోగ్యం కోసం రూ.25 లక్షలతో హెల్త్ ఇన్సురెన్స్ కూడ తీసుకువస్తున్నామన్నారు. పార్లమెంటులో దొంగ ఓట్లు వేసి ఏవరు పాస్‌చేశారు. మాదిగలకు కూడ ఏబిసిడి క్యాటగిరి పెట్టి న్యాయం చేస్తా బీసీ డిక్లరేషన్ ఇస్తానని హామి ఇచ్చారు. రేపు జరిగే ఎన్నికల్లో ఉమ్మడి కుటుంబ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరితో పాటు క్రమశిక్షణగా ఉండి పార్టీ కోసం పనిచేసే టిడిపి అభ్యర్థిఫరూక్‌కు ఓటువేసి గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో పలువురు టిడిపినాయకులు పాల్గొన్నారు.

# దేశంలో సుస్థిరపాలన మోడీతోనే సాధ్యం

>> రోడ్డుషో, బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిలో కటమి పార్టీల నేతలు, కార్యకర్తలు, ప్రజలు నీరాజనం పలికారు. రోడ్డుషో కొనసాగిన ప్రాంతాల్లో ఇరువైపులా జనం వేచివుండి భారీ స్వాగతం పలికారు. వైఎస్ జగన్ చేతినుండి రాష్ట్రాన్ని, రాష్ట్రప్రజలను కాపాడుకోవడానికి కూటమి పార్టీ ఏర్పాటైందన్నారు. రాష్ట్రంలో ఐదేళ్ళుగా కొనసాగుతున్న ఆటవిక రాజ్యానికి చెక్‌పెట్టాలని నడ్డా జనానికి పిలుపునిచ్చారు. తిరుపతిలో భూమన కుటుంబానికి ఓటేస్తే తిరుపతిని అమ్మేస్తారని వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు కూడా తీసుకురాలేని పరిస్థితిలో గత వైసిపి ప్రభుత్వం సాగిందన్నారు. అంతటా అక్రమాలు, అవినీతిగా మారిందని, ప్రజలు చైతన్యవంతులై కూటమిని గెలిపించాలని కోరారు. తిరుపతి అభివృద్ధిని ఎన్‌డిఎ అన్ని విధాలా చేసి చూపిస్తుందన్నారు. మోదీ గత పదేళ్లలో అనేక సంక్షేమ పథకాలు అమలుచేశారని, నేరుగా రైతుల ఖాతాలకు మోదీ ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించిందన్నారు. రాష్ట్ర ప్రజలు ఆశీస్సులు కూటమికే ఉన్నాయని నడ్డా విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సభలో బిజెపి తరపున తిరుపతి ఎంపి అభ్యర్థిగా పోటీలో ఉన్న వరప్రసాద్, తిరుపతి ఎంఎల్ఎ అభ్యర్థిగా జనసేన తరపున కూటమి నుండి పోటీచేస్తున్న ఆరణి శ్రీనివాసులు కూడా పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బయటపడిన రూ.7 కోట్లు

>> లారీ ఢీకొట్టింది. బోల్తాపడిన టాటా ఏస్ వాహనంలో 7 అట్టపెట్టెల్లో నగదును స్థానికులు గుర్తించి పోలీసులు సమాచారం అందించారు. కెమికల్ పౌడర్ బస్తాల మధ్య నగదు తరలిస్తున్న ఈ వాహనం హైదరాబాద్ నుంచి ద్వారపూడి వెళ్తున్నట్లు గుర్తించారు. ప్రమాదంలో వ్యాను డ్రైవర్ వీరభద్ర రావుకు స్వల్పంగా గాయాలయ్యాయి. పోలీసులు నగదును వీరవల్లిల టోల్ ప్లాజా వద్దకు తరలించగా టోల్ ప్లాజా వద్దకు ఫ్లయింగ్ స్క్వాడ్ వెళ్లి నగదును లెక్కించారు. 7 అట్టపెట్టెల్లో మొత్తం 7 కోట్ల రూపాయలు ఉన్నట్లు డీఎస్పీ రామారావు తెలిపారు. హైదరాబాద్‌లోని నాచారం రసాయన పరిశ్రమ నుంచి మండపేటలోని మాధవి నూనె మిల్లుకు నగదు తరలిస్తున్నారని చెప్పారు. నగదును ఆదాయ పన్ను శాఖకు అప్పగించామన్నారు.

# ఎన్నికల్లో వైఎస్ఆర్‌బిడ్డ షర్మిలను ఆదరించండి: విజయమ్మ



**పులివెందుల, మే 12, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో కడప ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ వైఎస్ షర్మిళారెడ్డిని ఓటర్లను ఆదరించాలని వైఎస్ విజయమ్మ కోరారు. ఈ మేరకు శనివారం ఆమె ఓ వీడియో విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో తన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కుమార్తె వైఎస్ షర్మిళారెడ్డిలు ఇరువురు వేర్వేరు పార్టీలలో ఉండి ఎన్నికల బరిలో ఉండడంతో ఎవరికీ ప్రచారం చేయలేని పరిస్థితుల్లో వైఎస్ విజయమ్మ అమెరికాకు వెళ్లిన విషయం తెలిసిందే. ప్రచారాలలో వైఎస్ఆర్ నిజమైన వారసురాలు తానేనని షర్మిళ చెప్పుకుంటున్న నేపథ్యంలో వైఎస్ విజయమ్మ వీడియో విడుదల చేయడం సంచలనం రేకెత్తిస్తోంది. వీడియోలో కడప ప్రజలు, దివంగత నేత వైఎస్ఆర్‌ను ఎంతగానో ఆదరించారని, అదే విధంగా వైఎస్ఆర్ బిడ్డ షర్మిళను కూడా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# 75 యేళ్లు నిండుతున్న మోడీ పిఎం పోస్టు వదిలేస్తారా?

>> ముందు బిజెపి పాలిత రాష్ట్రాలముఖ్య మంత్రులను మారుస్తున్నారని, వారి రెక్కలనుకత్తిరించేచర్యలుచేస్తున్నారన్నారు. మనదేశం చాలా పాతదని ఎప్పుడైతే ఒక నియంత దేశాన్ని అధీనంలోకి తీసుకోవాలని ప్రయత్నించారో ప్రజలు వారినినిర్మూలించారని తెలిపారు. ఈరోజు మళ్లీ ఒక నియంత ప్రజాస్వామ్యాన్ని ప్రజలు అంతంచేయాలనుకుంటున్నారని, నేను ఒక్కడినే పోరాడలేను అందుకే 140 కోట్లమందిప్రజలను అడిగేందుకు వచ్చానని కేజ్రీవాల్ అన్నారు.

# మూగబోయిన మైకులు

>> శ్రీనివాసరెడ్డి శనివారం నగరంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. సాయంత్రం కనివిని ఎరుగని రీతిలో 33,37 వ డివిజన్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే దామచర్ల జనార్ధన్ ఈ ర్యాలీలో ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ తరుపున ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌కూడా సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు హోరా హోరీ ప్రచారం నిర్వహించారు. ప్రచారం సమాప్తం కావడంతో మైకులు మూగబోయాయి.

# ముగిసిన ప్రచారం:పోలింగ్‌కు సిద్ధం

>> సందర్భంగా సీఎం జగన్‌పై రాయిదాడి ఘటన, అక్కడక్కడ అధికార, విపక్ష సభ్యుల నడుమ వాగ్వాదం. పరస్పర దాడులు ఇద్దరు మృతి చెందిన ఘటనలు తప్పించి పెద్దగా గుర్తింపదగిన ఘటనలు చోటు చేసుకోలేదు. ఇక రాష్ట్రంలో తాజాగా చేరిన వారితో కలిపి 4.14కోట్ల మంది ఓటర్లు ఉన్నారని ఏపీ ఎన్నికల అధికారి సీఈవో ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు.. ఈసీ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలు తెలిపారు. రాష్ట్రంలో 65,707మంది సర్వీసు ఓటర్లు ఉన్నట్టు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 46,389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒక్కో పోలింగ్ స్టేషనులో 1500 మంది ఓటర్లుకు అవకాశం కల్పిస్తామన్నారు. ఓటర్ల సంఖ్య1500లు దాటితే ఆక్సిలరీ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. ఇక మరో 48గంటల్లో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం రిటర్నింగ్ అధికారులను, పోలీసులను అప్రమత్తం చేసింది. మరో పక్క ఎన్నికల సందర్భంగా అందిన ఫిర్యాదులను ఇసి కీలకంగానే పరిగణించింది. డిజిపితో సహా పలువురు ఐపిఎస్. కింది స్థాయి పోలీసులను బదిలీ చేసి, ఎన్నికల విధులకు దూరంగా పెట్టింది. గ్రామ వాలంటీర్లుతో సహా వివిధ స్థాయిల్లో పలువురు ఉద్యోగులను సస్పెండ్ చేసింది. ఐఎఎస్ అధికారులకు ఎన్నికల విధులలేని పోస్టులకు బదిలీ చేసింది. ఇవాళ సాయంత్రం 6 గంటల నుంచి ప్రచార పర్వానికి ఫుల్ స్టాప్ పడుతుంది. మైకులు బంద్ కాబోతున్నాయి. సుదీర్ఘంగా సాగిన ప్రచారానికి తెరపడబోతోంది. పార్టీలకు మిగిలింది కొన్ని గంటలే. ఆ సమయాన్ని పక్కాగా ఉపయోగించుకుని ఓటర్లను ఆకర్షించేందుకు వ్యూహ రచన చేస్తున్నాయి. చివరిరోజు అగ్రనేతల ప్రచారాలతో హోరెత్తించనున్నాయి. సరికొత్త అస్త్రాన్ని బయటకు తీయబోతున్నాయి. ప్రచార తుది అంకం వేడిపుట్టిస్తుంది. చివరి గంటల్నే పార్టీలు కీలకంగా భావిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల వేళ ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. మద్యం దుకాణాలను రెండు రోజుల పాటు మూసివేయాలని సూచించింది. మే 11న సాయంత్రం ఆరు గంటల నుంచి 13 సాయంత్రం వరకు వైన్ షాపులు మూసివేయనున్నారు. ఈ రెండు రోజులను డ్రై డేగా ప్రకటించారు. మరోవైపు ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4న కూడా మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఎప్పుడైతే ఈసీ ఆదేశాలిచ్చిందో మందుబాబులు అలర్టయ్యారు. ముందుగానే బాటిల్స్ బల్క్ బుకింగ్ చేసుకుంటున్నారు. లిక్కర్ బాటిల్స్ తెచ్చి పెట్టుకుంటున్నారు. ఎన్నికల ప్రచార పర్వం తుది అంకానికి చేరుకుంది మరోవైపు.. తెలుగు రాష్ట్రాల్లో ఈ సాయంత్రం నుంచి రెండు రోజులపాటు మందు బంద్ కానుంది. దీంతో ముందుస్తుగా అప్రమత్తమైన మందుబాబులు.. వైన్ షాపుల మందు బారులు తీరుతున్నారు. కడుతున్నారు. ఇన్నిరోజులు చేసిన ప్రచారం ఒక ఎత్తు. ఈ రెండు రోజుల ఇంకోఎత్తు. దీంతో ఆయా పార్టీల నేతలు ఓటర్లపైకి తాయిలాలు వదులుతున్నాయి. కచ్చితంగా తమకే ఓటేస్తారని భావిస్తున్న వర్గాలకు భారీగా మందు పంపిణీకి రంగం సిద్ధం చేశారు. ముందస్తుగా భారీగా కాటన్లు తెప్పించి స్టోర్ చేశారు. ఓటర్లే కాదు. తమ వెంటే తిరిగే కార్యకర్తలను సైతం మందులో ఓలలాడించాల్సిందే. లేదంటే వారికీ కోపం వస్తుంది. అందుకే భారీగా కాటన్లు తెప్పించి నేతలు. సిద్ధంగా ఉంచారు ఇంకేముంది తాగినోడికి తాగినంత తిన్నోడికి తిన్నంత అన్నట్లుగా మారనుంది పరిస్థితి.

# దేశంలో కరోనాతాజా కేసులు- 118

>> సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,45,03,660మంది కోలుకోగా 810 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,596కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా, 80,27,241మంది వరకు కోలుకున్నారు. 1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,577కి చేరింది. అందులో 68,45,461 మంది కోలుకున్నారు. 72,103మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,971కి చేరింది. అందులో 40,55,493 మంది కోలుకున్నారు. 40,398మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,11,584కి చేరింది.

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:11/05/24

DAY - SINGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 319852
2nd Prize Rs.7000/- 03938
3rd Prize Rs.3500/-
10213 14013 22628 25658 54140
61924 69073 70321 80740 81771
4th Prize Rs.200/-
0295 0891 1403 2307 2574 5008 7770
8200 8211 9390
5th Prize Rs.100/-
1265 4479 6966 7372 7686 8044 8159
9365 9663 9705
6th Prize Rs.50/-
0220 1585 2673 4009 5941 7976 9473
0221 1595 2884 4041 6183 8092 9489
0293 1645 2946 4148 6380 8180 9490
0376 1672 3105 4296 6624 8419 9514
0385 1837 3270 4389 6793 8445 9522
0558 1934 3287 4579 6905 8476 9537
0597 1955 3290 4812 6976 8545 9652
0708 2018 3304 4943 7049 8819 9734
0714 2108 3340 5081 7106 8836 9750
0754 2215 3391 5152 7414 9022 9817
0921 2286 3451 5539 7423 9119
1115 2302 3517 5583 7451 9157
1159 2339 3647 5625 7476 9274
1168 2374 3709 5637 7850 9376
1328 2443 3778 5774 7895 9463

DAY - KUIL SERIES Dr No:238
1st Prize Rs.100000/- 488499
2nd Prize Rs.7000/- 67849
3rd Prize Rs.3500/-
16985 20679 31941 33555 41877
43554 59507 61072 65580 76778
4th Prize Rs.200/-
1034 1091 1475 4339 4752 6350 6759
7706 8911 9074
5th Prize Rs.100/-
0456 1671 3443 3714 5957 6993 8152
8268 9318 9659
6th Prize Rs.50/-
0076 2557 4327 5722 6478 7646 8889
0110 2578 4390 5735 6524 7685 9066
0272 2642 4503 5874 6609 7761 9178
0532 2808 4546 5891 6663 7793 9280
0869 2827 4560 5894 6769 7873 9295
1065 2991 4704 5946 6795 7905 9502
1102 3020 4826 6022 6819 8040 9526
1243 3655 5031 6114 6822 8059 9640
1262 3657 5238 6122 6824 8062 9765
1682 3797 5296 6154 6837 8135 9901
1741 3804 5357 6179 6870 8142
2029 3840 5430 6188 6923 8421
2108 4017 5524 6197 7202 8522
2361 4207 5545 6254 7248 8627
2436 4280 5583 6373 7457 8729

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:11/05/24

DAY - ROSA SERIES Dr No:238
1st Prize Rs.100000/- 169593
2nd Prize Rs.7000/- 62452
3rd Prize Rs.3500/-
07129 16310 27975 38436 49412
55776 73008 83044 95492 96971
4th Prize Rs.200/-
0938 1923 1969 2693 2748 5091 5125
5874 6726 7286
5th Prize Rs.100/-
0071 1482 2494 4917 4930 5334 5442
6288 7904 9003
6th Prize Rs.50/-
0013 1842 3075 5030 6306 7866 9013
0112 2380 3131 5239 6493 7977 9025
0181 2574 3282 5243 6556 8063 9218
0226 2644 3359 5389 6610 8173 9311
0504 2690 3365 5401 6846 8236 9479
0800 2697 3455 5580 6967 8269 9481
1009 2708 3501 5913 7031 8341 9569
1016 2724 3903 5918 7163 8468 9656
1044 2753 4035 5960 7384 8552 9731
1362 2766 4048 5973 7493 8628 9778
1437 2848 4157 6019 7534 8740
1481 2898 4603 6144 7569 8785
1606 2943 4687 6206 7631 8813
1633 2951 4929 6238 7636 8819
1657 3054 4961 6262 7726 9006

DAY - DEAR SERIES Dr No:238
1st Prize Rs.100000/- 972518
2nd Prize Rs.7000/- 93094
3rd Prize Rs.3500/-
48402 49640 52284 55971 63247
64670 72116 83232 85667 90186
4th Prize Rs.200/-
0463 1358 2367 4034 4631 6225 7621
7841 8479 8572
5th Prize Rs.100/-
0532 0836 1654 2103 2401 3677 5260
6721 6919 8279
6th Prize Rs.50/-
0016 1526 3041 4734 6201 7187 9258
0029 1653 3155 4740 6236 7508 9333
0290 1656 3249 4747 6327 7633 9366
0311 1702 3519 4775 6355 8059 9370
0439 1723 3652 4814 6487 8114 9440
0661 1796 3806 4912 6529 8165 9441
0833 1805 3862 5060 6547 8344 9529
0834 2080 3867 5061 6715 8412 9801
0860 2287 3879 5145 6824 8481 9917
1127 2467 4005 5228 6933 8793 9926
1256 2583 4008 5281 6971 8865
1298 2597 4020 5904 7074 8914
1365 2804 4151 5972 7079 9000
1404 2815 4302 5974 7080 9012
1475 2889 4628 6141 7130 9180

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:11/05/24

DAY - THANGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 541627
2nd Prize Rs.7000/- 27971
3rd Prize Rs.3500/-
05513 33714 36641 38358 44842
45987 55357 59240 95816 99334
4th Prize Rs.200/-
1196 1230 1298 2852 3162 3481 4668
7309 7614 8803
5th Prize Rs.100/-
2985 5655 6148 7771 8387 8909 9232
9448 9733 9916
6th Prize Rs.50/-
0388 1985 3113 4028 5339 7223 9119
0564 1989 3321 4116 5364 7226 9161
0575 2130 3337 4435 5485 7316 9253
0601 2248 3380 4446 5623 7735 9338
0744 2267 3390 4495 5873 7972 9570
0775 2411 3400 4592 5947 8129 9586
1034 2432 3429 4646 6038 8189 9616
1217 2482 3464 4651 6058 8210 9691
1329 2657 3474 4671 6301 8214 9749
1356 2691 3609 4745 6529 8241 9775
1392 2725 3865 4867 6576 8381
1590 2736 3907 4877 6659 8820
1608 2858 3976 4890 6680 8938
1615 3012 4016 4956 6893 9002
1798 3087 4025 5126 6957 9073

DAY - VAIRAM SERIES Dr No:97
1st Prize Rs.50000/- 768296
2nd Prize Rs.7000/- 27037
3rd Prize Rs.3500/-
10049 22311 23160 23764 36716
36808 38790 39804 41545 60234
4th Prize Rs.200/-
0752 3532 4945 5300 5357 6193 7155
8223 9255 9691
5th Prize Rs.100/-
0692 1047 1145 2302 4516 4672 6564
7680 8594 9795
6th Prize Rs.50/-
0156 2133 3211 4513 6241 7243 9025
0360 2157 3260 4604 6297 7284 9173
0447 2194 3332 4678 6306 7796 9238
0842 2255 3336 4733 6339 7806 9282
0862 2326 3434 4890 6644 8049 9305
0874 2332 3454 5063 6672 8095 9519
0981 2412 3481 5544 6732 8099 9635
0987 2484 3518 5579 6768 8144 9859
1160 2496 3535 5665 6788 8492 9922
1174 2600 3697 5708 6813 8506 9934
1470 2873 3872 5727 6829 8519
1486 2889 4035 5739 6853 8532
1490 2935 4307 5797 6891 8562
1726 2945 4344 5883 7168 8668
1979 3037 4427 5943 7198 8687

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:11/05/24

DAY - NALLANERAM SERIES Dr No:238
1st Prize Rs.50000/- 131741
2nd Prize Rs.7000/- 12114
3rd Prize Rs.3500/-
32361 37320 37703 42915 62042
65319 78226 89510 95285 97928
4th Prize Rs.200/-
0119 3203 3587 3836 4908 7207 8735
8770 9045 9141
5th Prize Rs.100/-
0267 1691 3500 5266 5296 5385 6996
7381 8174 8531
6th Prize Rs.50/-
0046 1806 3163 4643 6357 7467 8955
0200 1828 3228 4685 6367 7475 9048
0208 2047 3252 4689 6388 7784 9102
0225 2143 3363 4749 6426 7964 9317
0659 2324 3395 4899 6533 8005 9381
0758 2538 3420 4914 6590 8069 9504
0911 2567 3909 5246 6615 8121 9512
1044 2586 3913 5404 6806 8167 9749
1073 2591 3933 5498 6925 8230 9828
1086 2624 3983 5539 6929 8346 9871
1106 2741 4130 5714 6967 8417
1188 2888 4150 5968 6990 8478
1323 2948 4417 6106 7156 8526
1474 3012 4512 6222 7263 8827
1780 3087 4530 6347 7418 8950

DAY - MANI SERIES Dr No:97
1st Prize Rs.50000/- 843994
2nd Prize Rs.7000/- 87086
3rd Prize Rs.3500/-
00403 11367 16327 20322 30961
55522 56867 60380 61784 97303
4th Prize Rs.200/-
0909 3009 4156 5072 5117 5217 7282
7347 8757 9338
5th Prize Rs.100/-
0394 0519 0865 1090 2680 2983 4942
7179 7295 8605
6th Prize Rs.50/-
0051 1380 2996 4336 5651 7365 8959
0175 1430 3049 4431 5694 7386 9017
0205 1534 3068 4571 5997 7610 9058
0245 1557 3130 4626 6152 7706 9088
0442 1680 3135 4843 6196 7724 9189
0535 2026 3138 5059 6290 7830 9197
0550 2136 3208 5076 6361 7904 9319
0553 2174 3216 5237 6378 8025 9559
0608 2237 3306 5240 6549 8094 9805
0822 2350 3322 5281 6807 8114 9907
0830 2420 3441 5399 6953 8179
0943 2699 3809 5449 7169 8379
0991 2810 4065 5461 7265 8454
1017 2859 4110 5485 7294 8609
1168 2919 4164 5554 7338 8946

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:11/05/24

DAY - KUMARAN SERIES Dr No:238
1st Prize Rs.50000/- 223435
2nd Prize Rs.7000/- 49835
3rd Prize Rs.3500/-
02373 07058 11710 13500 21742
28393 32065 47557 64368 95430
4th Prize Rs.200/-
1252 1804 2495 2745 3088 5529 5797
6375 7860 9238
5th Prize Rs.100/-
0128 2490 4842 5134 7345 7748 8178
8195 8841 9315
6th Prize Rs.50/-
0205 1775 2942 4210 5676 7785 9130
0375 1821 3052 4223 6187 7818 9175
0391 1840 3268 4247 6390 8052 9369
0470 1951 3290 4331 6490 8135 9414
0519 2055 3383 4357 6711 8223 9429
0583 2162 3411 4388 6816 8318 9501
0589 2193 3512 4404 6846 8332 9652
0644 2255 3670 4737 6974 8473 9725
0902 2438 3791 4862 7104 8478 9751
1098 2497 3892 5146 7215 8618 9805
1260 2762 3958 5299 7316 8660
1294 2778 4011 5320 7434 8862
1485 2782 4085 5404 7524 8880
1609 2800 4115 5452 7570 8885
1677 2843 4165 5520 7642 9007

DAY - VISHNU SERIES Dr No:238
1st Prize Rs.50000/- 658826
2nd Prize Rs.7000/- 89338
3rd Prize Rs.3500/-
25589 26428 50402 56505 71965
72654 84760 85483 86974 89604
4th Prize Rs.200/-
0232 1187 1291 1514 3717 3996 4095
6927 7432 8670
5th Prize Rs.100/-
0870 1306 3503 5114 5581 6198 7299
7333 7888 9912
6th Prize Rs.50/-
0105 1822 2747 4494 6139 8315 9362
0157 1876 2845 4803 6164 8341 9370
0249 1948 2983 4931 6205 8437 9465
0274 1952 3091 4949 6539 8631 9481
0410 1996 3137 4969 6657 8678 9485
0442 2113 3207 5004 6882 8727 9504
0691 2161 3334 5084 6949 8819 9649
0738 2331 3365 5403 7205 8843 9658
0770 2363 3702 5429 7598 8965 9705
0952 2378 3748 5459 7616 9029 9876
1406 2416 3769 5642 7736 9071
1553 2434 3771 5803 8042 9143
1561 2599 4371 5828 8161 9163
1629 2741 4383 5931 8243 9176
1761 2746 4489 6097 8250 9301

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:11/05/24

SWARNALAXMI SERIES Dr No:238
1st Prize Rs.50000/- 436571
2nd Prize Rs.7000/- 23467
3rd Prize Rs.3500/-
16371 27687 32989 43468 53219
56755 62346 74559 84612 96703
4th Prize Rs.200/-
0608 1632 2952 2961 4726 5789 6490
6804 8028 8581
5th Prize Rs.100/-
2182 2187 3916 4404 5847 7004 7841
8280 8659 9290
6th Prize Rs.50/-
0045 1451 3140 4432 5554 7195 8389
0098 1498 3182 4538 5658 7272 8548
0108 1514 3233 4568 5731 7288 8930
0287 1635 3241 4580 5909 7408 9115
0298 1647 3481 4601 5943 7452 9251
0389 1716 3727 4784 6032 7506 9410
0414 1794 3756 4858 6040 7553 9432
0415 2053 3856 5065 6114 7629 9471
0692 2100 3884 5086 6115 7632 9527
0920 2257 3903 5146 6130 7909 9994
1018 2512 3929 5215 6148 7981
1065 2533 3948 5222 6213 7992
1111 2575 4146 5326 6308 8059
1160 2906 4221 5332 6317 8204
1227 2915 4393 5510 6335 8354

DAY - LION SERIES Dr No:97
1st Prize Rs.50000/- 681468
2nd Prize Rs.7000/- 98236
3rd Prize Rs.3500/-
13994 25812 35831 49762 51254
58873 67945 72378 87439 93605
4th Prize Rs.200/-
0637 1103 1981 3650 3941 4332 5821
7375 8350 8770
5th Prize Rs.100/-
1366 3083 3201 4378 5207 6269 7186
7602 8079 8774
6th Prize Rs.50/-
0046 1170 2872 4412 6447 7519 9132
0235 1238 2876 4589 6503 7549 9244
0255 1270 3191 4730 6514 7552 9436
0391 1382 3204 4748 6592 7566 9544
0456 1481 3281 4824 6782 7572 9550
0694 1524 3422 4956 6798 7679 9574
0822 1598 3453 4990 6914 7870 9623
0824 1755 3508 5027 7020 8064 9650
0871 1840 3728 5051 7034 8095 9768
0989 2294 3772 5080 7115 8198 9822
1024 2374 3789 5222 7117 8268
1102 2451 3844 5366 7305 8269
1135 2505 3870 5673 7416 8354
1139 2718 4215 6008 7452 8406
1162 2819 4246 6214 7501 8475



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


కర్నూలు    f : fb.com/vaartha

Published from Kurnool, Kadapa, Tadepalligudem, Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102 పేజీలు: 8+8 వెల: 8.00


## దేశంలో కరోనా తాజా కేసులు- 118

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 118 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,38,066కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ >>2




# పోలింగ్‌కు సిద్ధం

**విజయవాడ,మే11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసింది.రాష్ట్రంలో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు,25 పార్లమెంటరీ స్థానాలకు ఈ నెల 13న పోలింగ్ జరుగుతుంది.ఈ ఎన్నికల్లో కీలకంగా అధికార వైకాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీల పొత్తుతో ఎన్‌డిఏకూటమి, కాంగ్రెస్,సీపీఐ,సీపీఎంలతో కూడిన ఇండియా కూటమి పోటీపడుతున్నాయి. దాదాపు రెండు నెలలుగా ఈ రాజకీయ పక్షాలతో పాటు,పలు రాజకీయ పార్టీలు గెలుపు కోసం విస్తృతంగా పోటీ చేస్తున్నాయి.సీఎం జగన్ ఈ ఎన్నికల్లో సిద్ధం పేరిట ప్రాంతీయ సభల్లోను, మేమంతా సిద్ధం పేరిట బస్సు యాత్ర,ఇప్పుడు ఎన్నికల జిల్లాలు,నియోజకవర్గాల వారికి ఎన్నికల ప్రచారాన్ని సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఆయన సభలకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజాగళం పేరిట ఎన్‌డిఏ పక్షాల తరపున మాజీ సీఎం చంద్రబాబు,పవన్ కల్యాణ్ మాజీ మంత్రి లోకేష్ కొన్ని సభల్లో కలిసి,కొన్ని ప్రాంతాల్లో వేర్వేరుగా ప్రచారాన్ని సాగించారు.కాంగ్రెస్ తరపున పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, మాణిక్యం ఠాగూర్,గిడుగు రుద్రరాజు,సుంకర పద్మశ్రీ ,సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి.పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు,సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ,రాష్ట్ర సమితి అధ్యక్షుడు మాజీ ఎంఎల్‌ఏ కె.రామకృష్ణ,ఏఐసిసి పూర్వాధ్యక్షులు రాహుల్‌గాంధీ ప్రచారం చేసారు.తదితరులు ప్రచారాన్ని సాగించారు.కూటమికి అనుకూలరీతిలో ప్రచారం చేసేందుకు ప్రధాని నరేంద్రమోడీ రాష్ట్రంలో మూడు సార్లు పర్యటించి,బహిరంగ సభల్లో పాల్గొన్నారు.అమిత్‌షా.జెపి నడ్డా వంటి బిజెపి అతిరథ,మహారథ నాయకులు రాష్ట్రంలో పర్యటించారు.పవన్ కల్యాణ్‌కు మద్దతుగా పిఠాపురంలో గ్లోబల్ స్టార్ రాంచరణ్,ఇతర నటులు,నంద్యాల్లో వైకాంగ్రెస్ అభ్యర్థి శిల్పారెడ్డికి మద్దతుగా జాతీయ ఉత్తమనటుడు అల్లు అర్జున్ తదితరులు పర్యటించారు.జైభారత్ నేషనల్ పార్టీ తరపున సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ,జైభీమ్ భారత్ పార్టీ తరపున హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ ప్రచారం సాగించారు.ఈ ఎన్నికల్లో పిఠాపురం నుంచి జెఎస్పీ నేత పవన్ కల్యాణ్,మంగళగిరి నుంచి టీడీపీ నేత నారా లోకేష్,పులివెందుల నుంచి సీఎం జగన్, కుప్పం నుంచి మాజీ సీఎం చంద్రబాబు,నగిరి నుంచి మంత్రి ఆర్కే రోజాలు. కడప పార్లమెంటు నుంచి పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల,నెల్లూరు నుంచి వైకాంగ్రెస్ కీలక నేత విజయసాయిరెడ్డి పోటీ చేస్తుండటంతో ఈ నియోజకవర్గాలపై ప్రజల్లో ఆసక్తిపడింది. ఇప్పటి వరకు మేమంతా బస్సు యాత్ర >>2

# ఇది కురుక్షేత్ర సమరమే




శనివారం చిత్తూరు ప్రచారసభలో మాట్లాడుతున్న తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు, హాజరైన అశేష జనవాహిని

## కౌరవవధకు అంతా సిద్ధం

### సీమకు ఎవరేం చేశారో చర్చకు సిద్ధమా?

### దోచుకొన్న అవినీతి సొమ్మును వారితోనే కక్కిస్తా

### చిత్తూరు ప్రచారసభలో చంద్రబాబు

**చిత్తూరు, మే 11 ప్రభాతవార్త:** కురుక్షేత్ర యుద్ధంలో కౌరవ యుద్ధంకు సర్వం సిద్ధమైందని, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు యుద్ధంలో వీరోచితంగా పోరాడి అరాచక పాలన సాగిస్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఓడించాలని జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. చిత్తూరు మురకంబట్టు సర్కిల్‌లో శనివారం సాయంత్రం ప్రతిపక్ష నేత నారాచంద్రబాబునాయుడు చిత్తూరు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థులు గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ మురళీమోహన్‌లకు మద్దతుగా బహిరంగ సభ నిర్వహించారు. ఈసభలో ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం గాలి వీస్తుందని, ఇది తుఫానుగా మారుతుందని, దీనికి వైకాపా అడ్డువస్తే దానికి బంగాళఖాతంలోకి కలిపివేయడానికి ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. చిత్తూరు జిల్లా తనకు జన్మ ఇచ్చిన జిల్లా అని, రాష్ట్రం మొత్తం తిరిగి ఎన్నికల చివరి సమావేశం ఇక్కడ నిర్వహించి రాష్ట్ర ప్రజలకు చెప్పాలనుకొన్నది చిత్తూరు నుండి చెప్పాలని ఇక్కడికి వచ్చానన్నారు. రాయలసీమ జిల్లాల్లో మొత్తం 52 స్థానాలు వుంటే గత ఎన్నికల్లో వైకాపాకు 49 స్థానాలను ప్రజలు కట్టబెట్టారని ఈ ఐదేళ్ళలో రాయలసీమ జిల్లాకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏం చేశారని చెప్పాలని డిమాండ్‌చేశారు. రాయలసీమకు ఏవరేం చేశారనే విషయంపై తాను చర్చిండానికి సిద్ధంగా వున్నారని, సిఎం జగన్మోహన్‌రెడ్డి చర్చకు సిద్ధమా! అని చంద్రబాబు సవాల్ >>2

# 75 యేళ్లు నిండుతున్న మోడీ పిఎం పోస్టు వదిలేస్తారా?

### ఎన్నికల ర్యాలీల్లో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, మే 11:** బెయిల్‌పై విడుదలయిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ భారతీయ జనతాపార్టీ, ప్రధానిమోడీపై విమర్శలతో ధ్వజమెత్తారు. వచ్చే ఏడాదికిమోడీకి 75 ఏళ్లు నిండుతాయని అప్పుడు పదవీవిరమణ చేస్తారా?ప్రధానిగా ఎవరు ఉంటారని ప్రశ్నించారు. శనివారం ఆయనమాట్లాడుతూ ఇండియా బ్లాక్‌ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరని బిజెపి అడుగుతోందని, మరి వారిప్రధానమంత్రి అభ్యర్థి ఎవరని బిజెపిని నేను అడుగుతున్నానని ఆయన ప్రశ్నించారు. 2025 సెప్టెంబరు 17న మోడీకి 75 ఏళ్లు నిండుతాయని కేజ్రీవాల్‌అన్నారు. 75 ఏళ్ల తర్వాత బిజెపిలోని నేతలు రిటైర్‌కావాలన్న నిబంధన మోడీ పెట్టారని ఎల్‌కే అధ్వాని, ఎంఎంజోషి, సుమిత్రా మహాజన్,యశ్వంత్‌సిన్హాలు రిటైర్ అయ్యారని, అలాగే వచ్చే ఏడాది సెప్టెంబరు 17న మోడీ రిటైర్ కాబోతున్నారా అని ప్రశ్నించారు. మరోవైపు కేంద్రంలో బిజెపి తిరిగి అధికారంలోకివస్తే మొదట యుపి సీఎంయోగి ఆదిత్యనాథ్‌ను తొలగిస్తారని ఆ తర్వాత అమిత్‌షాను దేశానికి ప్రధానమంత్రిని చేస్తారని కేజ్రీవాల్ పేర్కొన్నారు.అమిత్‌షా కోసంప్రధానిమోడీ ఓ ట్లు అడుగుతున్నారు. మోడీ హామీలను అమిత్‌షా నెరవేరుస్తారా మోడీకి గ్యారంటీ ఎవరు అందిస్తారని మీ హామీలను అమిత్‌షా నెరవేరుస్తారా అని ప్రశ్నలు గుప్పించారు. బిజెపి ఓటర్లుమోడీకి వేయబోరని, అమిత్‌షాకు ఓటువేయబోతున్నారన్నది వారుఅర్థంచేసుకోవాలని కేజ్రీవాల్ అన్నారు. అధికారం తమ గుప్పిట్లో ఉంచుకోవాలని మోడీ, అమిత్‌షాలు కుట్రలుచేస్తున్నారని, అందుకే అసెంబ్లీ ఎన్నికలకు >>2

# మూగబోయిన మైకులు

**ఒంగోలు, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 13న జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6గంటలకు ముగిసింది. దాదాపు రెండు నెలల పాటు హోరాహోరీగా సాగిన ప్రచారం 60 రోజుల అనంతరం శనివారం పోలింగ్‌కు 48 గంటల ముందు ముగిసింది. దేశ వ్యాప్తంగా ఎన్నికల నోటిఫికేషన్ మార్చి 16న విడుదల కావడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఏపీలో 25 లోకసభ, 175 అసెంబ్లీ స్థానాలకు నాల్గో విడతలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందు కోసం ఎన్నికల సంఘం అధికారులు ఏప్రిల్ 18న నోటిఫికేషన్ జారీ చేసింది. అప్పటి నుంచి ఏప్రిల్ 25 నుండి నామినేషన్లు, 26 స్క్రూట్నీ, 29 విత్‌డ్రా కార్యక్రమం జరిగింది. దాదాపు 14 రోజుల పాటు జరిగిన ప్రచారంలో అధికార వైసీపీతో ప్రతిపక్ష టీడీపీతో కూటమిగా ఏర్పడ్డ బీజేపీ, జనసేన, మరో వైపు కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. ప్రచార ఘట్టం ముగియడంతో అధికారులు పోలింగ్‌కు ఏర్పాట్లు సైతం పూర్తి చేశారు. ఆదివారం పోలింగ్ ఫెసిలిటేషన్ కేంద్రాల నుండి పోలింగ్ సామాగ్రిని తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో 4 లక్షల 44 వేల 216 పోస్టల్ బ్యాలెట్లు పోల్ అయ్యాయని తెలిపారు. మొత్తం 25 పార్లమెంటు నియోజకవర్గాలకు 4 లక్షల 44వేల 216 ఓట్లు 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 4 లక్షల 44 వేల 218 పోస్టల్ బ్యాలెట్లు పోల్ అయినట్లు వివరించారు. ఈనెల 4 నుంచి 9 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగిందని వివరించారు. రీపోలింగ్‌కు తావు లేకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో న్యాయంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగాఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ ముగిసే వరకు అన్ని ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. చివరి రోజు ప్రచారాలతో అభ్యర్థులు హోరెత్తించారు. ఒంగోలులో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 12 నియోజకవర్గాల్లో తెలుగుదేశం ఎంపీ అభ్యర్థులు, ఎమ్మెల్యే అభ్యర్థులు, వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు హోరాహోరీ ప్రచారం నిర్వహించారు. ఒంగోలు వైసీపీ ఎమ్మె ల్యే అభ్యర్థి బాలినేని >>2



శనివారం తిరుపతిలో జరిగిన సభలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా

# దేశంలో సుస్థిరపాలన మోడీతోనే సాధ్యం

### రాష్ట్రంలో నడుస్తున్న భూ మాఫియాకు స్వస్తి పలకాలి

### తిరుపతిలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా

**తిరుపతి,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్ళుగా మాఫియా పాలన సాగిందని, బటన్‌నొక్కుడు పేరుతో వైఎస్ జగన్ జనాన్ని వంచించాడని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఘాటు విమర్శలు చేశారు. ఇసుక,మద్యం, భూమాఫియాలు నడుస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు ఉత్సాహం చూస్తుంటే కూటమి విజయం ఖాయమని తెలుస్తోందన్నారు. తిరుపతి ఒక ఆధ్యాత్మిక నగరమని, ప్రధాని మోదీ తిరుపతిని ఐటి నగరంగా అభివృద్ధి చేస్తారని ఆయన స్పష్టం చేశారు. దేశాభివృద్ధికి మోదీ ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. వైసిపి అరాచకాలకు చరమగీతం పాడి రాష్ట్రంలో వైఎస్ జగన్‌ను,తిరుపతిలో భూమన కరుణాకర్‌రెడ్డి కుటుంబాన్ని ఓడించాలని నడ్డా పిలుపునిచ్చారు. దేశంలో సుస్థిర ,సురక్ష పాలన ప్రధాని నరేంద్రమోదీతోనే సాధ్యమని అన్నారు. పదిసంవత్సరాలు ప్రధానిగా మోదీ దేశంలో సుస్థిరపాలన అందించారన్నారు. తిరిగి ప్రధానిగామోదీని ఎన్నుకోవాలన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి చివరిరోజు శనివారం ఉదయం తిరుపతికి విచ్చేసిన బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు తిరుపతిలో >>2

# ఓటుకు పోటెత్తిన జనం

### తెలంగాణ నుంచి తరలి వచ్చిన ఏపి వాసులు

### జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

**విజయవాడ.మే11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈనెల 13న శాసనసభ, లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ఓటు హక్కు వినియోగించుకు నేందుకు తెలంగాణా ప్రాంతం నుంచి సెటిలర్స్ ఓట్లు వేసేందుకు ఏపీలోని తమ నగరాలు,పట్టణాలు, గ్రామాలకు బయలు దేరారు.దీంతో హైదారాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వాహనాల రద్దీ ఏర్పడింది.పాస్ట్‌ట్యాగ్ సదుపాయం ఉన్నా టోల్‌ప్లాజాల దగ్గర వాహనాలు ముందుకు సాగడానికి సమయం పడుతుంది. హైదరాబాద్‌తో సహా ఆ నగర పరిధిలోని శివారు ప్రాంతాల్లో నివసించే ఏపీ వాసులంతా తమ సొంత గ్రామాలకు ప్రజా స్వామ్యంలో ఓటు కీలకమైంది. ప్రతి ఓటు విలువైనది. ఒక్క ఓటుతో తలరాతలు సైతం మారుతుంటాయి. అలాంటి వజ్రాయుధం లాంటి ఓటు వేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని భావిస్తున్నారు. హైదరాబాద్‌లో స్థిరపడిన ఏపీ ఓటర్లు. జంట నగరాల నుంచి ఒకేసారి ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఓట్ల పండుగకు వెళ్తుండటంతో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. కొందరు సొంత వాహనాల్లో వెళ్తుండగా. కొందరు స్వగ్రామాలకు వెళ్లేందుకు ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, రైళ్లను ఎంచుకుంటున్నారు. దీంతో ఒక్కసారిగా నగరమంతా దాదాపుగా ఖాళీ అవుతోంది. పది రోజుల నుంచే బస్సుల్లో సీట్లన్నీ ఫుల్ అయ్యాయి. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఒంగోలు, గుంటూరు తదితర జిల్లాలకు వెళ్లే వారితో ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, కూకట్‌పల్లి, సాగర్ రింగ్‌రోడ్డు బస్టాప్‌లలో ప్రయాణికుల రద్దీ నెలకొంది. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ సుమారు 2వే ప్రత్యేక బస్సులు కేటాయించింది. ఎంజీబీఎస్ నుంచి 500, జేబీఎస్ నుంచి 200, ఉప్పల్ నుంచి 300, ఎల్బీనగర్ నుంచి 300 ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయి. శుక్ర, శని, ఆదివారాల్లో నడిచే 450 బస్సుల్లో ఇప్పటికే రిజర్వేషన్లు పూర్తయ్యాయి. మరిన్ని బస్సులు ఇప్పటికే రిజర్వేషన్లు పేర్తయ్యాయి. మరిన్ని బస్సులు పెంచే అవకాశం ఉంది.



జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

# బేస్ క్యాంపులపై దాడికి పన్నాగం అందుకే తిప్పికొట్టాం: పోలీసులు

**చర్ల, ప్రభాతవార్త :** దండకారణ్యంలోని పల్వనాడ్ ముట్వండీ బేస్ క్యాంపులపై మావోయిస్టులు పెద్ద ఎత్తున దాడికి కుట్ర పన్నారని పిడియా అటవీ ప్రాంతంలో వంద నుంచి 150 వరకు మావోయిస్టులు సమావేశం అయ్యి పథకం వేస్తున్నారనే ముందస్తు సమాచారం మేరకు ఆ ప్రాంతాన్ని బీజాపూర్ సుకుమా దంతెవాడ చెందిన సీఆర్‌పీఎఫ్ పీఎస్టీఎఫ్ కోంబ్రా 201,202కరిపు 23085 ఉమ్మడి మావోయిస్టు వ్యతిరేక బృందం సెర్చ్ ఆపరేషన్ చేపట్టిందని శనివారం బీజాపూర్ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీసు ఉన్నతాధికారులు ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. వెస్ట్ బస్తర్ డివిజన్ ఎస్‌జడ్‌సీ మెంబర్ లెంగు పాపారావు, దర్భా ఎస్‌జడ్సీ మెంబర్ చైతు పీఎల్‌జీఏ రెండవ బెటాలియన్ కమిటీ 12,13వ బెటాలియన్ కమిటీ గంగులూరు ఏరియా కమిటీ కార్యదర్శి సారథ్యంలో ఈ సమావేశం జరిగినట్లు వెల్లడించారు. మావోయిస్టుల డెన్‌పై శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరంతరం ఎదురుకాల్పులు జరిగాయి అన్నారు. ఈ ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతిచెందగా పలువురు గాయపడ్డారని మరికొంతమంది మావోయిస్టులు చనిపోయారని అన్నారు. గాయపడిన మావోయిస్టులను మృతిచెందిన వారిని ఎత్తైన గుట్టపై తీసుకుని వెళ్ళి పరారైనట్లు తెలిపారు. సెర్చ్ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టులు ఒక సామాన్య వ్యక్తికి గాయాలయ్యాయని వీరిని అదుపులోకి తీసుకుని వైద్య సదుపాయాలు అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం వారి పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు.



# రోడ్డు ప్రమాదంలో బయటపడిన రూ.7 కోట్లు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 11, ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అనంతపల్లి వద్ద టాటా ఏస్ వాహనంలో తరలిస్తున్న 7 కోట్ల రూపాయలను పోలీసులు పట్టుకున్నారు. విజయవాడ వైపు నుంచి విశాఖ వెళు_తున్న టాటా ఏస్ వాహనాన్ని >>2

# యధేచ్ఛగా నోట్ల పంపిణీ

## అభ్యర్థులకు గెలుపుపై ధీమా

**జగ్గయ్యపేట, మే 11, ప్రభాతవార్త :** ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీల వ్యవహారశైలి, విజయం సాధించేందుకు అనుసరించే విధానాల్లో కీలకపాత్ర పోషిస్తుంది కరెన్సీ నోట్లే. ప్యాకేజ్‌స్టార్స్‌ను తమ పార్టీవైపు తిప్పుకుంటూ, వారికి పార్టీ కండువాలు కప్పుతూ ఓట్లను తమ ఖాతాల్లో వేసుకుంటున్నట్లు ధీమా వ్యక్తంచేస్తున్న పరిస్థితులు గత పది రోజులుగా కొనసాగాయి. ఈనెల 13వ తేదీన పోలింగ్ జరుగనుండగా ఎన్‌టిఆర్ జిల్లాలో రెండు రోజుల ముందుగానే వార్డుల్లో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు ఓటర్ల స్లిప్స్‌ను జాబితాలను సరిచూసుకుంటూ ఓటుకు రూ.2 వేలు, రూ.3 వేలు వంతున పంపిణీ చేయటం ప్రారంభించారు. ఓటర్లు ఎవరైనా హైదరాబాద్, బెంగ్లూర్ అలాగే ఇతర పట్టణాల్లో ఉంటే వారు వచ్చి ఓట్లు వేసేందుకు ఫోన్లు చేసిమరీ అవసరమైన పెట్రోల్ ఖర్చులు, ప్రయాణ ఖర్చులకు కూడా కొందరు అభ్యర్థులు ఈదఫా ప్రత్యేక ప్యాకేజీని అందివ్వటం మొదలుపెట్టారు. 2019 ఎన్నికల్లో ఓటుకు పట్టణాల్లో రూ.2 వేలు. పల్లెల్లో రూ.1 వెయ్యివంతున పంపిణీచేసిన కొన్ని పార్టీలు నేడు ప్రధమ విడతగా అదే పద్ధతిని అనుసరించాయి. ప్రస్తుతం కూటమి అభ్యర్థికి సంబంధించి తొలివిడతగా ఓటుకు రూ.2 వేలు వంతున పంపిణీచేశారు. అధికార పార్టీ వారు మరొక అడుగు ముందుకు వేసి ఓటుకు రూ.3 వేలు వంతున పలు వార్డుల్లో కరెన్సీ పంపిణీచేశారు. పోలింగ్ రోజు కుటుంబానికి రూ.2 వేల నుండి రూ.10 వేల వరకు పంపిణీ చేశారు.

# ఓటేద్దాం.. రండి!

**- కర్నూలు కలెక్టర్ వినూత్న ప్రయత్నం..**

**- ఓటర్లకు ఆహ్వాన పత్రిక..**

**కోసిగి, మే 11, ప్రభాతవార్త**

పోలింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల సంఘం ఎంతో ప్రయత్నాలు చేస్తోంది.. ఎవరో ఒకరికి నచ్చిన వారికి ఓటేయ్..తప్పకుండా ఓటను వినియోగించుకోవాలని, అంతేతప్ప ఓటింగ్‌కు మాత్రం గైర్హాజరు కావొద్దంటూ పలు విధాలుగా ప్రజలకు ఎన్నికల సంఘం విజ్ఞప్తి చేస్తోంది.. ఇందు కోసం ఓటర్లను చైతన్య పరిచే అంశాలను అమలు చేస్తోంది..అయితే కొందరు అధికారులు ముందుకు వచ్చి ఓటర్లను చైతన్య పరిచేలా మరింత ఉత్సాహంగా వ్యవహరిస్తున్నారు.. ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటు హక్కును ప్రజలంతా వినియోగించుకునేలా వినూత్న ప్రయోగాలు చేస్తున్నారు.. ఇందులో భాగంగానే కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన జిల్లాలోని ఓటర్లకు ఆహ్వాన పత్రికను ప్రత్యేకంగా ముద్రింగా పలు విధాలుగా పంపించారు.. ఇందుకోసంఈ ఆహ్వాన పత్రికలో ప్రత్యేక డిజైన్ రూపొందించారు.. ఈ పత్రికలో ఎన్నికల పండుగైన మే 13వ తేది సోమవారం పోలింగ్‌కు హాజరై తమకు నచ్చిన అసెంబ్లీ, లోకసభ అభ్యర్థులకు ఓటేయాలంటూ కలెక్టర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.. ఆ రోజున ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఓటింగ్‌లో భాగస్తులు కావాలని ఆహ్వాన పత్రికలో కోరారు.. ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ అసెంబ్లీ, లోకసభ అభ్యర్థుల ఎన్నికల మహోత్సవానికి హాజరై మీకు నచ్చిన వారికి ఓటేసేందుకు రావాలని పిలుపు నిచ్చారు.. ఈ పత్రికను ఇంగ్లీసు, తెలుగు రెండు భాషాలలో ముద్రింగి ఇంటింటికి పంపిస్తునన్నారు.. అలాగే వాట్సప్ గ్రూపులలో కూడా ఈ పత్రికను పంపిస్తున్నారు..




## నంద్యాల వైఎస్సార్‌సీపీకి.. మద్దతుగా ఎన్నికల ప్రచారం..!

**నంద్యాల క్రైం, మే 11, ప్రభాతవార్తః**

శనివారం నంద్యాలో సీనినటుడు అల్లు అర్జున్‌కు పట్టణ పురవీధుల్లో అభిమానులు, నాయకులు మహిళలు పెద్ద ఎత్తున యువత అపూర్వ స్వాగతం పలికారు. రోడ్లకిరువైపులా పుష్పా, అల్లు అర్జున్ అంటూ చేతలు ఊపుతూ స్వాగతించారు.వేలాది మంది ప్రేక్షకులు, అభిమానులు, పెద్ద ఎత్తున అల్లు అర్జున్ అంటూ నినాదాలు చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సీనిహీరో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తను నంద్యాల వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించెందుకు నంద్యాలకు వచ్చినట్లు తెలిపారు. ఆయనతో పాటు మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, నాగిని రవిసింగారెడ్డి, ధరణిరెడ్డిలు ఉన్నారు.



# సైకో పాలనకు.. చరమగీతం పాడుదాం..!

- తొలి సంతకం మెగా డిఎస్సీపైనే
- వికలాంగులకు ప్రతినెలా రూ.6 వేలు పెన్షన్
- సీమకు గోదావరి నీళ్లు తెచ్చి సస్యశ్యామలం చేస్తా
- నాణ్యత లేనిన మద్యంతో ప్రజల ప్రాణాలు తీసిన జగన్
- నరరూప రాక్షసులను కాదు... నడిపించే నాయకున్ని ఎన్నుకోండి...
- నంద్యాల ప్రజాగళం సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు



**ఉమ్మడి కూటమిని అధికారంలోకి ప్రజలు తెచ్చి సైకో పాలనను తరమికొట్టాలని అధికారంలోకి వచ్చిన తరువాత తొలి సంతకం మెగా డిఎస్సీపైనే పెడతానని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు హామి ఇచ్చారు. వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచుతానని స్పష్టం చేశారు. నంద్యాలలో శనివారం ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండను సైతం లెక్కచేయకుండా అడబిడ్డలు, కార్యకర్తలు అందరు సభకు వచ్చారు. నంద్యాలకు రాగానే నాకు సెప్టెంబరు 9 గుర్తు వస్తుంది. ఇక్కడ లాస్ట్ మీటింగ్ పెట్టి తెల్లవారితో హైదరాబాద్ వెళ్లాలని ఆ రోజు రాత్రి ఇక్కడే బస చేశాను, రాత్రి అరెస్టు చేసి జైలు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు అగుతే ఎల్లుండి సైకో జగన్‌ను ఇంటికిపంపే రోజు అని సైకోని వదిలించుకోవడానికి మీరందరు సిద్ధమా అని ప్రజలచే పలికించారు.**

**నంద్యాల క్రైం, మే 11, ప్రభాతవార్తః**

నామీద ఎన్ని కేసులు పెట్టి అరెస్టు చేసినా నేను భయపడతానా..? జైలులో నన్ను చంపుతామా బేదించారు. అయినా నేను భయపడలేదు. నన్ను చంపితే వైసీపీ వారు ఏవరి మేడకు వారు ఊరివేసుకోవాల్సి వస్తుందన్నారు. నేను ఎప్పుడు ప్రాణానికి భయపడలేదు. మీ ప్రాణాలు, మీ ఆస్తులు కాపాడడానికి లా అండ్ అర్డర్ సక్రమంగా నడిపించాను. తిరుపతి వద్ద 24 క్లేమోవర్ మైన్స్ నామీద బ్లాస్ట్ చేస్తే ఆరోజు నన్ను ఆ వెంకటేశ్వరస్వామి కాపాడారు. అంత పెద్ద ప్రమాదం నుంచి గెలిచి వచ్చిన నేను ఈసైకోకి భయపడతానా అన్నారు. హైదరాబాద్ అంతా అభివృద్ధి జరగడానికి కారణం ఏవరు? ఇప్పుడు అక్కడ ఐటి ఉద్యోగులు ప్రపంచమంతా వెళ్లి డబ్బులు సంపాదిస్తున్నారు. రాష్ట్రంలో అద్దంలాంటి నేషనల్ రోడ్లు వచ్చాయంటే దానికి కారణం నేనే అన్నారు. మీరు వాడుతున్న సెల్‌ఫోన్లు తీసుకువచ్చాను. సైకో జగన్ తనకు ఫోన్ లేదు, అడ్రస్ లేదని చెబుతున్నారని విమర్శించారు. అమరావతిని ప్లాన్ చేశాను హైదరాబాద్ కంటే గొప్పగా రాజధానిగా చేయాలనుకున్నాను. ఇప్పుడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. రాజధాని ఏది అంటే మూడు ముక్కల తిక్కలోడు మూడు రాజధానులంటూ నాటకాలు అడుతున్నారని జగన్ విశాఖపట్నంలో ప్రమాణస్వీకారం చేస్తారంటూ ఇడుపులపాయలో తన తండ్రి సమాధి పక్కన చేయమనండి

• వివరాలు 5లో

## నిశ్శబ్ద సమయం..!

**: జిల్లాలో 144 సెక్షన్ అమలు**

**: జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి. డా.జి సృజన**



**కర్నూలు, మే 11, ప్రభాతవార్త :**

పోలింగ్ ముగింపుకు 48 గంటలు ముందు నిశ్శబ్ద సమయం పాటించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి సృజన శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి సైలెన్స్ పీరియడ్ ను పాటించాలని కలెక్టర్ తెలిపారు..కావున ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇతర రాజకీయ పార్టీల నాయకులు బహిరంగ సభలు, రోడ్ షోలలో పాల్గొనకూడదని, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం నిలిపివేయాలని కలెక్టర్ స్పష్టం చేసారు.. అలాగే జిల్లాలో ఓటర్లు కాని రాజకీయ పార్టీల నాయకులు జిల్లాలో ఉండకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ విధించడం జరిగిందని, ఈ సెక్షన్ మే 11 వ తేదీ సాయంత్రం 6గంటల నుండి 14వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. కావున ఎక్కడా 5 మంది వ్యక్తులకు మించి ఒకే చోట గుమికూడదరాదని కలెక్టర్ స్పష్టం చేశారు.

## పోలింగ్ సందర్భంగా కోర్టులకు సెలవు

**: ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ ఎన్. శ్రీనివాసరావు**

కర్నూలు, మే 11, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు మే 13 వ తేదీన సాధారణ ఎన్నికల నిర్వహణ సందర్భంగా కర్నూలు జిల్లాలోని అన్ని కోర్టులకు సెలవును ప్రకటించినట్లు కర్నూలు జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ ఎన్. శ్రీనివాసరావు గారు ఒక ప్రకటనలో తెలిపారు.

# అంతా.. గప్..చుప్..!

- ఎన్నికలకు 48 గంటల ముందు నుంచే జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ విధింపు..
- 11 సాయంత్రం నుంచే అమలు..
- మూగబోయిన మైకులు..57 రోజులు హోరెత్తిన ప్రచార పర్వం..
- ప్రచార పర్వానికి తెర..
- ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు..

5లో



**కోసిగి, మే 11, ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికలకు సంబందించి జిల్లా అంతటా గప్..చుప్ అయిందె..ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడింది.. శనివారం సాయంత్రం నుంచే రాజకీయ పార్టీల మైకులన్నీ మూగబోయాయి..సోమవారం ఎన్నికల పోలింగ్ జరగనుండడంతో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా శనివారం సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ ముగిసే వరకు సీఆర్‌పీసీ 1973 చట్టం కింద 144 సెక్షన్ విధించారు..ఎన్నికల సమరం కీలక దశకు చేరుకుంది.. ఎన్నికలను అటు అధికార పార్టీ.. ఇటు ప్రతిపక్ష కూటమిలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి..ఇకేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషాన్ జారీ చేసినప్పటి నుండి ఇప్పటి వరకు పోటీలో ఉన్న అభ్యర్థులు ముమ్మర ప్రచారాన్ని సాగించారు..కొంత మంది లౌడ్ స్పీకర్లు, మరికొంత మంది ఎల్ఈడీ స్క్రీన్‌లతో పాటు వివిధ మార్గాల ద్వారా ప్రచారం సాగించి అందరినీ ఆకట్టుకున్నారు.. అదే విధంగా అభ్యర్థులతో పాటు వారి బంధుగణం కూడా పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు.. ఇప్పటి వరకు హోరాహోరీగా నిర్వహించిన ర్యాలీలు, సభలు, సమావేశాలు, ప్రచార రథాలు ఇక గప్‌చుప్‌గా మారాయి. కాగా చివరి రోజు ఆదివారం అభ్యర్థులు, వారి సంబందికులు ఓటర్ల దగ్గరికి చేరువయ్యేందుకు పోటాపోటీగా ప్రయత్నాలు ముమ్మరం చేసారు.. జిల్లాలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా ఎవరికి తీసిపోకుండా ప్రచారం నిర్వహించారు.. మునుపెన్నడు లేని విధంగా ఈసారి ప్రధాన పార్టీలకు చెందిన అగ్రనేతలు బహిరంగ సభల్లో పాల్గొని ఓటర్లను ఆకట్టుకునేందుకు పోటీపడ్డారు.. బీజేపి తరుపున కేంద్ర హోం శాఖ మంత్రి అమీత్‌షాతో పాటు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అలాగే జేపీ నడ్డాలు ముఖ్యంగా దేశ ప్రధాని నరేంద్రమోడి సైతం ఏపిలో అభ్యర్థుల తరుపున ప్రచారంలో పాల్గొనగా కాంగ్రెస్ నుండి శర్మిలతో పాటు రాహుల్‌గాంధీ కూడా పాల్గొని ప్రచారం చేసారు..

**ఇంటింటికి తిరుగుతూ:** అసెంబ్లీ, లోకసభ ఎన్నికల ప్రచార ఘట్టం ముగియడంతో స్థానిక నేతలు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ఓట్లను ఒడిసి పట్టే ప్రయత్నం మొదలు బెట్టారు.. గతంలో కార్యకర్తలు పోలింగ్ చీటీలు ఇంటింటికి పంచి పార్టీ తరుపున ప్రచారం చేసేవవారు..కాగా ఎన్నికల సంఘం ఈ పద్దతిని నిలిపివేయడంతో నేరుగా కరపత్రాలు, పార్టీ గుర్తులతో కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు..

**ఇక ప్రలోభాల పర్వం:** ప్రచార పర్వానికి తెరపడడంతో ప్రలోభాల పర్వానికి అభ్యర్థులు తెర లేపారు.. మైకులు మూగబోయే పరిస్థితి ఉన్నా పోలింగ్ ముగిసే సమయం వరకు ఇంటింటి ప్రచారం మాత్రం చాపకింద నీరులా సాగుతూనే ఉంటుందన్నది నిర్వివాదాంశం.. సరిగ్గా ప్రలోభాల వల విసిరేందుకు ఇదే సరియైన సమయంగా భావించే రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ చతురతను ప్రదర్శిస్తూ ముందుకేగుతారు..

# పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి ..!

**: డిస్పాచ్ సెంటర్ల వద్ద ఈవిఎం డెమాన్‌స్ట్రేషన్**

**: ఓటర్ టర్న్ అవుట్ యాప్‌లో ఓటింగ్ పర్సంటేజ్ అప్లోడ్**

**: ఓటింగ్ శాతాన్ని పెంచే దిశగా గ్రామాల్లో దండోరా**

**జిల్లా ఎన్నికల అధికారిజ్రిల్లా కలెక్టర్ డా జి.సృజన**



**కర్నూలు, మే 11, ప్రభాతవార్త :**

మే 13 వ తేదిన పోలింగ్ ను సజావుగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. జి.సృజన రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం పోలింగ్ సన్నద్ధత, ఓటర్ టర్న్ అవుట్ యాప్ తదితర అంశాల పై రిటర్నింగ్ అధికారులతో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో, ఎంపీడీవో, నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా జి.సృజన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవిఎం లను ఫస్ట్ లెవెల్ చెక్ అప్ చేయడంతో పాటు ఈవిఎమ్ కమిషనింగ్ చేసి ఏ ఈవిఎమ్ లు పని చేస్తున్నాయని చెక్ చేయడంతో పాటు, పని చేయని ఈవిఎమ్ మెషీన్ లను తీసివేయడం కూడా జరిగిందని అందువల్ల ఈ సారి ఈవిఎమ్ ల రీప్లేస్మెంట్ ఉండకపోవచ్చునన్నారు. అయితే అనుకోని పరిస్థితులలో ఏదైనా ఈవిఎమ్ రీప్లేస్మెంట్ చేయాల్సి వస్తే సంబంధిత పోలింగ్ కేంద్రానికి సెక్టార్ అధికారులు, బెల్ ఇంజనీర్లు వెళ్లి రీప్లేస్మెంట్ చేయుటకు ఎంత సమయం పడుతుందనే దానిమీద మరల ఒకసారి ప్రాక్టీస్ చేయాలని కలెక్టర్ అధికారులనుడిస్పాచ్ సెంటర్ల వద్ద ఈవిఎమ్ మెషీన్ డెమాన్స్ట్రేషన్ కి సంబంధించిన కౌంటర్, వివి ప్యాట్, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్లు ఏ విధంగా కనెక్ట్ చేయాలి అనే వీడియో ల ప్రదర్శనకు స్క్రీన్లు, అదే విధంగా ఎవరికైనా ఏమైనా సందేహాలు వస్తే వాటిని నివృత్తి చేసేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఓటర్ టర్న్ అవుట్ యాప్ లో నిర్దేశించిన సమయం ప్రకారం ఓటింగ్ పర్సంటేజ్ నివేదికలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఐటీ టీమ్ లను కలెక్టర్ ఆదేశించారు..

ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా గ్రామాల్లో ఓటు హక్కు పై అవగాహన కల్పించే విధంగా దండోరా వేయించాలన్నారు. పోలింగ్ జరిగే సమయంలో క్యూ లైన్‌లో ఉండే ప్రజలను ఎవరైనా భయభ్రాంతులకు గురి చేసినట్లయితే సంబంధిత వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి తీసుకొని వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీలకు సూచనలు జారీ చేయడం జరిగిందని, సంబంధిత రిటర్నింగ్ అధికారులు కూడా పోలీస్ అధికారులతో లా అండ్ ఆర్డర్ సమీక్ష నిర్వహించుకొని ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు. ప్రజలు ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలనే భరోసాని ఇచ్చే విధంగా ప్రెస్ మీట్ పెట్టడం కానీ లేదంటే పత్రికా ప్రకటన రూపంలో ప్రజలకు తెలియచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మే 11 వ తేది సాయంత్రం 6 గంటల నుండి సైలెన్స్ పీరియడ్ మొదలవుతుందని, సైలెన్స్ పీరియడ్ మొదలైనప్పటి నుంచి ప్రోటోకాల్ ప్రకారం చేయాల్సిన పనలను చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 1096 లొకేషన్ లలో 2,204 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రతి లొకేషన్ లో కూడా కనీసం ఒక వీల్ చైర్ ఉంటుందని, 3 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఒక్కటే లొకేషన్ లో ఉన్నట్లయితే 2 వీల్ చైర్లు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వాటిని హ్యాండిల్ చేయుటకు ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కోడుమూరు రిటర్నింగ్ అధికారి, కర్నూలు ఆర్డీఓ శేషి రెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రామలక్ష్మి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రాము నాయక్, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## కరెంటు పోతే.. ఈవిఎంలు పనిచేస్తాయా..!?

**నంద్యాల విద్య, మే 11, ప్రభాతవార్తః**

రాష్ట్రంలో పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికలు రేపు జరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సోమవారం జరిగే ఎన్నికలకు పోలింగ్ అధికారులు ఏపీఓలు, పోలీస్ సిబ్బంది సెక్టోరియల్ అధికారులు అందరిని ఎన్నికల కమిషన్ నియమించింది. ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో గల 2,568 పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. కరెంటు పోతే బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్‌లు పనిచేస్తాయా లేదా అన్న సందేహానికి ఎన్నికల కమిషన్ వివరణ ఇచ్చింది. ఓటువేసే సమయంలో కరెంటు పోతే ఈవిఎం మిషన్ పనిచేయకపోతే ఎలా అనే సందేహాలు చాల మందిలో వ్యక్తమయి పోలింగ్ అధికారులు సంబంధిత ట్రైనింగ్‌సెంటర్లలో ప్రశ్నించారు. దీనిపై తాజాగా ఎన్నికల కమిషన్ ఆ సందేహాలను నివృత్తి చేసింది. ఈవిఎం మిషన్లు భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ మరియు ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ అఫ్ ఇండియా లిమిటెడ్ అధ్వర్యంలో రూపొందించే ఈ విఎంలు విద్యుత్ కనెక్షన్ లేకపోయినా పనిచేస్తాయని వివరణ ఇచ్చారు. సాధారణ 7.5 ఓల్ట్ హాల్కలిన్ పవర్ ప్యాక్‌తో ఇవి పనిచేస్తాయి. అయినప్పటికి ఎన్నికలు జరిగే సమయంలో 24 గంటలు విద్యుత్ సౌకర్యం ఉండేలా విద్యుత్ నియంత్రణ మండలి ఎన్నికల కమిషన్ అదేశించింది. ఈమేరకు ఏ గ్రామంలోను ఏ పోలింగ్ బూత్‌లోను విద్యుత్ సౌకర్యం లేదు అనే మాట రాకూడదని ఎన్నికల కమిషన్ అదేశించింది. పోలింగ్ బూత్‌ల్లో ఈవిఎంపై దౌర్జన్యంగా చేతులు వేసి దొంగ బ్యాలెట్లతో దొంగ ఓట్లు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్‌శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.



# పి కోటకొండలో తాగునీటి సమస్యను తీర్చండి..!



**దేవనకొండ,మే 11,ప్రభాతవార్త**

మండలంలోని పి కోటకొండ గ్రామంలో తాగునీటి కోసం గ్రామస్తులు ఇబ్బందులు ఎదురొ్కంటు న్నారు. గ్రామంలో తాగునీటి సమస్యను తీర్చడంలో పాలకులు,అధికారులు విఫలమైనట్లు ఆ గ్రామస్తులు వాపోతున్నారు. దాహార్తి తీర్చుకోవడానికి మంచినీరు దొరకడం లేదు కాని కర్ణాటక మద్యం మాత్రం ఫుల్‌గా దొరుకుతుందని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ జనాభా సుమారుగా 13వేలు ఉంది. గ్రామప్రజల దాహార్తిని తీర్చడానికి రక్షిత నీటి పథకంకు సంబంధించి రెండు బోర్లు ఉన్నప్పటికీ సంతమార్కెట్,రాంబావి వీధి,ప్రధాన రహదారి వీధి కొళాయిలకు మంచినీటి సరఫరా సక్రమంగా రాకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నట్లు గ్రామస్తులు వాపోయారు. రోజువారి కనీస అవసరాలకు మంచినీటిని వ్యవసాయ బావులు,బోర్ల దగ్గరికి వెళ్లి ట్రాక్టర్ల సహాయంతో తెచ్చుకొనే పరిస్థితి నెలకొందని ఆ గ్రామస్తులు వాపోయారు. ఎన్నికల కోసం మాత్రం ఆయా పార్టీల నాయకులు ఓటు కోసం మా పార్టీకి ఓటు వేయాలని అడుగుతున్నారే తప్ప మా సమస్యను తీర్చడం లేదని ఈసారి ఎన్నికల్లో నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చే పార్టీలకే ఓటు వేస్తామనిఇ ఆ గ్రామ మహిళలు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు,పాలకులు స్పందించి గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను తీర్చాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

**నీటి కోసం అవస్థలు : దస్తగిరమ్మ**

మంచినీటి సరఫరా కొళాయిలకు సక్రమంగా లేకపోవడంతో మంచినీటి కోసం అవస్థలు పడుతున్నాం. గత కొన్ని సంవత్సరాల నుంచి పాలకులు మారిన ప్పటికీ నీటి సమస్య మాత్రం తీర్చడం లేదు. నీరు వచ్చే కుళా యిల వద్ద మంచినీటి కోసం అవస్థలు పడు తున్నాం.



**నీటి సమస్యను తీర్చాలి : లక్ష్మమ్మ**



గ్రామంలో నెల కొన్న తాగునీటి సమస్యను అధికా రులు, పాల కులు తీర్చాలి. గత అనేక ఏళ్లగా పాలకులు మారు తున్నప్పటికీ మంచినీటి సమస్యను మాత్రం తీర్చడం లేదు. ప్రస్తుతం జరగబోయే ఎన్నికల్లో సమస్య తీరుస్తామని స్పష్టమైన హామీ ఇచ్చేవారికి మద్దతు ఇస్తామన్నారు.

# సైకో పాలనకు చరమగీతం పాడుదాం..!



**(మొదటి పేజీ తరువాయి ) :** అని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి పునాదులు వేసిన పార్టీ టిడిపి పార్టీ అని పేర్కొన్నారు. నంద్యాలకు బై ఎలక్షన్‌కు వచ్చి రోడ్లు వెడెల్పు చేస్తానని చెప్పాను చేసి చూపించాను. 14,500 టిడ్కో ఇళ్లు కట్టించాను ఐదు సంవత్సరాలు అయిన నేను కట్టిన ఇళ్ళకు సైకో రంగులు వేసుకున్నాడు కానీ మీకు ఇవ్వలేదు. కరెంటు స్థంబాలు, స్మశానాలను కూడ వదలిపెట్టకుండా ఈ రంగుల పిచ్చోడు వైసీపీ రంగులు వేసుకొని నేను మొత్తం మార్చేశానని చెవుతున్నాడన్నారు. ఎన్నికల ముందు పాదయాత్రకు వచ్చారు. బుగ్గలు నిమిరాడు, తలపై ముద్దులు పెట్టాడు, అధికారంలోకి వచ్చిన తరువాత పిడి గుద్దులు గుద్దాడు. అందుకేనేమో ఇదేం ఖర్మ అని కార్యక్రమంతో రాష్ట్రమంతా తిరిగి సమీక్ష చేసి మీకు అండగా నిలబడ్డానన్నారు. వీరికి కూల్చడం తెలుసు కానీ, కట్టడం తెలియదన్నారు. విధ్వంసం మొదలైంది మా ఇంటిపక్కనున్న ప్రజావేదిక కూల్చివేతతోనే అప్పటి నుండి ఈ సైకో జగన్‌రెడ్డి దేనిని వదిలిపెట్టకుండా కూల్చివేస్తున్నారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత సాగునీటి రంగాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. మీకు విధ్వంసం పాలన కావాలా? అభివృద్ధి పాలన కావాలా? సంక్షేమ పాలన కావాలా? సంక్షోభ పాలన కావాలా? మీ బిడ్డలకు ఉద్యోగాలు కావాలా? గంజాయి డ్రగ్స్ కావాలా. నడిపించే నాయకుడు కావాలా? నరరూప రాక్షసులు కావాలా? విలువ ఇచ్చే ముఖ్యమంత్రి కావాలా? సైకో ముఖ్యమంత్రి కావాలా? ఆస్తులకు రక్షణ కావాలా? గతంలో రూ.40 వుండే క్వాటర్ బాటిల్ ఈరోజు రూ.200 అయింది అది కూడ జే ట్యాక్స్‌తో జే బ్రాండ్ మద్యం చిన్న చిన్న కోట్లలో కూడ అన్‌లైన్ పే మెంట్ విధానం ఉంది. మరి మందు షాపుల్లో ఎందుకు లేదన్నారు. నేను అధికారంలోకి వచ్చిన తరువాత జే బ్రాండ్ రద్దుచేసి మీ ఆరోగ్యాన్ని కాపాడుతా, ధరలు కూడ నియంత్రిస్తా, కరెంటు బిల్లు నియంత్రణ చేస్తానని ప్రజలకు హామి ఇచ్చారు. మళ్లీ ఈసారి ఎన్నికల్లో ఎక్కడా ఫ్యాన్ తిరిగితే ఆ ప్రాంతానికి మళ్లీ కష్టాలే అన్నారు. గతంలో బాబాయ్ శవంతో శవ రాజకీయం చేశారన్నారు. కోడి కత్తి డ్రామా, గుళకరాయి డ్రామాలు ప్రజలకు వద్దు మీకు సంక్షేమం కావాలన్నారు. మీ కోసం నేను ఒక మేనిఫెస్టో ఇచ్చా, జగన్ ఒక మేనిఫెస్టో ఇచ్చారు. చిలకలూరు పేట సభలో జగన్ మాట్లాడారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే పథకాలు కొనసాగింపు లేదంటే పథకాలు ముగింపేనని చెప్పారు. నేను పేదవారి వైపు ఉంటాను. సంక్షేమాని అభివృద్ధి చేస్తాను. జగన్ నొక్కిన బటన్ వల్ల ఏవరికి అభివృద్ధి లేదు. జనవరిలో బటన్ నొక్కితే మే వరకు కూడ మీ అకౌంట్‌లకు డబ్బు రాలేదు. ఆ డబ్బులు పడడానికి ఇంకా ఎన్నిగంటలు పడుతుందో అన్నారు. 99 శాతం హామిలు పూర్తిశాడంటా, అక్కలకు, చెల్లెలకు ఇళ్లు కట్టించారటా, టిడిపి వచ్చిన తరువాత సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి పేదవారికి పంచుతానని హామి ఇస్తున్నానన్నారు. నామిత్రుడు పవన్‌కళ్యాణ్ సీని రంగాల్లోనే కాదు రాజకీయాల్లో కూడ నిజమైన హీరో ప్రజల కోసం పనిచేసే వ్యక్తి అని ప్రజల హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. ఈరోజు మీకోసం సూపర్ సిక్స్ పథకాలు తీసుకువచ్చామని ఈవన్ని అమలు చేసి తీరుతామన్నారు. మీ భూమి మీది కాదంటా జగన్ భూ హక్కు చట్టం కింద మీకిచ్చారంటా మీ భూమి పాస్‌పుస్తకం రాజముద్ర ఉండాలి. లేదా మీ ముద్ర ఉండాలి తప్ప ఈ సైకో ఫోటో కాదన్నారు. రానున్న ఎన్నికల్లో ఒక్కొక్కరు ఒక్కొక్క దెబ్బకొడితే జగన్‌రెడ్డి గూబ గుయ్యి అనాలి. అన్నక్యాంటిన్లు, దుల్హాన్, రంజాన్ తోఫా, విదేశీ విద్య, చంద్రన్న భీమా మీ ఆరోగ్యం కోసం రూ.25 లక్షలతో హెల్త్ ఇన్సురెన్స్ కూడ తీసుకువస్తున్నామన్నారు. మైనార్టీలు ఎక్కువగా ఉండే ప్రాంతం నంద్యాల, కర్నూలులో హైదరాబాద్‌లో ఉర్దు యూనివర్శిటిలు కట్టించా, ఉర్దును రెండో బాషగా చేశా. కడప విజయవాడలో ఆజ్ హౌస్‌లు కట్టించా, దుల్హాన్ ఇచ్చా, ఇమామ్ మౌజామ్‌లకు రూ.5 వేలు ఇచ్చాం. వైసీపీ నాయకులు ఎన్‌ఆర్‌సీ గురించి, సిఏ గురించి మాట్లాడుతున్నారు. పార్లమెంటులో దొంగ ఓట్లు వేసి ఏవరు పాస్‌చేశారు. మాదిగలకు కూడ ఏబిసిడి క్యాటగిరి పెట్టి న్యాయం చేస్తా బీసీ డిక్లరేషన్ ఇస్తానని హామి ఇచ్చారు. రేపు జరిగే ఎన్నికల్లో ఉమ్మడి కుటుంబ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరితో పాటు క్రమశిక్షణగా ఉండి పార్టీ కోసం పనిచేసే టిడిపి అభ్యర్థి ఫరూక్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అంతా గప్..చుప్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆత్మీయ కలయికలు, ఆయా సామాజిక వర్గాల జనాలతో సమ్మేళనాలు వంటివి ఇప్పటికే పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఆదివారం మాత్రం కంటి మీద కునుక ఉండదంటే ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు.. ప్రతీ ఓటరు ముఖ్యమే గనుక ప్రతి క్షణం ఎక్కడ ఎలా ఉంది అన్న సమీక్షలతోనే కాలం వెళ్లబుచ్చాల్సి వస్తుంది.. లోటుపాట్లను సరిచేసుకోవడంలో తలమునకలై ఉంటారు..

**ఎని న్నకల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు:**

ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నెల 13న జరిగే పోలింగ్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు, ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎని న్నకల నిర్వహణ జరిగేందుకు జిల్లా ఎని న్నకల అధికారి, కలెక్టర్ డాక్టర్ సృజన జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది..ఇక పోలింగ్‌కు 24 గంటలు మాత్రమే ఉండడంతో పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాజకీయ పార్టీల్లో ఓటరు తీర్పుపై ఉత్కంఠత నెలకుంది..

## అనుమతులు లేని నర్సింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి




**ఆదోనిలీగల్, మే11, ప్రభాతవార్త;** ఆదోనిలో నేషనల్ నర్సింగ్ స్కూల్ జీఎన్ఎం కాలేజీ పేరుతో అమాయకమైన విద్యార్థులతో వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు అఖండ డిమాండ్ చేశారు. శనివారం ఆదోనిలోని నేషనల్ జీఎన్ఎం కాలేజీ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా కనీసం కాలేజీ బోర్డు కూడా లేకుండా తరగతులు లేకుండా నర్సింగ్ పేరుతో వేలకు వేలు డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. దీనిపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాలకు ఎలాంటి అనుమతులు లేకుండా బిల్డింగ్ లేకుండా కేవలం డబ్బులే లక్ష్యంగా ఈ కళాశాల నడుస్తుందన్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో డివిజన్ నాయకులు మల్లికార్జున, రసూల్, సునీల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మొత్తం 29,592మంది ఓటర్లు

**మద్దికెర,మే 11,ప్రభాతవార్త**

మద్దికెర మండలం మొత్తం 29,592మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో మహిళలు 14,559,పురుషులు 15,030 ఇతరులు ముగ్గురున్నారు. అయితే ఓటర్ల నాడిని ఎవరు పసికట్టలేరు. ఏ పార్టీకి ఉన్న ధీమా ఆ పార్టీకి ఉండి ఇప్పటివరకు ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి చేసింది మేమంటే మేము అని పోటీపడి మరీ ప్రచారం నిర్వహించారు. ఇప్పటివరకు ఉన్న సంక్షేమ పథకాలను చూసి ఓటు వేస్తారని ఒక పార్టీ నాయకులు అనగా,మరో పార్టీ నాయకులు సూపర్‌సిక్స్ పథకాలతో అభివృద్ధి చేస్తామంటూ అనడం జరిగింది. ఎవరు ఏమి చెప్పినా ఓటరు ఎక్కడ మొగ్గు చూపుతాడు అనేది వేచిచూడాలి.

# పెచ్చర్వు చెంచు గూడెంలో గెలుపు బాణం వదిలిన టిడిపి అభ్యర్థి బుడ్డా

: చెంచు గిరిజనులతో గూడెంలో ప్రచారం

: వైసిపి ప్రభుత్వంలో చెంచులను అనగతొక్కిన పాలకులు

: టిడిపి అధికారంలోకి వస్తే గిరిజనుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

: గత టిడిపి ప్రభుత్వంలోనే చెంచు గిరిజనుల జీవన శైలి మార్పూ

: శ్రీశైలం నియోజకవర్గంలో చెంచు గిరిజనులకు అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా



**ఆత్మకూరు మే11,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో నాగరికతకు దూరంగా ఉంటూ అడవిలోనే జీవిస్తున్న చెంచు గిరిజనుల జీవనశైలి విధానంపై గత టిడిపి ప్రభుత్వంలో ఎంతో మార్పూ తీసుకోని రావడం జరిగిందని శ్రీశైలం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. శనివారం పెచ్చెర్వు చెంచు గూడెంలో గెలుపు బాణం వదిలి చెంచులతో కలసి ప్రచారంను కొనసాగించారు. కూతురు మేఘనరెడ్డి, అల్లుడు సాయిజయంత్‌రెడ్డి కలసి చెంచులతో ఇంటింటి ప్రచారంను కొనసాగించారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి వస్తే గిరిజనుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వారి అభివృద్ధికి పాటుపడే విదంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వంలో చెంచు గిరిజనుల అభివృద్ధికి అడుగడుగున ఆటంకలు కల్పిస్తూ గిరిజనులను ఎన్నో ఇబ్బందులకు గురి చేసిన పాలకులకు ఓటుతో బుద్ది చెప్పాలని సూచించారు. నియోజకవర్గంలో చెంచు గిరిజన గూడెలలో సందర్శించి వారి సమస్యలను పరిష్కరించే విదంగా ముందుకు వెల్లడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం గిరిజనుల జీవన శైలి విధానంపై త్వరలోనే ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి భరోసా కల్పించారు. ఈనెల 13వతేదిన జరగబోయో ఓటింగ్‌లో టిడిపి పార్టీని ఆదరించి అత్యధిక మెజార్టీతో చెంచు గిరిజనులు తమ మద్దతు ఇవ్వాలని కోరారు. వీరి వెంట చెంచు గిరిజన నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**– సర్పంచ్ తులసిరెడ్డి**



**బనగానపల్లెరూరల్,మే11,ప్రభాతవార్త:** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి నియోజకవర్గ ప్రజలను కోరారు. శనివారం పట్టణంలోని స్థానిక తేదేపా కార్యాలయం నందు తులసిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకపోయినా మాజీ ఎమ్మెల్యే బీసీ కుటుంబం నియోజకవర్గంలో చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు, వారి దయ గుణానికి అదే విధంగా పదవులల్లో లేకపోయినా బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే అపరభగీరథడు బీసీ జనార్ధన్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. అదే విధంగా అన్ని వర్గాలను అభివృద్ధి పరచాలన్న ఉద్దేశ్యంతో తేదేపా అధినేత నారా చ ంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా సూపర్‌సిక్స్ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ సూపర్‌సిక్స్ పథకాలతోనే రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. అలాగే సూపర్‌సిక్స్ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.1.22లక్షల లబ్ది చేకూరుతుందని ఆయన తెలిపారు. మన రాష్ట్రం అప్పుల ఊబి నుంచి బయటపడి అభివృద్ధి చెందాలంటే ఎంతో అనుభవం గల చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు. కావునా మే 13న జరిగే పోలింగ్ రోజున నియోజకవర్గ ప్రజలందరూ సైకిల్ గుర్తు పై ఓటువేసి బీసీ జనార్ధన్‌రెడ్డిని అఖండ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామసుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## సనాతనం విశ్వశ్రేయోదాయకం

**కర్నూలు విద్య, మే 11, ప్రభాతవార్తః**

డా.మల్లు వెంకటరెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం సనాతనమంటే ఎల్లప్పుడు ఉండేది, శాశ్వతమైనదని శాశ్వతత్వాన్ని కలిగి ఉన్న సనాతన ధర్మం విశ్వశ్రేయస్సును కోరుకుంటుందని అందుకే ఈ ధర్మాన్ని విశ్వసించేవారంతా ప్రతిరోజు తాను నమ్ముకున్న దైవం ముందు అందరు సుఖంగా ఉండాలని రోగ రహితులై ఆరోగ్యంగా ఉండాలని అందరు మంచినే చూడాలని ఏవరు దుఖ :ం పొందకూడదని ఏకైక లక్ష్యంతో యజ్ఞాదిక్రతువులు నిర్వహిస్తుంటారని తిరుమల తిరుపతి దేవస్థానాలు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డా.మల్లు వెంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లానందికోట్కూరు కొణిదేల గ్రామంలోని శివాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న దార్మిక అధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర భంగా నిర్వహించిన ధార్మిక సభ కార్యక్రమంలో వారు ప్రవచించారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు సుబ్రమణ్యం స్వామి, సర్పంచ్ నవీన్, భక్తకమిటీ చిట్టెన్న, మిద్దె బాలీశ్వరుడు, డి రాజు, బండి మద్దిలేటి, మధుసూధన్, శ్రీను, టి వెంకటేశ్వర్లు, చిన్నరాముడు, రామలింగేశ్వరుడు, నారాయణ, రుక్మీణమ్మ, లక్ష్మన్న, లక్ష్మీదేవి, బత్తుల యల్లమ్మ, సరోజమ్మ, జ్యోతి, ధర్మ ప్రచారకులు చదుర్ల వెంకటరమణ, చెంచు రాంమోహన్‌రావుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం

**– కేసు నమోదు**



**బనగానపల్లె,మే11,ప్రభాతవార్త:** మండలంలోని నందివర్గం గ్రామానికి చెందిన యువతి అదృశ్యమైనట్లు నందివర్గం ఎస్ఐ పి.తిరుపాలు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు గ్రామంలోని పోస్టాఫీస్ ఏరియాకు చెందిన సంపంగి సాయి లావణ్య(19) అనే యువతి శనివారం ఉదయం నుండి కనపడడంలేదని దీంతో తల్లి సుబ్బలక్ష్మమ్మ బంధువులు, యువతి స్నేహితులను విచారించిన ఆచూకీ లభించలేదన్నారు. ఈ మేరకు సుబ్బలక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మద్దికెరలో టిడిపి భారీ ర్యాలీ ప్రదర్శన

**మద్దికెర,మే 11,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు,అభిమానులు శనివారం ద్విచక్ర వాహన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా తాలుక తెలుగు యువత అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్,గడ్డం రామాంజనేయులు పలువురు టిడిపి అభిమానులు మాట్లాడుతూ మండల కేంద్రానికి రహదారులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నీటికొరత తీర్చింది తెలుగుదేశం ప్రభుత్వమేనని తెదేపా చెప్పిందంటే చేసి చూపించే సత్తా ఉంటుందన్నారు. ఇతర పార్టీల మాదిరిగా హామీలిచ్చి మర్చిపోయేది కాదని వారన్నారు. ఈ కార్యక్రమంలో నేసరి చంద్ర, కృష్ణ,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## మేము చేసిన అభివృద్ధిని చూడలేకపోతున్న తెదేపా వారికి బుద్ధిచెప్పండి

**వెల్దుర్తి,మే11,ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గంలో మేము చేసిన అభివృద్ధిని కళ్లు ఉండి చూడలేకపోతున్న తెదేపా వారికి రాబోవు ఎన్నికల్లో మీ ఓటుతో బుద్ధిచెప్పాలని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ప్రజలతో అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలో శనివారం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ వెల్దుర్తి మండలంలోని సూదేపల్లి,బోగోలు చెరువులకు హంద్రీనీవా కాలువ నుంచి నీళ్లు మళ్లించామని,వెల్దుర్తి నుంచి రామళ్లకోట వరకు డబుల్ రోడ్డు వేశామని,వెల్దుర్తికి శాశ్వత నీటి పరిష్కారం కోసం క్రిష్ణగిరి రిజర్వాయర్ నుంచి ఫిల్టర్‌బెడ్ వేసి పైపులైన్ ద్వార త్రాగునీరు అందించామని,వెల్దుర్తిలో 30 పడకల ఆసుపత్రి,సచివాలయాలు, ఆర్‌బికెలు, హెల్త్‌సెంటర్లు,గ్రామగ్రామాలకు తారురోడ్లు కోట్లాది రుపాయల నిధులతో వేయించామన్నారు. ఇవన్నీ అభివృద్ధి పనులు కాదా, పత్తికొండ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కెఇ శ్యాంబాబుకు ఇవి కనపడలేదా అని ఆమె ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,క్రిష్ణగిరి ఎంపిపి కంగాటివెంకటరామిరెడ్డి,జడ్పీటిసి కెఇ సుభాషిణీ,మండల కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సమీర్‌రెడ్డి,యువనాయకులు కంగాటి రాంమోహన్‌రెడ్డి,బ్రహ్మగుండం ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,సర్పంచ్ శైలజదేవరాజ్,వైకాపా నాయకులు రత్నాపల్లి రమణారెడ్డి,రాధాక్రిష్ణారెడ్డి,మాజీ ఎంపిటిసి క్రిష్ణారెడ్డి,మాధవస్వామి,కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, శ్రీరాంరెడ్డి,అశోక్‌కుమార్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమీషన్ ఆదేశాలు ఎక్కడా అమలు కాలేదు..!

**– నిఘా యంత్రాంగం నిద్రపోతుంది..**

**పత్తికొండ,మే 11,ప్రభాతవార్త**

పత్తికొండ నియోజకవర్గంలో ఎన్నికల కమీషన్ ఆదేశాలు ఎక్కడా అమలు కావడం లేదు. ఆయా పార్టీల నాయకులు యధేచ్ఛగా డబ్బులు పంచుతున్నా అధికారులు అడ్డుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారు. అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు టీషర్టులు,స్టిక్కర్లు,లాకెట్లు పబ్లిక్‌గా పంచుతున్నా అడిగే వారు ఎవ్వరూ లేరు. ఈ ఎన్నికల్లో డబ్బు,మద్యం అరికట్టాలని ఉన్నతాధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి బెడిసి కొడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మద్యంను కొంతమంది ఇళ్లలో పెట్టుకున్నా అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. నిఘా యంత్రాంగం మొత్తం మొద్దు నిద్రపోతూ ఎన్నికల కమీషన్ ఆదేశాలు తుంగలో తొక్కారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏదిఏమైనా ఓటర్లు ఎవరివైపు మొగ్గు చూపుతారోనని ఆయా పార్టీల నాయకులు తలలు పట్టుకుంటున్నారు.

## దేశ రైతుల భూములన్నీ అంబానీ-ఆదానీకే

**హొళగుంద,మే 11,ప్రభాతవార్త**

దేశ రైతుల భూములన్నీ అంబానీ-ఆదానీలకే నని జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రొఫెసర్ షేక్షావలి అన్నారు. బుధవారం ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల క్రితం పంజాబ్ రైతులు తమ భూములతో పాటు యావత్ దేశ రైతుల భూములను కాపాడటం కోసం లక్షల మంది తమ ప్రాణాలకు తెగించి రాత్రి,పగలు నిద్రాహారాలు మాని నిరాహార దీక్షలు, ర్యాలీ,బంద్‌లు చేశారు గుర్తుందా ఆ ఉద్యమంలో చాలామంది రైతులు ప్రాణాలు కోల్పోయారన్నారు. మోడీ ఆ ఉద్యమ రైతుల చర్మం ఊడిపోయేలా కొట్టించాడన్నారు. కావున రైతులందరు బిజెపి,టిడిపి,జనసేన పార్టీల అభ్యర్థులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అలాగే మన ఆస్తులను దోచుకోవాలని చట్టం చేసిన జగన్‌ను సైతం ఓడించాలన్నారు. మీ ఓటును పై పార్టీలకు వేయకుండ టార్చ్‌లైట్ గుర్తుకు వేసి తనను గెలిపిస్తే నియోజకవర్గ వర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



**ఆలూరు,మే 11,ప్రభాతవార్త**

ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని ఆలూరు సెబ్ సిఐ సోమశేఖర్ తెలిపారు. సెబ్ అఫీషియో అడిషనల్ డైరెక్టర్,జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఐపిఎస్,సెబ్ సెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ నాగరాజుల ఆదేశాల మేరకు జిల్లా సెబ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రవికుమార్ పర్యవేక్షణలో రాబడిన సమాచారం మేరకు శనివారం ఆలూరు నుండి ఆస్పరి వెళ్ల రహదారిలో రైల్వే గేటు వద్ద సెబ్ సిఐ సోమశేఖర్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల తనిఖీ చేస్తుండగా ఏపి21టిజడ్ 7718వాహనంలో కర్ణాటక మద్యం తరలిస్తుండగా అందులో ఆస్పరి మండలం కైరుప్పల గ్రామానికి చెందిన కె దశరథరామయ్య,మాదిగ యువరాజులను పట్టుకున్నట్లు తెలిపారు. ఈడిగ ఈరన్న అను వ్యక్తిని ఇంకా అరెస్టు చేయాల్సి ఉందన్నారు. వారి వద్ద నుండి 9బాక్సుల కర్ణాటక మద్యం ఒక్కొక్క బాక్సు నందు 96(90ఎంఎల్) ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లు మొత్తం 864టెట్రా ప్యాకెట్లు సుమారు 78లీటర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ రూ.54,600లు ఉంటుందన్నారు. వాహనాన్ని సీజ్ చేసి ఆలూరు సెబ్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. మద్యంను కెమికల్ పరీక్షల కొరకు శాంపిల్ తీసి,ముద్దాయిలు కె దశరథరామయ్య,మాదిగ యువరాజులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో హెచ్‌సిలు శ్రీనివాసులు,మహేశ్వర్‌రెడ్డి, ఈసిలు నాగరాజు,రామలింగమ్మ పాల్గొన్నారు.

## ఇక ప్రచారం స్టాప్....మైకులు బంద్

**– మద్యం షాపులు బంద్**



**నంద్యాల విద్య, మే 11, ప్రభాతవార్తః**

రాష్ట్రంలో ఎన్నికలకు ఎన్నికల కమిషన్ సర్వం సిద్ధం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 25 లోక్ సభ, 175 అసెంబ్లీ స్థానాలకు శనివారం సాయంత్రం 5 గంటలతో ప్రచారం బంద్ అయ్యాయి. మైకు మూగబోయాయి. బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. డోర్ టు డోర్ ప్రచారానికి మరో 24 గంటల సమయం ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇటు ఎన్నికల కమిషన్ అటు పోలీస్ యంత్రాంగం సర్వం సిద్ధం చేసుకున్నారు. రాష్ట్రంలో ఎన్నికల కోసం కేంద్ర బలగాలకు అదనంగా ఇప్పటికే రప్పించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో సాయంత్రం 5 గంటలకు ముగించాల్సిన సమయాన్ని మరో గంట పెంచుతూ సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సిబ్బందికి అధికారులు అదేశాలు జారీచేశారు. 13వ తేదిన ఉదయం 5 గంటలకే మాక్ పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో నిర్వహించాలని ఒక్కొక్కరు పది ఓట్ల ప్రకారం 50 ఓట్లు ఏజెంట్ల చేత వేయించాలనారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్‌ను వెబ్ కెమెరాలతో నిఘాను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. వైన్‌షాపులు మూసివేశారు. 13వతేది రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్‌లలో పనిచేసే ఉద్యోగులకు సెలవు ప్రకటించింది. లేబర్‌కు సంబంధించి వ్యక్తులకు కూడ వేతనంతో కూడిన సెలవును ప్రకటించింది. రెండు నెలల పాటు సాగిన ప్రచారాలు, ఏర్పాట్లు, నేటితో ముగిశాయి. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేశారు. గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఎన్నికలను మరింత పకడ్బందిగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు చేసింది.

## పగిడ్యాలలో లభ్యమైన నెమలిని పారెస్టువారికి అప్పగించిన వేల్ఫేర్‌అసిస్టెంట్

**పగిడ్యాల, మే 11,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాలలో లభ్యమైన నెమలిని పారెస్టు అధికారులకు అప్పగించిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.పగిడ్యాల కొణిదేల రోడ్డు సమీపంలో ఉన్న మండ్ల బిచ్చన్న ఇంటి అవరణంలోకి నెమలి రావడంతో కుక్కలు వెంబడించిగాయపరచడంతో కుక్కల భారినుండి రక్షించారు. భయాందోళన చెందిన నెమలి సమీపంలో ఉన్న కంపచెట్లపొదల్లోకి వెళ్లిదాక్కు ంది. మండ్ల బిచ్చన్న కుమారుడు నెమలిని రక్షించి పట్టుకుని పగిడ్యాల వేల్ఫేర్ అసిస్టెంట్ గణేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి ఆత్మకూరు పారెస్టు డివిజన్ బీట్ ఆఫీసర్ ఎస్ఎస్. ఫీరాకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకుని నెమలిని ఆత్మకూరు పారెస్టు అఫీస్‌కు తరలించినట్లు వేల్ఫేర్ అసిస్టెంట్ గణేష్ తెలిపారు.



## ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
### - ఎన్నికల ఆర్వో సుధారాణి



**ఆత్మకూరు మే11,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో ఓటరులకు పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని శ్రీశైలం నియోజకవర్గం ఎన్నికల ప్రత్యేకాధికారిణి సుధారాణి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో మొత్తం 226 పోలింగ్ స్టేషన్‌లలో ఓటింగ్ వేసేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. 540మంది ఏపిఓలు, 940 పిఓలతో పాటు ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ స్టేషన్‌ల దగ్గరకు వెళ్లేందుకు ఆర్‌టిసి బస్సులు నియమించామన్నారు. సమస్యాత్మాకంగా ఉన్న పోలింగ్ స్టేషన్‌లపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలోని పెచ్చెర్వు చెంచు గూడెంలో నిర్వహించే పోలింగ్‌కు ఈవిఎంలను తరలించేందుకు తుపాన్ వాహనంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటరులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునే విదంగా ముందుకు రావాలని తెలిపారు. ఈ సమావేశంలో వివిద రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు, ఆత్మకూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణ్, అర్బన్ సిఐ లక్ష్మీనారాయణ, తహశీల్దార్ బాబు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**శాంతి భద్రతాలపై పటిష్ట మైన భద్రత.. డిఎస్పీ శ్రీనివాసరావు**

శ్రీశైలం నియోజకవర్గంలో జరగబోయో ఎన్నికల్లో శాంతి భద్రతలపై 13వతేదిన పటిష్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నామని డిఎస్పీ శ్రీనివాసరావు వివరించారు. ముగ్గురు మహిళ ఐపిఎస్ శిక్షణ అధికారులను ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్‌కు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నందికొట్కూరుకు 1 ఐపిఎస్ శిక్షణ అధికారిణి వెళ్లగా, శ్రీశైలంలో మరో ఐపిఎస్ అధికారిణి విధులో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మరో ఐపిఎస్ అధికారిణి ఆత్మకూరు, వెలుగోడు, ప్రాంతాలలో పర్యవేక్షణ కొనసాగిస్తారని డిఎస్పీ శ్రీనివాసరావు వెల్లడించారు. శాంతి భద్రతాలపై విఘాతం కలిగిస్తే ఎంతటివారిపైనైన ఎన్నికల ఉల్లంఘనపై కఠినమైన కేసులు నమోదు చేయక తప్పదని హెచ్చరించారు.

## ఎన్డియే కూటమి విజయానికి కృషిచేయండి



**కర్నూలు విద్య, మే 11, ప్రభాతవార్త:** కమలం గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో ఎన్డియే కూటమి అభ్యర్థుల విజయానికి అందరు ఓటు వేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ధర్మవరం నియోజకవర్గంలో ఎన్డియే కూటమి అభ్యర్థి సత్యకుమారి యాదవ్, కమలం గుర్తుపై నిలబడ్డ సత్యకుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. ధర్మవరం నియోజకవర్గం ప్రచారంలో భాగంగా తాడిమర్రి మండల పరిధిలో అయా గ్రామాల్లో పొలాల్లో ఉన్న ప్రజలను సత ్యకుమార్ యాదవ్ కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నగరూరు రాఘవేంద్రతో పాటు ఏపీ ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీనాయుడు, ట్రెజరర్ లోకేశ్వరయ ్యలు పాల్గొన్నారు.

## అప్పుల్లో ముంచిన జగన్ వద్దు..
## ఎన్‌డిఏ కూటమి ముద్దు..

**:- ఎన్‌డిఏ కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి**

**:- భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా**





**ఆదోని,మే 11,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అప్పుల్లో కూరుకుపోయిందని ఏపి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిఒక్క వ్యక్తిపై దాదాపు రూ.2లక్షల50వేల దాక అప్పు మోపారని భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ గ్రౌండ్ నందు బహిరంగ సభను ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టంర పార్థసారథి వాల్మీకి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గంలో నియోజకవర్గ ప్రజలకు ఎస్‌ఎస్ ట్యాంకులో నీరున్నా పట్టణంలో మాత్రం వారానికి ఒకసారి నీరు అందిస్తున్నారని అవి కూడా ఫిల్టర్ చేయకుండ అందచేస్తున్నారని అన్నారు. గతంలో నీటి కలుషితం వల్ల పట్టణ ప్రజలు అస్వస్థతకు గురైన సంఘటనలు ఉన్నాయన్నారు. పట్టణ ప్రజలకు మరుగుదొడ్ల కోసం కేంద్ర ప్రభుత్వం డబ్బులు మంజూరు చేస్తే కనీసం మహిళలు అన్న ఇంకితభావం లేకుండ 5000మరుగుదొడ్లను నిర్మించినట్లు నిధులు స్వాహ చేశారన్నారు. ఇలాంటి దుర్మార్గపు ఎమ్మెల్యే ఆదోనికి అవసరమా అని ప్రశ్నించారు. అలాగే రాష్ట్రంలో వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెబుదామన్నారు. బిజెపి పార్టీలో వారసత్వ రాజకీయాలు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు,జనసేన ఇంచార్జ మల్లప్ప,బిజెపి ఇంచార్జ ప్రకాష్ జైన్,బిజెపి నాయకులు విట్టా రమేష్,టిడిపి నాయకులు గుడిసె కృష్ణమ్మ, శ్రీకాంత్‌రెడ్డి,దేవేంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం..!



**ఆదోని,మే 11,ప్రభాతవార్త :**

ఈ నెల 13న జరిగే ఎన్నికలకు సర్వం సిద్ధమని ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలో స్ట్రాంగ్ రూం మరియు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఆదివారం జరగబోయే డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 2,63,058మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,30,364,మహిళలు 1,32,642,థర్డ్ జెండర్ 52మంది ఉన్నారన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వర్ష సూచన ఉన్నందున ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటరు హెల్ప్‌లైన్ ద్వారా విలువైన సమాచారం అందచేస్తుందన్నారు. ప్రతిఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ఎన్నికల నిర్వహణలో అభ్యర్థులు రాజకీయల పార్టి నాయకులు సహాకారము అవసరము



**నంద్యాల, మే 11,ప్రభాతవార్తప్రతినిధి :** ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగు ప్రక్రియలో పోటీ చేసిన అభ్యర్థులు రాజకీయ పార్టిల ప్రతినిదులు సహకారము అందించాలని జిల్లా కలెక్టరు కె.శ్రీనివాసులు కోరారు. శనివారము కలెక్టరెట్‌లోని అయన చాంబరులోఎన్నికలల్లో పోటీ చేసే అభ్యర్థులకు రాజకీయల పార్టిలల ప్రతినిదులకు చివరి 48గంటల ప్రోటోకాల్ పై జిల్లా యస్‌పిఓ రఘువీరారెడ్డితో కలిసి కలెక్టరు సమీవేషము నిర్వహించారు.ఈ సందర్భముగా జిల్లా కలెక్టరు జిల్లా ఎన్నికల అదికారి మాట్లాడుతూ ఈ నెల 13వ తేదిన జరిగే పోలింగు ప్రశాంతముగా నిర్వహించేందుకు పోటీ చేసే అభ్యర్థులు తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్‌కేంద్రాల నుండి పోలింగు మెటీరియల్ పోలింగు కేంద్రాలకు చేరవేయడము పోలింగు పిదప తిరిగి అర్జియం శాంతిరాం ఇంజనీరింగు కాలేజిల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగు రూమ్ ల్లో భద్రపరిచేంత వరకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని సంబందిత అదికారులకు విశా నిర్దేశం చేశామన్నారు. పోలింగు రోజున పోలింగు కేంద్రానికి 20మీటర్ల వెలుపల ఏజెంట్లు కౌంటర్లు ఏర్నాట్లు చేసుకోవాలే తప్ప ఎలాంటిజెండాలు బ్యానర్లు ప్రచారానికి సంబందించి ఐటమ్స్ ఏవీ ఉండరాదని కలెక్టరు స్పష్టము చేశారు.పోటీ చేసే అభ్యర్థులకు ఒక వాహనము, ఎలక్షన్ ఏజెంట్లకు ఒక వాహనము అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఒక వాహనము చెప్పున మూడు వాహనాలనే అనుమతిస్తామన్నారు. జిల్లా యస్‌పి మాట్లాడుతూ పోలింగు ప్రశాంతంగా నిర్వహించేందుకు పెద్దఎత్తున పోలీసు సిబ్బందిని నియమించామని ఎలాంటి గొడవలకు అవకాశము ఇవ్వకుండా పండుగ వాతావరణములో జరుపుకునేందుకు అభ్యర్థులు రాజకీయల నాయకులు సహాకరించాలని చెప్పారు. క్రిటికల్ పోలింగు కేంద్రాల్లో సిఏఫిఎష్ సిబ్బందిని నియమించడము జరిగిందన్నారు. కొన్ని ప్రదేశాల్లో ఇరుపార్టిలకు చెందిన వర్గాయులు అడ్డా చేసుకుని కూర్చొని అనవసరముగా గొడవలకు అస్కారము ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యస్‌పి సూచించారు. నియోజక వర ్గ ఓటర్ మినహా ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఉంటే బయటకి పంపిస్తామాన్నరు. అలాగే మ్యారేస్ ఫంక్షన్ హాల్‌లాంటి వాటిని కూడా ట్యాప్ చేయడము జరుగుతుందని చెప్పారు.

# సూపర్ సిక్స్ పథకాలే ప్రజలను ఆదరిస్తాయి - టిడిపి అభ్యర్థి బుడ్డా

**: రైతన్నలకు సాగునీరు, త్రాగునీరు అందించడమే లక్ష్యం**

**: సిద్దాపురం లిఫ్టు ఇరిగేషన్ ద్వారా మరో 6వేల ఎకరాలకు సాగునీరు**

**: వరదరాజస్వామి ప్రాజెక్టుకు శ్రీశైలం బ్యాక్‌వాటర్ ద్వారా ఎత్తిపోతాల పథకం**

**: నియోజకవర్గ ప్రజలు టిడిపిని ఆదరిస్తారించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**: తెలుగుదేశం పార్టీని ఆదరించండి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడండి**



**ఆత్మకూరు మే11,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ మ్యానిపెస్టోలో అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలే ప్రజలను ఆదరిస్తాయని శ్రీశైలం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 10 రోజుల నుంచి నియోజకవర్గంలో ప్రచారానికి ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమ్యలను తెలుసుకోవడం జరిగిందని వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు త్రాగునీటి సమస్య ఇళ్ళ పట్టాలు, ఆయకట్టు భూములకు రహదారుల మరమ్మత్తులు ఇతర సమస్యలు అధికంగా ఉన్నాయని ప్రజలు తమ దృష్టికి తీసుకోని రావడం జరిగిందని గుర్తుచేశారు. ముఖ్యంగా మహిళలు అభిమానంతో పార్టీ కోసం ఆదరించేందుకు ముందుకు రావడం ఎంతో శుభపరిణామని తెలిపారు. గడిచిన ఐదు సంవత్సరాల పాలనలో నియోజకవర్గ ప్రజలకు స్థానిక ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డి వరిగింది ఏమిలేదని తెలిపారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ వ్యాపారాలకు తెరలేపిన ఘనత వైసిపి పాలకులదే అని మీడియా సమక్షంలో వెల్లడించారు. ముఖ్యంగా భూ హక్కు చట్టాని అమలుచేసి ల్యాండ్ టైటిట్ లీడింగ్ పేరుతో ప్రజల భూములను స్వాహా చేయాలనే విదంగా జగన్ పరిపాలన కొనసాగించారని తెలిపారు. ఈ జివోలు అన్నింటిని రద్దుచేసేది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత ఆర్‌టిసి బస్సులు, మూడు గ్యాస్ సీలిండర్లు, వృద్దులకు రూ.4వేల ఫించన్, వికాలంగులకు రూ.6వేలు ఫించన్ అమలు చేసి సంక్షేమ అభివృద్ధి కొనసాగిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలు బ్రహ్మరథం పట్టి అహ్వానం పలికినందుకు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో తమ ఓటును అభివృద్ధి చేసే నాయకుడు అయిన బుడ్డా రాజశేఖరరెడ్డికి మద్దతు తెలిపాలని తెలిపారు. జనసేన, బిజెపి పార్టీల కూటమితోనే రాష్ట్ర అబివృద్ధి మరింత ముందుకు వెళ్తాందని తెలిపారు. నియోజకవర్గంలో వైసిపి పాలనకు బుద్ధి చెప్పాలంటే టిడిపి అదరించి అత్యధిక మెజార్టీలో టిడిపిని గెలిపించుకునేందుకు ప్రజలు ముందుకు రావానలి పిలుపు నిచ్చారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో మన భూములను సైకో జగన్‌రెడ్డి లాక్కుంటాడు

**– ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో కాపీలను తగులబెట్టిన మాజీ ఎమ్మెల్యే బీసీ**



**బనగానపల్లెరూరల్,మే11,ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అనేక చీకటి జీవోలను తీసుకువచ్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు. ఇందులో భాగంగానే 2022లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో జీవో నంబర్ 512ను సైకో ముఖ్యమం త్రి జగన్‌రెడ్డి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో మనం కష్టపడి సంపాదించుకున్న భూములు, వారసత్వంగా వచ్చిన భూములను జగన్‌రెడ్డి లాక్కుంటాడని మాజీ ఎమ్మెల్యే బీసీ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక తేదేపా కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి, తేదేపా కార్యకర్తలతో కలిసి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో నంబర్ 512 కాపీలను మంటల్లో తగులబెట్టారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ ్టతో జగన్‌రెడ్డి మన భూములను లాక్కుంటాడని అలాగే వాటిని తాకట్టుపెడతారన్నారు. ముఖ్యంగా టైటిల్ రిజిస్ట్రేషన్, ల్యాండ్ అప్పిలేట్ అథారిటీల నియామక సూత్రాలు, వివాదాల రిజిస్టర్ నిర్వహణ, యాజమాన్య హక్కుల వివాదాల పరిష్కారంలో సివిల్ కోర్టుల పాత్రలు పూర్తిగా తొలగించడం, రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఒరిజనల్ కాపీలను యజమానులకు అందించకపోవడం, హైకోర్టులోనే అంతిమంగా పరిష్కరించుకోవాలని నిబంధనలు పెట్టడంతో సగటు రైతుకు న్యాయం జరగదని, కోర్టుకు వెళ్లాలన్నా సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలనే నియమంతో ప్రధాన అంశాలకు సంబంధించి ఈ చట్టంలోని ప్రతిపాదనలు తరతరాలుగా కొనసాగుతున్న వస్తున్న యజమానుల ప్రయోజనాలకు పూర్తిగా నష్టం వాటిల్లేలా ఉన్నాయన్నారు. ఈ చట్టంలో ప్రతిపాదించిన వ్యవస్థగత ఏర్పాట్లకు సంబంధించిన నియమాలు అధికార పార్టీ కనుసన్నల్లో నడుచుకునే అధికారులకు పూర్తి అధికారాలు సంక్రమింపజేయడంతో తద్వారా యాజమాన్య హక్కులను అతి సులువుగా అన్యా క్రాంతం చేసే విధంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, రాయలసీమ సలాం, టిప్‌టాప్ కలాం, వెల్‌కమ్ అల్తాఫ్, యాగంటిపల్లె సుధాకర్ తదితర తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరన్నా విజ్ఞతతో ఆలోచించు లేదంటే 18వ సార్వత్రిక ఎన్నికల్లోను తాయిలాలదే పైచేయి

**– వాటికి బానిసైతే తప్పదు నీకు ఓటమి**

**బేతంచెర్ల,మే11,ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు అనే వజ్రాయుధంతో ప్రజాస్వామ్యాన్ని పరవడింపజేస్తున్న ఓ ఓటరన్నా కాస్త విజ్ఞతతో ఆలోచించకపోతే మరోమారు తాయిలాలదే పైచేయిగా మారి 18వ సార్వత్రిక ఎన్నికల్లోను నీకు ఓటమి తప్పదన్నది గ్రహించు. దేశంలో 1951 నుండి ప్రారంభమైన సార్వత్రిక ఎన్నికల్లో సేవకులుగా ఎన్నుకోబడే ప్రజాప్రతినిధులు మొదటి దశాబ్ధాల్లో కొంత నైతికతతో పనిచేసినా రాను రాను తరతరాలకు సంపాదనే ధ్యేయంగా ప్రజాస్వామ్యంలో ప్రభువులైన ప్రజలను బానిసలుగా మార్చారు. ప్రజాస్వామ్యాన్ని రోజు రోజుకు నీలో వస్తున్న చైతన్యంతో పరవడింపజేస్తున్న ఓ ఓటరన్నా ఇకనైనా ప్రజాస్వామ్యంలో నీవే ప్రభువన్న విషయాన్ని గుర్తేరుగు. నీవు కట్టే పన్ను నీకు చెందిన ఈ దేశ సంపద కేవలం నీకు సేవలు అందించేందుకు ప్రజాప్రతినిధులకు అప్పగిస్తే వారి దగ్గర నీవు చేయిచాచినా సేవలు అందని దుస్థితి నెలకొనడానికి నీలో ఉన్న అమాయకత్వం, దాతృత్వమే కారణమన్నది ఇప్పటికైనా గుర్తెరగకపోతే భావితరాల భవిష ్యత్తు అంధకారమే. ఈ పాలకుల వికృత చేష్టలు మరింత పెరగడం తప్ప నైతికత కలిగే సేవకులు ఎవరు రారు. నీవు ఓటు అనే ఆయుధంతో కొత్త వారికి నమ్మకంగా సేవలు అందించే వారికి పట్టం కడితే తప్ప మారు ్పకు అడుగు పడదు. ఇప్పటికే ఎన్నికల్లో నిలిచిన అభ్యర్థులు నీ కాళ్లవేళ్ల పడుతూ నిన్ను ప్రసన్నం చేసుకునేందుకు గత రెండు నెలల నుంచి నానా తంటాలు పడినట్లు నటిస్తూ రావడం జరిగింది. ఇక ఈ ఐదేళ్ల సంపదను దోచుకునేందుకు కేవలం రోజుకు అర్థ రూపాయి చొప్పున నీ ఓటుకు విలువ కట్టి రూ.1000ల నుండి రూ.1500ల వరకు నగదు, మద్యం బాటిళ్లు, బిర్యానిలు, ఇతర చిన్న చిన్న తాయిలాలు ఆశ చూపడం మొదలెట్టారు. నీవు పొరపాటున వాటికి ఆశపడి కులం పేరుతోను, వర్గం పేరుతోను మా నాయకుడనే లక్ష్యంతోను ఓటు వేశావంటే నీతోపాటు భవిష ్యత్తు తరాలకు అంధకారంలోకి నెట్టబోతున్నాన్నది గుర్తించు. నాడు తెల్లవారి చేతిలో బానిసలమానుకున్న మనం ఎందరో త్యాగాలతో స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్న మనం మన కళ్లెదుటే కోట్ల రూపాయలు చేసే సహజ వనరులను దోచుకుని కొంత మంది మాత్రమే విలాస జీవితాలను గడపడం మనం మాత్రం బానిసలుగా మిగిలిపోతున్నాం. వీటన్నింటి నుంచి విముక్తి పొందేందుకు కేవలం మే 13వ తేది నీవు వేసే ఓటే నాంది కావాలి.

## ఘనంగా శ్రీమహాత్మ బసవేశ్వరస్వామి జయంతి వేడుకలు



**నందికొట్కూరు,మే 11,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి దేవాలయంలో శ్రీమహాత్మ బసవేశ్వరస్వామి 891వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామివారి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు అధిక సంఖ ్యలో పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో నందికోలా సేవా కార్యక్రమం కన్నులపండుగల నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నిరా ్వహకులు కే.కేదారేశ్వరప్ప, గంగప్ప, మల్లికార్జునయ్యా, సాంబశివప్ప, చంరదశేఖర్, వీరేష్, సతీష్,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్‌లో ప్రిసైండింగ్ అధికారి క్రీయాశీలక అధికారి

## - సమయపాలన, సమయస్ఫూర్తి పాటించాలి

**నంద్యాల విద్య, మే 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం జరిగే పార్లమెంటు అసెంబ్లీ ప్రక్రియ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ సర్వం సిద్దం చేసింది. ప్రతి పోలింగ్ బూత్‌లో ఉన్న ప్రిసైండింగ్ అధికారి తిరుగులేని క్రీయాశీలక అధికారిగా వ్యవహారించి సమయ పాలన సమయస్ఫూర్తి పాటించి ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు నిబంధనలు పాటించాలని ఎన్నికల కమిషన్ సూచించింది. అందులో కొన్ని మెలకువలను పిఓ అనుసరించాల్సి న విధానాలను రూపొందించింది. అందులో తోటి పోలింగ్ సిబ్బంది ఏజెంట్ల పట్ల గౌరవభావంతో మెలగాలని ఎన్నిక సందర ్భంగా అనుసరించాల్సి న విధానాలను నియమాలను పార్టీ ఏజెంట్లకు, తోటి పోలింగ్ సిబ్బందికి ముందుగానే తెలియపరచాలన్నారు. ఓటింగ్ ప్రక్రియలో ఏదైనా నిర్ణయం తీసుకోవాల్సి వచ్చినప్పుడు అందరి ఏజెంట్ల అమోదంతో చేయాలన్నారు. టెండర్ ఓటు చాలెంచ్‌డ్ ఓటు టెస్టు ఓటు లాంటి పరిణామాలు జరగకుండా చూసుకుంటే మంచిందన్నారు. పిఓ డైరీ, బ్యాలెట్ పేపర్ అకౌంట్ 17సిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకుంటూ ఉండాలన్నారు. పోలింగ్‌కు ముందే ఎక్కడెక్కడైతే ఆ పార్టీ ఏజెంట్ల సంతకాలు అవసరమవుతాయో అవన్ని పూర్తిచేసుకోవాలన్నారు. ఏ విషయానైనా తెగేదాక లాగకుండా సర్దుబాటు దోరణితో ముందుకు వెళ్లాలి. పరిస్థితులు అన్ని మనకు అనుకూలంగా ఉండవు. వాటిని మనమే అనుకూలంగా మార్చుకోవాలి. ప్రిసైండగ్ అధికారి అత్యుత్సాహం ప్రదర్శించి బూత్ పరిసరాలలోకి వెళ్లడం నిబంధనలకు విరుద్ధమన్నారు. అంధ ఓటరుకు క్యాంపెయినర్‌ను అనుమతించేటప్పుడు వారి కుటుంబ సభ ్యుడు అయిన ఒక వ్యక్తిని మాత్రమే అనుమతించాలి. సదరు వ్యక్తి వారి కుటుంబ సభ్యుడో కాదో ఏజెంట్ల ద్వారా నిర్ధారించుకోవాలి. 17ఏ రిజిష్టర్‌లో నమోదు అయిన ఓట్లును కంట్రోల్ యూనిట్‌లో నమోదు అయిన ఓట్లను అప్పుడప్పుడు చెక్‌చేసుకోవాలి. కంట్రోల్ యూనిట్‌కు 17ఏ రిజిష్టర్‌కు తేడా వచ్చిన సందర్భంలో నిబంధనలు పాటించాలి. ప్రిసైండింగ్ అధికారి గాబరగా లేకుండా ప్రశాంతంగా ఉంటే పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా ఏవరైనా ధౌర్జన్యంగా ఈవిఎంల వద్దకు వస్తే పోలీస్‌సిబ్బంది సహకారం తీసుకోవాలని సూచించారు.



# సంగమేశ్వరం స్వామి ఆలయ విశిష్టత



**సంగమేశ్వర దేవాలయం, కర్నూలు**

**సంగమేశ్వర దేవాలయం, కర్నూలు జిల్లాలోని ప్రసిద్ధ శైవాలయం.ఇది కృష్ణ, భవనాసి నదుల సంగమం వద్ద ముచ్చుమర్రి సమీపంలో, శ్రీశైలం జలాశయం ముందరి ఒడ్డున ఉంది. జిల్లాలోని ఆత్మకూరు పట్టణానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో కృష్ణా నదిలో సంగమేశ్వర ఆలయం ఉంది. ఇది ఏడునదులు కలిసే ప్రదేశం. ఏడాదిలో 8 నెలలపాటు నీటిలో ఉండి కేవలం 4 నెలలు భక్తులకు దర్శనభాగ్యం కలిగించే ఆలయం. వేలసంవత్సరాల చరిత్ర ఉన్న పవిత్రస్థలం. ఎందరో మునుల తపస్సుకు ఆశ్రయమిచ్చిన ప్రాంతం.**

**కర్నూలు,మే 11,ప్రభాతవార్త :**

**చరిత్ర :** సామాన్య శకం ఆరు నుండి తొమ్మిదవ శతాబ్దం మధ్య కాలంలో బాదామి చాళుక్యులు తుంగభద్ర నది ఒడ్డున అలంపురం ఆలయ సముదాయాన్ని నిర్మించారు. ప్రస్తుతం బాదామి, కర్ణాటక లోని చాగల్ కోట జిల్లాలో ఉంది. నిర్మాణాలకవసరమైన రాళ్ళను ఎడ్ల బండ్లపై తరలించే వారు. ఆ బళ్లు నదిలో ప్రయాణిస్తున్నందున వాటికి వేసిన కందెన నీటిలో కరిగి పోయేది. మళ్ళీ కొత్తగా వేయాల్సి వచ్చేది. ఆ చక్రాలకు వేసే కందెన తయారి కొక గ్రామం వెలసింది. అదే కందెన వోలు. కాలానుగుణంగా దాని పేరు కర్నూలుగా మారింది.

**కూడలి సంగమేశ్వరాలయం :** దక్షిణాపథంలో శాతవాహనుల తర్వాత వర్ధిల్లిన మొదటిరాజ్యం బాదామి చాళుక్యులది. ఈ వంశంనుండే అనేక చాళుక్య రాజ్యాలు ఏర్పడ్డాయి. కర్ణాటకలో కళ్యాణి, అంధ్రప్రదేశ్ లో వేంగి, వేములవాడ, ఎలమంచిలి, ముదిగొండ మొదలగునవి. బాదామి చాళుక్యుల కాలం నాటికి బౌద్ధ, జైన మతాలు విస్తారంగా వ్యాప్తిలో ఉన్నాయి. వీరు మాత్రం వైదిక మతాన్ని అవలంబించారు. వీరి తొలి రాజ ధాని ఐహొల్ లోను, తరువాతి కాలం నాటి రాజధాని బాదామిలో ఎన్నో ఆలయాలు, గుహాలయాలను నిర్మించారు. వీటిలో కొన్నిబౌద్ధ, జైన ధర్మాలకు సంబంధించినవి ఉన్నాయి. వీరు కృష్ణానది ఉపనది మలప్రభా నది ఉత్తర వాహినిగా ఉన్న పట్టాడకల్ లో పట్టాభిషేకాలు జరుపుకునే వారు. అక్కడ పాపనాథ గులగనాథ, సంగమేశ్వర మొదలైన ఆలయాలను నిర్మించారు. వీరికి పల్లవులతో నిరంతర యుద్ధాలు జరిగేవి. విజయానికి గుర్తుగా వారి రాజధాని కంచి లోని కైలాశనాథ అలయాన్ని పోలిన ఆలయాన్ని చాళుక్య రాజులు పట్టాడకల్లో నిర్మించారు. వీరి రాజ్యంలో మలప్రభ కృష్ణతో సంగమించే 'కూడలి' లో సంగమేశ్వరాలయం నిర్మించారు. ఇక్కడే కొన్ని శతాబ్దాల తర్వాత తొలి కన్నడ కవి, సంస్కర్త, వీరశైవ మత స్థాపకుడు, బసవన్న సమాధి అయ్యాడు. రాజ్య విస్తరణలో భాగంగా చాళుక్యులు మొలక సీమ లేక ఏరువసీమ లేక రెండేరులనడిమి సీమగా పిలవబడే ప్రస్తుత ?మహబూబ్?నగర్ జిల్లా - కర్నూలు జిల్లా ల్లోని భూభాగాన్ని తమ ఏలుబడి కిందకు తెచ్చుకున్నారు. ఈ సీమలో తుంగభద్ర నది కృష్ణా నదితో కలిసే లో తాము పట్టాడకల్ లో నిర్మించిన ఆలయాలను నమూనాగా తీసుకుని, శిలాలయాలకు మరింత కొత్త సొబగులను రంగరించి నిర్మించారు. పదడుగుల ఎత్తైన వేదిక పై చుట్టూ ఏనుగు తలలతో ఢిల్లీలోని అక్షరధామ్ ఆలయానికి ఇది ప్రేరణా? అన్నట్లు నిర్మించారు. వేదికపైన ఆలయ ద్వారం పక్కగా శంఖనిధి, పద్మనిధి, విగ్రహాలు, గంగ, యమున, అర్ధనారీశ్వర, హరిహర, గజలక్ష్మి, అష్ట దిక్పాలకుల విగ్రహాలే కాక, ఎన్నో లతలను, హంసలను చెక్కారు. మొసలి పట్టుకున్న ఓ మనిషి ముఖంలో మూడు వైపుల నుంచి చూస్తే మూడు వివిధ అవస్థలైన బాల్య, యౌవన, వృద్ధాప్య దశలు కనిపించేలా చెక్కిన శిలం అశ్చర్యాన్ని గొల్పుతుంది.

కూడలి సంగమేశ్వరాలయ నిర్మాణానంతరం చాళుక్యులు ఇక్కడ మరిన్ని ఆలయాలను నిర్మించాలనుకున్నారు. కానీ వరద సమయాల్లో ఆలయంలోనికి ఒండ్రు మట్టి చేరుతున్నందున మరో ప్రాంతంలో ఆలయాలు నిర్మించాలని అన్వేషించగా, అలంపురం అనువుగా కనిపించింది. తుంగభద్రానది ఉత్తర వాహిని కావడం, అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన జోగుళాంబ క్షేత్రం వుండటం వల్ల, జమదగ్ని ఆశ్రమం వుండటం వల్ల ఇక్కడ నవ బ్రహ్మలయాల సముదాయాన్ని నిర్మించారు. అవి పట్టాడకల్ లోని గలగనాథ, పాపనాథ, ఆలయాలను పోలి వుంటాయి. కాలక్రమాన చాళుక్యుల ప్రాభవం తగ్గ సాగింది. రాష్ట్రకూటుల ప్రాభవం పెరిగింది. వీరు పల్లవులతో సంబంధ బాంధవ్యాలు నెరపి చాళుక్యులను జయించారు. ఆ విజయానికి గుర్తుగా ఎల్లోరాలో కొండను తొలిచి కైలాశనాథాలయాన్ని నిర్మించారు. ఇక మొలక సీమ వైపు చూస్తే 'నివృత్తి సంగమం' కనిపిస్తుంది. అహోబిలం కొండల్లో పుట్టిన సెలయేరు భవనాశిని నదిగా రూపాంతరం చెంది కృష్ణలో కలిసే స్థలమది. ఈ నది కృష్ణలో కలిసే ఏడవ నది అయినందున దీనిని సప్తమ నదీ సంగమమని సప్తనది సంగమేశ్వరమనీ వ్యవహరిస్తారు. ప్రజల పాప ప్రక్షాళన చేసిన గంగాదేవికి జనుల పాప ప్రక్షాళన చేసిన గంగా దేవికి కాకి రూపం రాగా, ఈ సంగమంలో స్నానం చేసి హంసగా మారిందని, ఆమె పాపాలు నివృత్తి అయినందున దీనికి నివృత్తి సంగమేశ్వరం అని పేరొచ్చిందని ఒక కథనం. ఆరణ్య వాస సమయంలో ఇక్కడ ధర్మరాజు లింగ ప్రతిష్ఠ చేయాలని సంకల్పించి లింగాల కోసం భీముణ్ణి కాశీకి పంపగా, సమయానికి తిరిగి రానందున వేప మొద్దును శివలింగంగా ప్రతిష్ఠించాడని ఒక కథ ప్రచారంలో ఉంది. కోస్తా తీర ప్రాంతంలో పంచారామాలుండగా ఇక్కడ మల్లేశ్వరం, అమరేశ్వరం, సిద్దేశ్వరం, కపిలేశ్వరం, సంగమేశ్వరం పేర్లతో పంచేశ్వరాలు ఏర్పడ్డాయని, ఇవన్నీ భీముడు తెచ్చిన లింగాలపై వెలిశాయని మరొక కథనం.

**రూపాల సంగమేశ్వరం :** నివృత్తి సంగమేశ్వరంలో రాష్ట్రకూటులు నిర్మించిన ఆలయాలకు రూపాల సంగమేశ్వరమని పేరు. వారు తమ నిర్మాణాల్లో చాళుక్యుల మౌలికాంశాలను, తమ బాంధవ్యాల వల్ల పల్లవుల అలంకారాన్ని జోడించారు. సంగమేశ్వరాలయం, దాని పక్కన భుజంగేశ్వరాలయాలు మహాబలిపురంలో రాతి రథాలను పోలివుండేవి. ఆలయుం వెలుపల నటరాజ మూర్తులు, పైకప్పులో ఆనంద తాండవం చేస్తున్న శివుని శిల్పాలున్నాయి. అంతేకాక ఒకే రాతిపై గంగ, యమున, పార్వతుల మూర్తులను మలిచారు. తర్వాతి కాలంలోని కళ్యాణి చాళుక్యులు అలంపురం సమీపంలో పాప నాశని ఆలయాల పేరుతో ఆలయ సముదాయాన్ని నిర్మించారు.శ్రీశైల జలాశయం నిర్మించాక ఈ సంగమేశ్వర దేవాలయం, అలంపురం ఆలయలన్నీ ముంపుకు గురయ్యే ప్రమాదం ఏర్పడే పరిస్థితి రాగా, పురాతత్వ శాఖవారు సంగమేశ్వరాలయాలను విడదీసి వేర్వేరు ప్రాంతాలలో పునర్నిర్మించారు. కూడలి సంగమేశ్వరాలయాన్ని, పాపనాశన ఆలయాలను అలంపురం వెళ్లే దారిలో పున: ప్రతిష్ఠించారు. అలంపురం నవ బ్రహ్మలయాలకు అడ్డుగా ఓ పెద్ద గోడను నిర్మించారు. రూపాల సంగమేశ్వరాలయాన్ని కర్నూలు సమీపంలోని జగన్నాథ గట్టుపై ప్రతిష్ఠించారు. ఈ జోడు రథాల్లాంటి ఆలయాల్లో మరొకటైన భుజంగేశ్వరాలయాన్ని నందికొట్కూరు సమీపంలోని జూపాడు బంగ్లా వద్ద ప్రతిష్ఠించారు. త్రివేణి సంగమ శిల్పం మాత్రం హైదరాబాద్ లోని పురాతత్వశాఖవారి ప్రదర్శన శాలలో ఉంది. ఇది పబ్లిక్ గార్డెన్స్ లో ఉంది.

**స్థలపురాణం :** పూర్వం ఈ ప్రాంతంలో దక్షయజ్ఞం జరిగిందని, ఆ సమయంలో దక్షుడు సతీదేవిని అవమానించడంతో ఆమె యజ్ఞ వాటికలో పడి మరణించిందని స్థల పురాణం చెబుతోంది. సతీదేవి శరీర నివృత్తి జరిగిన ప్రాంతం కాబట్టి నివృత్తి సంగమేశ్వరాలయంగా ప్రసిద్ధి కెక్కింది. పాండవుల వనవాసం సమయంలో ధర్మరాజు ఇక్కడ శివలింగాన్ని ప్రతిష్ఠించాలని నిర్ణయించాడు. ఆయన ఆదేశంతో శివలింగం తీసుకురావడానికి కాశీకి వెళ్లిన భీముడు ప్రతిష్ఠ సమయానికి రాలేదు. రుషుల సూచన మేరకు వేపమొద్దుని శివలింగంగా మలిచి ప్రతిష్ఠించి పూజలు చేశాడు ధర్మరాజు. దీంతో, ఆగ్రహం చెందిన భీముడు తాను తెచ్చిన శివలింగాన్ని నదిలో విసిరేశాడు. భీముడిని శాంతింప జేయడానికి అతను తెచ్చిన శివలింగాన్ని నదీ తీరంలోనే ప్రతిష్ఠించి, భీమలింగంగా దానికి పేరు పెట్టాడు. భక్తులు భీమేశ్వరున్ని దర్శించుకున్న తర్వాతే సంగమేశ్వరున్ని దర్శించుకోవాలని సూచించినట్లు స్థల పురాణం చెప్తోంది. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన ఆలయం క్రమంగా శిథిలమై పోయింది. ప్రస్తుతం కనిపిస్తున్న ఆలయాన్ని సుమారు రెండు వందల సంవత్సరాల క్రితం స్థానిక ప్రజలు నిర్మించారు. సుమారు లక్షా ఇరవై వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆలయంతో పాటు, చుట్టూ ప్రాకారం నిర్మించినట్లు శిథిలాలను చూస్తే అర్థమవుతుంది. ఈ ప్రాకారానికి ఉత్తరాన గోపురద్వారం, పశ్చిమ దక్షిణ ద్వారాలపై మండపాలు నిర్మింపబడి ఉండేవని చరిత్ర చెబుతోంది. కానీ, ప్రస్తుతం అవేమీ కనిపించవు.ప్రస్తుతం కనిపించే ప్రధాన ఆలయం అత్యంత సాదాసీదాగా ఉంటుంది. ముఖమండపం పూర్తిగా శిథిలమై పోగా అంతరాలయం, గర్భాలయాలు మాత్రమే దర్శనమిస్తున్నాయి. గర్భాలయంలో సంగమేశ్వరుడు పూజలందుకుంటు న్నాడు. ఒకింత ఆశ్చర్యం కలిగించక మానదు.ఆలయం ప్రాంగణంలోని అనేక ఉపాలయాల్లో దేవతా మూర్తులు పూజలందుకునే వారు. ఆ ఆలయాలన్నీ శిథిలమవడంతో కర్నూలు జిల్లాలోని అనేక ఆలయాలకు వాటిని తరలించారు. వాటితో పాటు పల్లవ సాంప్రదాయంలో నిర్మితమైన రథం కూడా ఉండేది. దాన్ని పురాతత్వ శాఖ వారు జగన్నాథ గుట్టకు తరలించారు.ఈ ఆలయం మొదట నది ఒడ్డున ఉండేది. శ్రీశైలం డ్యామ్ నిర్మాణం తరువాత సంగమేశ్వరాలయం 23 ఏళ్లపాటు నీటిలోనే మునిగిపోయింది. అసలు ఇక్కడ ఆలయం ఉందనే విషయాన్ని కూడా జనం మర్చిపోయారు. 2003 తరువాత శ్రీశైలం డ్యామ్ నీటిమట్టం పడిపోయిన కాలంలో మాత్రమే ఆలయం నీటి నుంచి బయటపడుతుంది . అప్పటి నుంచి తిరిగి ఆలయంలో పూజలు ప్రారంభమవుతాయి.ప్రపంచంలో 7 నదులు ఒకేచోట కలిసే ఏకైక ప్రదేశం సంగమేశ్వరం. కర్నూలు జిల్లా కొత్తపల్లి మండలంలో తుంగ, భద్ర, కృష్ణ, వేణి, భీమ, మలాపహారిణి, భవనాసి నదులు కలిసే ప్రదేశాన్నే సంగమేశ్వరం అంటున్నారు. ఈ నదుల్లో భవనాసి నది మాత్రమే పురుషుడి పేరున్న నది, మిగిలినవన్నీ స్త్రీ పేర్లున్న నదులే. భవనాసి తూర్పు నుంచి పశ్చిమానికి ప్రవహిస్తే మిగిలిన నదులన్నీ పశ్చిమం నుంచి తూర్పుకు వెళ్తాయి.ఈ నదులన్నీ కలసి జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తిపీఠం శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని తాకుతూ ప్రవహించి చివరికి సముద్రంలో కలసిపోతాయి.కర్నూలు నుంచి 55 కిలోమీటర్ల, నందికో ట్కూరు నుంచి 20 కిలోమీటర్ల దూరంలో వున్న ఈ క్షేత్రానికి వివిధ మార్గాల ద్వారా చేరవచ్చు. నందికోట్కూరుకు 16 కిలోమీటర్ల దూరంలో వున్న 'మచ్చుమర్రి' గ్రామానికి బస్సుల ద్వారా చేరుకుని, అక్కడినుంచి 6 కిలోమీ టర్ల దూరంలో వున్న సంగమేశ్వరానికి ఆటోలు, జీపులలో వెళ్ళవచ్చు. కర్నూలు జిల్లా ఆత్మకూరు నుంచి కపిలేశ్వరమునకు బస్సులో చేరుకుని అక్కడి నుంచి 5 కిలో మీటర్ల దూరంలోవున్న ఈ క్షేత్రానికి ఆటోలు, జీపులలో చేరవచ్చు. స్వంతవాహనాల్లో వెళ్ళేవారు ఏ దారిలోనైనా సరాసరి ఆలయం వరకు వెళ్లవచ్చు. మహాశివరాత్రి నాటికి ఈ క్షేత్రం బయటపడితే క్షేత్రానికి వివిధ ప్రాంతాలనుంచి ఆర్.టి.సి.వారు బస్సులను నడుపుతారు. తెలంగాణ ప్రజలు మహబూబ్ నగర్ నుంచి సోమశిల వరకు బస్సులో ప్రయాణించి అక్కడి నుంచి బోటు ద్వారా సంగమేశ్వరం చేరుకోవచ్చు.

## టిడిపిలోకి కొనసాగుతున్న వలసలు

### - గంగులపాడు,కంబలదిన్నె,కంబదహాల్ గ్రామాల నుండి వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరిక

**పెద్దకడుబూరు,మే 11,ప్రభాతవార్త :** అధికార వైసిపి పార్టీ నుండి టిడిపి పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతుంది. మండల పరిధిలో కంబలదిన్నె,గంగులపాడు,కంబదహాల్ గ్రామాల నుండి దాదాపు 50కుటుంబాలు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి,టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి,రామకృష్ణారెడ్డి,రాకేష్‌రెడ్డి సమక్షంలో వేరువేరుగా వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు. కంబలదిన్నె గ్రామానికి చెందిన రాముడు,నరసప్ప,రామలింగ,ఈరన్న,రంగన్న,పెద్ద ఈరన్న మరో 15కుటుంబాలు టిడిపిలో చేరారు. గంగులపాడు గ్రామానికి చెందిన మరో 30మంది వైసిపి నుండి టిడిపి పార్టీలో చేరారు. అలాగే కంబదహాల్ గ్రామానికి చెందిన మరో 15కుటుంబాలు వంశీ,ప్రశాంత్, రాజేష్‌బాబు,మనోహర్,రాజేష్,దినేష్,హరిబాబు,నాగరాజు,రంజిత్‌కుమార్,వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరినట్లు టిడిపి నాయకులు విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పాలనపై విసుగు చెంది చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసిపి కార్యకర్తలు టిడిపి పార్టీలో చేరుతున్నారని వచ్చే ఎన్నికల్లో వైసిపి ఓటమి ఖాయమని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీలో



చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బసలదొడ్డి ఈరన్న,ఏసేపు,మీసేవా ఆంజనేయులు,అంజి తదితరులు పాల్గొన్నారు.

### మన పథకాలు కొనసాగాలంటే

## టిడిపిని తరిమికొట్టండి



**దేవనకొండ,మే 11,ప్రభాతవార్త :** జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే టిడిపిని తరిమికొట్టాలని ఆలూరు అసెంబ్లీ అబ్జర్వర్,జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జగనన్న తోడు,ఇంగ్లీష్ మీడియం,ఆరోగ్యశ్రీ,పెన్షన్ కానుక,రైతు భరోసా,వైఎస్సార్ సున్నావడ్డీ,ఇళ్ల పట్టాలు ఇలా ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికి అండగా నిలిచిన సంక్షేమ పథకాలన్నీ యధావిధిగా కొనసాగాలంటే టిడిపిని తరిమికొట్టాలన్నారు. పొరపాటున టిడిపి కనుక అధికారంలోకి వస్తే ఈ పథకాలన్నీ ఆగిపోవడమే కాకుండ మళ్లీ అరాచక పాలన మొదలవుతుందన్నారు. ఆంధ్రా ఓటల్లారా అందుకే లబ్ధిదారులందరి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని టిడిపిని తిరస్కరించాలన్నారు. ప్రతి ఇంటికి మంచి చేశాం ప్రతి గ్రామంలో మంచి జరిగేలా చూశాం ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం ఇది మనందరి ప్రభుత్వమన్నారు. మీకు మంచి చేసిన మీ బిడ్డకు మీరందరు తోడుగా నిలవాలని మన భవిష్యత్తు,మన పిల్లల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని మే 13న జరిగే పోలింగ్ రోజున ఫ్యాన్ గుర్తుకే రెండు ఓట్లు వేద్దామన్నారు. జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ్ కుమార్,ఎంపిపి భర్త లుముంబా,మాజీ ఎంపిటిసి ఈరన్న,పులి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమిని గెలిపించండి



**నందికొట్కూరు,మే 11,ప్రభాతవార్త :** దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వాని ఆయనకు మద్దతుగా ఉన్న పార్టీల అభ్యర్థులను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు తెలిపారు. శనివారం స్తానిక పార్టీ కార్యలయంలో పట్టణ కార్యదర్శి ఎం.శ్రీనువాసులు అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. రాయలసీమకు అన్ని విధాల నష్టం కలిగిస్తున్న బీజేపి, వైసిపి పార్టీలను ఓడించాలని, అయిదేళ్ళ కాలంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను మభ్యపెట్టడం తప్ప చేసింది ఏమిలేదని, కావున ప్రజలు ఈ పార్టీలకు బద్ది చెప్పాలన్నారు.ఇండియా కూటమికి సంపూర్ణ మద్దతుగా నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మినరసింహ్మయాదవ్‌తో పాటు ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు వి.రఘురాంమూర్తి, రాముడు, ప్రతాప్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన వేళాంగణిమాత

## మహోత్సవ తిరునాల

**నందికొట్కూరు,మే 11,ప్రభాతవార్త:** గత 10 రోజులుగా జరుగుతున్న వేళాంగణిమాత మహోత్సవ తిరునాల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. 10వ రోజు దివ్య బలిపూజ, భక్తుల కోలాహలంతో సి.ఎస్.ఐ.పాలెం నుండి వేళాంగణిమాత పుణ్యక్షేత్రం వరకు వేళాంగణిమత స్వరూపంతో ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం వేళాంగణిమాత తిరునల సమిష్టి బలిపూజ జరిగినట్లుగా రెక్టర్.ఫాదర్ కె.డి.జోసఫ్ తెలిపారు. అధిక సంఖలో భక్తులు పాల్గొని అమ్మవరికి తలనీలాలు,కానుకల,మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీమహఘన గోరంట్ల జ్వాన్నేసు, రెవ.ఫాదర్ బ్రిట్టో, రెవ.ఫాదర్. రాయప్ప, రె.ఫాదర్.విజయ్‌బాస్కర్, సహాయగురువు ఫాదర్ యల్.బలయేసు తదితరులు పాల్గొన్నారు.



### రేపు జరిగే ఎన్నికల్లో దళితుల

## సత్తా ఏంటో చూపిద్దాం..

**హొళగుంద,మే 11,ప్రభాతవార్త :** ఈ నెల 13న (రేపు) జరిగే ఎన్నికల్లో దళితుల సత్తా ఏంటో చూపించాలని మాల మహానాడు నాయకులు పెద్దహ్యాట వీరభద్ర కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ దళితులు, గిరిజనులు,వెనుకబడిన కులాలు మరియు మైనార్టీల భవిష్యత్తు,రాజ్యాంగ పరిరక్షణకు చాలా కీలకమైనవన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎంతో కష్టపడి మనకు ఓటు హక్కును కల్పించారన్నారు. అలాంటి ఓటును మనకు ఎవరైతే రాజ్యాధికారం నడిపిస్తారో అలాంటి వారికి ఓటు వేయాలని కోరారు. వారు చిత్తశుద్ధితో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మరియు రాజ్యాంగ వ్యతిరేక మరియు రిజర్వేషన్ వ్యతిరేక మతోన్మాద శక్తులను ఓడించాలని వారన్నారు.

# టి20లో పసికూన చేతిలో పాక్ చిత్తు



## వరల్డ్ కప్ ముందు బిగ్ షాక్

**న్యూ ఢిల్లీ:** బాబర్ అజామ్, మహ్మద్ రిజవాన్ లాంటి టీ 20 స్పెషలిస్టులతో పాటు, షహీన్ అఫ్రిది, నజీమ్ షా లాంటి ప్రపంచ స్థాయి పేసర్లు పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌లో ఉన్నా పసికూన చేతిలో ఊహించని ఘోర పరాజయం ఎదురైంది. డబ్లిన్ వేదికగా జరిగిన తొలి టీ 20 టోర్నీలో ఐర్లాండ్,పాకిస్థాన్ మధ్య జరిగినమ్యాచ్‌లో చిత్తుగా ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు బ్యాటింగ్‌లో పర్వా లేదనిపించినా, బౌలింగ్‌లో మాత్రం తేలిపోయింది. మరోవైపు సమిష్టిగా రాణించిన ఐర్లాండ్ క్రికెట్ జట్టు పాకిస్థాన్‌ను 5 వికెట్ల తేడాతో మట్టి కరిపించింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగుల భారీ స్కోర్ సాధించింది. కెప్టెన్ బాబర్ అజం 57 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే ఆయూబ్ 45 పరుగులు, ఇఫ్తికర్ అహ్మద్ 37 పరుగులు చేసి జట్టు భారీ స్కోర్ చేయడంలో కీలకంగా వ్యవహ రించారు. ఐర్లాండ్ బౌలింగ్‌లో యంగ్ రెండు వికెట్లు పడగొట్టగా, ఏడెర్, వైట్ తలో వికెట్ తీసుకున్నారు. భారీ లక్ష్య ఛేదనలో ఐర్లాండ్ జట్టు ఓటమి ఖాయమనుకున్న సమయంలో బ్యాటర్లు సమిష్టిగా రాణించి అద్భుత విజయాన్ని అందిం చారు. 183 పరుగుల లక్ష్య ఛేదనలో 5 వికెట్లు నష్టపోయిన ఐర్లాండ్ జట్టు 19.5 ఓవర్లలో భారీ స్కోరును చేసి విజయం సాధించింది. ఓపెనర్ ఆండ్రీవ్‌బల్బర్నీ 55 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 77 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. హ్యారీటెక్టర్ 36 పరుగులతో అతనికి సహకరించాడు. చివరల్లో మ్యాచ్ ఉత్కంఠ నెలకొన్నా కాంప్‌హ్రే ర్ 15 పరుగులు, డెలానీ 10 పరుగులు చేసి మ్యాచ్‌ను పూర్తిచేసి పాకిస్థాన్‌కు బిగ్ షాక్ ఇచ్చారు. కాగా వచ్చే నెలలో ప్రారంభం కాబోతున్న టీ 20 వరల్డ్ కప్ టోర్నీకి ముందు ఈ మ్యాచ్‌లో ఓటమి చెందడం పాకిస్థాన్ జట్టు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని క్రికెట్ ప్రియులు భావిస్తున్నారు.



# డైమండ్ లీగ్‌లో భారత్‌కు రజతం

**న్యూ ఢిల్లీ:** ప్రతిష్టాత్మక డైమండ్ లీగ్‌లో భారత్‌కు తృటిలో స్వర్ణం చేజారింది. దీంతో రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. భారత్ జావెలిన్ త్రో అథ్లెట్ నీరజ్ చోప్రా స్వర్ణాన్ని చేజార్చుకున్నాడు. డైమండ్ లీగ్‌లో ఈ స్టార్ ప్లేయర్ కేవలం 2 సెంటీమీటర్ల తేడాతో అగ్రస్థానంలో నిలిచే అవకాశాన్ని కోల్పోయాడు. చివరిదైన ఆరో ప్రయత్నంలో 88.36 మీటర్ల దూరానికి జవెలిన్ విసిరిన నీరజ్ రతజాన్ని సాధించాడు.

ఇక చెక్ రిపబ్లిక్ ప్లేయర్ జాకబ్ వాడ్లెచ్ 88.38 మీటర్లతో మొదటి స్థానానిన కైవలసం చేసుకున్నాడు. తొలి ప్రయత్నంలో ఫౌల్ చేసిన నీరజ్, ఆ తర్వాతి నాలుగు ప్రయత్నాల్లో వరుసగా 84, 93, 86, 18, 82, 228 మీటర్ల దూరానాన్ని నమోదు చేశాడు. దీంతో చివరి ప్రయత్నంగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు శక్తినంతా కూడదీసు కున్నాడు. ఈ క్రమంలో బల్లాన్ని విరిసిన నీరజ్, వాడ్లెచ్ నమోదు చేసిన రికార్డుకు అత్యంత చేరువగా వెళ్లి, త్రుటిలో ఛాన్స్ మిస్ చేసుకున్నాడు. ఈ విధంగా నీరజ్ స్వర్ణానికి దూరమయ్యాడు. ఇదే లీగ్‌లో మరో భారత్ అథ్లెట్ కిశోర్ జెనా కూడా అత్యుత్తంగా 76.31 మీటర్ల మేర వసిరి తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. గ్రెనెడాకు చెందిన మరో ప్లేయర్ అండర్సన్ పీటర్స్ 86.62 మీటర్ల దూరంలో కాంస్య పతాకాన్ని అందుకున్నాడు.

## ఐపిఎల్ ప్లే ఆఫ్స్‌కు...
# దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ ప్లేయర్లు గైర్హాజరు



**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజను ముగింపునకు మరో రెండు వారాల సమయమే మిగిలి ఉంది. వారంలో లీగ్ మ్యాచ్‌ల తర్వాత వారంలో ప్లే ఆఫ్ మ్యాచ్‌లు ముగుస్తాయి. అయితే ఈ మెగా లీగ్‌కు పలువురు క్రికెటర్లు గైర్హాజరవుతున్నారు. ప్లే ఆఫ్‌కు వెళ్లే జట్ల ఫ్రాంచైజీ లకు ప్రధానంగా దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ క్రికెటర్లు బిగ్ షాక్ ఇవ్వనున్నారు. వెస్టిండీస్ స్వదేశంలో టీ 20 సిరీస్‌ను నిర్వహిస్తోంది. టీ 20 వరల్డ్ కప్‌కు ముందు దక్షిణాఫ్రికాతో వెస్టిండీస్ మూడు టీ 20 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 23న టీ 20 తొలి మ్యాచ్, 25న రెండో మ్యాచ్, 26న సిరీస్‌లో చివరి మ్యాచ్ జరగనుంది. ఈ మూడు మ్యాచ్‌లు జమైకాలోని సబీనా పార్క్‌లో జరుగుతాయి. అదే సమయంలో ఈ నెల 21న ఐపీఎల్ క్వాలిఫైయర్ మ్యాచ్, 22న ఎలిమినేటర్ జరుగు తుంది. ఇక 24న క్వాలిఫయర్ 2 జరగనుండగా, 26న ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంతో వీటికి వెస్టిండీస్, దక్షిణాఫ్రికా ప్లేయర్లు హాజరు కావడం లేదు.

## శుభమన్‌గిల్‌కు
# రూ.24 లక్షల ఫైన్



**న్యూ ఢిల్లీ:** గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభమన్ గిల్‌కు 24 లక్షల రూపాయల మేర ఫైన్ పడింది. స్లోగా బౌలింగ్ చేయడం వల్ల ఈ జరిమానా వేశారు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేసింది. స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేయడం వల్ల ఆ జట్టుకు ఈ ఐపీఎల్ 17వ సీజనులో ఫైన్‌కు గురి కావడం ఇది రెండో సారి. కెప్టెన్‌తో సహా 11 మంది ప్లేయర్లకు కూడా ఫైన్ వేశారు. అంతే కాకుండా వీరితో పాటు, ఇంపాక్ట్ ప్లేయర్ కూడా ఉన్నాడు. జట్టులోని 11 మంది క్రికెటర్లకు 6 లక్షల రూపాయలు లేదా మ్యాచ్ ఫీజులో 25 శాతం ఏది తక్కువైతే దాన్ని ఫైన్‌గా వేస్తారు.

# బ్లిట్జ్ చెస్ టోర్నీలో మళ్లీ ఓడిన గుకేశ్



**న్యూ ఢిల్లీ:** భారత్ యువ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ బ్లిట్జ్ చెస్ టోర్నీలో మళ్లీ ఓడాడు. ఇటీవలే క్యాండిడేట్స్ చెస్ టోర్నీ విజేతగా నిలిచిన గుకేశ్ సూపర్ బెట్ ర్యాపిడ్, బ్లిట్జ్ టోర్నీలో భాగంగా ర్యాపిడ్ రౌండ్స్‌లో తడబడ్డాడు. పోలెండ్‌లోని వార్సా వేదికగా జరుగుతున్న సూపర్ బెట్ ర్యాపిడ్, బ్లిట్జ్ టోర్నీలో 8వ రౌండ్‌లోని చైనాకు చెందిన వీయితో ఆడిన గేమ్‌లో ఓడిన గుకేశ్ 9వ రౌండ్‌లో పోలండ్‌కు చెందిన జాన్ క్రిస్టోఫ్ చేతిలో పరాభయం పాలయ్యాడు. తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేసిన అర్జున్ 8వ రౌండ్‌లో ప్రజ్ఞానందతో జరిగిన గేమ్‌ను డ్రా చేసుకుని 9వ రౌండ్‌లో జర్మనీకి చెందిన విన్సెంట్ కేమర్ చేతిలో ఓడాడు.

# మసాలా వివాదంపై స్పైసెస్ బోర్డు చర్యలు..

**ముంబై, మే 11:** ప్రపంచంలో స్వాతంత్ర్యానికి ముందునుంచే ఇండియా సుగంధద్రవ్యాలకు పెట్టింది. పేరు. అయితే తాజాగా దేశీయ స్పైస్ ఉత్పత్తి కంపెనీలపై వచ్చిన వరుస ఆరోపణలతో ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా గతంలో స్పందించిన విషయం విదితమే. తాము అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అనుమతులు అందిస్తున్నట్లు ఆరోపణలను ఖండిస్తూ వివరణ ఇచ్చింది.ఇటీవల కొన్ని దేశాల్లో భారత్ నుంచి ఎగుమతి చేయబడిన మసాలా ఉత్పత్తుల్లో కేన్సర్ కారక రసాయనం ఇథిలీన్ ఆక్సైడ్ ఉన్నట్లు వచ్చిన ఆరోపణలతో స్పైస్ బోర్డ్ అప్రమత్తమైంది. రసాయన పూరితమైన ఉత్పత్తుల ఎగుమతిని నివారించేందుకు ఎగుమతిదారులకు సమగ్రమార్గదర్శకాలను విడుదల చేసింది. మార్గదర్శకాల్లో ఇథిలీన్ ఆక్సైడ్ వాడకాన్ని నివారించడం, కాలుష్యం కోసం పరీక్షించడం, సరఫరా గొలుసు అంతటా నివారణ చర్యలను అమలుచేయడం వంటివి ఉన్నాయి. దీనితోపాటు రవాణా, నిల్వ, గిడ్డంగి, ప్యాకేజింగ్ మెటీరియల్‌లో సరఫరాదారులు ఈ రసాయనాన్ని ఏస్థాయిలోనూ ఉపయోగించకుండా చూసుకోవాలి. సరఫరా గొలుసులోని సుగంధ ద్రవ్యాలు, మసాలా ఉత్పత్తుల్లో ఇటిఒ, దాని మెటాబోలైట్ లేకపోవడాన్ని నిర్ధారించడానికి ఎగుమతిదారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఎగుమతిదారులు ప్రత్యామ్నాయ స్టెరిలైజేషన్ పద్ధతులను ఉపయోగించమని ప్రోత్సహించారు. ఇథిలీన్ ఆక్సైడ్ గుర్తింపు కారణంగా హాంకాంగ్, సింగపూర్ ప్రసిద్ధ మసాలా బ్రాండ్‌లను నిషేధించిన తర్వాత ఈ మార్గదర్శకాలు వచ్చాయి.హాంకాంగ్, సింగపూర్‌లోని ఆహార భద్రత సంస్థలు ప్రముఖ మసాలా బ్రాండ్లు ఎండిహెచ్, ఎవరెస్ట్



విక్రయాలను నిషేధించిన తర్వాత ఈ మార్గదర్శకాలు జారీచేయబడ్డాయి. కార్సినోజెనిక్ కెమికల్ ఇథిలీన్ ఆక్సైడ్ ఉత్పత్తుల్లో గుర్తించడంతో ఉత్పత్తులనుస్టోర్ల నుంచి రీకాల్‌చేశారు. ఎండిహెచ్ బ్రాండ్‌కు చెందిన మద్రాస్ కర్రీ పౌడర్, సాంబార్ మసాలా మిక్స్‌డ్ మసాలాపౌడర్, ఎవరెస్ట్ ఫిష్ కర్రీ మసాలా ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేయవద్దని హాంకాంగ్‌లోని సెంటర్ ఫర్ ఫుడ్ సేఫ్టీ వినియోగదారులకు ఇప్పటికే సూచించింది. 2023-24ఆర్థిక సంవత్సరంలో భారత దేశపు మసాలా ఎగుమతులు మొత్తం 4.25బిలియన్‌డాలర్లుగా ఉన్నాయి. ఇది ప్రపంచ మసాలా ఎగుమతుల్లో 12శాతంగాఉంది. మసాలా దినుసులపై లేవనెత్తిన ప్రశ్నల మధ్య ఆర్థిక పరిశోధనా సంస్థ ఒకనివేదికలో ఈసమస్యపై తక్షణమే దృష్టిపెట్టాల నిపేర్కొంది. ముఖ్యమైనమార్కెట్లలో 700మిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు వాటాలో ఉన్నాయి.

# ఓపెన్‌ఏఐతో ఆపిల్ జట్టు!

**వాషింగ్టన్, మే 11:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అన్ని పరికరాల్లోకి చేరుతోంది. ఇప్పటికే కొన్ని దిగ్గజ సంస్థలు తమ పరికరాల్లో ఏఐ సాంకేతికతను తీసుకొచ్చాయి. అనేక కంపెనీలు కొత్తగా లాంచ్ చేసిన మొబైల్‌ఫోన్లలో ఏఐ ఫీచర్లను అందించాయి. తాజాగా ప్రముఖ టెక్ సంస్థ ఆపిల్ కూడా కొత్తగా తీసుకు రానున్న ఐఓఎస్ 18లో ఏఐ ఆధారిత ఫీచర్లను జోడించేందుకు సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా చాట్‌జిపిటి సంస్థ ఓపెన్‌ఏఐతో ఒప్పందం కుదుర్చుకో నుంది. ఈ యేడాది చివరికి ఆపిల్ ఆవిష్కరిం చనున్న ఐఫోన్ 16 సిరీస్‌లో జనరేటివ్ ఏఐ ఫీచర్లను ప్రవేశపెట్టనుంది. మార్కెట్లోకి విడుదలైన గూగుల్ పిక్సెల్ 8, శాంసంగ్ గెలాక్సీ ఎస్24 సిరీస్‌లు ఏఐ ఆధారిత టూల్స్, యాప్‌లతో వచ్చాయి. ఆపిల్ మాత్రం ఈ విషయంలో వెనుకంజలో ఉంది. ఐఓఎస్ 18తో ఆ లోటు తీర్చనుంది. దీని కోసం ఓపెన్ ఏఐతో ఒప్పందం కుదుర్చుకోనుంది. ఈ తాజా ఒప్పందం దాదాపుగా ఖరారైనట్లు విషయం తెలిసిన వ్యక్తులను ఉటంకిస్తూ ఒక కథనం వెలువడింది. గూగుల్ కృత్రిమ మేధ చాట్‌బాట్ జెమినికి లైసెన్స్ ఇవ్వాలని ఆల్ఫాబెట్‌తో చర్చలు జరిపింది.




అయితే చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఒప్పందానికి దారి తీయలేదు. ఇక త్వరలో ఏఐ ఫీచర్లను ప్రవేశ పెట్టాలన్న నేపథ్యంలో ఓపెన్‌ఏఐతో ఒప్పందం ఖరారయ్యేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇదిలా ఉండగా, ఆపిల్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీ సర్ టిమ్ కుక్ తాను కూడా వ్యక్తిగతంగా చాట్‌జిపిటిని ఉపయోగిస్తానని గతంలో చెప్పిన విషయం విదితమే. రానున్న రోజుల్లో ఆపిల్ ఉత్పత్తుల్లో ఏఐ ఆధారిత ఫీచర్లను జోడించనున్నట్లు తెలిపారు.

# అక్షయ తృతీయ అదుర్స్..

## రికార్డు స్థాయి ధరలు ఉన్నా తగ్గని పసిడి సేల్స్

**ముంబై, మే 11:** బంగారం ధరలు రికార్డుస్థాయిలో పలుకుతున్నా, అక్షయతృతీయ అమ్మకాలు మాత్రం ప్రభావితం కాలేదు. గత యేడాదితో పోలిస్తే గోల్డ్ రేటు 15-17శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ, కొనుగోళ్లు బాగానే జరిగాయని దేశీయ రిటైల్ నగల వ్యాపారులు తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ సారి అక్షయ తృతీయకు గోల్డ్ సేల్స్ ఆకర్షణీయంగా ఉన్నాయని, ముఖ్యంగా తెలంగాణ తదితర దక్షిణాది రాష్ట్రాల్లో పుత్తడి విక్రయాలు పెద్దఎత్తున నమోదైనట్లు అఖిల భారత రత్నాలు, ఆభరణాల మండలి చైర్మన్ సైయం మెహ్రా తెలిపారు. ఈ సారి తులం పసిడి రూ.71వేలు పలుకగా, గత యేడాది ఇదే సమయంలో రూ.60వేలుగానే ఉన్నది. కాగా గురువారం నుంచి చూస్తే బంగారం ధర 10 గ్రాములు రూ.800 పెరిగిందని, ఇది అమ్మకాలను 5-7 శాతం దెబ్బ తీసిందన్న అభిప్రాయాన్ని మెహ్రా వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఓవరాల్‌గా ఈ సారి సేల్స్ అంచనాలకు మించే జరిగాయని మెజారిటీ వ్యాపారులు చెబుతుండం విశేషం. అయితే ఉత్తరాది, మిగతా రాష్ట్రాల్లో తేలికపాటి ఆభరణాలకు ఆదరణ ఉన్నదన్నారు. ఈ సారి అమ్మకాలపై ధరల ప్రభావం లేదని అన్నారు. ఇదిలా ఉండగా, శనివారం ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,850గా ఉంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,710కి చేరుకుంది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,700గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. విజయవాడలో బంగారం ధర రూ.73,700గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. చెన్నైలో బంగారం ధర రూ.73,860గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,710గా ఉంది. ముంబైలో బంగారం ధర రూ.73,700గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. కోల్‌కతాలో 24 క్యారెట్ల



బంగారం ధర రూ.73,700లుగా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. ఈ నేపథ్యంలో వెండి ధర కూడా భారీగానే పెరిగింది. శనివారం ఏకంగా రూ.2500 పెరిగి రూ.87,800లకు చేరుకున్నాయి. క్రితం ట్రేడింగ్ సెషన్‌లో కిలో వెండి ధర రూ.85,300లుగా ఉండగా, ఈ పెరుగుదలతో ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.87,800లుగా ఉంది. హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ.91,300లుగా, ముంబైలో రూ.87,800లుగా, బెంగళూరులో రూ.87,100గా, కోల్‌కతాలో రూ.87,800లుగా, చెన్నైలో రూ.91,300లుగా ఉన్నాయి.

# ఈక్విటీ, ఫండ్స్‌లో తగ్గిన పెట్టుబడులు..


**ముంబై, మే 11:** ఏప్రిల్‌లో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్‌ఫ్లోలు సుమారు 16శాతం పడిపోయాయి. మార్చిలో రూ.22,633.15కోట్లుగా ఉన్న ఇన్‌ఫ్లో ఏప్రిల్‌లో రూ.18,917.09 కోట్లుకు తగ్గింది. నెలవారీ సిప్ డేటా మొదటిసారిగా రూ.20వేల కోట్ల మార్కును దాటింది. మార్చిలో సిప్ పెట్టుబడులు రూ.19,271 కోట్లుగా ఉన్నాయి. స్మాల్‌క్యాప్ ఫండ్‌లు గత నెలలో రూ.94.17 కోట్ల అవుట్‌ఫ్లో తర్వాత మళ్లీ ఇన్‌ఫ్లోలు మొదలయ్యాయి. ఈక్విటీ కేటగిరీలలో, సిఎల్ఎస్ఎస్, ఫోకస్డ్ ఫండ్‌లు మినహా అన్నింటిలో ఏప్రిల్‌లో ఇన్‌ఫ్లోలు పెరిగాయి. సెక్టోరల్, థీమాటిక్ ఫండ్‌లు నెలల తరబడి అత్యధిక ఇన్‌ఫ్లో లను పొందుతూనే ఉన్నాయి. ఏప్రిల్‌లో 7,917.72 కోట్లు, మార్చిలో రూ.5,166.05 కోట్ల ఇన్‌ఫ్లోలు వచ్చాయి. మల్టీక్యాప్ ఫండ్స్ ఇన్‌ఫ్లో చార్ట్‌లో రెండవ స్థానంలో నిలిచాయి. రూ.2,723.87 కోట్ల నిధులను పొందాయి. లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్స్ రూ.2,638.91 కోట్ల ఇన్‌ఫ్లోలను అందుకున్నాయి. ఏప్రిల్‌లో ఫోకస్డ్ ఫండ్ రూ.328.04 కోట్లు, ఇఎల్ఎస్ఎస్‌ఫండ్ల నుంచి రూ.144.04 కోట్లు ఔట్ ఫ్లో వెళ్లాయి. మార్చిలో రూ.1.98 లక్షల అవుట్‌ఫ్లో ఉన్న డెట్ మ్యూచువల్ ఫండ్స్ ఇప్పుడు ఏప్రిల్‌లో రూ.1.89 లక్షల ఇన్‌ఫ్లోను అందుకోగలిగాయి. డెట్ కేటగిరీలలో, మీడియం డ్యూరేషన్ ఫండ్స్, క్రెడిట్ రిస్క్, బ్యాంకింగ్ అండ్ పిఎస్‌యు ఫండ్స్ మినహా అన్ని ఫండ్లు ఇన్‌ఫ్లోలను చూశాయి. లిక్విడ్ ఫండ్స్ ఏప్రిల్‌లో అత్యధికంగా రూ.1.02 లక్షల కోట్ల ఇన్‌ఫ్లో నమోదు చేయగా, మార్చిలో 1.57 లక్షల కోట్ల ఔట్ ఫ్లో నమోదైంది. ఏప్రిల్‌లో హైబ్రిడ్ ఫండ్ కేటగిరీల ఇన్‌ఫ్లోలు 256శాతం క్షీణించాయి. ఇది మార్చిలో రూ.19.862.94 కోట్లుగా ఉన్నాయి.




# వాణిజ్యం

# రూ.410 డివిడెండ్ ప్రకటించిన అబాట్ ఇండియా

**ముంబై, మే 11:** ప్రముఖ ఫార్మా కంపెనీ అబాట్ ఇండియా షేర్లు ఇన్వెస్టర్లను ధన వంతులను చేశాయి. 2024 ఆర్థిక సంవత్సరం జనవరి నుంచి మార్చి త్రైమాసికం మధ్య కంపెనీ భారీ లాభాలను ఆర్జించింది. దీనితో పాటు కంపెనీ తన వాటాదారులకు భారీ డివిడెండ్‌ను కూడా ప్రకటించింది. కంపెనీ ఆర్థిక లాభంలో సంవత్సరానికి 24శాతం పెరుగుదలను నమోదు చేసింది. అటువంటి పరిస్థితిలో కంపెనీ నికర లాభం రూ.287 కోట్లకు పెరిగింది. ఈ కాలంలో కంపెనీ ఆదాయం 7శాతం పెరిగఇవ రూ.1,439 కోట్లకు చేరుకుందని అబాట్ ఇండియా తన ఫైలింగ్‌లో తెలియచేసింది. గతయేడాది ఇదే కాలంలో ఇది రూ.1,343 కోట్లుగా ఉంది. ఫార్మా కంపెనీ 4,100 శాతం బంపర్ డివిడెండ్‌ను ప్రకటించింది. రూ.10 ముఖ విలువ కలిగిన షేర్లపై కంపెనీ రూ.410 మధ్యంతర డివిడెండ్ చెల్లించబోతోంది. కంపెనీ బోర్డు తుది డివిడెండ్‌ను చెల్లించాలని సిఫార్సు చేసింది. వాటాదారులకు డివిడెండ్ చెల్లించాలనే నిర్ణయాన్ని 8 ఆగస్టు 2024న జరిగే కంపెనీ సాధారణ సమావేశంలో ఆమోదించవచ్చు. కంపెనీ డివిడెండ్ రికార్డు తేదీని 19 జులై 2024గా నిర్ణయించింది. డివిడెండ్‌ను కంపెనీ ఆగస్టు 13, 2024న చెల్లిస్తుంది. అంతకుముందు మే 2023లో కంపెనీ 180 రూపాయల డివిడెండ్ ప్రకటించింది.




# బీమా కంపెనీలకు ఐఆర్‌డిఎఐ సర్క్యులర్

**న్యూఢిల్లీ, మే 11:** బీమా కంపెనీలు వాటికి నిర్దేశించిన రంగాల్లో తప్పనిసరిగా కనీసవ్యాపారం చేయాలని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) మాస్టర్ సర్క్యులర్ జారీచేసింది. 2047నాటికి అందరికీ బీమా అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పింది. బీమా కంపెనీలు గ్రామీణ ప్రాంతాల్లో, సామాజిక రంగంలో, మోటారు థర్డ్ పార్టీకి సంబంధించి కనీస లక్ష్యాలు చేరుకోవాలని ఐఆర్‌డిఎఐ ఆదేశించింది. ఈ ఆదేశాలు జీవిత బీమా సంస్థలతో పాటు నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలకు వర్తిస్తాయని పేర్కొంది. ఆయా కంపెనీలు తప్పనిసరిగా వాటికి కేటాయించిన రంగాల్లో కనీస వ్యాపారాన్ని చేయాలని చెప్పింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖతో సంప్రదించి గ్రామీణ సంస్థ బాధ్యతలను నెరవేర్చడానికి గతంలో బీమా కంపెనీలకు గ్రామ పంచాయతీలను కేటాయించింది. వాటి పరిధిలో బీమా లేని వారికి అవగాహన కల్పించి బీమా తీసుకునేలా చర్యలు చేపట్టాలి. సామాజిక రంగంలో, మోటార్ థర్డ్ పార్టీ బీమా చేసుకునేలా సంస్థలు బాధ్యత వహించి తమకు నిర్దేశించిన కనీస టార్గెట్‌ను పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం దేశంలో ఐదు స్వతంత్ర ఆరోగ్య



బీమా కంపెనీలు, 40 సాధారణ బీమా కంపెనీలు రిజిస్టర్ అయ్యాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.